సంపుటము : IV
నెం. 6

9 సెప్టెంబరు, 1996,
సోమవారము,
(శక సం. 1918,
భాద్ర. – 18).

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

		పేజీ నెం.
1.	సభా కార్యక్రమము. వాయిదా తీర్మానముల గురించి	679
2.	ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు.	680
3.	ప్రకటన: శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి సి.పి.ఐ. లెజిస్లేచర్ పార్టీ నాయకునిగా ఎన్నికగుట గురించి.	711
4.	జీరో అవర్.	711
5.	బిల్లుల సమర్పణ	719
6.	సభా కార్యక్రమము.	721

(తరువాయి మూడవ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ
ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1996.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ యనమల రామకృష్ణుడు
ఉప సభాపతి	:	శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి
		శ్రీ ఎం. రాజయ్య
		శ్రీమతి వై. సీతాదేవి
		శ్రీ జి. అప్పల సూర్యనారాయణ
		శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్
		శ్రీ డి. రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	:	శ్రీ సి. వెంకటేశన్
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ బి. సుబ్బారావు
		శ్రీ ఎస్.డి. కమలాకర్
ఉప కార్యదర్శులు	:	శ్రీ బి.వి. శర్మ
		శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు
		శ్రీ కె. తుల్జానందసింగ్
		శ్రీ అహమద్ అతావుల్లా
		శ్రీమతి బి. అంజనీబాయి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ టి.వి. సత్యనారాయణ
		శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్
		శ్రీ ఎన్. సువర్ణరాజు
		శ్రీ ఖాజా మొయినుద్దీన్
		శ్రీ ఆర్. భాస్కరన్
		శ్రీ షేక్ నూర్ రెహమాన్ అన్సారీ
		శ్రీ ఆర్. అంజయ్య
		శ్రీ సయ్యద్ అహమద్
		శ్రీ ఎస్.వి. రామిరెడ్డి
		శ్రీమతి వి. జయకుమారి
		శ్రీమతి ఇందిరాగాంధీ
అఫీషియల్ రిపోర్టర్	:	శ్రీ వి. కాశీరాజు

సోమవారము 9 సెప్టెంబరు, 1996.

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు).

సభా కార్యక్రమము
వాయిదా తీర్మానము గురించి.

శ్రీ వి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):- అధ్యక్షా, మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. కడప జిల్లాలోని పెండ్లిమర్రి మండలంలోని నందిమండలం గ్రామం సమీపంలో పాపాఘ్ని నదిపై ఉన్న కాజీవేపై శనివారం లారీబోల్తాపడి 50 మంది గల్లంతైనారు.

మిస్టర్ స్పీకర్:- ఒ.కె. నాకు అందింది.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి (తుంగతుర్తి):- అధ్యక్షా, మాది ముఖ్యమైన విషయం సర్.

Mr.Speaker:- I have received the Adjourment Motion given by S/Sri Ch.Vittal Reddy, P.Nageswara Rao, Ch.Rajeswara Rao, D.China Mallaiah, K.Subba Raju, K.Ramakrishna, M.B.Chowan, M.Anjaneyulu, B.Venkateswara Rao, P.Ramaiah, M.A.Gafoor, Jakka Venkaiah, D.Rajagopal, S.Venkata Veeraiah, N.Raghava Reddy, P.Bharathi, N.Ramamohan Rao, N.Narasimha Reddy, J.Rangareddy, P.Janardhan Reddy, M.Kondanda Reddy, Kanna Laxminarayana, K.R.Suresh Reddy, D.Nagender, J.C.Diwakara Reddy, R. Damodar Reddy, P. Purushotama Rao, Y. Kista Reddy, with regard to drowning of lorry into Papagni River in Cuddapah District on 7.9.1996 causing loss of 70 lives. It has been disallowed If you want to discuss it, ...

Sri P. Nageswara Rao(Khammam):- Why it is disallowed? What is the reason?

Mr. Speaker:- No reasons need be given. I will ask the Minister to give a statement.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– సర్, ముఖ్యమైనది. అవకాశం యివ్వండి.

శ్రీ టి. వెంకటేశ్వరరావు(మధిర):– మేము కూడా అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము.

Mr. Speaker:– Today, the Minister will give statement. If you want to have a clarification, or if you want to discuss, you give notice under 304.

శ్రీ కె. బాపిరాజు(ఖమ్మం):– క్వశ్చన్ అవర్ అయిన తరువాత స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

Mr. Speaker:– The second Adjournment Motion given by Sri R. Damodar Reddy regarding illegal detention by the police of 16 Congress workers in Thungaturthi Constituency of Nalgonda District on 3-9-1996 has been disallowed. So, if you want, you raise it during Zero Hour.

శ్రీ పి.ఆర్. దామోదర్‌రెడ్డి:– 16 మందిని అక్రమంగా నిర్భందించారు. ఎక్కడకు పెట్టారో తెలియడం లేదు.

Mr. Speaker:– After Question Hour, you can mention.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి:– 16 మందిని నిర్భందించారు. వాళ్ళ ఎమాకి తెలియడం లేదు. ప్రజలకు రక్షణ అనేది లేదు.

మిస్టర్ స్పీకర్:– నేను ఇప్పుడు ఎలవ్ చేయడం లేదు. క్వశ్చన్ అవర్ తరువాత ఎలవ్ చేస్తాను.

శ్రీ పి. పురుషోత్తమరావు (నిర్మల్):– జీరో అవర్‌లో హోమ్ మినిస్టర్‌గారితో స్టేట్‌మెంట్ ఇప్పించండి.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి:– సర్, ...

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ అవర్ తరువాత మెన్షన్ చేయండి. దయచేసి కూర్చోండి. క్వశ్చన్ అవర్ తరువాత తీసుకుంటాను.

ప్రశ్నలు – వాయిదా సమాధానములు

శ్రీకాకుళం జిల్లాలో మదనగోపాల సాగరం రిజర్వాయర్

101–

*2765–సర్వశ్రీ ఆర్. వందేశేఖరరెడ్డి (వనపర్తి), సి. కృష్ణయాదవ్(హిమాయత్ నగర్), జి. వీరశివారెడ్డి(కమలాపురం):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

*An asterisk before the name indicates confirmation by the Member.

(ఆ) శ్రీకాకుళం జిల్లాలోని పెక్కటి పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో జాతీయ రహదారి ప్రక్కన, కోటి రూపాయల వ్యయంతో 1987లో ప్రారంభించిన మదనగోపాల సాగరం రిజర్వాయర్ నిర్మాణం ఇప్పటివరకు పూర్తి కాలేదా;

(ఆ) ఆ రిజర్వాయర్‌నుండి పెక్కటి పట్టణానికి త్రాగునీటిని సరఫరాచేయుటకు ప్రతిపాదన ఏదైనా కలదా;

(ఇ) ఆ ప్రాజెక్టును పూర్తిచేయుటకై నిర్దుష్ట కాలావధి ఏమి?

ముఖ్యమంత్రి తరపున పౌరసరఫరాల శాఖమంత్రి(శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):– (ఆ) మదనగోపాల సాగరం బ్యాలెన్సింగు రిజర్వాయరు క్రింద నివేదనల భాగాలన్నీ చాలా కాలం క్రితమే పూర్తి అయ్యాయి. 1వ, 2వ సరఫ్లస్ వెయిర్‌లకు షట్టర్లను అమర్చే పనులు ఇటీవల పూర్తి అయ్యాయి. రబ్బర్ సీళ్లను అమర్చి పనులను మాత్రమే చేపట్టి వలసియున్నది.

(ఆ) సదరు బ్యాలెన్సింగు రిజర్వాయరు ద్వారా ఖరీఫ్‌కాలంలో మాత్రమే ఆయకట్టు దార్లకు నీటిని సరఫరాచేయడం జరుగుతున్నందున, ఈ బ్యాలెన్సింగు రిజర్వాయరునుండి పెక్కటి పట్టణానికి మంచినీటిని సరఫరాచేసే ప్రతిపాదన ఏదీ లేదు.

(ఇ) రబ్బరు సీళ్లను అమర్చే పనితప్ప, బ్యాలెన్సింగ్ రిజర్వాయరు పనులన్నీ పూర్తి అయ్యాయి. నిధుల కొరతమూలంగా, ఈ అంశం పనులను చేపట్టలేదు.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:– పెక్కటి దగ్గర మదనగోపాల సాగరం బ్యాలెన్సింగు రిజర్వాయరును 1987వ సంవత్సరంలో మొదలుపెట్టారు. దానికి మంజూరు అయిన మొత్తం ఎంత? ఎంత ఖర్చు పెట్టారు? ఎప్పటిలోగా పూర్తి అవుతుంది? ఆ జిల్లాలోని ప్రజలు, రైతాంగం అంతా ఆ రిజర్వాయర్ మీద ఎన్నో ఆశలు పెట్టుకుని ఎదురు చూస్తున్నప్పటికి యేళ్ల తరబడి పూర్తికాని పరిస్థితి ఉన్నది. అధికారులు అవినీతికి పాల్పడినట్లు అక్కడ ఆరోపణలు వున్నాయి. దీనికి సంబంధించిన సమాచారం తమద్వారా ప్రభుత్వానికి అందజేస్తున్నాను.

(గౌరవ సభాపతికి ఆ పత్రాలు అందజేసిరి).

రబ్బర్ సీళ్లను అమర్చడం అనేది చాలా చిన్న విషయం. దీనికోసం నెలల తరబడి, సంవత్సరాల తరబడి ఆ ప్రాజెక్టును అలాగే పెట్టడంవలన ఒరిజినల్ కాస్ట్‌కన్నా ఎస్కలేషన్ ఎక్కువ అయిపోతుంది. అక్కడి రైతులు చాలా ఆందోళనగా ఉన్నారు. ఎప్పుడు పూర్తి చేస్తారనేది నిర్దుష్టంగా చెప్పాలి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఇది 1 కోటి 7 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన ప్రాజెక్టు నిధులన్నీ ఖర్చు చేశాము. పనులన్నీ పూర్తి అయ్యాయి. కేవలం రు.3 లక్షలు పెట్టించి రబ్బర్ సీళ్లను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నది. దానికి కూడా టెండర్స్ పిలిచాము. ఆ రిజర్వాయర్ పనులన్నింటినీ కూడా మూడు నెలల్లో సక్రమంగా పూర్తి చేస్తామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:— అధ్యక్షా, ఒక కోటి రూపాయలకు పైన ఖర్చు పెట్టి కేవలం రు. 3 లక్షల కోసం పాడిబిల్డ్ ఫండ్ అని రిప్లయ్ ఇస్తున్నారు. రు. 3 లక్షలను సత్వరమే రిలీజ్ చేసి రిజర్వాయర్ పనులన్నీ పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:— రిలీజ్ చేయడం జరిగింది.

శ్రీ జి. వీరశివారెడ్డి:— అధ్యక్షా, మదనగోపాల సాగరం రిజర్వాయర్ అనుకున్న సమయానికి పూర్తి చేయనందున ఎక్కువ వ్యయం అయింది. మంచినీటి సరఫరా కల్పించడానికి అందులో పూడికతీయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఏమయినా వున్నదా? 1 కోటి రూపాయలు ఖర్చు పెట్టినా ఇంకా ఈ రిజర్వాయర్ అసంపూర్తిగానే ఉన్నది. సత్వరమే ఈ రిజర్వాయర్‌ను పూర్తి చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

శ్రీ [illegible] నాగేశ్వరరావు:— అధ్యక్షా, మొత్తం పైపులన్నీ ఖర్చుచేయడం జరిగింది. పైపులైను పనులు పూర్తి అయ్యాయి. కేవలం రు.3 లక్షల తోటి ఏర్పాటు చేయవలసిన రెగ్యులేటర్ల పని ఉన్నది. దానికి కూడా టెండర్స్ పిలిచాము. మూడు నెలల్లో ఆ పైపులైను పూర్తిచేయడం జరుగుతుంది.

పాతనగరంలో రోడ్ల అధ్వాన్న స్థితి

102—

8.40 ఉ. | *2018—సర్వశ్రీ పి. జనార్ధన్‌రెడ్డి, కె. బాపిరాజు:— పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పాతనగరంలోని రోడ్ల అధ్వాన్న స్థితిని, మురుగునీటి పారుదలను, నివాసితుల జీవన పరిస్థితులను అధ్యయనం చేయడానికిగాను ముఖ్యమంత్రి 24.09.1995 తేదీన హైదరాబాద్ పాతనగరాన్ని సందర్శించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ తనిఖీలు గుర్తించిన లోపాలేమి, ఆ లోపాలను సరిదిద్దుటకుగాను ఇంతవరకు తీసుకున్న చర్యలేమి?

మునిసిపల్ పరిపాలన శాఖామంత్రి(శ్రీ టి. సీతారాం):— (అ) అధ్యక్షా, హైదరాబాద్ పాతనగరంలో సి.ఎం.గారు పర్యటన జరిపిన విషయం వాస్తవం. పర్యటన జరిపిన తరువాత అక్కడున్న కొన్ని అస్తవ్యస్తమైన రోడ్లను కానీ, డ్రెయిన్స్‌గానీ, గార్బేజ్ లిఫ్టింగ్‌గానీ, ఎలక్ట్రిఫికేషన్ కానీ, టెలిఫోన్ ఎరక్షన్ విషయం కానీ వారి దృష్టికి రావడం జరిగింది. అందుచేత సిస్టం స్ట్రీమ్‌లైన్ చేసూ ఒక యాక్షన్‌ప్లాన్‌ను తయారుచేయడం జరిగింది. తదనుసారంగా.

(ఆ) స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక ప్రాతిపదికపై పాతనగరం ప్రాంతంలో మౌలిక సౌకర్యాలను అభివృద్ధిపరచేందుకు ఆదేశాలను జారీ చేయడమయింది. తదనుసారంగా 1995—96లో స్వల్పకాలిక ప్రాతిపదికపై రూ.218.97 లక్షల విలువగల పనులను మంజూరు చేయడం జరిగింది. అవి అమలు జరుగుతున్నాయి. రూ.100.00 లక్షల మొత్తానికి అంచనాలు తయారవుతున్నాయి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు పాత నగరం గురించి 1995–96వ సంవత్సరంలో స్వల్పకాలిక ప్రాతిపదికపై రు.218.97 లక్షల విలువగల పనులను మంజూరు చేయడం జరిగిందన్నారు. 1995–96వ సంవత్సరము జంట నగరాలలోని రోడ్ల గురించి ఎంత అంచనా వేశారు? ఎంత ఖర్చు పెట్టడం జరిగింది? మరి మున్సిపల్ కార్పొరేషన్‌కు టాక్సేషన్ రూపంలో కానీ, లేక వివిధ రూపాలలో ఆదాయం ఎంత వస్తుంది? ప్రభుత్వం ఏదయినా గ్రాంట్ ఇచ్చిందా?

శ్రీ టి. సీతారాం;– అధ్యక్షా, గౌరవసభ్యులు మాట్లాడుతూ జంట నగరాలలో ముఖ్యమంత్రిగారు పర్యటించిన తరువాత ఏమయినా లోపాలు వెలుపలకు వచ్చాయా అని అన్నారు. కొంత అస్తవ్యస్తంగా వున్న మాట వాస్తవం. దానిమీద ముఖ్యమంత్రిగారు పర్యటన చేసిన తరువాత వచ్చిన లోపాలన్నింటిమీద ఎలా చేయాలనే విషయంమీద ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేయడం జరిగింది. గార్బేజ్ లిఫ్టింగ్‌లో కానీ, డ్రైన్స్ విషయంలో కానీ, సిస్టమాటిక్‌గా చేయడానికి ఇటు మెట్రో వాటర్ వర్క్స్ వాళ్లను, అటు మునిసిపల్ కార్పొరేషన్ వాళ్లను, అలాగే మరి కొన్ని హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్‌ను అందరిని సమన్వయ పరచి ఒక కోఆర్డినేషన్ కమిటీని కార్పొరేషన్ స్థాయిలో వేయడం జరిగింది. అలాగే సర్కిల్ లెవల్‌లో కూడా కోఆర్డినేషన్ కమిటీని వేయడం జరిగింది. దానిమీద యాక్షన్ తీసుకొంటున్నాము. 1995–96వ సంవత్సరానికి రు. 218.97 లక్షల మొత్తం ఈ రోడ్ల ఫార్మేషన్, డ్రైన్స్ వీటన్నిటి క్రింద ఇవ్వడం జరిగింది. దానిమీద స్పష్టమైన ఆదేశాలు అందుకు సంబంధించిన అధికారులకు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు వారు టాక్సేషన్ గురించి అడిగారు. అది ఇంకో సబ్జక్ట్ కాబట్టి సపరేట్ క్వశ్చన్ వేస్తే తప్పనిసరిగా గౌరవ సభ్యులకు సమాచారం ఇస్తాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ముఖ్యమంత్రిగారు పర్యటన చేశారు. ఎందుకు ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు? ఇప్పుడు మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు రంగారెడ్డి జిల్లా మున్సిపాల్టీల ప్రాంతాలలో కాలేదు. ఆ మునిసిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పర్యటన చేస్తున్నారేమో అర్థం కావడం లేదు. ముఖ్యమంత్రిగారు పర్యటన చేసిన ప్రాంతాలలోని రోడ్ల గురించి రు. 218.97 లక్షలు అంచనా వేయడం జరిగింది. ఇక్కడే కాదు. వేరే ప్రాంతాలలో కూడా రోడ్లు అలాగే ఉన్నాయి. మునిసిపల్ కార్పొరేషన్, రోడ్ల గురించి 1995–96వ సంవత్సరంలో ఎంత కేటాయించారంటే ఆ సమాచారం లేదంటే ఎలా? ప్రత్యేకంగా 1995–96వ సంవత్సరంలో రోడ్ల గురించి ఎంత కేటాయించారు? అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ గురించి ఎంత కేటాయించారు? వాటర్ గురించి ఎంత కేటాయించారు? లీకేజ్ అవుతున్న వాటి గురించి ఏమి జాగ్రత్తలు తీసుకొంటున్నారు? సిటీ మొత్తం ఇదే పద్ధతిలో ఉన్నది.

శ్రీ టి. సీతారాం:– అధ్యక్షా, రు.218.97 లక్షలు రోడ్ల మరమ్మత్తుల కోసం అని స్పష్టంగా ఇక్కడ తెలియచేయడం జరిగింది. దీనికి సంబంధించి 1995–96వ సంవత్సరంలో రు.28.11 లక్షల మొత్తాన్ని కేటాయించడం జరిగింది. అందులో ఓల్డ్ సిటీకి సంబంధించి రు.11.10 లక్షలు కేటాయించడం జరిగింది. ఇప్పుడు పనులు జరుగుతున్నాయి. ఆ తరువాత ముఖ్యమంత్రిగారు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తిరుగుతున్నారనేది వాస్తవం కాదు. ఆయన రాష్ట్రం మొత్తం తిరుగుతున్నారు. అక్కడ కూడా

అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంటీ ఎన్నికలు, మునిసిపల్ ఎన్నికలు అయిపోయాయి. అందులో ముఖ్యమంత్రిగారు కంటిన్యూయస్‌గా విజిట్స్ అనేవి సిస్టమాటిక్‌గా పెట్టుకున్నారు. ఆ విధంగా తిరుగుతున్నారు తప్ప ఎన్నికలు జరగలేదు. అందుకోసం తిరుగుతున్నారని గౌరవసభ్యులు అన్నది వాస్తవం కాదు. పాతనగరం అభివృద్ధి పనులలో వాటర్ వర్క్సుకు సంబంధించి మదీనా కాలనీ వజీర్‌పల్లి నీటి అభివృద్ధి పథకం వాటర్ సప్లయ్ లైన్స్ విషయంలో 8 ఇంచీల నుంచి 4 ఇంచీలు కలిగిన పైపులు 7వ వార్డులో వేయడం జరిగింది. అంచనా విలువ రు. 6 లక్షలు. అలాగే బి.బి.కా ఫక్షా వార్డు 19 నీటి అభివృద్ధి పథకం క్రింద వాటర్ సప్లయ్ పైపులైన్స్ సరిదిద్ది నీటిని అభివృద్ధి చేయడం జరిగింది. అలాగే చాంద్రాయణనగర్ 17వ వార్డు నీటి అభివృద్ధి పథకం క్రింద వాటర్ సప్లయ్ లైన్స్‌ను వేసి నీటి సప్లయ్‌ని అభివృద్ధిచేయడం జరిగింది. అది 12 ఇంచీల పైపులు. అంచనా విలువ రు.14.30 లక్షలు. అలాగే రామచంద్రానగర్ 17వ వార్డులో వాటర్ సప్లయ్ లైన్స్‌వేసి నీటిని అందించడం జరిగింది. అలాగే భవానీనగర్ మరియు అమ్మాన్ నగర్‌లలో నీటి అభివృద్ధి పథకం క్రింద 18వ వార్డుకు వాటర్ సప్లయ్ లైన్స్‌కు 18 ఇంచెస్ పైప్స్ వేసి నీటిని సరఫరా చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు పర్యటన చేసి పచ్చిన తరువాత ఏవయితే ప్రభుత్వం దృష్టికి వచ్చాయో వాటినన్నిటిని కూడా రెక్టిఫై చేసి లైన్స్ వేసి వాటర్ సప్లయ్ చేయడం జరుగుతున్నది. అలాగే పాత పట్టణంలోని పనులన్నీ బేకప్ చేయడం జరిగింది. రహదార్లు, రోడ్లు గురించిన సర్కిల్స్ మూడులోను, చార్మినార్, మహారాజ్‌గంజ్, నియోజకవర్గాలకు సంబంధించి వజీర్‌పల్లి, ఫరూక్‌నగర్ మోడల్ కాలనీ, కొండల్‌రెడ్డినగర్, ఫతేదర్వాజా, ఘుడీబజార్, బేగంబజారు, ఫీల్‌ఖానా ఉస్మాన్‌షాహీ, తీగలకుంట, చార్మినార్ బస్‌డిపో, ఇవి సర్కిల్ ఐ కు సంబంధించినవి. సర్కిల్ ఒకటికి సంబంధించి చాంద్రాయణగుట్ట, యాఖుత్‌పురా, మలక్‌పేట....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– రిటన్‌గా ఇవ్వమనండి. టేబుల్‌మీద పెట్టమనండి.

మిస్టర్ స్పీకర్:– వివరంగా అన్నీ యివ్వండి.

శ్రీ టి. సీతారాం:– ఇస్తాను సర్. ముఖ్యమంత్రిగారు పర్యటన చేసిన ప్రాంతాలనే గాకుండా జంట నగరాలకు సంబంధించి, అలాగే జాబ్‌స్కర్వ్‌లో నీటికి ఆని వున్న త్రాగ్మిది మునిసిపాలిటీలకు సంబంధించి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి నిధులు కేటాయించడం జరిగింది. తప్పనిసరిగా వివరాలు సభ్యులకు అందజేస్తాను.

మిస్టర్ స్పీకర్:– వివరాలు అన్నీ జంట నగరాల శాసనసభ్యులకు పంపించండి.

శ్రీ టి. సీతారాం:– తప్పకుండా పంపిస్తాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక ప్రతిపాదికపై పనులు అవుతున్నాయి అన్నారు. ఇది కేవలం పాత పట్టణం గురించేనా? లేకపోతే మొత్తం నగరానికి ఇదే పథకం ప్రకారం తయారు చేశారా? రు.218.97 లక్షలు పాత పట్టణానికి కేటాయించారో దానిలో ఆ పనులు అమలు జరుగుతున్నాయన్నారు. అవి మునిసిపల్ కార్పొరేషన్ నిధులనుంచా లేకపోతే

ప్రభుత్వం ప్రత్యేకంగా ఏమయినా కేటాయించిందా? మొన్నటి వర్షానికి శాసనసభ ఆవరణ లోకి కూడా నీరు వచ్చింది. మంత్రిగారు ఇక్కడ శాసనసభ కమిటీ హాలులో సమావేశం ఏర్పాటుచేశారు. ఆ సమావేశం ఏర్పాటు చేసిన తరువాత మేము ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చిన పనుల గురించి ఎంత డబ్బు కేటాయించారు? ఆ పనులు ఎంత లోపల చేస్తారు?

మిస్టర్ స్పీకర్:– కోదండరెడ్డిగారు తమరు డివియేట్ అవుతున్నారు. క్వశ్చన్ చదవండి. మంత్రిగారు జవాబు చెప్పడానికి ప్రిపేర్ అయితే నాకు ఏమీ అబ్జక్షన్ లేదు. కానీ ఒకసారి క్వశ్చన్ చదవండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– మంత్రిగారు ఇప్పుడే చాలా పెద్ద పంచాంగం చదివారు. చాలా బస్తీలపేర్లు చదివారు. దానికి సంబంధించే నేను అడుగుతున్నాను. ఈ ప్రణాళిక మొత్తం పట్టణానికి సంబంధించి ఏమయినా ఉన్నదా? రు.218.97 లక్షలు మునిసిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన నిధులా, లేక ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారు దయతలచి ఏవయినా ఇచ్చారా?

శ్రీ బి. సీతారాం:– అధ్యక్షా, ఇది మొత్తం జంట నగరాలకు సంబంధించి స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక ప్రాతిపదికపై అక్కడ పని నీడియస్‌నెస్‌ను బట్టి మూడు దశలుగా అభివృద్ధి కార్యక్రమాలను బేకప్ చేయడానికి తయారుచేసినది. అలాగే మొన్న హైదరాబాదుకు సంబంధించిన మేరకు వర్క్స్ బేకప్ చేయడానికి గౌరవసభ్యులతో సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది. దానికి సంబంధించి స్పష్టంగా వారిని రిక్వస్ట్ చేయడం జరిగింది. మొన్నటి వర్షాలకు శాసనసభ్యులు వారి, వారి నియోజకవర్గాలలో డ్యామేజ్ జరిగిన స్పాట్స్, డ్రెయిన్స్ కానీ, రోడ్స్‌కానీ, స్ట్రీట్‌లైట్స్ కానీ, డ్యామేజ్ జరిగిన విషయం మీద నోట్ సబ్‌మిట్ చేయమని రిక్వస్ట్ చేయడం జరిగింది.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– మేము ఎప్పుడో పంపించాము. ఇప్పుడు ఈ రు.218.97 లక్షలు ప్రభుత్వానికి చెందిందా? మునిసిపల్ కార్పొరేషన్‌కు సంబంధించినదా?

శ్రీ బి. సీతారాం:– మునిసిపల్ కార్పొరేషన్ నిధులనుంచి కేటాయించామని చెప్పడం జరిగింది. అవసరం అనుకుంటే, నిధులు చాలవనుకుంటే ప్రభుత్వం ఎంతెనా ఇవ్వడానికి సిద్ధంగా వున్నదని తమద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

8.50 ఉ.

శ్రీ డి. నాగేందర్:– అధ్యక్షా, ఈ జంట నగరాలలో డ్రెయినేజి సిస్టమ్‌ని ఇంప్రూవ్ చెయ్యలేని పరిస్థితులలో, జంటనగరాల ప్రజలను బయటకు పంపాలని సీక్రెట్ రిపోర్టు ప్రభుత్వానికి అందిందా? అయితే డ్రెయినేజి వ్యవస్థను ఇంప్రూవ్ చెయ్యడానికి ఎంత డబ్బు కేటాయించారు? కేటాయించకపోతే ప్రజలను బయటకు పంపాలనేది ఒక అంశం. ముఖ్యమంత్రిగారు హైదరాబాదు సిటీలోను, ఇతర ప్రాంతాలలోను పర్యటించారు. మా నియోజకవర్గంలో కూడా వచ్చారు. న్యూ అఫ్జల్ సాగర్, ఘోషామహల్, బారాదరీ, ఫస్ట్ లాన్సర్ ప్రాంతాలలో వారు పర్యటించారు. అక్కడ రోడ్స్ పరిస్థితి చూసి, అప్పటో్ సుజాతారావుగారు కమీషనర్‌గా ఉన్నప్పుడు అధికారులకు ముఖ్యమంత్రిగారు డైరెక్షన్ ఇచ్చారు. వెంటనే డెవలప్‌చేసి, నెలలోగా రిపోర్టు ఇవ్వమని ఆదేశించారు. దాని మీద ఏం చర్య తీసుకొన్నారు?

శ్రీ బి. సీతారాం:– అధ్యక్షా, సీక్రెట్ రిపోర్టు గౌరవసభ్యులకు వచ్చిందేమో కానీ ప్రభుత్వానికి అటువంటి రిపోర్టు రాలేదు. డ్రయినేజీ సిస్టమ్ బాగాలేకపోవడంవల్ల జంట నగర ప్రజలను బయటకు పంపాలనే విధంగా సీక్రెట్ రిపోర్టు కానీ బహిరంగ రిపోర్టు కానీ మాకు అందలేదు. వారు మూడు ప్రాంతాలు చెప్పారు. దానిమీద ముఖ్యమంత్రిగారు ఆదేశించిన తరువాత, సంబంధిత మంత్రిగా, ముఖ్యమంత్రిగారు ఏ ఏ ప్రాంతాలలో తిరిగి ఏ ఏ వర్క్స్ బేకప్ చెయ్యమని అన్నారో వాటిపై రీసెంట్‌గా మానిటర్ చేసి, ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. ఆ వర్క్స్ ఏ దశలో ఉన్నాయనేది వెంటనే వారికి రిపోర్టు పంపుతాము. సిటీలో గల జంటనగరాల శాసనసభ్యులకు అందరికీ కూడా యాడ్ ఆన్ టు డే, ఏ ఏ వర్క్స్ బేకప్ చేస్తున్నారనేది స్టాటిస్టికల్ రిపోర్టు తమద్వారా గౌరవ సభ్యులకు తెలియపరచడం జరుగుతుంది.

శ్రీ డి. నాగేందర్:– అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్. మంత్రిగారు సీక్రెట్ రిపోర్టు అందలేదని అన్నారు. ఇది ఓపెన్ సీక్రెట్. మొన్న కురిసిన భారీవర్షాలవల్ల రోడ్ల పరిస్థితి ఈ విధంగా ఉంది. డ్రయినేజీ సిస్టమ్ ఈ విధంగా తయారయింది. దీనికి ఏం చర్యలు తీసుకుంటారు? పబ్లిక్ ఓపెన్ సీక్రెట్‌గా భావిస్తున్నారు. ఈ డ్రయినేజీ సిస్టమ్ ఇంప్రూవ్‌మెంట్‌కి ఏం చర్యలు తీసుకుంటారు? ఎప్పుడు వర్షాలు వచ్చినా నీళ్ళు స్టాగ్‌నెట్ అయి ప్రజల రాకపోకలకు ఇబ్బంది అవుతుంది. ముఖ్యమంత్రిగారు తిరిగిన ప్రాంతాల పేర్లు చెప్పాను. వారు వచ్చి ఆరునెలలు అయినా ఇంతవరకు ఎటువంటి చర్యలను తీసుకోలేదు. మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

శ్రీ బి. సీతారాం:– అధ్యక్షా, డ్రయినేజీ సిస్టమ్‌కి సంబంధించి పకడ్బందీగా తీర్చిదిద్దాలని, వారు వెలిబుచ్చిన అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. రీసెంట్‌గా ప్రపంచ బ్యాంకు – వరల్డ్ బ్యాంక్ ఏజెన్సీస్ విషయంలో సంబంధిత అధికారులను కలిసి చర్చించడం జరిగింది. ఇచ్చిన గ్రాంట్స్ చక్కగా ఉపయోగించి, ఎస్టాబ్లిష్ చేసుకోకపోతే డబ్బులు ఇవ్వడం వల్ల ప్రయోజనం ఉండదని వారు అభ్యంతరం చెప్పారు. దానిని దృష్టిలో పెట్టుకుని డ్రయినేజీ సిస్టమ్ బాగుపరచాలని కొన్ని ఎలోకేషన్స్ చేసి, బాగా ఇంప్రూవ్ చెయ్యాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. గౌరవసభ్యులు చెప్పిన ప్రాంతాలలో వర్క్ బేకప్ చెయ్యలేదని అన్నారు. బేకప్ చెయ్యకపోతే తప్పకుండా చర్యలు తీసుకుంటాము. నాకు తెలిసినంతవరకు ఆన్ గోయింగ్‌లో ఉండాలి. లేకపోతే చర్య తీసుకుంటాము.

శ్రీ సి. కృష్ణయాదవ్:– అధ్యక్షా, 1995–96లో పాతపట్నం – కులీకుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్‌కి సంబంధించి ప్రభుత్వం కేటాయించిన దానిలో రోడ్ల వెడల్పు చేసి పని ఆగిన విషయం వాస్తవమా? అయితే ఈ సంవత్సరం రోడ్ల వెడల్పు చేసే కార్యక్రమంపై తీసుకునే చర్యలేమిటి? జంట నగరాలలో రోడ్ల వెడల్పు కార్యక్రమం ఆగినది వాస్తవమే. పెరుగుతున్న ట్రాఫిక్‌ని దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమం ఎప్పటిలోగా చేస్తారు? డబ్బు ఏ ప్రాతిపదికమీద కేటాయిస్తారు?

శ్రీ బి. సీతారాం:– అధ్యక్షా, జంట నగరాలలో ప్రత్యేకించి పాతబస్తీలో ఉండే సమస్య మనందరికీ తెలిసిందే. జనరల్‌గా విశాలమైన రోడ్స్ వెయ్యాలంటే చాలావరకూ ఎన్‌క్రోచ్‌మెంట్స్ తొలగించాలి. ఇదెంత పెద్ద సమస్యగా ఉందో సిటీ శాసన్నసభ్యులకు తెలుసు.

ఎటువంటి డిస్ప్రిబెన్స్ లేకుండా, ప్రజలకు అసౌకర్యం కలగకుండా, ఏ విధంగా వైడెనింగ్ యాక్షన్ ప్లాన్ తయారు చెయ్యమని చెప్పాము· 'కుడా' తరపున ఇవ్వమనీ చెప్పాము· అది రాగానే-ఎలోకేషన్స్ ఇచ్చి రోడ్స్ వైడెనింగ్ టేకప్ చేస్తాము·

శ్రీ సి· కృష్ణయాదవ్:– 15 సంవత్సరాలయింది· ఇప్పటికీ జరగలేదు· లీగల్‌గా ఏవయినా ఉంటే నెగోషియేట్ చేసి, చెయ్యాలి· కోర్టుద్వారా కేసులున్నా కూడా సంప్రదింపుల ద్వారా పరిష్కరించి, చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను·

శ్రీ టి· సీతారాం:– అధ్యక్షా, రోడ్స్ వైడెనింగ్ కోసం వారు చెప్పినట్లు కోర్టులో ఉన్న విషయాలలో కూడా గవర్నమెంట్ రీసెంట్‌గా ఒక పాలసీ పెట్టింది· వీలయినంతవరకు నెగోషియేషన్స్ చేసి, సంబంధిత పార్టీలతో మాట్లాడాలి· ఎం·సి·హెచ్· 'కుడా' అధికారులకు ఇంటిమేషన్ ఇచ్చి, కోర్టు కేసులున్నా, నెగోషియేషన్స్ ద్వారా సత్వరం పరిష్కారం చేసి, పూర్తి చెయ్యాలని ప్రభుత్వం ఆదేశించింది· రు·100 కోట్లు హడ్కోనుంచి లోన్‌కోసం పర్స్యూ చేస్తున్నాము· అది రాగానే పెద్దయెత్తున ఈ రోడ్స్ వైడెనింగ్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది·

Sri Asaduddin Owaisi:- Mr. Speaker Sir, the Hon'ble Minister for Municipal Administration, in his statement, stated that during recent Hon'ble Chief Minister's repeated visits to the Old City, an amount of Rs.218 was sanctioned and various works are under implementation. This is totally untrue and false. I will give you one basic example. In my constituency, when the Hon'ble Chief Minister paid a surprise visit, he had directed the concerned departmental officials to prepare a report on various works that have to be done. As per the directions of the Chief Minister, estimates to the tune of Rs.35.00 to 40.00 lakhs have been prepared, but so far only an amount of Rs.4.5 lakhs has been sanctioned towards road completion and the work has been done. Sir, in Teegala-kunta area which falls in my constituency, no work has been taken-up so far and no grants have been allocated for any work. The Old City comprises four constituencies and more, where the Government has to pay attention on its day-to-day problems. Again, recenetly, the Hon'ble Chief Minister had promised to constitute the Development Co-ordination Committees comprising the Commissioner of M.C.H., as Managing Director, Managing Director of Hyderabad Metro Water Works Dept., the City Police Commissioner, etc. as Members, but so far it has not been materialised. The Hon'ble Chief Minister had also

promised to provide duck system in co-ordination with APSEB, Telephones, R & B etc., Inspsite of his promise, it has not been done and there is no coordination between various departments causing hardships to the people of Twin Cities. There is also no proper drainage system int he City and wherever the Chief Minister visited he came across many leakages. Notwithstanding his directions to the concerned officials, there is no improvement and progress as far as civic amenities are concerned.

9.00 ఉ: శ్రీ బి. సీతారాం:– స్పీకర్ సార్, సి.ఎం.గారు పర్యటన చేసిన తరువాత స్పష్టమైన ఆదేశాలు యివ్వడం జరిగింది. 2 కోట్ల 18 లక్షలు ఎలాట్‌చేయడం జరిగింది. గౌరవసభ్యులు : తనదుద్దీన్ ఓవైసీగారు చెప్పారు. మా కానిస్టిట్యుయెన్సీలో 5 లక్షల వర్కు తప్ప ఇంకేమీ పికప్ చేయలేదన్నారు. Sir, I have already read-out the list of places where the works have been taken-up by the Municipal Corporation of Hyderabad. If there is any such case, you kindly bring it to the notice of the MCH or to me for further action.

మిస్టర్ స్పీకర్:– పాస్ ఆన్ చేయండి?....

శ్రీ బి. సీతారాం:– మిగిలిన డబ్బులు ఎక్కడెక్కడ పెట్టారని అడిగారు. స్పష్టంగా వారికి ఇన్‌ఫామ్ చేయడం జరిగిందని తమద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– కోఆర్డినేషన్ కమిటీ గురించి...?

శ్రీ బి. సీతారామ్:– Sir, Co-ordination Committees are already there and it was raised during the recent meeting.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– పాతబస్తీలో ముఖ్యమంత్రిగారు యీ విధంగా ఎన్నో ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది. దాని ఫలితంగా ఎన్ని కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయో చెప్పలేదు. నంబరు ఆఫ్ పికిట్స్ ఎన్ని? రెండవది–ముఖ్యమంత్రిగారు ఆకస్మిక తనిఖీచేసే సందర్భంగా ప్రకటనకు ప్రయారిటీ ఇస్తారా? మంత్రిగారి పర్యటన చేస్తే ప్రయారిటీ ఇస్తారా? అధికారులు, వారి యిచ్చిన నివేదికలకు ప్రాధాన్యత ఇస్తారా? దేనికి ఇస్తారు? మూడవది – ఆకస్మిక తనిఖీ నిన్న ముఖ్యమంత్రిగారి పర్యటన కరీంనగర్‌లో జరిగింది. 'సిరికెన్ చెప్పుడు – అన్నట్లు ఇంతో చెప్పకపోయినా, శాసనసభ్యులకు చెప్పే అవకాశం వున్నదా లేదాయని తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ క్వశ్చన్ ఆకస్మిక సందర్శనకు సంబంధించింది. ప్రయారిటీ దేనికి వస్తుంది? ముఖ్యమంత్రిగారి పర్యటన సందర్భంగా నిర్ణయాలు తీసుకునే వర్కుకు ప్రయారిటీ వుంటుందా? మంత్రిగారు పర్యటన చేస్తే ప్రయారిటీ వుంటుందా? వాట్ యీజ్ ది బేసిస్ ఫర్ ఇట్? పాత బస్తీలో నో డెవలప్‌మెంట్ అని ఓవైసీగారు చెప్పినట్లుగా ఏదో తప్పుడు అభిప్రాయం కలుగుతుంది.

శ్రీ బి. సీతారాం:– శ్రీ విద్యాసాగరరావుగారు అడిగారు. యంత్రాగాన్ని అప్రమత్తం చేయడానికి విజిట్స్ చేయడం జరుగుతోంది. విజిట్స్ కార్యక్రమం ద్వారా వారి కార్యక్రమంలో వారికి డైరెక్షన్ యివ్వాలనే దృక్పథంలో వున్నది. ముఖ్యమంత్రిగారు ఎన్నిసార్లు వేశారని అడిగారు. వారు వేసినట్టువంటి ప్రశ్న ముఖ్యమంత్రిగారు విజిట్‌చేస్తే ప్రాధాన్యత ఇస్తారా? మంత్రిగారు విజిట్‌చేస్తే ప్రాధాన్యత ఇస్తారా? బడ్జెట్ వుందాయని అడిగారు. రెగ్యులర్ బడ్జెట్ ఏమీ లేదు. ముఖ్యమంత్రిగారు పర్యటనలో బయటకు వచ్చిన అంశాలు ఏవి అయితే వున్నాయో వాటిమీద ప్రభుత్వపరంగా కావలసినంత ఏమౌంటు యివ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. ఇప్పుడు యీ ఓట్ ఆన్ అకౌంట్, హైదరాబాదు సిటీకే, ఇంటనగరాలను టూర్ చేసిన తరువాత 10 కోట్ల రూపాయలు అదనంగా ప్రభుత్వం యివ్వడం జరిగింది. రోడ్ల నిర్మాణంకోసం విడుదలచేయడం జరిగిందని తమద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, మంత్రిగారు సెలవిచ్చారు. ముఖ్యమంత్రిగారు అకస్మిక తనిఖీకి సంబంధించి ప్రియారిటీ ఇస్తామన్నారు. దీనికి విడ్డానా బడ్జెట్‌లో ఎలాట్‌మెంటు ఉందా? ఈ అకస్మిక తనిఖీలకు సంబంధించినటువంటి దానికి ప్రత్యేకమైన కేటాయింపులు ఉన్నాయా? ఏదీ కేటాయింపులు లేకుండా వుండదు. పబ్లిసిటీ, బడ్జెట్ ప్రొవిజన్, రూల్స్ కొన్ని ఏమైనా వున్నాయా?

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– సార్, పాత బస్తీగాని, ట్విన్‌సిటీస్ గాని ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత చాలాసార్లు విజిట్‌చేశారు. అందుకు నేను ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. ఎందుకంటే, నేను కూడా యీ శాసనసభలో 19 సంవత్సరాలనుంచి వుంటున్నాను. ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి ఇంత శ్రద్ధ తీసుకోలేదు. దాని గురించి నేను అభినందిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు రావడంవల్ల పనులు జల్దీ అయ్యాయి. చీఫ్ మినిస్టర్‌గారు వచ్చిన తరువాత లాస్ట్ ఇయర్ నా నియోజకవర్గంలో, యాకుత్‌పురా కాన్‌స్టిట్యుయెన్సీలో రెండున్నర కోట్ల శాంక్షన్ అయింది. పని కూడా కంప్లీట్ అయింది. ఈసారి కూడా ఇప్పుడు వచ్చిన తరువాత ఓల్డ్ సిటీ, నా నియోజక వర్గంలో వన్ క్రోర్ రుపీస్ ఎడ్వాన్స్ ఇచ్చారు. The Hon'ble Chief Minister had announced this in the recent Press Conference and also directed the concerned departmental officials on the duty to prepare the estimates of works. నేను చెప్పేది ఏమిటంటే, కులీకుతుబ్‌షాకు పర్మనెంటు ఫండ్సులేవు. శ్రీ ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు విజిట్ చేసినపుడు ఏడున్నర కోట్ల ఇచ్చారు. తరువాత నాలుగున్నర కోట్ల అయింది. ఆ నాలుగున్నర కోట్ల కూడా ఇవ్వడం లేదు. ఆ డబ్బులు ఇస్తే యీ రోడ్లను వైడెన్ చేయడం జరుగుతుంది. కులీకుతుబ్‌షాకు శ్రీ రమణాచార్‌గారు వున్నారా, ట్రాన్స్‌ఫర్ అయ్యారా? ఏమీ కథ? దాని గురించి చెప్పాలి. వారికి ఎడిషనల్ ఛార్జ్ యిచ్చి కులీకుతుబ్‌షా డెవలప్‌మెంటు అథారిటీకి రెగ్యులర్‌గా బడ్జెట్‌లో ఫండ్సు యివ్వాలి. దాని గురించి క్లియర్‌కట్‌గా చెప్పలేదు. రమణాచారిగారిని పెట్టి వారితో పని తీసుకుంటే మంచిది.

శ్రీ బి. సీతారాం:– అధ్యక్షా, గౌరవసభ్యులు ఏది అయితే తెలియపరిచారో అవి కొన్ని ఎస్సిమేట్స్‌లో వున్నాయి. కొన్ని టేకప్ చేయడం జరిగింది. కొన్ని వివిధ దశల్లో

వున్నాయి. కులీకుతుబ్‌షా డెవలప్‌మెంటు అథారిటీ ఆఫీసర్ శ్రీ రమణాచారిగారిని యిప్పుడు యూత్ సర్వీసెస్‌కు వేయడం జరిగింది. తప్పనిసరిగా, త్వరలోనే ఎడిషనల్ ఛార్జ్ ఇవ్వడం జరుగుతోంది. కులీకుతుబ్‌షాకు ఈసారి పెద్ద స్థాయిలో ఫండ్స్ ఇవ్వాలనే ఆలోచన ముఖ్యమంత్రిగారు చేస్తున్నారు. ఓల్డ్ సిటీని ప్రత్యేకశ్రద్ధతో డెవలప్ చేయాలనే ఆలోచనతో ముఖ్యమంత్రిగారు వున్నారు. 10 కోట్లు ఇచ్చాము. ఇంకా అవసరం అమకుంటే, పనుల విషయంలో ప్రభుత్వం డబ్బులు యిచ్చి బేకప్‌చేయడం జరుగుతుందని మీద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ కె. బాపిరాజు:– అధ్యక్షా, మంత్రిగారు చాలా విషయాలు చెప్పారు. పర్యటనల వల్ల కలిగొచ్చేది ఏమీ లేదు. కావలసిన నిధులు కావాలి. ఎన్నో కార్యక్రమాలు చెపుతున్నారు. 10 కోట్లు ఇచ్చారని అన్నారు. ఇంకో నూతన వాతావరణం ఏర్పడుతున్నది. తమద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటే, స్పెసిఫిక్‌గా రోడ్ల గురించి ముఖ్యమంత్రిగారు చేశారు కాబట్టి, టోటల్ లెంగ్త్ ఎంత వున్నది? మానిటర్, మెయిన్‌టెయిన్ చేయడానికి ఎంత అవసరం? దానిని రెనోవేట్ ఫ్రెష్‌చేయడానికి ఎంత అవసరం వున్నది? టోటల్‌గా, కేటాయించిన బడ్జెట్ 218 లక్షలు ఏమి బడ్జెట్. అది కాకుండా ప్రత్యేకంగా స్పెసిఫిక్‌గా, క్లెమ్‌బౌండు ప్రోగ్రామ్ వున్నదా? శ్రీ విద్యాసాగరరావుగారు చెప్పినట్లు, ముఖ్యమంత్రిగారి పర్యటనలో పనులకు ప్రయారిటీ ఇస్తారా? మంత్రిగారి పర్యటనలో పనులకు ప్రాధాన్యత ఇస్తారా? అంటే ఒరిజినల్‌గా యివి ప్లానా ఏమిటి అని అడుగుతున్నారు. యివి ప్లానును ప్రక్కన పెట్టి చేయడం జరుగుతుందా అని అడిగారు. మొన్న కూడా బిల్లు పాసుచేసుకుని పోతున్నారు. పన్నులు వస్తున్నాయి. మొన్నటిదాకా దోమల బాధ వుండేది. దోమలను కంట్రోలు చేయడానికి ఏమి చేస్తున్నారు? నిద్ర పోవడానికి వీలులేదు. పిల్లలు చదువుకోలేకుండా వున్నారు. ఆఖరి ఛాన్సు ఇచ్చారు కాబట్టి, అది కూడా చెప్పండి.

9.10 ఉ. శ్రీ బి. సీతారాం:– అధ్యక్షా, గౌరవసభ్యులు బాపిరాజుగారు అడిగారు. రోడ్స్ నిర్మాణంకోసం ఆల్‌రెడీ రు.100 కోట్లకు మనం ఎస్టిమేట్స్ తయారుచేశాము. వాడ్కోద్వారా లోన్ కంపొనెంట్ క్రింద తీసుకుని, ఆ కార్యక్రమాన్ని బేకప్ చెయ్యడానికి ప్రభుత్వం ఒక పథకం తయారు చేసింది. ఆ ప్లాన్ ప్రాగానే తప్పకుండా బేకప్ చెయ్యడం జరుగుతుంది. ముఖ్యమంత్రిగారు పర్యటించిన ప్రాంతాలలో వచ్చినవాటిని వేల్నెనంత వరకూ కార్పొరేషన్ ఫండ్స్‌లో డెవర్ట్ చేస్తాము. లేదా అవసరమయితే ప్రభుత్వమే యాక్సిపిటీస్ బేకప్ చేయడానికి ఫండ్స్ రిలీజ్ చెయ్యడానికి ఇప్పటికే రు.10 కోట్లు ఇచ్చాము. అవసరమయిపతే ఇంకా ఇచ్చే ప్రయత్నం చేస్తాము. చివరిగా దోమల గురించి చెప్పారు. స్పష్టంగా వారు వ్రాసి నాకు ఇచ్చారు. ఘోషామహల్, ఇంకా కొన్ని ప్రత్యేకమైన ప్రాంతాల గురించి చెప్పారు. ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. యాక్సిపిటీ బేకప్ చెయ్యడం జరుగుతుంది.

AGENCY ALLOWANCE IN GIRIJAN AREAS

103-

*2542-Q.-Sarvasri P. Singanna Dora (Polavaram) and J.Babaji Rao (Gopalapuram):- Will the Minister for Finance be pleased to state:

(a) whether it is a fact that the agency allowance being paid to the employees working in some vaillages in Girijan areas, has been cancelled;

(b) whether it is a fact that the employees are declining to work in Girijan Villages due to the cancellation of the Agency Allowance;

(c) the number of vacancies that have been arisen in different catagories due to the impact of the cancellation of the said allowance;

(d) if so, the steps taken by the Government to fill up the vacancies; and

(e) the time by which the vacancies will be filled up?

Minister for Fiannce (Sri P. Ashok Gajapathi Raju):- (a) No.

(b) Does not arise.

(c) Does not arise.

(e) Does not arise.

శ్రీ పి. సింగన్నదొర:– అధ్యక్షా, మంత్రిగారి సమాధానం చాలా హాస్యాస్పదంగా ఉంది. ఏజెన్సీలలో ఎలవెన్స్‌లు ఇవ్వడంలేదు. కానీ మంత్రిగారి సమాధానంలో నో అని ఉంది. అయితే ఎలవెన్స్‌లు ఇస్తుంటే ఈ రోజు వరకూ ఎందుకు అందలేదు? కారణాలు ఏమిటి? ఖాళీల గురించి ఉత్పన్నం కాదన్నారు. వివిధ కేటగిరీలలో ఏజెన్సీ ఏరియాలలో వేకెన్సీలున్నాయి. ఉపాధ్యాయులు లేరు. లెక్చరర్లు లేరు. డాక్టర్లు, పి.డి.ఓ.లు, పి.ఎం.వో.లు లేరు. అడిగిన ప్రశ్నలకు ఈ విధంగా ఉత్పన్నం కాదని సమాధానం ఇవ్వడం సమంజసం కాదు. మంత్రిగారు వివరణ చెప్పవలసిన అవసరం ఉంది.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, if you read the question "(A) whether it is a fact that the agency allowance being paid to the employees working in some villages in

Girijan areas, has been cancelled", I saide 'No'. We have not cancelled. Last payment were made till 28.8.96. There is no decision subsequently. There are four types of allowances available to the employees in agency areas like bad climate allowance, special compensatory allowance to these working in scheduled areas, rent free quarters, additional H.R.A. to those working in tribal areas and hill station allowance. From time to time the Government is considering these things. No cancellations have taken place.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, చాలా షెడ్యూల్ ఏరియాస్‌లో ఆందోళన జరిగింది. మంత్రిగారికి తెలుసు. చాలా జిల్లాలలో జరిగింది. నా వద్దకు కూడా వచ్చారు. మీ వద్దకు కూడా వచ్చారు. ఖమ్మం, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, వైజాగ్, ఆదిలాబాదు ఏజెన్సీ ఏరియాస్‌లో పనిచేసే వారికి ఏజెన్సీ ఎలవెన్సును సర్వీస బెనిలో ఇవ్వక పోవడం, క్యాన్సిల్ చెయ్యాలనే ఆలోచన ఉన్నందువల్ల, వారు ఆందోళనతో నిరాహార దీక్షలు చేశారు. మేము వారిని అడ్వైస్ చేశాము. వారి అభిప్రాయం వారికి ఉంది. చాలా కాలంనుంచి ఇవ్వడం లేదు. షెడ్యూల్ ఏరియాస్‌కు కొత్త ప్రాంతాలు కూడా కలిసాయి. వీటికి కూడా ఈ సౌకర్యాలు విస్తరించే ఆలోచన ఉందా?

Sri P. Ashok Gajapathi Raju:- I have already mentioned that payments were made till 28.8.96. In that way there is a gap all these days. The other matters are under consideration of the Government.

Sri P. Nageswara Rao:- Why they have stopped from the last six months?

Sri P. Ashok Gajapathi Raju:- There are certain allowances which are under consideration, just like the bad climate allowance. We should also know that what is bad in the climate. So, there are certain cases that are involved. Government is considering. That is why they have been stopped.

శ్రీ కె. చిట్టినాయుడు(పాడేరు):- అధ్యక్షా, ఏజెన్సీ ఏరియాలలో ఉండే ఉద్యోగులకు వసతులు ఇస్తున్నామన్నారు. కానీ చాలా మందికి వసతులు లేవు. విశాఖపట్నంలో చాలా పోస్టులలో లెక్చరర్లు, టీచర్లు డాక్టర్లు ఉన్నారు. నెలన్నరగా ధర్నాలు చేస్తున్నారు. మనకి తెలిసిన విషయమే. మంత్రిగారి సమాధానం సరిగ్గా లేదు. ఇక్కడ పనిచేసేవారికి ఎంత ఖర్చు పెడుతున్నారు? ప్రభుత్వం తరపున గిరిజన సహకార సంస్థ ఉంది. ఎలక్ట్రిసిటీ బోర్డు ఉంది. వారికి కూడా ఏజెన్సీ ఎలవెన్సులిస్తున్నారు. ఆర్.టి.సి. వారికి ఇవ్వడం లేదు. ఈ ప్రాంతాలలో పనిచేసే ఆర్.టి.సి. వారికి కూడా ఇస్తారా?

మిస్టర్ స్పీకర్:– డీటెయిల్డ్ ఆన్సర్ ఇచ్చారు.

(ఇంటరప్షన్)

శ్రీ పి. పురుషోత్తమరావు:– లేదండీ.

Sri P. Ashok Gajapathi Raju:– Roughly about Rs.25 crores have been spent every month on these allowances. The Hon'ble Member has talked about the vacancies in Visakhapatnam. All these require comprehensive thinking. This is being done.

శ్రీ పి. పురుషోత్తమరావు:– అధ్యక్షా, మంత్రిగారు మొదటిప్రశ్నకు లేదు అన్నారు. కానీ ఏజెన్సీ ప్రాంతాలలో గత ఆరు మాసాలుగా జీతాలు చెల్లించడం లేదు. ఎంతోమంది ఉద్యోగులు రాస్తారోకోలు, ధర్నాలు, ఆందోళనలు చేస్తున్నారు. ఆరు మాసాలుగా అలవెన్సులు ఇవ్వకపోవడానికి కారణమేమిటి? భవిష్యత్తులో వీటిని ఆపే ఆలోచన ఉందా? ఎరియర్స్‌ను ఎప్పటివరకు ఇస్తారు? అలవెన్సులు రద్దుచేసే ఆలోచన లేదు. ఫలానా సమయానికి ఎరియర్స్‌ను ఇస్తాము అనే హామీని ఇస్తారా?

Sri P. Ashok Gajapathi Raju:– The whole gamut is under consideration of the Government. That is what, I have submitted.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. పురుషోత్తమరావు:– ఎగ్జామినేషన్ ఏమిటండీ? నో సర్; ఇది భావ్యం కాదు. ఒకవ్వెపున లేదు అంటారు. ఇంకోవ్వెపున ఎగ్జామినేషన్ అంటారు. సర్వెన సమాధానం రాకపోతే ఎట్లా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– పాయింట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ సర్. మంత్రిగారు ప్రొసీడింగ్స్ చూస్తున్నారా, లేదా? జీరో అవర్‌లో దీని గురించి సంబంధిత మంత్రిగారిని అడగడం జరిగింది. మండల హెడ్‌క్వార్టర్స్‌లో తప్ప టీచర్లు, డాక్టర్లు, ఎం.ఆర్.వో.లు ఉండడానికి ఏజన్సీ ఏరియాలలో వసతిలేదు. రెంటెడ్ హౌసెస్‌లో ఉంటూ బస్సులలో ప్రయాణం చేసి వస్తున్నారు. వారికి డిసీజెస్ వస్తున్నాయి. గిరిజన శాఖమంత్రిగారు పర్‌ఫెక్ట్ ఆన్సర్ ఇచ్చారు. వెంటనే అలవెన్స్‌లను చెల్లిస్తామని రికార్డులో ఉంది. ఫైనాన్స్ మినిస్టర్‌గారికి ఈ ప్రశ్న పోగా ఇటువంటి వైరుధ్యం వచ్చింది. మంత్రిగారు హామీ ఇచ్చిన తరువాత ఈ విధంగా వస్తే ఏమనాలి? వారు రెండుసార్లు చెప్పారు. పొరపాటు జరిగింది. వెంటనే ఇస్తామని ఆ మంత్రిగారు అన్నారు. ఆ మంత్రిగారు వేరు. ఈయన వేరు. జీరో అవర్‌లో చెప్పే మంత్రి వేరు. ఫైనాన్స్ మినిస్టర్ వేరు. ఇది సర్వెన పద్ధతి కాదు. ఈ మంత్రిగారి సమాధానం సరిగ్గా లేదు. ముఖ్యమంత్రిగారికో, గిరిజనాభివృద్ధి శాఖ మంత్రిగారికో ఇవ్వాలి. ఈ సెషన్‌లోనే వారు హామీ ఇచ్చారు కనుక, వారు ఇచ్చిన హామీని ఏ విధంగా అమలుచేస్తారు?

9.20 ఈ. Sri P. Ashok Gajapathi Raju:- I have already answered that this is not cancelled. I have also said that till 28.8.96 payments have been made. Subsequently no payment has been made. I have also said that Rs.25 crores is being expended per month on these allowances approximately. I have said that the whole gambit is examined by the Government and nothing is cancelled till now. He said that payments have to be made and vacancies have to be filled. We will look into all these aspects and we will try to see that everything is filled up properly.

శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, ఏజెన్సీ ప్రాంతానికి చెందిన వాళ్లు కూడ మాట్లాడవద్దా?

Mr. Speaker:- There are other members also. They have to ask questions.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు(సిరిసిల్ల):- ఈ ప్రశ్న డ్రైబల్ ప్రాంతాల్లోని ఉద్యోగస్తులకు ఇచ్చే ఏజెన్సీ అలవెన్సులకు సంబంధించినది. గతంలో ఇదే ప్రశ్నపై మంత్రిగారు సమాధానం చెబుతూ ఇచ్చిన ఎస్యూరెన్సుకు, ఇప్పుడు మంత్రిగారు చెపుతున్న దానికి విరుద్ధం కనపడుతున్నది. దయచేసి ఈ క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేసి, దీనిపైన సమగ్రమైన సమాచారం తెప్పించుకొని, విధాన నిర్ణయం చేయమని మనవిచేస్తున్నాను.

Mr. Speaker:- Still time is there.

Sri P. Ashok Gajapathi Raju:- I have already submitted. I have given the factual position.

Sri Ch. Rajeswara Rao:- It is incomplete answer. Incompleteness has come because the Government is in the process of taking a decision. Will the Government take decision and implement it early?

శ్రీ పి. పురుషోత్తమరావు:- ఇది మాకు చాలా ఇంపార్టెంట్ సమస్య.

Mr. Speaker:- This is important for everybody, not only to you. It is not good.

(Interruptions)

He is saying that it is not important to other members. Is it important to Purushothama Rao? This is not good. Let other Members also ask. They have risen. I should permit them also.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఇది అందరికీ ఇంపార్టెంట్ క్వశ్చన్. ఇంతకు ముందే సిటీఢోడ్స్. విషయం వచ్చినపుడు, సిటీకి చెందని సభ్యులు కూడ మాట్లాడారు. దాంట్లో తప్పేమీలేదు.

గిరిజన ప్రాంతాల్లో ఏజెన్సీ అలవెన్స్ ఇచ్చే విషయం చాలా ముఖ్యమైనది. ప్రభుత్వోద్యోగులు, కార్పొరేషన్ల ఉద్యోగస్తులు అక్కడ పనిచేయడం చాల కష్టం. డాక్టర్స్ కూడ అక్కడకి పోవడం లేదు. అందువల్ల డాక్టర్స్‌కు స్పెషల్ అలవెన్స్ ఇచ్చి అక్కడకు పంపుతున్నట్లు చెపుతున్నారు. అలాగే ఇతర ఉద్యోగస్తులకు కూడ ఇవ్వాలి. నేను మనవి చేసేదేమిటంటే, గిరిజన సంక్షేమ శాఖామంత్రి ఇదే సెషన్‌లో ప్రభుత్వోద్యోగస్తులకు ఏజెన్సీ అలవెన్సు ఇస్తున్నాం. దానినే కంటిన్యూ చేస్తున్నామని చెప్పాలి. అయితే ఎందుకు ఇప్పుడు ఇవ్వడం లేదు? దానిని ఎందుకు కంటిన్యూ చేయరు? గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగస్తులకు ఏజెన్సీ అలవెన్సు ఇవ్వకపోతే, అక్కడి గిరిజనులు చాల ఇబ్బందులు పడతారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతుల గురించి వెల్ఫేర్ యాక్టివిటీస్ తీసుకొంటున్నామని చెప్పేవాళ్లు ఈ అలవెన్సు ఇవ్వకపోతే, ప్రభుత్వోద్యోగస్తులు అక్కడకు వెళ్లరు. దానివల్ల గిరిజనులకు సంబంధించి వెల్ఫేర్ యాక్టివిటీస్ ఎవరు చేస్తారు సార్? గవర్నమెంట్ మెషినరే అక్కడకు వెళ్లి పనిచేయవలసి ఉంటుంది. ఈ ఏజెన్సీ అలవెన్సు తీసే ఆలోచన ఏమైనా ఉందా ప్రభుత్వానికి? అదైనా చెప్పమనండి. ఇవ్వకపోతే, ఇవ్వం అని చెప్పండి. ఉద్యోగస్తులే పోతే పోతారు. ఇవ్వం అని చెపితే చెప్పండి.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:– స్పీకర్ సార్, ప్రభుత్వోద్యోగులను తీసివేయడానికి ఎవరూ ఆలోచించడం లేదు. దటీజ్ ఓన్ యాంగిల్. సార్, జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడుతూ...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ప్రభుత్వోద్యోగస్తులను తీసివేయడం గురించి కాదు నేను అన్నది, ఏజెన్సీ అలవెన్స్ తీసేస్తారా? తీసేస్తే చెప్పమన్నాను...మంత్రిగారికి అర్థం అయినట్లుగా లేదు. డాక్టర్స్‌కు అలవెన్స్ పెంచి, గిరిజన ప్రాంతాలకు పంపుతున్నట్లుగానే, వీరికి కూడ ఇవ్వమని చెప్పాను.

Sri P. Ashok Gajapathi Raju:–

(Interruptions)

Am I permitted to speak. I need your protection Sir. He asked clearly whether the doctors' allowance in Girijan areas will be increased as an incentive for them to practise there. That is what I have understand. I have already mentioned that all these aspects will be looked into by a Committee. They have to decide. This is not the first time that there has been a gap. After decisions have been arrived at they will be paid the arrears. Nothing has been cancelled. Everything is under examination.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– సార్, సార్, అయన చెప్పింది తప్పు. నేను డాక్టర్స్ గురించి చెప్పలేదు. వారికి ఇస్తున్నట్లుగానే ప్రభుత్వోద్యోగులకు కూడ ఇవ్వమని చెప్పాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ఇక మేము అడిగే పని లేదా?

మిస్టర్ స్పీకర్:– చెప్పండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– సార్, చిన్న మనవి, ఏజెన్సీ ఏరియాల్లో స్పెషల్ అలవెన్స్ ఇవ్వకపోతే డాక్టర్స్ కొంతమంది, పోవడం లేదు. దాని గురించి చెప్పాను, కాని అక్కడ పనిచేసే వారికి ఇవ్వకపోతే ఎట్లా? నేను మనవిచేసేదేమిటంటే అధ్యక్షా, రాజేశ్వరరావుగారు మంచి సజెషన్ ఇచ్చారు. ఇంతకు ముందు గిరిజన సంక్షేమ మంత్రిగారు ఒక సమాధానం ఇచ్చారు. ఇప్పుడు ఫైనాన్స్ మినిస్టర్‌గారు ఇంకొక ఆన్సర్ ఇస్తున్నారు, అధ్యక్షా, దయచేసి ఈ ఇద్దరు మంత్రులు ఒక దగ్గర కూర్చొని మాట్లాడుకొని, అసెంబ్లీకి రమ్మన మనండి. ఏదైనా సరైన జవాబు చెప్పమనండి. పరస్పర విరుద్ధమైన జవాబులవల్ల ప్రజల్లో, ఉద్యోగస్తుల్లో అనుమానాలు వస్తున్నాయి. కాబట్టి ఈ క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేయండి దయచేసి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, గౌరవ ఆర్థిక మంత్రిగారికి ఉన్న లాజిక్ మాకు తెలియకపోవచ్చు. కాని మేము మనవిచేసేదేమిటంటే, మేము చాల స్పష్టంగా ప్రశ్న వేశాం. గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ఉద్యోగస్తులకు చెల్లిస్తున్న అలవెన్స్ ఆపు చేశారా? అని, దానికి "లేదండీ" అన్నారు. ఏజెన్సీ అలవెన్స్ రద్దు చేసినందువల్ల గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగస్తులు పనిచేయడానికి అయిష్టత చూపుతున్నారా అంటే, " ఆ ప్రశ్న ఉత్పన్నం కాదు" అన్నారు. ఇట్లా వరుసగా మంత్రిగారి సమాధానాలు చూస్తూఉంటే, ఏ ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పలేదు. మీరు ఆపుచేయకపోతే, ఆపుచేయలేదని చెప్పండి, ఇస్తున్నాం అంటే ఇస్తున్నాం అని సూటిగా సమాధానం చెప్పండి. కాని ఈ రకంగా... అధ్యక్షా, మంత్రిగారు లేచారు. నాకు రక్షణ కల్పించండి... వారు వెంటనే లేచారు బహుశా అలవెన్స్ ఇస్తామని అనౌన్స్ చేస్తారనుకొంటున్నాను... కాబట్టి మీరు మేము వేసిన ప్రశ్న అర్థం చేసుకొని, సభ్యులయొక్క మనోగతాన్ని అర్థం చేసుకొని, ఈ క్వశ్చన్‌ను వాయిదావేసి పరిశీలనీయండి. మంత్రిగారు జీరో అవర్‌లో ఇస్తామన్నారు. మీరు సూటిగా చెప్పకుండా, ప్రక్కదోవ పట్టించే విధంగా సమాధానం చెప్పడం న్యాయం కాదు. ఎందుకంటే ఉద్యోగస్తులలో ఆందోళన కలుగుతున్నది. ఆరు నెలలనుండి అలవెన్స్ లేదు. అంటే మంత్రిగారికి భేమకుట్టినట్లుగా కూడ లేకపోవడం ఏమి అన్యాయమండీ? అయ్యా, మీరు ఇస్తున్నారా? లేదా క్లియర్‌గా చెప్పడం లేదు. మేము ఏమనుకోవాలి? దయచేసి మీరైనా క్లారిఫికేషన్ ఇవ్వి, ఈ ప్రశ్నను వాయిదావేసి, తరువాత సమగ్రంగా పరిశీలనీయండి.

మిస్టర్ స్పీకర్:– ట్రైబల్ వెల్ఫేర్‌కు సంబంధించి డిమాండ్స్ వచ్చినపుడు చెప్పండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– క్వశ్చన్‌కు, డిమాండ్స్‌కు సంబంధం ఏమీటండీ? క్వశ్చన్ అవర్ యొక్క డిమాండ్ ఇక ఏముందండీ?

Mr. Speaker:- You have got every right to ask. I am not doubting it. But there are the Demands also. There is Tribal Welfare Demand, Education Demand are there. You can speak about these issues when those Demands are taken up.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- గిరిజన శాఖ మంత్రిగారు వారి డిమాండ్ చర్చకు వచ్చినపుడు వారు చెపుతారు. ఇప్పుడు ఈ క్వశ్చన్ ఫైనాన్స్ మినిస్టర్ దగ్గరకు వెళ్ళింది కాబట్టి అయన్ని చెప్పమనండి. డిమాండ్స్‌ల కన్సర్న్డ్ మినిస్టర్ సమాధానం చెపుతాడు. ఇంతకుముందు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఇస్తామన్నాడు. ఆర్థికశాఖ మంత్రిగారు ఇప్పుడు "లేదండీ" అని చెపుతున్నారు.

మిస్టర్ స్పీకర్:- అయన "లేదండీ" అని అనలేదు. కన్సిడరేషన్‌లో ఉందని చెప్పారు.

శ్రీ వంకా సత్యనారాయణ:- అయన దగ్గరే తాళం చెవులుంటాయి. ఇనుపపెట్టెను తెరవమనండి.

9.30 ఉ. Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, through you, I request the Hon. Members to bear with me and allow me to complete. If they have anything, I am willing to clarify. There appears to be a slight misunderstanding. Nobody's salary is stopped. Everybody's wages are paid...

(Interruptions from Opposition benches)

Mr. Speaker:- Let him complete. (Addressing the Minister for Finance) They are asking about the allowance.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, జీతం కాదండీ మేము చెప్పేది.

శ్రీ పి. పురుషోత్తమరావు:- శాలరీ కాదండీ.

Mr. Speaker:- Let him complete.

Sri P. Ashok Gajapathi Raju:- Nobody's salary is being stopped. I request the Hon. Members to bear with me. There is feeling cutting across party lines that RTC employees are not being given; some employees have been given and some have not been given. This type of things are coming. All this is under consideration. The risk allowances were paid till 28.2.1996. These allowances are of the order of Rs.25 crores. After that date it has not been paid. They are under examination. The whole gamut is under examination.

(Interruptions)

Mr. Speaker:- Let him complete.

శ్రీ పి· పురుషోత్తమరావు:- ఎలవెన్సు యివ్వలేదని మేమంటూవుంటే, శాలరీ అంటారేమిటండీ ఆయన?

శ్రీ నిహార్· విద్యాసాగరరావు:- చెప్పిందే చెబుతున్నారు సార్·

మిస్టర్ స్పీకర్:- ఆయన సమాధానం పూర్తికాలేదు· పూర్తి చేయనివ్వండి·

Sri P. Ashok Gajapathi Raju:- These allowances are paid roughly in 9 districts. 107 mandals and 4972 villages. This is where these allowances are paid. Some Hon. Members are seeking extension and asking that other areas also should be covered. We have not cancelled anything. All this is under consideration of a Committee. Government is not going to remove any employee. Hon. Members need not worry about it. As soon as a decision has been arrived at, that decision will be implemented.

శ్రీ పి· రాములు(అచ్చంపేట):- అధ్యక్షా, నా నియోజకవర్గం నల్లమల ఏజన్సీ ప్రాంతంలో 30 గ్రామాలున్నాయి· అక్కడ 10 రోజుల నుంచి వెటర్నరీ డాక్టర్లు, డాక్టర్లు లేనందువల్ల అక్కడివారు నిరాహారదీక్షలు చేస్తున్నారు· వెద్య సదుపాయాలు లేనందువల్ల ప్రజలు 70-80 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సివస్తోంది· అక్కడ ఉన్న గిరిజన సోదరులయొక్క యిబ్బందులను దృష్టిలో ఉంచుకుని అమ్రాబాదు, శ్రీశైలం ప్రాజెక్టులోని సివిల్ ఆసుపత్రులలో పి·హెచ్·సి·లలో డాక్టర్లను నియమించాలనీ, వారు నిరాహార దీక్ష చేస్తున్నారని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను· డాక్టర్లను నియమించినట్లయితే అక్కడి గ్రామాల ప్రజలకు ఉపయోగకరంగా వుంటుందనీ, దయచేసి డాక్టర్లను వెంటనే నియమించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను·

Sri P. Ashok Gajapathi Raju:- He is asking for facilities like veterinary doctors and things like that. There are difficulties. We are trying to address ourselves to the problem and seeing that such services are reached out to those remote agency areas.

శ్రీ పి· పురుషోత్తమరావు:- అధ్యక్షా, ఏజన్సీ ఎలవెన్సు రూ·750 యిస్తున్నారు· గత ఫిబ్రవరి నుంచి 6 నెలలుగా దానిని ఆపివేశారు· అందువల్ల అక్కడివారు ఆందోళన చెందుతున్నారు· ధర్నాలు చేస్తున్నారు· మంత్రిగారు లేదని అన్నారు· రద్దు చేయలేదన్నారు· ఎరియర్సు యిస్తామని, కంటిన్యూ చేస్తామని స్పష్టంగా ఎందుకు చెప్పడం లేదు? ఎక్కువ యివ్వమని అడగటం లేదు· కంటిన్యూగా యివ్వాలని, ఎప్పుడు యిస్తారని అడుగుతున్నాను·

Sri P. Ashok Gahapathi Raju:- What the Hon. Member has said is written in the question itself. I will just read it

out for clarity: "Whether it is a fact that the agency allowance being paid to the employees working in some villages in Girijan areas has been cancelled?" For cancelled, the answer is 'No', Even in the supplementaries, I have mentioned that till 28.2.1996, Government has paid this allowance. Government has not taken any decision on continuance or discontinuance of this. I have made it very very clear

(Interruptions)

Can I finish? We have not taken any decision on that. There are so many issues involved. We are having a comprehensive look at it. We have still to take a decision. A decision is in the process. Everything is under examination. It is under process. As soon as a decision is arrived at, that decision will be announced and it will be implemented. This is what I am trying to say. We have not cancelled anything. We have not stopped their pay. We are not going to remove any Government employees.

శ్రీ సిహెచ్· రాజేశ్వరరావు:– అధ్యక్షా, ప్రశ్నోత్తరాల సమయంలో పాయింటాఫ్ ఆర్డర్ లేవనెత్తకూడదని అడగలేదు· మంత్రిగారి సమాధానం ఏ విధంగా ఉండాలో ఆ విధంగా లేదు· దానిలో చెల్లించబోతున్నాం అన్నారు· 6 మాసాలుగా చెల్లించబడలేదని అన్నారు· ఫారెస్టు ఏరియాలో స్పెషల్ అలవెన్సులు గురించి అడిగితే అనేక ఉదాహరణలు చెప్పారు· మంత్రిగారి సమాధానం స్పష్టంగా సూటిగా, సభ్యులు ఉద్దేశాన్ని అవగతం చేసుకుని వుండాలి· ఇది పార్లమెంటరీ డెమోక్రసీ· మంత్రిగారు తమ సమాధానాన్ని స్పష్టంగా, సూటిగా, అర్థం చేసుకుని చెప్పాలి· జవాబు ప్రక్కదారి పట్టించేదిగా కూడా వుంది· దయచేసి స్పష్టమైన సమాధానం యిప్పించండి·

Sri P. Ashok Gajapathi Raju:– To my mind, there is no confusion. Certain allowances are given in these areas.

(Interruptions)

Sri Ch. Vidyasagar Rao:– Why was a Committee constituted?

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– సమాధానం ప్రక్కదారి పట్టించేలా ఉంది·

Mr. Speaker:– It is already 9.30. I will postpone it.

(Interruptions)

I am postponing

9·40 ఉ· | శ్రీ బి· వెంకటేశ్వరరావు:– సభాధ్యక్షుడుగా తామయినా మా హక్కులను కాపాడాలి· దయచేసి వాయిదా వేయమనండి·

శ్రీ పి· పురుషోత్తమరావు:– క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేయండి సార్·

Mr. Speaker:– I am postponing it to some other date. Please resume your seats. The problem in the House is, you are not hearing the Chair. I have announced thrice. Without hearing me, you are speaking.

Sri P. Ashok Gajapathi Raju:– Sir, have you decided to postpone it?

Mr. Speaker:– I am postponing it to some other date.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– స్పీకర్ సార్, క్వశ్చన్ అడగడం లేదు సార్· ఏజెన్సీ ఏరియాలో ఉండే ఉద్యోగస్థులకు కరువుభత్యం గురించి అడగడం జరుగుతోంది· దీనికి గిరిజన మంత్రి ఒక సమాధానం చెపితే, అప్పుడు మంత్రిగారు ఇంకొక సమాధానం చెబుతున్నారు· కాబట్టి వారిని ముఖ్యమంత్రిగారితో సంప్రదించిన తరువాత ఈ అసెంబ్లీలో చెప్పమనండి· మళ్ళీ క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేస్తే అది రిపిటేషన్ అవుతూనే ఉంటుంది·

Sri P. Purushothama Rao:– Please see that it comes during this session.

Mr. Speaker:– You can demand the Minister. You cannot demand me. I have postponed it. You can place your request before the Chair. You cannot demand. As the Members have requested for postponement, I have postponed it. You cannot prolong the question.

కూలీల సంఘాలకు ఇసుక సేకరణ వ్యాపారం

104–

*301(బి)–శ్రీ సిహెచ్· రాజేశ్వరరావు(సిరిసిల్ల):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఎ) ప్రస్తుతమున్న బహిరంగవేలం పద్ధతికి బదులుగా ఇసుకసేకరణ వ్యాపారాన్ని కూలీల సంఘాలకు అప్పగించాలని సూచిస్తూ, శాసనసభ్యులు శ్రీ సిహెచ్· రాజేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞాపనపత్రాన్ని సమర్పించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో మధ్యదళారులను నిరోధించడానికి, గ్రామీణ కూలీలకు ప్రమేయం కల్పిస్తూ గ్రామీణాభివృద్ధిని ప్రోత్సహించడానికి తీసుకున్న చర్యలేమి?

ముఖ్యమంత్రి తరఫున భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి (శ్రీ కోడెల శివప్రసాదరావు):– (అ) అవునండీ.

(ఆ) వేలం – టెండరు విధానం క్రింద అత్యధిక వేలంపాట/కొటేషను ఇవ్వజూపిన వేలంపాటదారు/టెండరుదారుకు ఇసుకక్వారీల కాంట్రాక్టుదారు హక్కును మంజూరు చేయడానికి ప్రస్తుత నియమావళి వీలు కల్పిస్తుంది. కాబట్టి ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:– అధ్యక్షా, మంత్రిగారు సమాధానంలో పూర్తిగా లేదని చెప్పారు. ఇది కూడా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకరమయిన విషయం. కార్మిక సంఘాలు సహకార సంఘాలను ఏర్పాటుచేసుకుని దీనిద్వారా లబ్ధిపొందాలని చూస్తున్నారు. ప్రభుత్వంతో, ముఖ్యమంత్రిగారితో మాట్లాడితే, ఈ విధానాన్ని సవరించి కార్మికుల సహకార సంఘ సంస్థలకు ఇవ్వడానికి ఆలోచిస్తామని అంటున్నారు. ఇప్పుడు పూర్తిగా లేదంటున్నారు. దీనిపై చాలామంది మెమోరాండంలు ఇచ్చారు. మేమంతా విజ్ఞప్తి చేశాము. మీరు కూడా చేశారు. దయచేసి ఈ ప్రశ్న వాయిదావేసి సమగ్రమయిన సమాధానం ముఖ్యమంత్రిగారితో మాట్లాడి విధానపరమయిన సమాధానం ఇస్తే, మా సమస్య, మీ సమస్య సక్రమంగా పరిష్కారం అవుతుంది.

Mr. Speaker:- I will postpone it to some other date.

డా. కోడెల శివప్రసాదరావు:– సావద్ద సమాధానం పూర్తిగా వుంది అధ్యక్షా.

Mr. Speaker:- I cannot allow more than one supplementary.

జాలిపూడి డ్రైన్ పూడికతీయుటకు కంట్రాక్టు.

105–

*2065–సర్వశ్రీ బి. వెంకటేశ్వరరావు, వి. రామయ్య (నిడుమోలు), డి. రాజగోపాల్ (ఆవంట), శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి), సర్వశ్రీ ఎన్. రామమోహనరావు (మంగళగిరి), జె. వెంకయ్య (అల్లూరు), టి. చెంచయ్య (సంతనూతలపాడు):– పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) జాలిపూడి డ్రైన్‌లోని పూడికనుతీసి పార్కును అభివృద్ధిచేయుటకై ఏలూరు పురపాలక సంఘం 1995లో ఒక కంట్రాక్టరుకు రూ.8.00 లక్షలకుపైగా సొమ్మును మోసపూరితంగా చెల్లించుటకు సంబంధించి పిర్యాదు ఏదైనా అందినదా;

(ఆ) ఆ విషయములో ఏదైనా విచారణ జరిపించి, అందుకు బాధ్యులైన వ్యక్తులపై చర్య తీసుకొన్నారా;

(ఇ) లేనిచో అందుకుగల కారణములేవి?

శ్రీ టి. సీతారాం:– (అ) అవునండీ.

(ఆ) అవునండీ. ఈ కేసుతో ప్రమేయమున్నట్టి సిందితులైన అధికారులందరినీ సస్పెండు చేయడమయింది. కోర్టులో వారందరినీ ప్రాసిక్యూటు చేయడమవుతున్నది.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ప్రశ్న కీలకమయినదే అని అంగీకరించారు· మంచిదే· కానీ మీద్వారా మనవి చేయదలచుకొంది· 1988–89 నుండి ఈ సమస్య నానుతోంది· దీనికి 5 సంవత్సరాలు పట్టింది· ఈ 5 సంవత్సరాల వ్యవధిలో – మేము ఎక్కువ వివరాలకు పోవడంలేదు· 1989 నుండి 1990 వరకు పెరిగిన కేసు పరిష్కారం కావడానికి 1996వ సంవత్సరం వరకు పట్టింది· ఇందులో జాలీహుడి డ్రెయిన్ హుడిక లేదు· వేరే హుడిక· దీనికి 1 లక్షా 15వేల రూపాయల వర్కుకు, అసలు మునిసిపాలిటీలకు డబ్బులేని పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉంటే, 9 లక్షలు చూపించి ఇప్పటివరకూ బేకింపిన అధికారులు ఎవరు? ఇంతకాలం ఎందుకు పట్టింది? అధికారులపైన తీసుకొన్న చర్య ఏమిటి? ప్రాసిక్యూషన్ చేయడం జరుగుతుంది అన్నారు· ఇంతవరకు ప్రాసిక్యూషన్ కోసం రాయలేదా? ఎందుకు అలస్యం అవుతోంది? ఎవరెవరు బాధ్యులు, వారి పేర్లు బయటి పెట్టండి· అసలు ఆ కంట్రాక్టరు ఎవరు? ఈ కంట్రాక్టరును బ్లాక్‌లిస్ట్‌లో పెట్టి డబ్బు వసూలు చేయడానికి ఏమి చర్యలు తీసుకోబోతున్నారు· ఇలాంటి లంచగొండుల మీద వచ్చిన ఆరోపణకు ఎందుకు ఇంతకాలం పట్టింది? 10·4·95న ప్రశ్న వేస్తే ఇంతకాలం ఎందుకు పట్టింది? అధికారుల మీద ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారు? ఇందులో ఎవరినీ కాపాడవద్దు·

శ్రీ బి· సీతారాం:– అధ్యక్షా, ఏలూరు కన్‌స్యూమర్ కౌన్సిల్‌వారు చేసిన ఫిర్యాదు మేరకు డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు ఆఫీసర్ విచారణ జరిపారు· జరిపి 7 లక్షల 80 వేలు మునిసిపల్ నిధులు శ్రీ సుభాష్ చంద్రబోస్‌కు అధికంగా చెల్లించినట్లు నివేదించారు· ఆ నివేదిక మేరకు సంబంధిత అధికారులను సస్పెండ్ చేశాము· డైరెక్టర్ జనరల్, ఎ·సి·బి· తదుపరి విచారణ జరిపి, ప్రభుత్వానికి నివేదిక పంపవలసిందిగా కోరగా, మ్రి ఆదేశాల మేరకు, ఎ·సి·బి· రెగ్యులర్ ఎంక్వయిరీ జరిపి, అందులో మునిసిపల్ అధికారుల, కంట్రాక్టరుయొక్క మోసపూరితమయిన పాత్ర వున్నందున, ఈ కేసు సి·బి·సి·ఐ·డి·కి అప్పగించి, క్రిమినల్ యాక్షన్ తీసుకోడానికి సిఫారసు చేశారు· మ్రి నివేదికను పరిశీలించిన విమ్మట ఎ·పి· విజిలెన్స్ కమీషనర్, బి· రామారావు, మునిసిపల్ కమీషనర్ మినహా మిగిలిన సంబంధిత అధికారుల పాత్ర వున్నందున వారిని ప్రాసిక్యూట్ చేయడానికి ప్రభుత్వానికి సిఫారసు చేశారు·

మిస్టర్ స్పీకర్:– క్వశ్చనీ నెం· 106 (3030) మంత్రిగారి అభ్యర్థన మేరకు వాయిదా వేయబడినది·

నిజామాబాద్ జిల్లాలోని లొద్దివాగు ఆనకట్ట ఎడమ, కుడికాలువలను పూర్తిచేయుట

107–

*2657–సర్వశ్రీ ఎ· సుదర్శన్(సూర్యాపేట), డి· విజయరామారావు(గజ్వేల్):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నిజామాబాదు జిల్లా, గాంధారి మండలంలోని ఉమ్మారు, దొంపల్లి గ్రామాల వద్ద లొద్దివాగుపైన ప్రాజెక్టును రూ·39·33 లక్షల వ్యయంతో 1990లోనే పూర్తిచేసినా ఆ ఆనకట్ట, ఎడమ, కుడి కాలువలను ఇప్పటివరకూ పూర్తిచేయని విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకుగల కారణములేవి, ఆ కాలువలను ఎప్పటిలోగా పూర్తి చేయదలచినారు?

ముఖ్యమంత్రి తరపున మద్యనిషేధ అమలు శాఖమంత్రి(శ్రీ తుమ్మల నాగేశ్వర రావు):– (ఆ) లేదండీ·

(ఆ) 1993, జూన్‌లో పూర్తయిన కాలువలకు 1995, ఆగస్టులో కురిసిన భారీ వర్షాలవల్ల, బాలాచోట్ల గండ్లుపడ్డాయి· మరమ్మత్తు పనులను చేపట్టడమువుతుంది·

శ్రీ ఎ· సుదర్శన్:– అధ్యక్షా, ఈ ప్రాజెక్టు 1995లో పూర్తి అయింది అన్నారు; ఈ ప్రాజక్టు కుడి, ఎడమ కాలువలు 95 జూన్‌లో పూర్తిచేశారు· 1995 ఆగస్టులో కురిసిన భారీ వర్షాలవలన గండ్లు పడ్డాయి· ఇది 1995 నాటకు అసంపూర్తిగా వున్నాయా? లేకపోతే, వర్షాలవలన గండ్లు పడ్డాయని, మరమ్మత్తులు అంటున్నారు· ఇన్నిరోజుల వరకు మరమ్మతు కార్యక్రమాలు చేపట్టకపోవడం పీఠారకరం· ఇది ఎప్పటివరకు పూర్తిచేస్తారు? దీనికి కావలసిన అంచనా వ్యయం ఎంత?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, కాలువలు పూర్తి అయిన మాట వాస్తవం· అధిక వర్షాలవలన గండ్లుపడిన మాట కూడా వాస్తవం· దీనిని వచ్చే మూడు నెలల కాలంలో పూర్తిచేస్తామని గౌరవసభ్యులకు మీద్వారా మనవిచేస్తున్నాను·

నంద్యాల తదితర పట్టణాలలోని సంతలలో తప్పుడు తూనికలు, కొలతలను ఉపయోగించుట

108–

*2296–శ్రీ ఇ· ప్రతాపరెడ్డి(అత్మకూరు):– పౌర సరఫరాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఆ) నంద్యాల, ఆళ్లగడ్డ, కోవెలకుంట్ల, బనగానపల్లి,వారాంతపు సంతలలోనూ, పట్టణాలలోని దుకాణములలోను తప్పుడు తూనికలను, కొలతలను ఉపయోగించుమున్న విషయం వాస్తవమేనా;

(ఆ) పైన తెల్పిన పట్టణాలలో ప్రభుత్వ ముద్రలు లేని, తూనికలను, కొలతలను ఉపయోగించుమున్నారన్న ఫిర్యాదులెమ్మైనా ఉన్నవా;

(ఇ) అయినచో, దానిని అరికట్టుటకు తీసికొన్న చర్యలేవి?

శ్రీ గొట్టిపాటి హనుమంతరావు:–(ఆ) అవునండీ·

(ఆ, ఇ) కొన్నిచోట్ల ఫిర్యాదులు వస్తున్నాయి· వీటికి సంబంధించి దాదాపు 50 కేసులు బుక్‌చేయడం జరిగింది· నంద్యాల, కోయిలకుంట్ల, ఆళ్లగడ్డ, బనగానపల్లె ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు చేసి బుక్‌చేశాము· కాంపౌండింగ్ ఫీజు కలక్ట్ చేయడం జరిగింది·

శ్రీ ఇ· ప్రతాపరెడ్డి:– అధ్యక్షా, నంద్యాల, ఆళ్లగడ్డ, బనగానపల్లె, కోయిలకుంట్ల ప్రాంతాలలో వారాంతపు సంతలలో తప్పుడు తూనికలు, కొలతలతో వ్యాపారం

జరుగుతున్నమాట వాస్తవం· గత రెండు సంవత్సరాలనుండీ వీరిపై ఎన్నికేసులు బుక్ చేశారు? కాంపౌండింగ్ ఫీజుగా ఎంత వసూలు చేశారు? ఆ ప్రాంతంలో ఎక్కువగా పేద ప్రజలు వున్నందున వారు ఈ మోసానికి గురవుతున్నారు· ఈ రెయిడ్స్ కండక్ట్ చేయడం వలన ఇవి ఏమయినా తగ్గాయా· వ్యాపారస్థులతో కుమ్మక్కయిన అధికారులపై ఎటువంటి చర్యలు తీసుకొంటున్నారు?

ఇక పెట్రోలు బంకుల విషయానికి వస్తే, పూర్తిగా లీటరు పెట్రోలుగానీ, డీజిల్ గానీ రావడం లేదు· సుమారు 700 నుండి 800 ఎం·ఎల్· మాత్రమే వస్తోంది· ఇటువంటి బంకులమీద చర్య తీసుకొంటున్నారా? ఎన్ని పెట్రోలు బంకులు మూశారు?

9·50 | శ్రీ డి· హనుమంతరావు:– అధ్యక్షా, ఈ వారపు సంతలలో ముద్రలేకుండా తప్పుడు ఉ· | తూకాలు తూచేవారి మీద రెయిడ్‌వేసి దాదాపు 55 కేసులు బుక్‌చేయడం జరిగింది· 1995–96లో నంద్యాల, కోయిలకుంట్ల, ఆళ్లగడ్డ, బనగానపల్లిలో 55 కేసులలో కాంపౌండ్ ఫీజు కలక్ట్ చేయడం జరిగింది· ఇప్పటివరకు ప్రభుత్వ దృష్టికి వచ్చిన వాటిమీద రెయిడ్ చేయడం జరిగింది· ఇంకా ఏమైనా వుంటే, మీరు ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే ఎక్స్‌ట్రా ఇన్‌స్పెక్టర్స్‌ను పంపించి తక్షణ చర్య తీసుకుంటాం·

శ్రీ ఇ· ప్రతాపరెడ్డి:– పెట్రోలు బంకులలో పెట్రోలు కాని, డీజిల్ కాని, బాగా కల్తీ చేస్తున్నారు· అంతేకాక లీటరుకు లీటరు రావడం లేదు· ఒకటో, రెండో చోట్ల కాదు, 80 శాతం పెట్రోలు బంకులలో ఈ విధంగా చేస్తున్నారు·

మిస్టర్ స్పీకర్:– పెట్రోలు బంకులమీద, ఎన్నికేసులు బుక్‌చేశారని వారు అడుగుతున్నారు·

శ్రీ డి· హనుమంతరావు:– రాష్ట్రంలో 236 ఇన్‌స్పెక్షన్లు పెట్రోలు బంకులమీద జరిగాయి· వీటిలో 39 కేసులను బుక్ చేయడం జరిగింది·

కోగినుల పునరావాసం

109–

*2381–శ్రీ సిపెచ్· విద్యాసాగరరావు(మెట్‌పల్లి):– సాంఘిక సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పునరావాసం కల్పించవలసి ఉన్న జోగినులు, దేవదాసీలు ఇంకనూ అనేకమంది ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, రాష్ట్రంలో ఉన్న జోగినులు, దేవదాసీల వివరాలేవి, వారిలో ఎంత మందికి ఇప్పటివరకు పునరావాసం కల్పించారు, మిగిలిన వారికి పునరావాసం కల్పించడానికి ప్రభుత్వం తీసుకొన్ని చర్యలేవి?

సాంఘిక సంక్షేమ శాఖమంత్రి (శ్రీ కడియం శ్రీహరి):– (అ) అవునండీ·

(ఆ) 1993–94లో జరిగిన సర్వే ప్రకారం రాష్ట్రంలో 11,569 జోగినులు, దేవదాసీలు ఉన్నట్లుగా కనుగొనబడింది· ఇందులో 5,556 మందికి పునరావాసం

కల్పించాము. ఇంకా 6,000 మందికి పునరావాసం కల్పించవలసి వస్తున్నది. 1995-96లో వారి పునరావాసం కొరకు రు.187 కోట్లు ఖర్చుచేయడం జరిగింది. ఇది ఒక సాంఘిక దురాచారం. ప్రభుత్వం దీనిని పూర్తిగా నిర్మూలించాలనే కృతనిశ్చయంతో ఉన్నది. జోగినులు, దేవదాసీలు, బస్వినులు అందరికీ కూడా పునరావాసం కల్పించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశం మేరకు ఈ సంవత్సరం ఒక స్పెషల్ ప్యాకేజ్‌ద్వారా సెంట్రల్స్ స్వాన్సర్డ్ స్కీముద్వా బేకప్ చేసి రాష్ట్రంలో మిగిలిపోయిన జోగినులు, దేవదాసీలు, బస్వినులకు పునరావాసం కల్పించాలని ఆలోచిస్తున్నాము. ఈ సంవత్సరం బడ్జెట్‌లో రు.2.00 కోట్లు కేటాయించడం జరుగుతున్నది. దానితోపాటుగా జోగినులు, బస్వినులు, దేవదాసీలు అందరికీ కూడా రు.10,000/– గ్రాంటు ప్రతి ఒక్కరికి ఇవ్వాలని ప్రభుత్వం నిశ్చయించింది. వీరందరికీ ఇండ్లస్థలాలు ఇవ్వాలని ఆలోచిస్తున్నాము. ఐ.ఎ.వై. క్రింద వీరందరికీ గృహవసతి కల్పించాలని ఆలోచన పెట్టుకున్నాము. అంతేకాకుండా ఈ స్పెషల్ ప్యాకేజ్ స్కీము మేము ఏదయితే ఇంట్రడ్యూస్ చేస్తున్నామో దానిని సరిగా మానిటర్ చేయడానికి, ఈ అంశాన్ని డి.డి.ఆర్.బి.లో కూడ సమీక్ష చేయడానికి అవకాశం కల్పిస్తున్నాము. కలెక్టర్‌గారు రెవ్యూచేసే 20 పాయింట్ ఎకనామిక్ ప్రోగ్రామ్‌లో కూడా దీనిని ఇన్‌కూడ్ చేయాలని ఆదేశాలు ఇస్తున్నాము. ఈ సంవత్సరం మొత్తం జోగినులు, బస్వినులు, దేవదాసీలు రీహాబిలిటేట్ చేయడానికి ప్రభుత్వం ధృడ నిశ్చయంతో ఉన్నదని మనవి చేసుకుంటున్నాను.

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:– మనకు స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినా, ఇంకా మన రాష్ట్రంలో 6,023 మంది జోగినులు దేవదాసీలు నికృష్టమైన జీవితాన్ని అనుభవిస్తున్నారంటే ఇది మనందరికీ అవమానకరమైన విషయం. మీద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, ఈ 6,023 మంది జోగినులకు ఎన్ని మాసాలలో పునరావాసం కల్పిస్తారు? ఇంక రెండో విషయం ఏమిటంటే, ఈ జోగినులు, దేవదాసీలు, ఆంధ్రరాష్ట్రంలో ఏ ఏ జిల్లాలలో ఏ మేరకు ఉన్నారు?

శ్రీ కడియం శ్రీహరి:– అధ్యక్షా, ఈ ఆర్థిక సంవత్సరంలో, స్పెషల్ ప్యాకేజ్ స్కీమును, ఇంప్లిమెంట్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. అందరు జోగినులు, బస్వినులు, దేవదాసీలకు ఈ పునరావాసం స్కీము ఎక్స్‌టెండ్ చేయడం జరుగుతున్నది. జిల్లాలవారీగా పూర్తివివరాలు నా దగ్గర ఉన్నాయి. ప్రధానంగా నిజామాబాదు, కరీంనగర్, కర్నూలు, నెల్లూరు జిల్లాలలో ఈ వృత్తిలో ఉన్నవారు ఎక్కువగా ఉన్నారు. వారందరినీ ఐడెంటిఫై చేశారు. వారికి పునరావాసం కల్పిస్తున్నాము. వారియొక్క నికృష్ట జీవితాన్ని ప్రభుత్వం గుర్తించే ఒక స్పెషల్ ప్యాకేజ్ స్కీమును ఇంట్రడ్యూస్ చేస్తున్నాము. ఈ ఆర్థిక సంవత్సరం లోపల వారికి పునరావాసం కల్పించే ప్రయత్నాలు చేస్తాము.

ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.కి నష్టం

110–

*2470–శ్రీమతి ఎర్నేని సీతాదేవి(ముదినేపల్లి), సర్వశ్రీ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి (సర్వేపల్లి), కె. వీరశివారెడ్డి, కె. విజయరామారావు:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నిజంది, బస్సులు మున్నగు వాటి కొరతవల్ల 1992–93 మరియు 1993–94 సంవత్సరములలో 10 డిపోలలో 70.13 లక్షల రెవిన్యూ కిలోమీటర్లను రద్దు చేసిన కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 3.58 కోట్ల రూపాయలు నష్టపోయినదా;

(ఆ) అయినచో, వాటిని పునరుద్ధరించి, ప్రయాణీకుల అసౌకర్యాన్ని తొలగించుటకు తీసుకున్న చర్య ఏమి?

ముఖ్యమంత్రి తరపున హోం శాఖమంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి):–
(అ) 70.13 లక్షల కిలోమీటర్లను రద్దుచేసిన విషయం నిజమే. కానీ, ఊహించిన కొన్ని రాకపోకల ఆధారంగా మాత్రమే రూ.3.58 కోట్ల నష్టం వస్తుందని భావించడమయింది.

(ఆ) సంస్థ తమ నిర్వహణ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నది. సర్వీసులను రద్దు చేయడాన్ని తగ్గించడానికి, నిర్వహణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ప్రయాణీకుల అసౌకర్యాన్ని తొలగించడానికి సంస్థ పాత వాహనాలస్థానే క్రొత్తవాటిని ఉంచడం, వాటి నిర్వహణ పద్ధతులను మెరుగుపరచడం మొదలైనటువంటి అవసరమయిన చర్యలను ప్రారంభించిందని సమాధానంలో ఉంది. 1992–93 సంవత్సరంలో సర్వీసుల రద్దు 5.7 శాతం 1995–96లో అది దాదాపు 4.1 శాతానికి తగ్గింది.

శ్రీ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో 70 లక్షల కి.మీ రద్దు చేసిన మాట వాస్తవమని, దానిద్వారా రు.3.58 కోట్ల నష్టం వచ్చిందని సమాధానం చెప్పారు. వీటిని తగ్గించడానికి, పాత వాహనాల స్థానంలో క్రొత్త వాహనాలు తేవడం, నిర్వహణ పద్ధతులను మెరుగుపరచడంవంటి అవసరమైన చర్యలు ప్రారంభించిందని అన్నారు. ఆర్.టి.సి. ఇంత నష్టం వచ్చిన తరువాత ఇప్పుడు మాత్రమే చర్యలు ప్రారంభించిన సమాధానంలో ఉంది. 1992–93 సంవత్సరంలో సర్వీసుల రద్దు 5.7శాతం ఉండగా, 1995–96 సంవత్సరానికి 4.1 శాతానికి తగ్గిందని చెబుతున్నారు. సర్వీసుల రద్దులు పూర్తిగా నివారించడానికి చర్యలు ఏమైనా తీసుకుంటారా?

ప్రతి సంవత్సరం ఆర్.టి.సి. సంస్థ క్రొత్త బస్సులను పెంచుతూ ఉంటుంది. ప్రయాణీకులు పెరుగుతున్న దృష్ట్యా, ఇప్పుడు ప్రయాణీకుల సౌకర్యార్థం గత 5 సంవత్సరాలలో, గత ప్రభుత్వం పరిపాలనలో పెంచవలసినన్ని బస్సులను పెంచకపోవడం వాస్తవమేనా? 1995–96లో ఎన్ని పెంచారు? 1996–97 సంవత్సరంలో ఇంకా ఎన్ని పెంచదలచారు? ప్రభుత్వం జడ్.పి.టి.సి. మండల పరిషత్తు ప్రెసిడెంట్లకు ప్రత్యేక సీట్లు కేటాయింపు చేస్తామని ప్రభుత్వం జీ.ఓ. ఇస్యూ చేసింది. ఇప్పటివరకు వారికి సీట్లు కేటాయింపు జరగలేదని తెలుస్తోంది. ఈ విషయంలో మంత్రిగారు సమాధానం చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, గత 4, 5 సంవత్సరాలనుంచి పెరుగుతున్న జనాభాని దృష్టిలో ఉంచుకుని రేషనలైజేషన్ మరియు అగ్మెంటేషన్ విషయాలలో బస్సులను పెంచడం జరిగింది. 1992–93లో 879 బస్సులను, 1993–94లో 1105 బస్సులను, 1994–95లో 1159 బస్సులను, 1995–96లో 1144 బస్సులను పెంచడం జరిగింది.

1996–97లో 2200 బస్సులను పెంచబోతున్నాము. అదేవిధంగా ఆగ్మెంటేషన్ గురించి, 1992–93లో 308 బస్సులు, 1993–94లో 379 బస్సులు, 1994–95లో 351 బస్సులు, 1995–96లో 617 బస్సులు పెంచడం జరిగింది. 1996–97లో 800 బస్సులను పెంచడం జరుగుతుంది. ఇంక క్యాన్సిలేషన్ పర్సంటేజీ విషయానికి వచ్చినపుడు వివిధ కారణాలవల్ల క్యాన్సిలేషన్ రావడం జరిగిందని చెప్పాము. వాటిని తగ్గించడానికి కొన్ని చర్యలు తీసుకుంటున్నాం. ఉదాహరణకు, ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే క్యాన్సిలేషన్ పర్సంటేజ్ మన దగ్గర తక్కువ.

ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.లో 1992–93లో 5.58 శాతం ఉండగా, 1993–94లో 3.67 శాతం ఉంది. అది 1994–95లో 4.41 శాతానికి వచ్చింది. కర్నాటకలో 1992–93లో 11.98 శాతం, 1993–94లో 12.42 శాతం, 1994–95లో 10.5 శాతం ఉంది. అదే విధంగా గుజరాత్‌లో 1992–93లో 8.31 శాతం, 1993–94లో 6.42 శాతం, 1994–95లో 7.43 శాతం ఉన్నాయి. క్యాన్సిలేషన్స్ కూడా తగ్గించడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటోంది. ఈనాడు పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకునే రీప్లేస్‌మెంట్ క్రింద కాని, ఆగ్మెంటేషన్ క్రిందగాని చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

అదే విధంగా జడ్.పి.టి.సి.లకు మండల పరిషత్ ప్రెసిడెంట్లకు సీట్ల కేటాయింపు గురించి అడిగారు. ఈ విషయమ్మై ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. ప్రయారిటీ ఇవ్వడం కోసం తగు చర్యలు తీసుకొంటాం.

గోదావరి నదిగుండా కలప అక్రమ రవాణా

24–

*2539–సర్వశ్రీ పి. సింగన్నదొర, కె. బాబాజీరావు:– అటవీ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పశ్చిమ గోదావరి జిల్లాలోని పోలవరంవద్ద పనిచేయుచున్న అటవీశాఖ సిబ్బంది, గోదావరి నదిగుండా కలప అక్రమ రవాణా జరుగకుండా నిరోధించవలసి ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఇటీవలి కాలంలో, పోలవరం దిగువ ప్రాంతంలో ఉన్న కూమారదేవం మట్టు ప్రక్కల ప్రాంతంలో దొంగకలపను స్వాధీనం చేసికొన్న విషయం కూడా వాస్తవమేనా? అయినచో, స్వాధీనం చేసుకొన్నకలప విలువ ఎంత;

(ఇ) కలప అక్రమ రవాణాను నిరోధించుటకు, అధికారులు మరియు సిబ్బంది అనుసరిస్తున్న అవినీతి పద్ధతులను అరికట్టుటకు తీసికొన్న చర్యలేవి?

అటవీ, పర్యావరణ శాఖమంత్రి (డా. యన్. జనార్దన్‌రెడ్డి):– (అ) అవునండీ.

(ఆ) అవునండి. పశ్చిమ గోదావరి జిల్లాలోని పోలవరం సమీపానగల అరికొన వాల్యూ చిడిపి గ్రామాల మధ్య అక్రమ కలపను కనుగొనడమయింది. ఈ కలపను స్వాధీనం చేసుకొని, 11.12.1995 తేదీన పోలవరం రేంజిలోని యు.డి.ఓ.ఆర్. కేసు నెం.115/95–96 ప్రకారం కేసును బుక్ చేయడమయింది. స్వాధీనం చేసుకొన్న కలప

పిలువను రూ·44,994/–లుగా అంచనవేయడం జరిగింది· కనుగొని, స్వాధీనం చేసుకొన్న కలప వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

రోజ్‌వుడ్ దుంగలు – 34 (4,278 సి·ఎం·టి)
ఎగిసా దుంగలు – 24 (4,418 సి ఎం·టి)
వెదురు – 500

(ఇ) అటవీశాఖ సిబ్బంది క్రమబద్ధంగా గోదావరినదిపై ముమ్మరంగా గస్తీ తిరుగుతున్నారు· అంతేకాకుండా, అట్టి సంఘటనలు మరలా జరిగినట్లు సమాచారమేదీ లేదు· సిబ్బందిని నిరంతరం అప్రమత్తంగా వుంచడమయింది· ఏడ్నెనా అటవీ ఉత్పత్తి అక్రమంగా రవాణా కాకుండా అరికట్టేందుకు ఆకస్మిక దాడులను కూడ నిర్వహించడ మవుతున్నది· రహస్య సమాచార లేదా లంచగొండి పద్ధతుల సంఘటనలు జరిగినట్లు సమాచారమేదీ లేదు·

10·00 ఉ· | శ్రీ పి· సింగన్నదొర:– అధ్యక్షా, వెగేనిపురం దగ్గర స్వాధీనం చేసుకొన్న కలప పిలువ రూ·44,994/–లుగా అంచనావేయబడిందని మంత్రిగారు సమాధానం చెప్పడం జరిగింది· కాగా, కేసు నెం· 115/95–96 ప్రకారం నమోదు చేయబడిన ముద్దాయిలు ఏమ్నెనారు? ముద్దాయిలు దొరికినట్లయితే ఈ అంచనా పిలువకు 5 రెట్లు మనం ఫసూలు చేయవచ్చు· ముద్దాయిలు దొరకకపోవడంవల్ల దాదాపు రెండు లక్షల రూపాయల నష్టం వాటిల్లింది· ముద్దాయిలపై యం·డి·ఓ·ఆర్· కేసు ఎందుకు బుక్ చేయాల్సి వచ్చింది· అలాగే అంచనా పిలువ రూ·44,994/–లు గా ఏ ప్రాతిపదికన అంచనా వేశారో కూడా వివరించాల్సిందిగా కోరుతున్నాను·

డా· ఎన్· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, కలపని నదిద్వారా అక్రమంగా రవాణా చరేయడం జరిగింది· ముద్దాయిలు దొరకలేదు· కాబట్టి కేసుని ఆ విధంగా బుక్ చేయడం జరిగింది· కలపయొక్క పిలువను ప్రభుత్వం నిర్ణయించింది· దాని ప్రకారమే రు·44,994/–లుగా అంచనావేయడం జరిగింది·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– గోదావరి నదిద్వారా కలపను అక్రమంగా రవాణా చేస్తున్నారు· కొంతమంది స్మగ్లర్లు అడవులలో చెట్లను నరికి నదిలో వేసి ఉభయగోదావరి జిల్లాలకు తీసుకువెళ్లి అమ్ముకోవడం జరుగుతోంది· ఈ అక్రమ రవాణాకు కొంతమంది అధికారుల మద్దతు ఉంది· ఈ విధంగా అక్రమ రవాణా ఎంతకాలం నుంచి జరుగుతోంది? ఇని అడిగితే సమాధానం చెప్పలేదు· కానీ 11·12·95న పోలవరం రేంజిలో యు·డి·ఓ·ఆర్· కేసు నెం· 115/95–96 ప్రకారం ఒక కేసు బుక్ చేయడం జరిగిందని మీరు చెప్పారు· ఇంతకుముందువి ఏమ్నెనా కేసులు ఉన్నాయా? అధికారులు ఫోర్జరీ పర్మిట్లు ఇస్తూ స్మగ్లర్లకు సహకరిస్తున్నారు? నూకాపతిరావు అనే ఆయనను సస్పెండ్ చేశారా? సస్పెండ్ చేసి ప్రాసిక్యూషన్ చేయమని చెప్పారా? మీ వీఫ్ కన్‌జర్వేటర్, నూకాపతిరావు పైన ప్రాసిక్యూషన్ ఆర్డర్స్ విత్‌డ్రా చేయమని చెప్పడం జరిగిందని తెలియవచ్చింది· మీ సమాధానం ఏమిటి?

డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, సభ్యులు ఒక పరిక్యులర్ పేపర్‌కి సంబంధించిన ప్రశ్న వేశారు. దానికి నేను ఇప్పుడు సమాధానం ఇచ్చాను. 95 అఫెన్స్ రిపోర్టెడ్ కేసులు రిపోర్ట్ అయినవి. మొత్తం 26 లక్షల ఎనిమిది వేల నాలుగువందల 71 రూపాయల విలువ గల కలపను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ ప్రశ్నకు సంబంధించిన కేసులో ఏ అధికారిపైనా చర్యలు తీసుకోలేదు. మిగిలింది ఏమైనా ఉంటే సమాచారం తెప్పించుకొని చర్యలు తీసుకొంటామని తెలియజేస్తున్నాను. నూకాపతిరావు అనే అధికారిని ఫోర్జరీ కేసు క్రింద సస్పెండ్ చేయడం జరిగింది. ఇంకా అతను సస్పెన్షన్‌లోనే ఉన్నాడు.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, చాలా విలువచేసే చెట్లను నరికి నదిలో వేసి అక్రమంగా రవాణా చేస్తూ అమ్ముకొంటున్నా చర్యలు తీసుకోవడం లేదు.

డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి:– అక్రమ రవాణాను నివారించుటకు లాంచెస్‌ని ఉపయోగిస్తున్నాము. ముమ్మరంగా గస్తీ తిరగడం జరుగుతోంది. అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఈ అక్రమ కలప రవాణా విషయంలో శ్రీ నూకాపతిరావుకి సంబంధం ఉంది. అతను 20 సంవత్సరాల నుండి ఉన్నాడు. ఆయనను ప్రాసిక్యూషన్ చేయాలని సస్పెండ్ చేయడం జరిగింది. ప్రాసిక్యూషన్‌ను విత్‌డ్రా చేయాలని శ్రీ కమలనాయుడు, సి.సి.ఎఫ్ టెలిగ్రాఫిక్ మేసేజ్ ఇవ్వడం జరిగింది. అది వాస్తవమా? కాదా చెప్పండి. కోట్లాది రూపాయల విలువచేసే అటవీ సంపదను దోచుకొంటున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. దీనికి మీ సమాధానం ఏమిటి?

డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, సామిల్ పర్మిట్ కేసులో శ్రీ నూకాపతిరావుని సస్పెండ్ చేయడం జరిగింది. అతనిపై అటువంటిది ఏమైనా ఒకవేళ ఉంటే విచారణ చేసి చర్యలు తీసుకొంటాము. ప్రస్తుతం అతను సస్పెన్షన్‌లో ఉన్నాడు. ప్రాసిక్యూషన్ ఈజ్ గోయింగ్ ఆన్.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ప్రాసిక్యూషన్ విత్‌డ్రా చేశారు.

డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి:– అది విచారించి యాక్షన్ తీసుకొంటాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఒకవైపు మొక్కలు నాటాలంటున్నారు. మరోవైపు చెట్లను నరుకుతున్నారు.

(అంతరాయం)

డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి:– ప్రాసిక్యూషన్ విత్‌డ్రా చేయలేదు. విత్‌డ్రా చేయడం జరుగదు. నేను హోమ్ ఇస్తున్నాను. అయన తప్పు చేసి ఉంటే తప్పకుండా ప్రాసిక్యూషన్ చేసి శిక్షించడం జరుగుతుంది.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- హౌస్‌ని మిస్‌లీడ్ చేస్తున్నారు· ప్రాసిక్యూషన్‌ని విత్‌డ్రా చేశారు సార్·

మిస్టర్ స్పీకర్:- మీరు ప్రశ్న వేసింది పరిక్యులర్ ఏరియా గురించి· ఇప్పుడు అది కాక వేరేది మాట్లాడుతున్నారు· అయినప్పటికి ఆయన సమాధానం చెప్పారు· ఇంకా మనకు చాలా బిజినెస్ ఉంది· మీ దగ్గరున్న సమాచారం నాకు ఇవ్వండి·

(అంతరాయం)

10;10 ఉ· శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- కోట్లాది రూపాయల విలువైన సంపదను పోలవరం దగ్గర నదిలో వదలివేస్తున్నారు· తరువాత దానిని స్మగుల్ చేస్తున్నారు· "To the Convervator of Forests, Rajahmundry -- Prosecution launched against Sri Nookapathi Rao, Dy. Range Officer is withdrawn. Action should be taken as per the C.C.A. Rules." ఆయన యిచ్చిన ఆర్డరును మంత్రిగారు లేదంటున్నారు· ఇదేమి అవినీతి·

మిస్టర్ స్పీకర్:- మీరు పంపించండి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- అవినీతిపరులైన అధికారులను ప్రాసిక్యూట్ చేయమని కోర్టు చెప్పడం జరిగింది, ఈ గవర్నమెంటు దానిని విత్‌డ్రా చేయడం జరిగింది· అప్పుడు ఫారెస్టు మంత్రిగా.ముఖ్యమంత్రిగారు వున్నారు· వారికి ఈ విషయం తెలుసు·

డా· ఎన్· జనార్ధన్‌రెడ్డి:- ఇప్పుడు వారు యిచ్చిన ఇన్‌స్ట్రక్షనును, కోట్ చేసిన ఆర్డరును తరువాత క్యాన్సిల్ చేయడం జరిగింది·

(అంతరాయం)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, గవర్నమెంటు విత్‌డ్రా ...

(అంతరాయం)

శ్రీ సిపాయ్· విద్యాసాగరరావు:- ఈ ప్రాసిక్యూషన్ విషయం శాసనసభా దృష్టికి జనార్ధన్‌రెడ్డిగారు తీసుకురావడం జరిగింది· అంతకుముందు ప్రాసిక్యూట్ చేయమన్న ఆర్డరు ఏదైతే ఉందో దానిని ప్రభుత్వం విత్‌డ్రా చేయమంటూ యిచ్చిన ఆర్డరును వారు సభా దృష్టికి తెచ్చారు· దానిపై మీరు ఏమీ చర్య తీసుకోలేదు· చేయలేదంటున్నారు· అంటే ఆ ఆర్డరును క్యాన్సిల్‌చేసి మీరు ప్రాసిక్యూషన్‌ను రిపోర్ట్ చేశారా? Whether he is being prosecuted now again?

మిస్టర్ స్పీకర్:- నాచురల్లీ·

శ్రీ సిపాయ్· విద్యాసాగరరావు:- అది ఎలా సంభవిస్తుంది?

డా·ఎన్· జనార్ధన్‌రెడ్డి:- ప్రాసిక్యూషన్ విత్‌డ్రా చేసుకోలేదు· దీనిని వేసిన వెంబడే తక్షణం క్యాన్సిల్ చేయడం జరిగింది·

(అంతరాయం)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, విత్‌డ్రా చేసుకోలేదు· మరి దానిపై ఏమి చర్య తీసుకుంటారు?

డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి:- ఈ విషయమ్మీ మళ్ళీ ఎంక్వయిరీ జరిపిస్తాము.

(అంతరాయం)

Mr. Speaker:- Question No. 2818 is postponed at the request of the Member.

ప్రకటన:

శ్రీ సిపిఐ విఠల్‌రెడ్డి, సి.పి.ఐ. లెజిస్లేచర్ పార్టీనాయకునిగా ఎన్నికగుట గురించి:

I am to announce to the House that I have received a letter from Sri Ch. Rajeswara Rao, M.L.A., informing that Sri Ch. Vittal Reddy has been elected as Leader of the C.P.I. Legislative Party in the election held on 4.9.1996 under the Presidentship of Sri Ch. Rajeswara Rao, as the Convenor of Party, in place of Sri P. Nageswara Rao, who resigned as the Leader of C.P.I. Legislature Party.

జీరో అవర్

శ్రీ కె.సి. దివాకరరెడ్డి(తాడిపత్రి):- అధ్యక్షా, అనంతపురం జిల్లా ఇంతవరకూ కరువు ప్రాంతంగా మాత్రమే ఉండేది. ఇప్పుడు వరద ప్రాంతంగా కూడా మారింది. ఒకేసారి, కరువు, వరదలతో యిక్కడ అతివృష్టి, అనావృష్టి ప్రత్యక్షం అయ్యాయి. గత శుక్రవారం అనంతపురం జిల్లా, పామిడి మండలంలోని అన్నంపల్లి చెరువు తెగిపోయి అపట్టణం వరదలకు గురైంది. దాదాపు 500 గృహాలు కొట్టుకు పోయాయి. పూరిళ్ళు నాశనం అయ్యాయి. నష్టపడ్డవారు అందరూ బీ.సి.లు, ఎస్.సి.లు ఉన్నారు. అక్కడికి కలెక్టరుగారు, మంత్రిగారు వెళ్ళినప్పటికీ కేవలం 10 కేజీల బియ్యం ఇవ్వడం తప్ప ఎటువంటి సహాయక చర్యలు చేపట్టలేదు. 200 రూపాయల చొప్పున నష్టపరిహారం యిస్తామన్నారు. చాలామంది దానిని వద్దన్నారు. వారు మంత్రిగారిని పక్కా యిళ్ళు కట్టివ్వమని డిమాండు చేశారు. అందుకు మంత్రిగారినుండి సరైన సమాధానం రాలేదు. ఇదిలా వుండగా అక్కడ వున్న వ్యవసాయదారులు విపరీతమైన నష్టాలకు గురైనారు. వారంతా చాలా పేదవారు. అక్కడ ఉన్న భాదర్‌పేట, పామిడి, కొత్తపల్లి, ఓబులాపురం గ్రామాలలో భావులు పూడిపోయాయి. రమారమి 50 కోట్ల రూపాయల నష్టం వచ్చింది. జిల్లాలో విపరీతమైన వర్షాలవల్ల కమ్యూనికేషన్స్ విచ్ఛిన్నం అయ్యాయి. ఆర్.అండ్.బి. రోడ్స్ నాశనం అయ్యాయి. ట్రాఫిక్‌ను డైవర్ట్ చేస్తున్నారు. పంచాయతీ రోడ్స్ పరిస్థితి కూడా అలాగే ఉంది. ప్రభుత్వం కోటి రూపాయలిచ్చినట్లుగా అంటున్నారు. ఇది స్పష్టంగా రాలేదు. అందరూ పేదలే. కనుక అక్కడున్నవారందరికీ లోన్స్‌ను రీషెడ్యూల్ చేయవలసింది గానూ, ప్రభుత్వం అన్నిచోట్లా యిస్తున్నట్లుగా యిక్కడకూడా ఎక్స్‌గ్రేషియా యివ్వవలసిందిగానూ కోరుతున్నాను. ఇక్కడ వున్న కొందరు పేద వీలర్స్, 5 వేల రూపాయల,

10 వేల రూపాయల బిల్లులను వరదలలో కోల్పోవడం జరిగింది; మరి అటువంటి వారికి ప్రభుత్వం సహాయం చేయాలి. కనుక ప్రభుత్వం ఎలిజిబిలిటీతో నిమిత్తం లేకుండా వారందరికీ కోపరేటివ్ లోన్స్, డి;ఆర్;డి;ఏ; లోన్స్ యిప్పించాలనీ, పప్పులను కోల్పోయిన రైతులకు వాటిని కూడా యిప్పించాలనీ, వారి లోన్స్‌ను రీషెడ్యూల్ చేయవలసిందిగానూ తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను;

శ్రీ బి; దేవేందర్‌గౌడ్:- గౌరవసభ్యులు చెప్పిన వివరాలను నోట్ చేసుకుంటున్నాను; అలాగే జిల్లా అడ్మినిస్ట్రేషన్‌కు తగు సహాయ చర్యలు తీసుకోవలసిందిగా చెపుతాను;

శ్రీ కె;సి; దివాకరరెడ్డి:- దీనిని ఎన్‌హాన్స్ చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను;

శ్రీ కె; జయరాం:- అధ్యక్షా, అన్నంపల్లి విలేజ్‌బ్యాంక్ తెగి పామిడి సీబీమయం అయిపోయింది; దీవాకరరెడ్డిగారు చెప్పినట్లుగా అక్కడ సహాయ చర్యలు జరగలేదనడం నిజంకాదు; వారికి ఇన్ఫర్మేషను వుండి వుండకపోవచ్చు; పూర్తిగా గృహాలు దెబ్బతిన్న వారికి 500 రూపాయల చొప్పున 239 కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా యివ్వడం జరిగింది; అలాగే పాక్షికంగా గృహాలు దెబ్బతిన్న కుటుంబాలవారికి 200 రూపాయల చొప్పున 176 కుటుంబాలకు డబ్బు యివ్వడం జరిగింది; శనివారం రోజున బ్రెజరీకి అర్ధదినం అయినాకూడా

10;20 ఉ; వాళ్ళ అందరికీ ఒక లక్షా 52 వేల రూపాయలు పంపిణీ చేయడం జరిగింది; కుటుంబానికి 10 కిలోల చొప్పున 60 క్వింటాళ్ళ బియ్యాన్ని పంపిణీ చేయడం జరిగింది; నేను ఇప్పుడే ముఖ్యమంత్రిగారితో మాట్లాడాను; కుటుంబానికి 25 కిలోల బియ్యం ఇవ్వడానికి ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు; ఆ సమాచారాన్ని పాస్‌ఆన్ చేస్తాను; ఎన్యూమరేట్ చేయమని చెప్పాము; ఆ సమాచారం రాగానే తప్పకుండా చర్య తీసుకొంటామని చెబుతున్నాను;

శ్రీ పి; నాగేశ్వరరావు:- అధ్యక్షా, రాష్ట్రంలో ఏ డిపార్ట్‌మెంటులో లేని అన్యాయం పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంటులో ఉన్నది; జిల్లా పరిషత్తులో పనిచేసినటువంటి సుమారు 25 వేల మంది రిటైరు అయిన క్రిందిస్థాయి ఉద్యోగులకు డైరక్టుగా బ్రెజరీస్ నుంచి పెన్షన్ ఇవ్వడంలేదు; రిటైర్ అయిన ఉద్యోగులు జిల్లాలోని మారుమూల ప్రాంతాల నుంచి జిలా హెడ్‌క్వార్టర్సుకు వచ్చి జిల్లా పరిషత్తు నుంచి పెన్షను తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది; They are being discriminated. ఖమ్మంజిల్లాలో వెంకటాపురం ఖమ్మం హెడ్‌క్వార్టర్సుకు 200 కిలోమీటర్ల దూరంలో ఉన్నది; అట్లాగే విశాఖపట్టణం, అదిలాబాదు, జిల్లాలోని సుమారు 200, 300 కిలోమీటర్ల దూరం నుంచి వచ్చి ప్రతినెల పెన్షన్ తీసుకోవలసిన పరిస్థితి ఉన్నది; కొంతమంది జబ్బు వచ్చి ఎవరిన్నైనా సహాయం క్రింద తీసుకొనివెళ్లితే బస్సు ఛార్జీలకే పెన్షన్ డబ్బులు సరిపోతా వున్నాయి; They are being regularised. పంచాయతీరాజ్ సంస్థలలో పనిచేసే సిబ్బంది యొక్క సర్వీసెస్‌లు క్రమబద్ధీకరణ చేయడం జరిగింది; కాని ప్రయోజనం ఏమిటి? Why can't they be given at the Treasury? శ్రీ ఎ;వి;ఎస్; రెడ్డిగారితో చర్చలు జరిపిన తరువాత ప్రభుత్వం వారు ఒప్పుకున్నారు; జిల్లా పరిషత్తులో అసలు డబ్బులు లేకపోతే కంబైన్‌డెన్స్ ఫండ్సునుంచి జనరల్ ఫండ్సు నుంచి ఇస్తే అభివృద్ధి పనులు కుంటుపడే పరిస్థితి కనపడు

తున్నది. మినిస్టీరియల్ స్టాఫ్ చాలా ఇబ్బంది పడుతున్నారు; జిల్లా పరిషత్తులలో డబ్బులు లేకపోతే పెన్షన్ కూడా రావడంలేదు. మంత్రిగారు దయచేసి వారికేమైనా మోక్షం కలుగ జేస్తారా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది ప్రభుత్వ దృష్టికి వచ్చింది. నిజంగా వాళ్లు ఇబ్బంది పడుతున్న మాట వాస్తవం. ఫైనాన్స్ మంత్రిగారి ఛాంబర్‌లో దీనిపైన మీటింగ్ ఏర్పాటుచేయడం జరిగింది; దానికి తగ్గట్టు దానిపైన కొన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, టెర్రిజరేస్ ద్వారా పెన్షన్ ఇప్పించండి.

Mr. Speaker:– He said, 'It is under examination.'

Sri T. Devender Goud:– Sir, this is under consideration of the Government.

శ్రీ డి. రాజగోపాల్(ఆలంపూర్):– అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి వేలాదిమంది ఉపాధ్యాయులు వారియొక్క సమస్యల గురించి సెక్రటేరియట్ వద్ద ధర్నా చేస్తున్నారు. ఈ సమస్యలు గురించి అనేక సందర్భాలలో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుగారు ఇప్పటి ముఖ్యమంత్రిగారు హామీలు ఇచ్చారు. వారి సమస్యలు, ఎప్రింటీస్ ఉపాధ్యాయులకు వెంటనే బ్రేము స్కేలు ఇవ్వాలని, కొన్ని మునిసిపాలిటీలలో ఉపాధ్యాయులకు కేతాలు ఇవ్వడంలేదు, వాళ్లకు కేతాలు ఇవ్వాలని, 1993 నుంచి రావలసినటువంటి కంటిన్‌జెన్సీ గ్రాంట్ను విడుదల చేయాలని కోరుతున్నాను. అదే విధంగా ఏజీన్సీ ప్రాంతాలలో ఉన్నటువంటి వారికి ఏజెన్సీ ఎలవెన్సు ఇవ్వాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు అనేక సందర్భాలలో హామీలు ఇచ్చారు కాని జి.ఓ.లు రాలేదు. విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఇంతవరకు మీరు అంగీకరించిన అంశాలే కాబట్టి మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు ఆలోచించి వెంటనే ఉపాధ్యాయులు ఆందోళన విరమించే దానికి చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:– అధ్యక్షా, వారు చెప్పిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రివర్యులకు పంపి దాని పరిష్కారం కొరకు కృషిచేస్తాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, రైతులు పెంచిన విద్యుత్ ఛార్జీలకు, నీటి తీరువాకు వ్యతిరేకంగా ఉద్యమిస్తూ ఉంటే వాళ్లపైన పోలీసులు లాఠీఛార్జీలు ఫైరింగులు చేస్తూ ఉన్నారు. వాళ్లలో కొంతమంది హాస్పిటల్స్‌లో కోలుకొంటున్నారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో రంగారెడ్డి, కరీంనగర్, నిజామాబాదు జిల్లాలలో రైతులు శాంతియుతంగా ప్రదర్శనలు చేస్తూ ఉంటే వాళ్లమీద లాఠీఛార్జీ చేయడం జరిగింది. 7-9-96నాడు రంగారెడ్డి జిల్లాలో షంషాబాదు మండలంలో భారత కిసాన్ సంఘంవారు శాంతియుతంగా ప్రదర్శన చేస్తూ ఉంటే వాళ్ల అందరినీ అరెస్టు చేసి రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్‌లోని లాకప్‌లో కుక్కడం జరిగింది. వాళ్లు కాలకృత్యాలు తీర్చుకోడానికి వీలులేని పరిస్థితి చేసి ఇవాళ జుడీషియల్ కస్టడీకి పంపడానికి ప్రయత్నం చేస్తున్నారు. ల్యాండ్ గ్రాబర్స్ బాగా ఉంటున్నారు. అక్రమ మద్యపాన వ్యాపారస్థులు బాగా ఉంటున్నారు.

ఇతర నేరాలకు పాల్పడిన వారందరికీ ప్రభుత్వం పరోక్షంగా రక్షణ ఇస్తున్నది. బడ్జెట్‌లో ప్రస్తావించిన దానికి భిన్నంగా శాసనసభలో స్టేట్‌మెంట్లు ఇవ్వడం, పార్లమెంటు ఎన్నికలు ముందు ప్రభుత్వం ఇచ్చినటువంటి వాగ్దానాలకు భిన్నంగా తరువాత చేయడం వీటి అన్నిటిని పరిగణనలోకి తీసుకొని రైతులు ఉద్యమం చేస్తున్నారు. రైతులు ఉద్యమం చేస్తే 151 సెక్షన్ క్రింద అరెస్టు చేసి తరువాత రిలీజ్ చేయవచ్చు. ప్రికాషనరీ మెజర్సు పేరుతో రైతుల ఉద్యమం వస్తుందని భయపడి రైతులను రెండు మూడు రోజుల లాకప్‌లో పెట్టడం, రిమాండ్‌కు పంపడం ఇలాంటివి చేస్తున్నారు. వీళ్లని వెంటనే విడుదల చేయించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. నాగలి పట్టిన రైతులకు సంకెళ్లు వేసే పద్ధతి మంచిది కాదు. కాబట్టి వెంటనే వర్య తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, మా ప్రభుత్వానికి రైతుల పట్ల బి.జె.పి. కంటే ఎక్కువ అభిమానం ఉంది. రైతుల గురించి కొన్ని కార్యక్రమాలు తీసుకొన్నాము, ఈ సంగతి వారికి కూడా తెలుసు. ప్రజాస్వామ్య పద్ధతిలో వారి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావచ్చు. దాని గురించి ఎక్కడ కేసులు పెట్టిన సందర్భాలు లేవు. వారు అన్నట్లు 151 సెక్షన్ క్రింద అరెస్టు చేసి వదలి పెట్టవచ్చు. అక్కడక్కడ కొన్ని దుష్టశక్తులు లేనిపోని గొడవలు చేసే సందర్భాలు ఉండవచ్చు, అని నేను అనుకొంటున్నాను. నాకు సమాచారం లేదు. వారు ఈ విషయాన్ని లేవనెత్తారు కాబట్టి నేను కనుక్కొంటాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):– అధ్యక్షా, వాళ్లు రాస్తారోకో చేస్తుంటే అరెస్టు చేశారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, బాల్‌రెడ్డిగారు అన్నట్లు రైతులు హైదరాబాద్‌లో రాస్తారోకో చేశారా? ఓల్డ్ సిటీలో, బంజారాహిల్స్‌లో, జూబ్లీహిల్స్‌లో రాస్తారోకో చేశారా?

10-30 ఉ.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):– మళ్లా ముఖ్యమంత్రిగారు లేరు, ఆర్థికశాఖామంత్రిగారు లేరు. ఈ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వారు ఐడెంటిటీ కార్డ్సు ఇస్యూ చేస్తున్నారు, సిటీలో డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. నా నియోజకవర్గంలో హౌస్ నెం. 23-1-658 బీబీబజార్, హైదరాబాదు అని ఒక కార్డ్ ఇస్యూ చేశారు. తండ్రి మహమ్మద్ అజిముద్దీన్ ఆయన తండ్రి గులామ్ మొయినుద్దీన్, కరక్ట్‌గానే ఉన్నాయి. ఆయన ఏజ్ 49 ఇయర్స్ అది కూడా కరక్ట్. ఆయన సెకండ్ సన్ అలిముద్దీన్, ఆయన పేరు కరక్ట్‌గా ఉంది. ఏజ్ ఏమో 70 ఇయర్స్ ఉంది. తండ్రి ఏజ్ 49, సెకండ్ సన్ ఏజ్ 70 ఉంది. ఆయన కొడుకు ఫొటో లేదు. మీ ద్వారా పంపిస్తున్నాను, మినిష్టర్‌గారు దీనిని చూడాలి. వారు బయట ఉన్నారు. చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇది మంచి పర్సన్ కార్డ్, పాస్‌పోర్టుకి వాటికి అవసరం. కొడుకుకి 70 ఇయర్స్ పెట్టారు. ఇది మాసి రిప్లయి ఇవ్వండి, తండ్రి ఏజ్ 49 ఇయర్స్ కొడుకు ఏజ్ 70 ఇయర్స్, థౌజండ్స్ ఆఫ్ కార్డ్సు ఇలా ఇస్యూ చేస్తున్నారు. చర్యలు తీసుకోండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– మీరు ఒకటి తెచ్చారు, ఇలాంటి పొరపాట్లు జరుగుతున్నట్లుగా ప్రభుత్వ దృష్టికి వచ్చింది. కోట్ల సంఖ్యలో ఇస్యూ చేసిన కార్డులలో అక్కడక్కడ పొరపాట్లు జరుగుతున్నాయి. దాని గురించి సరిచేయడానికి ప్రయత్నం చేస్తాము.

Sri Asaduddin Owaisi(Charminar):- Sir, this incident happened on 7th of September. A road accident had occurred at Chaadarghat Bridge, in which one Mr. Syed Nabi Ali sustained severe injuries to his spinal-cord, left leg, knee cap and private parts. He was taken to Osmania General Hospital around 6.30 in the evening and was unfortunately made to wait for nearly two hours. Doctors and nurses were there and they were unable to give a timely treatment to the patient, inspite of the fact that the Patient's father was ready to pay for the treatment. Moreover, Sir, for one hour there was no electricity in the hospital. Due to the above mentioned factors the patient was unable to get a timely treatment and lost his life. I request the Government, through you, to institute an inquiry into the whole matter to trace out the people who were negligent and irresponsible in discharging their duties. There should be some accountability, so that such incidents do not recur in future.

డాక్టర్ మెట్టి సత్యనారాయణ:- గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది. దానిమీద సమగ్రమైనటువంటి సమాచారం తెప్పించుకొని తప్పకుండా చర్యలు తీసుకుంటామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి:- నా నియోజకవర్గంలో, ఇంతకుముందు ప్రశ్నోత్తరాల సమయం ముందు మీకు మనవిచేశాను. 3వ తారీఖు నాడు అప్పటినుండి 16 మంది వ్యక్తులను మా కార్యకర్తలు అయితేనేమి, నాయకులను అయితేనేమి అక్రమంగా నిర్భంధించి 6 పోలీసు స్టేషన్స్ తిప్పారు. 2వ తారీఖునాడు నా నియోజకవర్గంలో ఒక ఇన్సిడెంట్ అయిందనే పేరుతో 307 నిబంధన క్రింద ఒక కేసు బుక్‌చేసి ఆ రోజు సాయంత్రం రామ్మూర్తి, మా మాండల యువజన అధ్యక్షుడిని అరెస్ట్ చేశారు. గుండా రమేష్ అనే అతనిని జ్వరముతో ఉంటే రావులపల్లిలో అరెస్ట్ చేశారు. వీరిద్దరిని అరెస్ట్ చేశారు. 3వ తారీఖునాడు ఇ. సీతారామరెడ్డి, మా సింగల్‌విండో మాజీ ఛైర్మన్ మల్లేశంను, నిమ్మల బొమ్మల రవీంద్రరావు, పట్టాభిరామస్వామి టెంపుల్ మాజీ ఛైర్మన్, గుడ్ల వెంకన్న, ఛైర్మన్, వీవర్స్ కోపరేటివ్ సొసైటీ, గుమ్మడవల్లి చెవిటి వెంకన్న, వైస్ ప్రెసిడెంట్, గ్రామపంచాయతీ, గూడవల్లి, ఫుల్లేషం, వార్డ్ మెంబర్, బిచ్చిమ్మంగ, బంజారా సంఘం, తుంగతుర్తి, తీగల వెంకన్న, ప్రెసిడెంట్, యూత్ కాంగ్రెస్ కమిటీ, తోట రమేష్, తీగల సీను, తీగల అంజయ్య, వెంకన్న-16 మంది వ్యక్తులను అక్రమంగా నిర్భంధించి 6 పోలీస్ స్టేషన్స్ తిప్పారు. నేను పోలీస్ స్టేషన్‌కు పోయి వారి మంచిచెడ్డలు కనుక్కుందాము అక్కడ అంటే వేరే చోటికి బదిలీ చేశారు. సిన్నటివరకు - మొదలు తుంగతుర్తి పోలీసు స్టేషన్‌లో అరెస్ట్ చేసిన ఎస్.ఐ. అక్కడినుంచి సూర్యాపేట రూరల్ పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్ళారు. అక్కడి నుంచి చేవేముల పోలీసు స్టేషన్‌కు బదిలీ చేశారు.

అక్కడినుండి మునగాల తీసుకువెళ్లారు; అక్కడ నుంచి మేళ్లచెరువు పోలీసు స్టేషన్‌కు, అక్కడనుంచి నడిగూడెంకు తీసుకువెళ్లారు; ఇప్పుడు వారి ఆచూకీ తెలియడం లేదు; నేను ఎస్.పి. గారితో మాట్లాడాను; కేసుల్లో లేని వారిని వదలి పెట్టేస్తామని ఎస్.పి.గారు చెప్పారు. వీరంతా గౌరవనీయులైన వ్యక్తులు. వీరిని వెంటనే వదలిపెట్టాలని హోమ్ మంత్రిగారిని కోరుతున్నాను; దీనిపైన ప్రభుత్వం వెంటనే స్పందించి వారిని విడిచి పెట్టాలి; వారిని అక్రమంగా నిర్భంధించి మూడు రోజులనుండి చిత్రహింసలు పెడుతున్నారు. ఇదివరలో మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాను; రౌడీషీటర్స్‌కి గన్‌మెన్‌ను ఇచ్చారు; గన్‌మెన్‌కొరకు ఈ విధంగా అక్రమ కేసులు బనాయించడం మంచిది కాదు. మూడవ తేదీ నుంచి వారు ఎక్కడ ఉన్నారో తెలియని పరిస్థితి వల్ల వారి కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి; వెంటనే ప్రభుత్వం వారిని విడుదల చేయాలని కోరుతున్నాను;

శ్రీ ఎ. మాధవరెడ్డి:- గౌరవసభ్యులు దామోదర్‌రెడ్డిగారు నా దృష్టికి తీసుకు వచ్చారు; ఆ విషయాలను నోట్ చేసుకున్నాను. మరి అమాయకులైన ఎవరిని కూడా అక్రమంగా నిర్భంధించవలసిన అవసరం లేదు. మరి నేను ఆ విషయం కనుక్కుంటాను;

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- బుచ్చయ్య చౌదరి;;;

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఈ రకంగా కాంగ్రెస్ కార్యకర్తలను;;;;

మిస్టర్ స్పీకర్:- మీరు నోటీసు ఇవ్వండి.

శ్రీ ఆర్ దామోదర్‌రెడ్డి:- 16 మందిని;;;;

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మొన్న బాంబు వేసి కాంగ్రెస్ కార్యకర్తలను;;;
శ్రీ పి. పురుషోత్తమరావు:- కేసులు ఉంటే కోర్టుకు పంపమనండి.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- I am not permitting anybody. This is Zero Hour and kindly follow the procedure. Please resume your seats.

(Interruptions)

10-40 ఉ. If you want to discuss the samething, you can give notices in different forms. I will definitely bring it before the House.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఒక సబ్మిషన్ వోం మినిస్టర్‌గారిని వారు ఎక్కడ ఉన్నారో కనుక్కొని చెప్పమనండి;;

Mr Speaker:- This is Zero Hour. You do not seek clarifications. How such things will be decided now?

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- వారిని అరెస్టు చేశారో లేదో చెప్పమనండి··

శ్రీ ఎ· మాధవరెడ్డి:- అధ్యక్షా, దామోదర్‌రెడ్డిగారు అడిగినప్పుడు నేను కనుక్కొని చెపుతానని మొదలే చెప్పాను· కాని జనార్ధన్‌రెడ్డిగారు ఇట్లా ఉన్నవీ లేనివీ మాట్లాడి ఆరోపణలు చేస్తే ఎట్లా? మీలాగా దౌర్జన్యాలు, దమనకాండలు, అత్యాచారాలు, హత్యా రాజకీయాలు మాకు అలవాటు లేదు· మాకు ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉంది· దామోదర్‌రెడ్డిగారు అడిగినప్పుడు నోట్ చేసుకొన్నాను, కనుక్కొని చెపుతానని సమాధానం చెప్పాను, కాని వారు ఈ విధంగా ఇప్పుడే చెప్పండి, పది నిమిషాల్లో చెప్పండి· అరగంటలో చెప్పండి, గతంలో చెప్పండి అంటే ఏమన్నట్టు· సమాచారం రావాలా వద్దా? ఎన్నో సమస్యలు ఉన్నాయి···

(అంతరాయము)

Mr. Speaker:- I request the Members not to interrupt the proceedings. Please take your seats. If anybody want to discuss, he can given notices in different forms.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- పోలీసు స్టేషన్‌లో 24 గంటలకంటే ఎక్కువసేపు పెట్టడం జరుగుతోంది···

శ్రీ ఆర్· దామోదర్‌రెడ్డి:- అసలు వారు బ్రతికి ఉన్నారో లేదో చెప్పండి, 16 మందిని ఆరు రోజులనుంచి 6 పోలీస్ స్టేషన్లకు తిప్పారు···

Mr. Speaker:- If you will not stick to the procedure, it is difficult for me to conduct the House. Please take your seat.

శ్రీ పి· పురుషోత్తమరావు:- వారిపై ఏదైనా కేసు బుక్ చేసివుంటే కోర్టులో ప్రొడ్యూస్ చేయమనండి·

శ్రీ ఆర్· దామోదర్‌రెడ్డి:- ఒకరిద్దరు కాదు· 16 మంది ఉన్నారు···

Mr. Speaker:- Please understand the procedure. This is Zero Hour. You can not seek clarifications. Confine to the time allocated to the subject.

శ్రీ ఎ· మాధవరెడ్డి:- వారి గ్రూప్ లీడర్ జనార్ధన్‌రెడ్డిగారు రేపు చెప్పమన్నారు· ఇన్‌ఫర్మేషన్ కనుక్కొని రేపు చెపుతాను··

శ్రీ ఆర్· దామోదర్‌రెడ్డి:- అధ్యక్షా

మిస్టర్ స్పీకర్:– జీరో అవర్‌లో క్లారిఫికేషన్స్ ఎట్లా వస్తాయి? జీరో అవర్ అంటే జీరో అవరే, ఏమైనా ఉంటే మీరు నోటీసు ఇవ్వండి; నేను ఎలా చేస్తాను, డిస్కస్ చేయవమ్మ...

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి):– అధ్యక్షా, రాజమండ్రిలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ వంద సంవత్సరాల పురాతనమైంది. అక్కడ 25 సంవత్సరాల క్రితం పి.జి. కోర్సుల్ని ప్రారంభించడం జరిగింది. అయితే పి.జి. కోర్సుల్ని ప్రారంభించారే తప్ప అందుకు ప్రత్యేక బ్లాకు కానీ, లైబ్రరీగానీ, లాబోరేటరీగానీ లేవు. ఫలితంగా విద్యార్థులు అనేక ఇబ్బందులపాలౌతున్నారు. అక్కడి సమస్యల్ని అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పరిష్కారం కావడంలేదు. గత సంవత్సరం ఎం.ఎస్సి.(ఫిజిక్స్) లో మెథడ్స్ ఆఫ్ ఫిజిక్స్, మెటీరియల్ సైన్స్ మొదలైన సబ్జక్టులలో లెక్చరర్స్ లేకపోవడం వల్ల విద్యార్థులే స్వంతంగా ప్రిపేర్ అయ్యారు. అధ్యాపకులను నియమించాలని, విద్యార్థులు పైదారబాదుకు వచ్చి కోరితే ఇంతవరకూ సరైన రెస్పాన్స్ లేదు. ఫిజిక్స్‌కు సంబంధించి 8 మంది అధ్యాపకులు ఉండవలసివుంటే ఇద్దరే ఉన్నారు. ఇతర డిపార్ట్‌మెంట్స్‌లో కూడా ఇదే పరిస్థితి ఉంది. అధ్యక్షా, ఈ విషయం మీకు తెలియంది కాదు. మీరు కూడా ఆ కాలేజీ విద్యార్థి. ఎంతో ప్రసిద్ధి చెందిన ఆ కాలేజీలో ఈనాడు దురదృష్టకరమైన వాతావరణం ఉంది. మీరు ఈ సమస్య పరిష్కారం చేయకపోతే నిరాహారదీక్ష చేస్తామని విద్యార్థులు అధికారులతో చెపితే అధికారులు ఇచ్చిన సమాధానం ఏమిటంటే, చాలా మంచిది, మీ ఆరోగ్యాలు బాగుపడతాయన్నారు. ఆ విధంగా నిరాహారదీక్ష చేసుకోమ్మని చెప్పడం చాలా దురదృష్టకరం. 3వ తారీఖునుంచి విద్యార్థులు క్లాసు రూమ్స్‌లోనే ఉంటున్నారు. వారి నిరసనను తెలియజేయడంకోసం క్లాసు రూమ్స్‌ను వదలిపెట్టకుండా ఆరోజు నుంచి అక్కడే ఉన్నారు. ఈ రోజు నుంచి వారు నిరాహారదీక్షకు కూడా కూర్చోవడం జరిగింది. ఎందుకంటే గతంలోనే 23.4.92న యు.జి.సి. వారు క్లాస్ రూమ్స్‌కు, లాబోరేటరీకోసం 7 లక్షల 75 వేలు ఇస్తామని శాంక్షన్ లెటర్ కూడా ఇచ్చారు కాని ఈ రోజువరకూ ఆ డబ్బు రాలేదు. అక్కడ భవనాలు నిర్మింపబడలేదు. గతసారి మేము మేయర్ ఎడ్యుకేషన్ మినిస్టర్‌గారికి విజ్ఞాపన పత్రం ఇచ్చాము. దాదాపు 20 లక్షల ఇచ్చి ఆ డిపార్ట్‌మెంట్‌ను పూర్తి స్థాయికి పెంచాలని కోరాము. ఉభయ గోదావరి జిల్లాలకు కేంద్రమైన ఆ ప్రాంతానికి పశ్చిమబెంగాల్, ఇతర రాష్ట్రాలనుంచి వచ్చి చదువుకొనే విద్యార్థులు అసౌకర్యానికి గురి అవుతున్నారు. అందువల్ల నేను ముఖ్యమంత్రిగారికి, ఉన్నత విద్యా శాఖామంత్రిగారికి మనవిచేసేది ఏమిటంటే వెంటనే అక్కడ అధ్యాపకులను నియమించడమే కాక అక్కడ భవనాల నిర్మాణం కోసం ఈ సంవత్సరం బడ్జెట్‌లో కొంతైనా కేటాయించాలి. ఆ విధంగా కోరుతూ రెండు విజ్ఞాపన పత్రాలు మీద్వారా ముఖ్యమంత్రిగారికి ఉన్నత విద్యా శాఖామంత్రిగారికి పంపిస్తున్నాను.

(ఈ సందర్భంలో శ్రీ జి. బుచ్చయ్య చౌదరిగారు విజ్ఞాపన పత్రాలను సమర్పించారు).

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, వారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకొన్నాను. సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకువెడతాను.

శ్రీ ఎన్· నర్సింహారెడ్డి(నల్గొండ):- అధ్యక్షా, కార్మికులకు సంబంధించి పిటిషన్ ఇస్తున్నాను·

అర్జీల సమర్పణ

Mr. Speaker:- Are you giving a representation or a petition? Kindly verify that. Several times I had anounced in this House that the petition should be showed to be first and after getting my prior approval it should be submitted in the House. Please follow the procedure. Moreover, number of times we are getting a representations but not petitions. మీరు రూల్స్ ప్రకారం పిటిషన్ ఇస్తే పిటిషన్ కమిటీకి రెఫర్ చేస్తాము· పిటిషన్ ఇవ్వాలంటే ముందు నాకు చూపించి అప్రూవల్ ఇచ్చాక ప్రజెంట్ చేయవచ్చు· అంతేతప్ప ఒక పేపర్ తెచ్చి పిటిషన్ ఇస్తున్నామంటే నేను ఒప్పుకోను·

Sri K.R. Suresh Reddy (Balkonda):- Sir, this petition has been given by the farmers of the Nizamabad District, who are on relay hunger strike. They are requesting the Government to reduce the enhanced rates. Sir, there are also lot of dues which the Nizam Sugar Factory has to pay to the farmers. That was also mentioned in the petition.

Sir, the second one is with regard to A.P.Social Welfare School, Pochampadu. They are requesting for the retention of the school in the same place.

(గౌరవ స్పీకర్‌గారికి పిటిషన్స్‌ను అందజేశారు·)

శ్రీ యం· శిఖామణి(కొడుమూరు):- అధ్యక్షా, ఆలూరు నియోజకవర్గంలోని ఆలూరు మండలంలో పంచాయతీరాజ్ శాఖ నిధులను దుర్వినియోగం చేస్తున్నందున అందుకు బాధ్యులైన వారిపై చర్య తీసుకోవాలని కాంగ్రెస్ కార్యకర్తలు నిరాహార దీక్ష చేస్తున్నా అధికారులు ఏమీ పట్టించుకోవడంలేదు· కాబట్టి వెంటనే మీరు ఈ విషయంలో తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను·

(గౌరవ స్పీకర్‌గారికి పిటిషన్‌ను అందజేశారు)·

శ్రీ జె· రంగారెడ్డి(మీర్యాలగూడ):- అధ్యక్షా, మా నియోజకవర్గంలోని గుర్రంగూడలో ఆశ్రమ పాఠశాల ఉంది· 120మంది గిరిజన విద్యార్థులు అందులో చదువుకుంటున్నారు· కాని అక్కడ ఇప్పటివరకూ కరెంట్ సౌకర్యం గానీ, మంచినీటి సౌకర్యంగానీ లేదు· అంతేకాక ఆ పాఠశాలకు కాంపౌండ్-వాల్ కూడా లేకపోవడంతో పాఠశాల ఆవరణలో పశువులు తిరుగుతూ విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు· కాబట్టి వెంటనే అక్కడ తగిన సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను·

(గౌరవ స్పీకర్‌గారికి పిటిషన్‌ను అందజేశారు)·

శ్రీ పి. రాములు(అచ్చంపేట):- అధ్యక్షా, మహబూబనగర్‌జిల్లా ప్రజానీకం త్రాగునీరు, సాగునీరు, ఉపాధి అవకాశాలు లేక ఎంతో ఇబ్బంది పడుతున్నారు. ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారు. ఆ జిల్లా క్షామపీడిత ప్రాంతం. అక్కడి పరిస్థితులను ప్రభుత్వ దృష్టికి తేవడానికి మాకు అవకాశం కల్పించినందుకు ఆ జిల్లాకు చెందిన శాసన సభ్యులమందరం తమకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులు, కుంటలు...

మిస్టర్ స్పీకర్:- పిటిషన్ పంపించండి. అయిపోతుంది.

శ్రీ పి. రాములు:- పాతవి బాగుపడవాలి. వాటర్ షెడ్ పథకాలు విస్తృతంగా చేపట్టాలి. భూ సంస్కరణలు చిత్తశుద్ధితో అమలు పరచాలి...

మిస్టర్ స్పీకర్:- పంపించండి రాములుగారూ. పిటిషన్‌లో ఉన్నదంతా చదవనక్కర్లేదు.

(గౌరవ స్పీకర్‌గారికి పిటిషన్‌ను అందజేశారు).

10.50 ఉ.

శ్రీ జె. రమేష్‌బాబు(మెలవరం):- అధ్యక్షా, ఇది మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన విషయం. జి.ఓ.నెం. 243 తేది 22.5.96లో తీసుకురావడం జరిగింది. దీనివల్ల రాష్ట్రంలో ఉన్న మునిసిపల్ కార్పొరేషన్‌లు మరియు మునిసిపాలిటీలలో ఉన్న అక్రమ కట్టడాలను క్రమబద్ధీకరించాలన్న ఉద్దేశ్యంతో మునిసిపల్‌శాఖ వారు ఈ బిల్ ప్రవేశపెట్టారు. ఉద్దేశ్యం చాలా మంచిదే. ఎందుకంటే కార్పొరేషన్స్ కాని, మునిసిపాలిటీస్‌కాని, ఆర్థిక పరిపుష్టి ఉండాలన్న ఉద్దేశ్యంతో అక్రమ కట్టడాలను క్రమబద్ధీకరించాలన్న ఉద్దేశ్యంతో మునిసిపల్ శాఖవారు జి.ఓ. ఇస్యూచేశారు. కాని ఆ జి.ఓ.లో కొన్ని మార్పులు చేస్తే ప్రజలందరూ హర్షిస్తారని మీద్వారా పురపాలక శాఖా మంత్రిగారికి మనవిచేస్తున్నాను. దీనిలో 100 స్క్వేర్ మీటర్స్, 200 స్క్వేర్ మీటర్స్ అని ఇచ్చారు. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ఒక్కటేరకంగా వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్‌కి ఒకటేరకంగా ఉంది. వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ 1994లో రూపొందించ బడింది. వనరులు లేవు. ఇబిడ్స్‌లో ఉన్న 100 స్క్వేర్ మీటర్స్‌కు రు.10 వేలు, మా దగ్గర స్లమ్ ఏరియాలో ఉన్న వానికి రు.10 వేలు వసూలు చేస్తున్నారు. కనుక ఆలోచించి తప్పకుండా జి.ఓ.లో సవరణలు తేవాలని మనవిచేస్తున్నాను. అంతే కాకుండా, ఎ.బి.సి. అని క్యాటగిరీలు పెట్టాలి. దానికి కొంత టైమ్ ఇచ్చి ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవాలి. మొన్న మా కార్పొరేషన్‌లో సమావేశం జరిగినప్పుడు మునిసిపల్ కార్పొరేషన్‌వారు యునానిమస్‌గా తీర్మానం చేశారు. దీనికి కొంత సమయం కావాలి. ఆలోచించమని జి.ఓ.లు మార్పులు తీసుకురావాలని కోరుతున్నాను.

(గౌరవ స్పీకర్‌గారికి పిటిషన్‌ను అందజేశారు.)

సభా కార్యక్రమము

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, నేను స్పెషల్ మెన్షన్ క్రింద మిమ్మల్ని రిక్వెస్ట్ చేశాను. స్పీకర్‌గారికి, సెక్రటరీగారికి సంబంధించిన కొన్ని అంశాలు పేపర్స్‌లో వస్తున్నాయి. ఎన్.టి.ఆర్.తెలుగుదేశం పార్టీ సభ్యులకు సీట్లు కేటాయించడం లేదని, కేటాయించడానికి ప్రయత్నం చేస్తున్నామని....

Mr. Speaker:- We have already communicated to the respective Members by Registered Post.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:- మీరు ఏ నిర్ణయం ఇవ్వబోతున్నారు? మేము పదే పదే చూస్తున్నాము.

Mr. Speaker:- Already I have given my decision and the same was communicated to the respective Members by Registered Post.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:- శాసనసభలో సభ్యులకు కేటాయించే సీట్లకు సంబంధించి స్పీకర్‌గారి చర్య ఏమిటో ఎనౌన్స్ చేస్తారని,ఆశిస్తున్నాను.

Mr. Speaker:- No. That is not the procedure. I have followed the procedure. Please resume your seat.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:- రూలింగ్ పార్టీలో ఉన్నవారి మధ్య అపోజిషన్ పార్టీవారు కూర్చోవడం అసహజంగా ఉంటుంది. అందుకోసం మీరు ఎనౌన్స్ చేస్తే బాగుంటుంది. పేపర్స్‌లో వస్తున్నది.

Mr. Speaker:- But that is not the procedure. Knowing pretty well, do not spoil the time of the House. I have communicated the decision to them.

రెవిన్యూ శాఖ మంత్రి ప్రకటన:

కడపజిల్లా పెండ్లిమర్రి మండలములో నందిమండలంవద్ద గల కాజ్‌వేలో పాపాగ్ని నదిలో లారీ బోల్తాపడిన సంఘటన గూర్చి:

శ్రీ బి. దేవేందర్‌గౌడ్:- తెలుగులో కాపీలు కొన్నే వచ్చాయి. ఫ్లోర్ లీడర్స్ ఇవ్వడం జరిగింది. ఇంకా కొన్ని కాపీలు వస్తున్నాయి. ఫాక్స్ మెసేజ్ ట్రాన్స్‌లేట్ చేయడానికి టైం పడుతుంది. రెండు గంటలలో మొత్తం తయారు చేశాము. అందువల్ల ఆలస్యం అవుతోంది.

రెవిన్యూశాఖ మంత్రి ప్రకటన: కడపజిల్లా పెండ్లిమర్రి మండలంలో నందిమండలం వద్ద గల కాజ్‌వేలో పాపాగ్ని నదిలో లారీ బోల్తాపడిన సంఘటన గూర్చి.

7.9.96వ తేదీ శుక్రవారం సుమారు 3.45 గంటలకు ఒక లారీ పులివెందుల నుండి కడపకు సున్నపురాయి తీసుకువెళ్తూ పెండ్లిమర్రి మండలం నందిమండలం గ్రామంవద్ద గల కాజ్‌వేపై కడపవైపు వెళ్లేందుకు నదికి ఇవతల వైపు వేచియున్న సుమారు 60 మంది వ్యక్తులతో నదిని దాటుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. అందిన సమాచారం ప్రకారం నదిరు కాజ్‌వే వద్ద పాపాగ్ని నదిలో ప్రవాహవేగము అధికంగా వున్నందున నదికి యిరువైపుల ఆర్పీసి బస్సులు, వగ్నేరా వాహనాలు నిలిపివేయబడినవి. కాగా ప్రమాదానికి గురైన లారీ డ్రైవరు, ఒకటి రెండు ట్రాక్టర్లు నదిని దాటడం గమనించి తన వాహనాన్ని కూడా నదిని దాటించడానికి ప్రయత్నించినట్లు తెలుస్తున్నది. లారీ డ్రైవరు కాజ్‌వే వద్ద నీటిలో ఉన్న రోడ్డుయొక్క వెడల్పును తప్పుగా అవగాహన చేసుకున్నందున కొంతదూరం వెళ్లిన తరువాత లారీ ఎడమవైపుకు వాలి కదలలేకపోయినది. వేగము పంచి లారీని ముందుకు నడిపించేందుకు ప్రయత్నించినప్పుడు నదిలోని నీటి ప్రవాహ వేగానికి లారీ నీటిలోనే దొర్లిందని పెండ్లిమర్రి పోలీస్‌స్టేషన్‌లో ఐ.పి.సి. 304(ఎ) క్రింద నమోదు అయిన కేసు నెం. 63/96 యొక్క ప్రథమ సమాచార నివేదికలో పేర్కొనబడింది.

ప్రమాదానికి గురైన లారీలో ఎక్కిన వ్యక్తులలో 35 మంది ప్రమాదము నుండి తప్పించుకున్నారు. సుమారు 52 మంది వ్యక్తుల జాడ ఇంకా తెలియరాలేదని జిల్లాలో వెంపల్లి, నందిమండలము మరియు పెండ్లిమర్రిల వద్ద ఏర్పాటు చేయబడిన సహాయ మరియు సమాచార కేంద్రాలకు తెలియవచ్చింది.

రెవిన్యూ మరియు పోలీసు సిబ్బందితో కూడిన 9 సహాయక బృందాలను నదీ ప్రవాహ దిశగా పంపడం జరిగింది. 5 నాటు పడవలను గజ ఈతగాళ్లను వినియోగించడం వలన కొంతమంది వ్యక్తులను రక్షించగలిగారు.

శనివారము, రాష్ట్ర పశుసంవర్ధక శాఖామాత్యులు, మరియు రాష్ట్ర హోంశాఖ మాత్యులు ప్రమాద స్థలాన్ని సందర్శించారు. జిల్లా కలక్టరు, జిల్లా పోలీసు సూపరింటెండెంటు తదితర జిల్లా యంత్రాంగం ప్రమాదం జరిగినప్పటినుండి సహాయక చర్యలు చేపడుతున్నారు.

ఈ రోజు అనగా 9.9.96 ఉదయం నుండి ఒక మరపడవను ఉపయోగించడం జరుగుతోంది. జాడ తెలియని వ్యక్తులయొక్క వివరాలు వార్తాపత్రికలు, రేడియో మరియు దూరదర్శన్‌ద్వారా ప్రకటించడం జరుగుతుంది. ఇప్పటివరకు ఒక్క మృతదేహం కూడా దొరికిన సమాచారం అందలేదు. నదిలో నీటి ప్రవాహం ఇంకా ఉధృతంగానే ఉంది.

శ్రీ వంకా సత్యనారాయణ:- 60 మందిని లారీ తీసుకువెళుతోంది. అంటే లోడ్ లారీలో కూర్చున్నారు. ఎలా ఎలా చేశారు. కలక్టరుకాని, ఎస్.పి. కాని తగు జాగ్రత్తలు తీసుకోవాలని డైరెక్షన్స్ ఇచ్చారా? లేదా?

రెవిన్యూశాఖ మంత్రి ప్రకటన: కడపజిల్లా పెండ్లిమర్రి మండలంలో నందిమండలం వద్ద గల కాజ్‌వేలో ప్రవాహాన్ని నదిలో లారీ బోల్తాపడిన సంఘటన గూర్చి.

మిస్టర్ స్పీకర్:– తీసుకువెళుతున్నారు కాబట్టి లారీ పడిపోయింది. ఎలా తీసుకు వెళుతున్నారంటే, ఏదో ఒకటి అడగాలి అన్నట్లుగా ఉంది.

11:00 ఉ.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ ఒక్కటే కాదు, ఈ మధ్యకాలంలో ఇలాంటి ప్రమాదాలు చాలా జరుగుతున్నాయి. నది భాగా ఫోర్ల అయ్యేటప్పుడు ఇసుక లారీలవైన, సున్నపు లారీలవైన మనుషులను ఎక్కించుకుని తీసుకువెళుతున్నందు వల్ల ఇలాంటి ఇబ్బందులు వస్తున్నాయి. ఇటువంటి ట్రాన్స్‌పోర్టేషన్ గూర్చి తగు చర్యలు తీసుకోవాలని, ఆ విధంగా ట్రాన్స్‌పోర్టేషన్ కాకుండా రెస్ట్రిక్షన్స్ పెట్టాలని కోరుతున్నాను. నది పొంగుతోంది. ఇంత ఎమర్జెన్సీ ఉన్నప్పుడు రెవిన్యూ డిపార్ట్‌మెంటు నుంచి ఎవరినయినా ఒకిరిని అక్కడ ఉంచి లారీలు పోకుండా ఆపితే అయిపోతుంది. ఇటువంటి వాగుల దగ్గర, చిన్న చిన్న ప్రాజెక్టులదగ్గర ఇటునుంచి వెళుతున్న పాసింజర్లు అటు స్నేడ్ పోవాలని తొందర పడతారు. లారీ వారికి డబ్బులు వస్తాయనే ఆశ ఉంటుంది. ఇటువంటి సమయంలో రెవిన్యూ డిపార్టుమెంటువారు ఎందుకు జాగ్రత్తలు తీసుకోరు? కర్నూలు జిల్లాలో హండ్రీ రివర్వాయర్ నిండిపోతే 3 ప్రాజెక్టు తెగిపోయే అవకాశాలు ఉన్నాయని రెవిన్యూ డిపార్ట్‌మెంట్, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారు తెలియజేశారు. నేను మీద్వారా మనవిచేసేది ఈ లారీలో 60 మంది ప్రయాణించారు. 52 మంది జాడ తెలియ లేదన్నారు. 42 మంది చనిపోయారంటున్నారు. చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. దేవేందర్‌గౌడ్:– గౌరవ శాసనసభ్యులు తెలియజేసినట్లు దురదృష్టం ఏమంటే పెన్నా రివర్ బాగా వాటర్ వస్తుంది అన్న ఉద్దేశ్యంతో కలక్టరుగారు తగు చర్యలు తీసుకుని ప్రజలకు తెలియజేస్తూ కాజ్‌వేలపై పోలీసు పికెటింగ్‌లు పెట్టారు. ఈ నదికి గత 60, 70 సంవత్సరాలలో ఇంత వర్షం రాలేదు. దీనిలో అనుకోకుండా వాటర్ రావడం అక్కడున్న వ్యక్తులు చాలామంది బస్‌లు, లారీలు నిలుపుకొని ఉండడం జరిగింది. ఈ ఒక్క లారీ డ్రైవర్ అసమర్థత వల్ల ఈ ప్రమాదం జరిగింది. 97.9 శాతం ఎబౌ నార్మల్ రెయిన్స్ పడడం, చిన్న చిన్న నదులు వాగులు రావడంతో ఈ ప్రమాదానికి అస్కారం ఏర్పడింది. జనార్ధన్‌రెడ్డిగారు సూచించినట్లు ఎక్కడెక్కడయితే మేజర్‌గా కాజ్‌వేస్ వైన ఫండ్స్ వస్తాయో ప్రభుత్వపరంగా కొద్దిగా ఇన్‌ఫర్మేషన్ ఉన్నా వాటివద్ద ఇటువంటి చర్యలు పకడ్బందీగా తీసుకున్నాము. ఇలాంటి వరదలు కడపజిల్లావారు ఇంతకుముందు ఎరగరు. చనిపోయిన వారికి రు.50 వేలు ఎక్స్‌గ్రేషియా సి.ఎం. రిలీఫ్ ఫండ్ నుంచి ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా ప్రైమ్‌మినిస్టర్ రిలీఫ్ ఫండ్ నుంచి రు.50/– వేలు మొత్తం లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుంది.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు):– అధ్యక్షా, మంత్రిగారు తమ స్టేట్‌మెంట్‌లో అక్కడ పోలీసులు ఉన్నారు. ఇటు స్నేడ్‌నుంచి అటు స్నేడ్ పోవడానికి ఈ లారీని ఎందుకు ఎలా పోశారు. మీగతా బస్‌లు, లారీలు తగినందువల్ల ఇటూ అటూ ఈ కాజ్‌వే దగ్గర ఉన్నారు. మిగతా కాజ్‌వేస్ వైన పోలీసులను పెట్టారు. ఇప్పటికైనా మీ పోలీసులు వైఫల్యంవల్ల

ఇది జరిగిందని నా అభిప్రాయం· ఇది వీరశివారెడ్డి కాన్‌స్టిట్యుయన్సీ కమలాపురం హైదుమూరు ఎర్రగుంట్ల రోడ్ కాజ్‌వే మీద జరిగింది· పోలీసులు ఉన్నా కాని క్యాస్ చేశారు· చనిపోయిన వారికి మీరు ఎక్స్‌గ్రేషియా ఇస్తామంటున్నారు· మీరేమో కిరాయి రౌడీలకు, ఎక్స్‌గ్రేషియా లక్ష రూపాయలిస్తున్నారు· సామాన్య రైతు, రైతు కూలీలు, పేదవారు, వీరికి లక్ష రూపాయలివ్వడానికి ఇబ్బంది ఏమిటి? దయచేసి ఎక్స్‌గ్రేషియా లక్ష రూపాయలు ఇచ్చేదానికి ఏర్పాటు చేయమని కోరుతున్నాను·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– మన ప్రభుత్వ వైఖరి ఎలా ఉందంటే చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లుగా ఉంది· వరదలు ఈ సంవత్సరం చాలాచోట్ల వచ్చాయి· ప్రతిచోట కాజ్‌వేస్ దగ్గర ప్రమాదం ఉంది· ఇక ముందు వరదలు వస్తే పోలీస్ స్టేషన్స్‌లో చాలామంది పనిలేకుండా ఉన్నారు· కనుక ఇటువంటి చోట్ల పోలీస్ కానిస్టేబుల్స్‌ను ఉంచాలి· ఎక్స్‌గ్రేషియా ఎంత ఇచ్చినా ఆ కుటుంబంలో సంపాదించే వ్యక్తి మిగిలి ఉండడు· మీరు రు·60 లక్షలు 70 లక్షలు ఇస్తున్నారు· ముందు మాపుతో వీటిని అన్నిటిని బాగు చేయించినట్లయితే అయ్యే ఖర్చు రు· 30 లక్షలు· కానీ వాటిని బాగు చేయరు· కర్నూలులో తుంగభద్రా నదిపైన వరద సంభవించినప్పుడు ఒక జి·ఓ· ఇచ్చారు· అది ఇంతవరకూ అమలు జరగలేదు· అది ఎప్పుడు ఇస్తారు·

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడు దీనికి కర్నూలుకు సంబంధం లేదు· వేరే టైమ్‌లో అడగండి·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఇందులో 52 మంది జాడ తెలియ రాలేదన్నారు· మంత్రిగారు ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నామని ప్రకటించారు· జాడ తెలియని 52 మంది వేరందరూ బ్రతికి బయటపడాలని ఆశిద్దాం· మీరు మీ సమాచారంలో ఏమి భావిస్తున్నారు? 52 మంది చనిపోయారని భావిస్తున్నారా? సమాధానంలో ఏమీ చెప్పకుండా అడ్వాన్స్‌గా నేను ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నాను అన్నట్లుగా ప్రకటించడంతో ప్రభుత్వం యొక్క ఆలోచన ఏమిటి? మర పడవలను పెట్టారు· గత ఈతగాళ్లను పెట్టారు· మీకు అందిన సమాచారంలో 52 మంది చనిపోయారని ఊహిస్తున్నారా? శాసనసభ్యులు అడుగుతున్నారు కాబట్టి ఉత్సాహంగా సమాధానం ఇవ్వాలి కాబట్టి, ఎక్స్‌గ్రేషియా అడుగుతున్నారు కాబట్టి ప్రకటించడం సమంజసం· ఎంతమంది చనిపోయినట్లు భావిస్తున్నారు? అందరూ చనిపోయినట్లు భావిస్తున్నారు కాబట్టి ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నారా? లేక అందరూ బ్రతికి బయటపడే అవకాశాలున్నాయా?

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి (నర్సాపూర్):– అధ్యక్షా, 52 మంది జాడ తెలియడం లేదని ప్రభుత్వం ప్రకటించింది· దాని పర్యవసానం ఏమిటి? 52 మంది మరణించినట్లా? వారి

రెవిన్యూశాఖ మంత్రి ప్రకటన: కడపజిల్లా పెండ్లిమర్రి మండలంలో నందిమండలం వద్ద గల కాజీవేలో పాపాగ్ని నదిలో లారీ బోల్తాపడిన సంఘటన గూర్చి·

యొక్క సమాచారం తెలియలేదు· రక్షించినట్లు వార్త తెలియలేదు· శవాలు బయట వేసినట్లు వార్త తెలియలేదు· ఈ ప్రభుత్వం 52 మంది గల్లంతు అయ్యారని స్పష్టంగా అన్నారు· ఇప్పటికీ దొరకలేదు· రెండు, మూడు రోజుల తరువాత ఆ శవాలు దొరుకుతాయా? ఇంకా దొరకడం లేదు· 12 గంటలు దాటితే ప్యాణాలతో దొరకరు· రక్షించడానికి కాదు· 52 మంది గల్లంతు అయిన వారి కుటుంబాలను కనుగొన్నారా? విశ్లేషణ చేశారా? ఆర్థిక సహాయం చేయడానికి మంత్రిగారు చెప్పారు· మంత్రిగారు రు·50· వేలు ఇస్తామన్నారు· కేంద్ర ప్రభుత్వం రు·50 వేలు ఇస్తుందన్నారు· ముఖ్యమంత్రిగారి నిధినుంచి రు·50వేలు ఇస్తామన్నారు· మొత్తం లక్షల రూపాయలిస్తాము అన్నారు· కేంద్రప్రభుత్వం నుంచి మీరు హామీ తీసుకున్నారా? లేక ఆ రు·50 వేలు మీరే ప్రకటించారా? స్పష్టంగా కేంద్ర ప్రభుత్వానికి ఈ వార్త పంపుతూ ప్రధానమంత్రి నుంచి· మీరు హామీ తీసుకోండి·

11·10 ఉ· శ్రీ జి· వీరశివారెడ్డి:– అధ్యక్ష, కమలాపురం నియోజకవర్గం పరిధిలోని మైలవరం డ్యాం నుంచి రోజూ 50 వేల క్యూసెక్కుల నీటిని నదినుండి వదలుతున్నారు· అంతకుముందు రోజే కోట్లగుత్తి వద్ద యిద్దరు పిల్లలు కాజీవే మీద వోతూ చనిపోయారు· ఈ సంఘటన జరిగిన రోజు ఉదయం కూడా కోట్లగుత్తి కాజీవే దాటుతూ ఒకరు మరణించడం జరిగింది· జిల్లా కలెక్టరుగారు ఈ కాజీవే మీద రాకపోకలను నిషేధించారు· కానీ ఇది అమలు జరగడం లేదు· అక్కడి రెవిన్యూ అధికారులు కాని, పోలీసు అధికారులు కానీ కాజీవేకు యిరువైపులా వుండి రాకపోకలను నిషేధిస్తే ఈ దుర్ఘటన జరిగిఉండేది కాదు· 90 మంది ఆ లారీలో ఉన్నారు· 20మంది స్త్రీలు, 10 మంది పిల్లలు గండికేత్రం వద్దకు వెళ్ళి వచ్చిన వారు ఉన్నారు· వీరంతా సజీవ జల సమాధి అయినారు· మూడున్నర గంటల ప్యాంతంలో ఈ సంఘటన జరిగితే ఏడు గంటలవరకు జిల్లా అధికార యంత్రాంగం మొత్తం అప్రమత్తం కాలేదు· క్రిందీ ప్యాంతాలలో అంటే సమ్మాయపల్లె కట్ట, కమలాపురం బ్రిడ్జిదగ్గర కొంతమంది ఈతగాళ్ళను పెట్టివుంటే శవాల్నైనా దొరికేవి· నేను తమద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను· కమలాపురం బ్రిడ్జి దగ్గర యింతవరకు ఒక్క శవం కూడా లభ్యం కాలేదు· లారీలో ప్రయాణించిన వారి పేర్లను, ఊర్లపేర్లను కూడా యింతవరకు బ్లేస్ అవుట్ చేయలేదు· ఈ దుర్ఘటనలో నా నియోజక వర్గానికి చెందిన 40 మంది మరణించారు· ప్రభుత్వానికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసేది ఏమంటే – ఇంట్లో అందరూ పోవడం ప్రయాణించారు కనుక, ప్రభుత్వం కనీసం లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ పి· రామసుబ్బారెడ్డి (జమ్మలమడుగు):– అధ్యక్షా, కమలాపురం నియోజక వర్గంలోని నందిమండలం దగ్గర జరిగిన దుర్ఘటనలో 54 మంది కనబడడంలేదని, చని పోయినట్లుగా చెబుతున్నారు· వీరిలో చాలామంది పేదవారు ఉన్నారు· ఆ కుటుంబాల వారిని తప్పకుండా ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది· గౌరవ మంత్రివర్యులు ఆ పేద వారిని ఆదుకోవడంకోసం కనీసం లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా యివ్వాలి· అదే విధంగా జమ్మలమడుగు నియోజకవర్గంలో పెన్నానదినలో పొన్నతోట గ్రామస్థులు, ఫొమ్మపేట గ్రామానికి చెందిన ఒక మహిళ కొట్టుకుపోయారు· వారికి కూడా లక్షరూపాయలు ఎక్స్‌గ్రేషియా యివ్వవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ ఎన్· వరదరాజులురెడ్డి (పొద్దుటూరు):– అధ్యక్షా, రెవిన్యూ మరియు పోలీస్ డిపార్ట్‌మెంట్స్‌వారు నదికి అవతలవైపు, యివతలవైపు ట్రాఫిక్‌ను అవుతున్నట్లుగా చెబుతున్నారు; అటువంటప్పుడు లారీ ఎలా నదిలో కొట్టుకుపోయింది? మంత్రిగారు చెప్పేది వాస్తవం కాదు· నది నీటిలో లారీ కొట్టుకుపోయిన తరువాతనే రెవిన్యూవారు, పోలీసు వారు అక్కడకు పోయినారు· గుంటూరు జిల్లా పొద్దుటూరు దగ్గర జరిగిన దుర్ఘటనలో పోలీసులు వున్నప్పటికీ లారీని అడ్డగించి ఆపలేదు· ఇటువంటి సందర్భాలలో కొంత వివక్షత చూపుతున్నారు· ఎంతోమంది అమాయకులు చనిపోతున్నారు· మంత్రిగారిని చెప్పమనండి·

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, గౌరవసభ్యులు, ముఖ్యంగా వీరశివారెడ్డిగారు మాట్లాడుతూ తమ నియోజకవర్గానికి చెందినవారు 52 మంది చనిపోతే, యింతవరకు ఏమీ పట్టించుకోలేదని అన్నారు· నా దగ్గర గ్రామాలవారీగా, ఎవరెవరు మిస్ అయింది వారి పేర్లు, వయసు మొదలైన వివరాలు గల లిస్టు ఉంది· అక్కడి అధికార్లు బృందాలుగా ఏర్పడి సరౌండింగ్ విలేజెస్‌లో గల మిస్సింగ్ పర్సన్స్ పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు· 52 మంది నదిలో కొట్టుకుపోయారనడానికి వీలులేదు; ఎరౌండ్ 60 మంది వున్నారని స్టేట్‌మెంట్‌లో యిచ్చాము; ఆ తరువాత కూడా కొంతమంది తమవాళ్లు కనబడడం లేదని పేర్లు రిజిస్టర్ చేయించుకున్నారు; 52 మందిని క్రాస్‌చెక్ చేసినట్లు సమాచారం అందింది; రవీంద్రారెడ్డిగారు మాట్లాడుతూ కిరాయి రౌడీలకు డబ్బు యిస్తున్నట్లుగా చెప్పారు; వారి వాయాంలో ప్రభుత్వపరంగా కిరాయి రౌడీలకు ఎంత డబ్బు యిచ్చారో నాకు తెలియదు· మేము మాత్రం యివ్వలేదు· ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వపరంగా రు·50 వేలు ఎక్స్‌గ్రేషియా యివ్వడం జరుగుతుంది· వీరశేఖర్‌రెడ్డిగారు మాట్లాడుతూ ప్రైమ్ మినిస్టర్‌గారి అనుమతి తీసుకున్నారా అని అడిగారు· మేము ప్రయత్నము· గతంలో ఈ విధంగా యిచ్చారు; అదే విధంగా వారు యివ్వగానే ఆ డబ్బు యిస్తామని మనవిచేస్తున్నాను· పెన్నానది దగ్గర కాజ్‌వే మీద పోలీసులు వున్నారని చెప్పాను· ఇక్కడి కాజ్‌వే మీద పోలీసులు వున్నారని చెప్పలేదు; అక్కడ ఫ్లడ్స్ వస్తాయని వూహించలేదు; కనుకనే ప్రమాదం జరిగిందని తమద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను·

మిస్టర్ స్పీకర్:– 15 నిముషాలు టీ బ్రేక్ యిస్తున్నాను·

(సభ ఉదయం 11·15 గంటలకు టీ విరామంకొరకు 15 నిముషాలు వాయిదా పడింది)·

(టీ విరామం తరువాత సభ తిరిగి 11·30 నీ·లకు ప్రారంభమ్మైనది·)

(అధ్యక్ష స్థానంలో మిస్టర్ డెప్యూటీ స్పీకర్‌గా ఉన్నారు·)

సభా కార్యక్రమము

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, నేను ఒక ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎవరికి ఇచ్చారు···

(ఇంటరప్షన్స్)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– పులివెందులలో 52 మంది చనిపోయారు·గల్లంతు అయ్యారు· 50వేల రూపాయలు ఎక్స్‌గ్రేషియా అని చెప్పారు·

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:– జనార్ధన్‌రెడ్డిగారూ, తరువాత చర్చించవచ్చు కదా?

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– ఇది ముందు జరిగిననటువంటి సంఘటన, సార్, మాది అయినాక చెప్పమనండి సార్, 52 మంది జాడ లేకుండా ఉన్నది· 50వేల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని చెప్పారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మినిస్టర్‌గారు లేరు, ఆ మాటర్ క్లోజ్‌చేశారు· తరువాత అడగండి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– టీ బ్రేక్ ఇచ్చారు· సభ తిరిగి ప్రారంభమ్మైంది· మినిస్టర్‌గారిని పిలిపించండి· ఒక సెకండు సార్· వినండి సార్, పిన్న తరువాత మినిస్టరుగారు రావాలి· మినిస్టరుగారిని పిలుస్తారా?

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:– ఈ నెల 6వ తారీఖున 'వార్త' పత్రిక వాళ్ళ, నా కుటుంబ సభ్యులపైన అధికారము, అధికార దుర్వినియోగం, అని తీవ్రమ్మైన అవినీతి నేరాలు మోపడం జరిగింది, ఆ సందర్భంలో నేను ప్రివిలేజ్ మోషన్ కూడా ఇచ్చాను, కాబట్టి యీ విషయం సభ ముందుకు నేను తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉన్నది· వారి ఆరోపణలు ఏ విధంగా ఉన్నాయంటే, అవి మీద్వారా యీ సభకు తెలియచేయాలను కుంటున్నాను· ఎందుకంటే, భూసంస్కరణల చట్టంక్రింద తప్పుడు డిక్లరేషన్ ఇచ్చారని ఒక నేరం – తన భార్య పేరిట గోవిందరాజుపల్లిలో 15 ఎకరాలు భూమి డిక్లరేషన్ మాపించినట్లు వారు ఒక నిందారూర్వకమ్మైన నేరం నా పైన మోపడం జరిగింది, నేను ఆనాడే చెప్పాను· కాంగ్రెసు గవర్నమెంటు, తెలుగుదేశం గవర్నమెంటు గతంలో వున్నప్పుడు చెప్పాను, నేను డిక్లరేషన్‌లో ఒక్క గుంట కూడా తప్పించుకున్నట్లయితే విచారణ చేయండి? వర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది· అప్పుడు మౌనం వహించారు· తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కూడా మౌనం వహించింది· 40 ఎకరాలు సరెండర్ చేశాను·

నేను డిక్లరేషన్‌లో ఇప్పటికైనా ఒక గుంట భూమి కూడా తప్పుడు డిక్లరేషన్ యిస్తే మీరు, యీ సభ చర్యతీసుకునే దానికి నేను కట్టుబడి ఉంటాను అని ప్రత్యేకంగా మీద్వారా మనవి చేస్తున్నాను; ఇంకా విచిత్రమైన నేరాలు – నా స్వంత గ్రామంలో కొడిపల్లిలో రక్షిత కౌలుదారులకు సంబంధించి కోర్టులో కేసులు తిప్పుతున్నాననీ ఉన్నది; ఇది నిరాధారమైన ఆరోపణ అని అర్థం చేసుకోవలసిన అవసరం ఉన్నది; నేను భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడాను; రక్షిత కౌలుదారులకు ఎంతో మందిని ఇతర ప్రాంతాలలో భూస్వాములు బేధఖలు చేస్తుంటే, కమ్యూనిస్టు పార్టీద్వారా వారికి రక్షణ కల్పించడం జరిగింది; భూములను ఇప్పించాను; యీనాడు కౌలుదారులను కోర్టుమెట్లా తిప్పుతున్నానని అంటున్నారు- నిరాధారమైన ఆరోపణ, చేయడం జరిగింది; నా గ్రామంలో పోతుగంటి సమీపంలో విచిత్రంగా వున్నది; మీరు దయచేసి వినండి? ఇంత తీవ్రమైన నేరం వ్రాసి నేతింగు లాండు కింద వడ్డెర వారికి భూమి యిస్తే అది నేను ఆక్రమణ చేసుకున్నానని అన్నారు; చాలా విచిత్రమైనది; నిరాధారమైనది; గవర్నమెంటు భూమి వడ్డెర వారికి ఇప్పించినది వారి అధీనంలోనే వున్నది; ఇదీ సేద్యం చేస్తున్నారు; ఇలా నిరాధారమైన ఆరోపణ చెయడం జరిగింది; అదేకాకుండా, నా కుటుంబ సభ్యులపైనా, నా కుమారులపైన కూడా అవినీత్, అధికార దుర్వినియోగం ఉపయోగించుకుని వారు యీనాడు చేస్తున్నారని చెప్పారు; ఒక విషయం మీతో చెప్పదలచుకున్నాను; కృష్ణారెడ్డి అని నా కుమారుడు, ఉన్నాడు; కృష్ణారెడ్డి నర్సాపూర్‌లో 20 లక్షల విలువైన గృహనిర్మాణం చేశారు అని; వార్త పత్రికలో వ్రాశారు; ఎవరికైనా గృహాలు లేకుంటే 12 లక్షలు ఇవ్వమనండి; ఇప్పుడే గృహం ఇప్పిస్తాను- వారికి (కృష్ణారెడ్డిగారికి) గృహం లేదు- వారి పిన్నాకు గృహం లేదు- నర్సాపూర్‌లో రాఘవేంద్రరావుదగ్గర 800 గజాల స్థలం 10 ఏళ్ల క్రిందట 11-40 ఉ- ఖరీదు చేశారు 50 వేలకు- అక్కడి భూమిని కాంగ్రెస్ మీత్తులే తీసుకున్నారు- రు- 6 లక్షలకు తీసుకున్నారు- ఆ డబ్బు రు-3-50 లక్షలు స్టేట్‌బ్యాంక్‌నుండి తీసుకున్న అప్పు- ఇంకా 20 తులాల బంగారాన్ని విక్రయించి గృహనిర్మాణం చేసుకున్నారు- అదేవిధంగా బల్కుంటలోని గవర్నమెంట్ ల్యాండ్ 8 ఎకరాలు ఆక్రమించారనేది అవాస్తవం-

(ఇంటరప్షన్స్)

శ్రీ సివాస్- విద్యాసాగరరావు:- అధ్యక్షా, గౌరవసభ్యులు వితల్‌రెడ్డిగారంటే నాకు చాలా గౌరవం- వ్యక్తిగతంగా వారిపైన వచ్చిన ఆరోపణ విషయంలో వారు చెబుతున్నారు- వారు చెప్పడం సమంజసమే- అంతే కాకుండా వ్యక్తిగతంగా వారిని అవమానపరచే విధంగా పత్రికల్లో వార్తలు, ఫొటోలు వచ్చాయి- దానిపైన వారు చర్య తీసుకోవచ్చు- అంతే తప్ప బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ క్రింద తీసుకోడానికి వీలులేదు- రాష్ట్ర శాసనసభలో జరిగిన ఏ అంశాన్ని అయినా కించపరిచే విధంగా పేపర్‌లో వస్తే, ఆ పత్రికమీద ప్రివిలేజ్ క్రింద తీసుకురావచ్చు- వారిని, వారి కుటుంబ సభ్యులను అవమానపరచే విధంగా, కించపరిచే విధంగా పత్రికలో వచ్చినందుకు ఆ పత్రికమీద చర్య తీసుకోవచ్చు- డ్యామేజ్ కేసు వేయవచ్చు- కానీ అది బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ క్రిందకు రాదు- అది శాసనసభ హక్కులకు భంగకరం కాదు-

మిస్టర్ స్పీకర్:- ఐ వీల్ ఎగ్జామిన్-

శ్రీ సిహెచ్· రాజేశ్వరరావు:– అధ్యక్ష, గౌరవసభ్యులు విద్యాసాగరరావుగారి వాదన విన్న తరువాత, మాట్లాడాలని అనుకున్నాను· గౌరవ శాసనసభ్యుడు ఈ శాసనసభలోనే కాకుండా, శాసనసభ వెలుపల కూడా, శాసనసభ్యునిగా వుండే గౌరవంతో తాను కర్తవ్యం నిర్వహించే సందర్భంలో తనను అవమానపరచే విధంగా, తన వ్యక్తిత్వాన్ని కించపరచే విధంగా ప్రకటన రావడం అనేది, సభ్యుని వ్యక్తిత్వాన్ని గౌరవాన్ని భంగపరచే విధంగా ఉంటుంది· ఒక శాసనసభ్యుడుగా తన నియోజకవర్గంలో పని చేయలేకుండా అవమానంపాలు చేయబడతారు· కాబట్టి ఆ సందర్భంగా తప్పకుండా తనకుండే ప్రత్యేకమైన విశేషాధికారాన్ని స్థాపించుకోవడంకోసం, తమద్వారా ఈ శాసనసభలో వర్ణించాలని కోరడం న్యాయమైనదే అని మనవిచేస్తున్నాను· దయచేసి దీన్ని ప్రివిలేజ్ కమిటీకి రిఫర్ చేయండి·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్ష, నేను వారి బాధను అర్థం చేసుకున్నాను· రేపు నాకు, మరొకసారి మరొకరికి యిటువంటి పరిస్థితి ఎదురుకావచ్చు· శాసనసభ్యులుగా ఎన్నుకొనబడిన వారందరూ తమ అస్థిపాస్థులను గురించి ప్రభుత్వం ముందు స్పీకర్‌గారి ముందు వివరాలు వుంచుతే యిటువంటి వ్యక్తిగత ఆరోపణలు వచ్చినప్పుడు జవాబు చెప్పవచ్చు· వ్యక్తిగతంగా బిల్డింగ్ కట్టుకోవడం, ఆస్థులను వుంచుకోవడం, It is not a breach of privilege. దానికి సంబంధించింది కాదు· దానికి వ్యతిరేకంగా మాట్లాడడం లేదు· శాసనసభ్యుడు వ్యక్తిగత సమస్యను గురించి యిక్కడ ప్రస్థావించడం, ప్రివిలేజ్ కమిటీకి రిఫర్ చేయడం జరిగితే, ఈ సభను వ్యక్తిగతంగా ఉపయోగించుకున్నట్లు అవుతుంది· శాసనసభ్యుల ఆస్థిపాస్థుల వివరాలు ప్రభుత్వం దగ్గర వుంటే, శాసనసభ్యుడు అయిన తరువాత ఎక్కువ ఆస్తులు సంపాదిస్తే ఒక సభాపతిగా తమరు యాక్షన్ తీసుకోవచ్చు· నేను కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా వ్యక్తిగతంగా వీరభద్రరెడ్డిగారిని గౌరవిస్తాను· ఇది పాపర్ ఫార్మ్ కాదు· మన విషయాలకు శాసనసభను వేదికగా తీసుకొని ప్రజలకు చెప్పుకోవడం సమంజసం కాదు· ఇది బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ క్రిందకు రాదు·

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు):– అధ్యక్ష, ఇది వ్యక్తిగత సమస్య కాదు· విద్యాసాగరరావుగారా, రాజేశ్వరరావుగారా, వీరభద్రరెడ్డిగారా అనే సమస్య కాదు· అయిన శాసనసభ్యుడు, ప్రజా ప్రతినిధి· వారిని కించపరిచే విధంగా వార్తాపత్రికల్లో వార్త ప్రకటించడం, పర్సనల్‌గా ఎలిగేషన్ చేయడం జరిగింది· అటువంటి సందర్భంలో రూల్స్ ప్రకారం, కోడ్ ఆఫ్ కాండక్ట్ ప్రకారం, పత్రికా విలేఖరులు వీరిని కన్సల్ట్ చేసి, వారిమీద ఆరోపణలు వచ్చినట్లుగా తెలిసి పేపర్లో వేయడం సమంజసంగా వుంటుంది· అది జరగలేదని వారు అంటున్నారు· శాసనసభ్యులకు శాసనసభలో కొన్ని హక్కులు వున్నాయి· బయట కొన్ని హక్కులు ఉన్నాయి· శాసనసభ్యులుగా తాము నిర్వర్తించవలసిన కార్యక్రమాలకు అడ్డం వచ్చినప్పుడు, కించపరిచే విధంగా పత్రికా ప్రకటన యిస్తే it comes under breach of privilege, hence it is better to refer it to the Privilege Committee.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):– అధ్యక్ష, మా స్నేహితుడు విద్యాసాగర రావుగారు, మేము అందరం కలిసి ఢిల్లీ వెళ్ళాము· అక్కడ ప్రివిలేజ్ క్వశ్చన్ మీద చాలా సేపు డిస్కషన్ జరిగింది· కేవలం శాసనసభలోనో, పార్లమెంట్‌లోనో జరిగే ఘటన విషయంలో మాత్రమే కాకుండా సభకు వచ్చి డ్యూటీ డిశ్చార్జ్ చేసే సందర్భంలో, దానికి అడ్డుపడే ఘటన ఏది భయట జరిగినా అది ప్రివిలేజ్ క్రిందకు వస్తుందనే స్పష్టమైన అవగాహనకు

రావడం జరిగింది· పేపర్సంటే మాకు చాలా అభిమానం· ప్రజాస్వామ్యంలో పత్రికలకు పాత్ర ఉంది· నేను పేపర్స్మీద ఎటాక్ చేయడం లేదు; శాసనసభలో, భూస్వాములకు వ్యతిరేకంగా యాక్ట్ చేయకుండా వీరిని డిమోరల్మైజ్ చేయడంకోసం ఈ ప్రకటన చేయడం జరిగింది· ఈనాడు మా నాయకుడు భూస్వాములకు వ్యతిరేకంగా వారు పేదలకు అడ్డురాకుండా చేయడంకోసం పోరాటం చేస్తూ వుంటే, వీరిని డిమోరల్మైజ్ చేయడంకోసం ఈ ప్రకటన చేశారు కాబట్టి ప్రివిలేజ్ క్రిందకు వస్తుంది·

శ్రీ టి· వెంకటేశ్వరరావు:– అధ్యక్ష, శాసనసభలో విధినిర్వహణలో ఉన్న శాసన సభ్యునికి బయటనుంచి, లోపలినుండి అవరోధాలు ఏర్పడే పరిస్థితి వస్తే తప్పకుండా ప్రివిలేజ్ క్రింద వస్తుంది· ఇదే శాసనసభలో జనార్ధనరెడ్డిగారి ప్రభుత్వం వున్నప్పుడు తమరు కూడా వున్నారు· ఆ సందర్భంలో వెతల్రెడ్డిగారు తాను తన సర్ప్లస్ ల్యాండ్ను ప్రభుత్వానికి సరండర్ చేసినట్లుగా చెప్పారు· ప్రభుత్వాన్ని స్వాధీనం చేసుకొని పంచవలసిందిగా ఆయనకోరితే అప్పుడు అభినందన చేశారు· అప్పుడు నేను మీరు సరండర్ చేసిన భూమిని మీరే పంచండని సలహా చెప్పాను· ఆయన మీద వచ్చిన ఆరోపణ తీవ్రమైనది· పత్రికలంటే నాకు గౌరవం ఉంది· వాస్తవాలను వెలుగులోకి లాగే పత్రికలు వున్నాయి· పేరు పెట్టి వ్రాసిన వ్యక్తి అలా ఎందుకు వ్రాశాడు? బుజువు చేస్తానని చెబుతున్నాడు· ఒక గౌరవసభ్యుడిని ఆ రకంగా అవమానించడం న్యాయం కాదు·

శ్రీ నిహెచ్· వితల్రెడ్డి:– అధ్యక్ష, బల్కుంటలోని శిక్కంభూమిని (సర్వే నెం·261, 27 ఎకరాల 3 కుంటల భూమి)మోహన్దాసుగారు పట్టా చేసుకున్నారు· ఆ పట్టా భూమిని తరువాత ఒక గిరిజనుడికి అమ్మారు· ఆయన పట్టా చేసుకున్నాడు· అతని అధీనంలో భూమి ఉన్నది· సేద్యం చేస్తున్న గిరిజనుడిని బేదఖలు చేసినట్లు, శిక్కం భూమిని నేను ఆక్రమించినట్లు నీరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు· మా చిన్నకుమారుడు జగన్రెడ్డి గారికి నేను ప్రత్యేకంగా ట్రాన్స్ఫార్మర్ యిప్పించి అధికార దుర్వినియోగం చేసినట్లు ఆరోపించారు· ఇది నీరాధారమైనది· పది, పన్నెండుమంది రైతులు కలిసి ఎస్సిమేషన్ పెట్టి ట్రాన్స్ఫార్మర్ తెప్పించుకొని పని చేసుకుంటున్నారు· నా అధికారాన్ని దుర్వినియోగం చేసి ఈరకంగా ట్రాన్స్ఫార్మర్ యిప్పించినట్లు వార్తాపత్రికలో వ్రాస్తున్నారు· వార్తా పత్రికల గురించి నాకు మంచి అభిప్రాయమే ఉంది· నేను వార్తాపత్రికలపైన ఎటాక్ చేయడంలేదు· మీద్వారా వార్తాపత్రికలను కోరుతున్నాను· వారినివచ్చి విచారణ చేయమనండి· బహిరంగ విచారణ చేయమనండి· నేను కానివ్వండి· నా కుటుంబ సభ్యులు కానివ్వండి అవినీతికి పాల్పడినట్లు తమరు నిర్ణయిస్తే తమరి నిర్ణయానికి కట్టుపడి ఉంటాను· నేను ప్రత్యేకంగా ప్రివిలేజ్ మోషన్ యిచ్చాను· ప్రివిలేజ్ కమిటీకి రిఫర్ చేయండి· నేను తమద్వారా ప్రభుత్వానికి ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను· నాపైన వచ్చిన నేరారోపణలను బుజువు చేసుకునేందుకు నాకు అవకాశం ఇవ్వండి· దీనికొరకు ప్రభుత్వం వెంటనే హౌస్ కమిటీని వేసి, విచారణ చేసి అసెంబ్లీకి రిపోర్టు యివ్వాలని కోరుతున్నాను· పత్రికలవారు కూడా వెళ్లి, విచారణ చేసి వాస్తవమా, కాదా అనేది తెలుసుకుంటే నాకు అభ్యంతరం లేదు·

రూలు– 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకొనివచ్చిన విషయములు:
(1) గుంటూరులోని భజరంగ్ జూట్ మిల్లును లాకౌట్ చేయుట గూర్చి·

11·50 ఉ· | శ్రీమతి పి· భారతి:– అధ్యక్షా, భజరంగ్ జూట్ మిల్లు గుంటూరు జిల్లాలో ఉంది· గోపాలన్ అనే ఆయన దీనికి యజమాని· ఏలూరులోని జూట్‌మిల్లు, అరుణ్ జూట్ మిల్లుకు కూడ ఈయనవే· మిల్లులో మొత్తం 1868 మంది వర్కర్స్ పనిచేస్తున్నారు· అందులో 1245 మంది పర్మనెంట్ వర్కర్స్· బదిలీలపై వచ్చిన వారు 318 మంది ఉన్నారు· 29·8·1996న మిల్లును లాకౌట్ చేసే సమయంలో పని చేస్తున్న వర్కరు 500 మంది·

18·6·1995వ తేదీన మొదటిసారిగా మిల్లును మూసివేయడం జరిగింది· అంతకు ముందు 8 సంవత్సరాలుగా ఈ మిల్లు మూతపడి ఉంది· ఆ సందర్భంగా దాదాపు 18, 20 మంది కార్మికులు ఆకలిచావులకు, ఆత్మహత్యలకు బలైపోయారు· తరువాత, 4·11·1995న అడిషనల్ కమీషనర్ ఆఫ్ లేబర్ సమక్షంలో మిల్లు యజమాని, యూనియన్స్ ఒక ఒప్పందానికి రావడం జరిగింది· ఏడు యూనియన్స్ ఆ ఒప్పందం మీద సంతకాలు చేశాయి· సి·ఐ·టి·యు· మరి రెండు యూనియన్స్ వారు పెట్టిన ప్రతిపాదనల్ని ఆమోదించక సంతకాలు చేయలేదు· వారు పెట్టిన ప్రతిపాదనలు ఏమిటంటే, కార్మికుల్ని తగ్గించాలనే, ఆ విధంగా తగ్గించడం వల్ల ఇతర కార్మికులకు పని భారం పెరుగుతుంది· కరువుభత్యం నిర్ధారించే పద్ధతిలో మార్పులు చేసి, ఆ మార్పుల్ని 1962వ సంవత్సరములో ఉన్న వేతనాన్ని బేసిక్‌గా తేసుకోవాలని సి·ఐ·టి·యు· యూనియన్ కోరితే, సంతకాలు చేసిన యూనియన్స్ 1982 సం· బేసిక్‌గా తీసుకొని సవరించాలని ప్రతిపాదించడం జరిగింది· అట్లాగే నాలుగు సంవత్సరాల వేతన ఒప్పందపు కాలాన్ని పొడిగించాలని కూడ వారు ప్రతిపాదన చేయగా, సి·ఐ·టి·యు· దానిని అంగీకరించలేదు·

13·11·1995న మళ్ళీ రెండవసారి ఫ్యాక్టరీ ప్రారంభమైంది· అయితే తిరిగి 30·7·1996న మరొకసారి లాకౌట్ చేయడం జరిగింది· ఈ సందర్భంలో కార్మికులు కార్మిక యూనియన్స్ యాజమాన్యంతో చర్చలకోసం ప్రయత్నం చేయడం జరిగింది· లాకౌట్ చేయడంలో ప్రధానోద్దేశ్యం ఏమిటంటే, ఈ కాలంలో రైతుల నుంచి జూట్ అధికంగా వస్తుంది· అదే విధంగా రేటు కూడ ఎక్కువగా ఉంటుంది· అందుచేత రెండు మాసాలు ఈ మిల్లును మూసివేస్తే, జూట్ రేట్ తగ్గిపోతుందని, జూట్ రేట్ తగ్గిన తరువాత····

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– ఎవరు నోట్ చేసుకొంటున్నారండీ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కార్మిక మంత్రిగారున్నారండీ·

శ్రీ పి· భారతి:– అధ్యక్షా, ఈ సమయంలో ముఖ్యమంత్రిగారు ఉంటే బాగుండేది· ఈ సమస్య చాల తీవ్రమైనది· దీని గురించి వివరణ ఇవ్వవలసి ఉంటుంది··· జూట్ రేటు తగ్గిన తరువాత, మళ్ళీ మిల్స్ నడిపించాలని చెప్పి, ఈ కాలంలో మిల్లు మూసివేసి, యాజమాన్యం లాభాలు పొందాలనే ఉద్దేశ్యంతోనే కుంటిసాకులు మూపి లాకౌట్ ప్రకటించింది· ఏలూరు, బిట్రవలసలోని జూట్‌మిల్స్ కూడ ఇదేవిధంగా మూసివేతకు గురయ్యాయి·

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకొని వచ్చిన విషయములు:-
(1) గుంటూరులోని భజరంగ్ జూట్ మిల్లును లాకౌట్ చేయుట గూర్చి.

ఎందుకంటే, లే ఆఫ్ ప్రకటిస్తే, కార్మికులకు సగం జీతం ఇవ్వవలసి వస్తుంది కాబట్టి, లాకౌట్ ప్రకటించడం జరిగింది.

1-8-1996న డి.సి.ఎల్. దగ్గర అనేక కోణాలనుండి చర్చలు జరిగాయి. కాని ఆ రోజున యాజమాన్యం తరఫున ఎవరూ హాజరు కానందున, ఇక గత్యంతరం లేక, ప్రత్యామ్నాయం కూడా ఏమీ లేకపోవడంతో, 2-8-1996వ తేదీనుండి 14 మంది కార్మికులు ఆమరణ నిరాహార దీక్షకు కూర్చొన్నారు. ఆ దీక్ష 8-8-1996వరకు కొనసాగింది. తరువాత బలవంతాన వారిని లాక్కొని వెళ్లడం జరిగింది. ఆ తరువాత, 8.19.20 తేదీల్లో ఏ రకంగా అయినా సరే యాజమాన్యంతో రాజీ చర్చలు జరపాలని యూనియన్ పెద్దలు ప్రయత్నాలు చేశారు. కాని యాజమాన్యం అంగీకరించలేదు. యాజమాన్యం చెపుతున్నది ఏమిటంటే, రెండు మెషీన్స్‌ను ఏకకాలంలో ఒకే కార్మికుడు మాడవలసి ఉంటుందని. ఇది అదనపు భారమే కాకుండా, ఆచరణసాధ్యం కాని పని అధ్యక్షా. వారు అటువంటి అంక్షలు పెట్టారు. ఈ యాజమాన్యం కార్మిక చట్టాల్ని కూడ ధిక్కరిస్తున్నది. లాకౌట్ ప్రకటించేముందు, కార్మికులను, గవర్నమెంట్‌కు ఏ రకమైన నోటీసులు ఇవ్వలేదు. ఏకపక్షంగా మిల్‌ను మూసివేసి, చట్ట ధిక్కారానికి పాల్పడ్డారు. అందుచేత వెంటనే ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకొని, కార్మిక కుటుంబాల్ని కాపాడేందుకు, మిల్లును వెంటనే తెరిపించేందుకు కార్మిక మంత్రిగారు చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):- అధ్యక్షా, భజరంగ్ జూట్‌మిల్లును లాకౌట్ చేసి చాలాకాలం అయింది. గౌరవ శాసనసభ్యురాలు చాల వివరంగా చెప్పారు. దానిని వెంటనే తెరిపించవలసిందిగా ఆమె ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అధ్యక్షా, నాకు తెలిసినంతవరకు ఇది గుంటూరు జిల్లాలో ఉంది. అనాటి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ ఫ్యాక్టరీని తెరిపించడానికి, ఒక నూతన పద్ధతిలో కార్మికులకు కూడ ఫ్యాక్టరీ యాజమాన్యంలో ప్రాతినిధ్యం కల్పించాలనే అభిప్రాయంతో తద్వారా మంచి లాభాలు వచ్చి, కార్మికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, వారి ఇబ్బందుల్ని వారే పరిష్కరించుకోవడానికి ఈ పద్ధతి మంచిగా ఉంటుందనే ఉద్దేశ్యంతో నిర్ణయించడం జరిగింది. డి.ఆర్.డి.ఎ. ద్వారా కూడ అవసరమయితే నిధులు సమకూర్చుకోవాలని, ఆ రకంగా అనాటి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. దాని ప్రకారం అనాటి నుండి ఫ్యాక్టరీ నడుస్తున్నది. కాని అధ్యక్షా, ఎందువల్లనో ఏమో, మాకు అర్థం కావడం లేదు ఈ ప్రభుత్వం కాస్త నిర్లక్ష్యం వహిస్తున్నది. ఈ కర్మాగారం తెరిపించడానికి ఎన్నో సమావేశాలు జరిగాయి. గుంటూరులోని డిప్యూటీ కమీషనర్ ఆఫ్ లేబర్ ఈ సమస్యను పరిష్కరించడానికి ఎందువల్లనో ఏమో పరిష్కరించలేక, అసమర్థతతో పనిచేస్తున్న భావం మాకు కలుగుతున్నది.

అధ్యక్షా, ఇది చాల ఆందోళనకరమైన విషయం. మేనేజ్‌మెంట్ స్టేడునుండి చూసినట్లయితే, రా మెటీరియల్ లేక లాకౌట్ చేశారా? లేకపోతే మరొక రకమైన

(1) గుంటూరులోని భజరంగ్ జూట్ మిల్లులను లాకౌట్ చేయుట గూర్చి.

ఇబ్బందులుండి మూసివేశారా? అవేమీ మాకు కనిపించడం లేదు. మంత్రిగారు ఇచ్చిన నోట్‌లో ఒక మాట అన్నారు. "పాస్‌బుక్ యార్న్" ఉపయోగించడంవల్ల రెండు మెషీన్స్‌ను ఒకే మనిషి నడపవలసి ఉంటుందని రెండు మిషన్స్‌ను ఒకే మనిషి ఆపరేట్ చేయడం మావల్ల కాదని కార్మికవర్గంనుండి వారు చెబుతున్నారు. మరి అదే కారణం అయితే, రెండు మెషీన్స్‌ను ఒకేమనిషి ఆపరేట్ చేయడానికి అవసరమయితే వాళ్లను వినూత్న పద్ధతిలో ట్రైనింగ్ ఇచ్చి, యాజమాన్యం కార్మిక సంఘాలతో మాట్లాడి, సమస్య పరిష్కారం చేసుకోకపోతే, ఇది చాల సున్నితమైన సమస్యగా మారిపోతుంది.

12.00 మ. ఇప్పటికే చాలాసార్లు సమావేశాలు జరిగాయి. హైదరాబాదులో కమీషనరు స్థాయిలో జరిగాయి. కాని ఎందువల్లనో మంత్రిగారు దీని విషయంలో శ్రద్ధ చూపించడం లేదు. అక్కడ ఆందోళన పడుతున్నారు. అక్కడ దాదాపు 2 వేల పైచిలుకు కార్మికులు పనిచేస్తున్నారు. వారు రోడ్డుపైన ఉన్నారు. ఎన్నిసార్లు ప్రభుత్వానికి రిప్రజంటేషన్లు చేసినప్పటికీ, యిష్యూను ఒక చిన్న అధికారికి అప్పగించడంవల్ల సమస్య పరిష్కారం కావడం లేదు. మీద్వారా కోరేది, యిక ఆలస్యం చేయకండి. మంత్రిగారిచ్చిన నోట్‌లో కూడా పరిష్కారం కనుగొన్నట్లు సమాచారం లేదు. ఇదే యాజమాన్యానికి ఏలూరులో కూడా ఒక కర్మాగారం ఉంది. అక్కడ లేఆఫ్ పెట్టడం జరిగింది. ఇక్కడ లాకవుట్ పెట్టడం జరిగింది. దూరదృష్టితో కర్మాగారం నడిపే కార్మికులకు యాజమాన్యంలో ప్రాతినిధ్యం ఏ సిద్ధాంతం మేరకు చేశారో, ఆ కార్మికుల విషయంలో యిక ఏమాత్రం ఆలస్యం లేకుండా, సమస్య పరిష్కారానికి మీ ఛాంబరులో సమావేశానికి (హైదరాబాదులో) పిలిచి, రెండు మూడు రోజులలో శాసనసభలో ఒక ప్రకటన చేస్తే బాగుంటుందని మీద్వారా కోరుతున్నాను. వెంటనే శ్రద్ధ తీసుకుని రెండువేల మంది కార్మికులకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి (జనగాం):– అధ్యక్షా, పెరుగుతున్న ధరలను అనుకూలంగా మా బ్రతుకులను గురించి ఆలోచించమని, మమ్మల్ని కూడ చూడండని, మేము కూడా యిక్కడ పని చేస్తున్నామని, చర్చలు జరిగిన ప్రతి సందర్భంలోనూ కోరుతూ, చట్టానికి లోబడి, కార్మికులు తమ హక్కులకోసం పోరాడుతున్న సందర్భంలో, యాజమాన్యం ఎప్పుడూ కార్మికుల బ్రతుకులు, జీవితాల గురించి ఆలోచించకుండా, చట్టం పరిధిలో వారికున్న హక్కును గుర్తించకుండా నిర్ణయాలు తీసుకున్నపుడల్లా ప్రభుత్వం తన వైఖరి ప్రకటించడం లేదు. వేలాదిమంది కార్మికులు బాధలు పడుతున్నారు. కొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రెండువేలమంది కార్మికులు ఈనాడు ఈ పరిస్థితిలో వున్నారనీ, ఆలోచించమని, మేము మీకు సహకరిస్తామని అప్పుడు చర్చలు జరిపినపుడు నాయకులు చెప్పినప్పటికీ, దాని నష్టాల గురించి, యిబ్బందుల గురించి చెప్పకుండా ఈ రోజు లాకవుట్ ప్రకటించారు. నాలుగైదుసార్లు చర్చలు జరిగేక, చివరిసారి కార్మికులు జీవితాలతోను, కుటుంబాలతోను యీ విధంగా వ్యవహరించి, నాశనంచేసే పరిస్థితికి తీసుకురావద్దని ని.ఐ.టి.యు. కోరారు. ఆలోచించమంటే, సడన్‌గా లాకవుట్ ప్రకటించడం జరిగింది. ఇది పూర్తిగా కార్మిక వ్యతిరేక చర్య. యాజమాన్యాన్ని, కార్మికులను సమన్వయం చేసి, సమస్య పరిష్కరించడానికి యంత్రాంగం ప్రభుత్వంవద్ద వున్నదా లేదా అని ప్రశ్నిస్తున్నాను. ఇది ప్రతి జిల్లాలో జరుగుతోంది. ఇది స్పష్టంగా కనబడుతోంది. పరిస్థితి గమనిస్తే, రామెటీరియల్ లేకపోయినా లాకవుట్ చేస్తారు, రామెటీరియల్ అదనంగా వచ్చినా లాకవుట్ చేస్తారు. అన్నిటికీ కార్మికులు బలవుతున్నారు. ఇది 2 వేల కుటుంబాలకు సంబంధించింది.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకొని వచ్చిన విషయములు:-

(1) గుంటూరులోని భజరంగ్ జూట్ మిల్లును లాకౌట్ చేయుట గూర్చి.

దీనిలో అధికారుల పాత్ర ఎంత? ఇంతకాలం నుంచి లాకవుట్‌లో వుంటే ప్రభుత్వ దృష్టికి ఎప్పుడు తెచ్చారు? వచ్చే కార్మిక మంత్రిగారు గాని, ప్రభుత్వంగాని యిద్దరినీ కూర్చోబెట్టి ఎన్నిసార్లు ప్రయత్నాలు చేశారు? రిజల్ట్ ఏమిటి? ఈ విధమైన చర్య తీసుకున్నట్లు కనబడటం లేదు. కార్మికులు దుర్భరమైన పరిస్థితిలో ఉంటే వారిని కాపాడే పరిస్థితి కనపడటం లేదు. ఇది చాలా బాధాకరం. కార్మికులు ప్రశ్నిస్తే వారిమీద కేసులు పెడుతున్నారు. అదే యాజమాన్యాలు కార్మికులకు అన్యాయాలు చేస్తే వారిపై కేసులు పెట్టడం లేదు. మరి కార్మికులకు ఏ రకంగా ప్రొటెక్షను యిస్తారు? ఆ రెండువేల కుటుంబాలను వంచదలచుకున్నారా? బ్రతికించదలచుకున్నారా? వివరించాలని కోరుతున్నాను.

శ్రీ జి.ఎం.ఎన్.వి. ప్రసాద్(తాడికొండ):- అధ్యక్షా, ఈ భజరంగ్ జూట్ మిల్ ఏ ముహూర్తంలో కట్టారో గానీ అన్నీ యిబ్బందులే పెడుతోంది. 8 సంవత్సరాలు లాకవుట్‌లో వున్నాక, ఎందరో ఆకలిచావులు చచ్చి, ఆత్మహత్యలు చేసుకున్నాక తిరిగి 21.12.1994 తేదీన తెరిచారు. కార్మికులను పనిలోకి తీసుకోలేదు. ఈ రెండు సంవత్సరాలలో రెండుసార్లు లాకవుట్ ప్రకటించారు. మంత్రిగారు యిచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం లాకవుట్‌కి కేసు లేదు. రిపోర్టులో యిలా అన్నారు. 'The Management contended that they have stocks of hessain yarn only.' వాళ్లదగ్గర ఒకేరకమైన యార్న్ ఉంది. యూనియన్ చెబుతోంది. 'According to the unions representing the workmen, the management declared lockout because of non-availability of raw-material and to avoid lay-off wages.' మినిస్టరుగారు చెప్పేది, మేనేజిమెంటు ప్రకారం మా దగ్గర ఒకే రకమైన యారన్ వుంది. మేగతా మెషీన్లు పనిచేయాలంటే మా దగ్గర లేవని మేనేజిమెంటు ఒప్పుకుంది. ఇదే విషయం యూనియన్ కూడా చెబుతోంది. ఏలూరులో యిదే యాజమాన్యం అక్కడ లేఆఫ్ చేశారు. గుంటూరులో లాకవుట్ చేశారు. స్టాక్సు లేవని, రామెటీరియల్ లేదని వివరంలో కూడా చెప్పారు. 'The weages for lockout period either has to be mutually agreed or the Labour Court has to give an award on reference of the issue.' వాళ్లు లేబరు కోర్టుకు పోయి జీతాల గురించి ప్రయత్నించే పరిస్థితి కాదు. గవర్నమెంటు ఏమీ చేయనక్కరలేదు. లాకవుట్‌ని లే ఆఫ్‌గా ప్రకటించి, స్టాక్సు వచ్చేంతవరకూ వేతనాలు యివ్వాలని, మిల్లును తెరిపించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

12.10 మ. శ్రీ ఎం.ఎ. గఫూర్(కర్నూలు):- అధ్యక్షా ఈ భజరంగ్ జూట్‌మిల్‌కు సంబంధించి చాలాకాలంగా, మూతపడి ఉంది. ఇందులో కార్మికులు ఈనాడు ఆకలిచావులకు గురయ్యే పరిస్థితి ఉంది. ఈ మిల్‌కోసం కార్మికులు ఎన్నో త్యాగాలు చేశారు. బి.ఎ.ఎఫ్.ఆర్. నుండి ఈ మిల్లుకు లోన్ ఇప్పించడంతో కూడా సఫలమయ్యారు. మళ్లీ మిల్లు తెరిపించారు. అక్కడ గుంటూరు అర్బన్ ఏరియాలోని కార్మికులు మేము ఏమయినా వదులుకుంటాము. మిల్లు మాత్రం తెరిపించండని అన్నారు. తెరిపించిన తరువాత, దీనిని అనుకాశంగా తీసుకొని, కొత్త మిషన్లు తెచ్చి, వర్క్‌లోడ్ విపరీతంగా

(1) గుంటూరులోని భజరంగ్ జూట్ మిల్లును లాకౌట్ చేయుట గూర్చి.

పెంచితే, మాకు యిబ్బంది కలుగుతోంది జీతాలు పెంచాలని కార్మికులు అడిగినప్పుడు దానిని సాకుగా తీసుకొని లాకౌట్ అని చెప్పి అన్యాయంగా మీల్లు మూసివేసి కార్మికులను వేధించే పరిస్థితి చేసినప్పుడు ప్రభుత్వంవైపు నుండి ఎటువంటి చర్యలు తీసుకొంటున్నారు? లాకౌట్ చేశారని చెబుతున్నారు. ప్రభుత్వం దీనిని బలపరుస్తుందా? ఏమి చర్యలు తీసుకొంటుంది. చట్టవిరుద్ధంగా లాకౌట్‌చేసి, కార్మికులమీద పనిభారాన్ని పెంచే పద్ధతిని అంగీకరిస్తుందా? ఈ విధంగా చేసి కార్మికులను బయటకు పంపే పరిస్థితి వున్నప్పుడు ప్రభుత్వ చర్య చెప్పకుండా క్లారిఫికేషన్ ఏమి అడుగుతాము? ఇందులో ప్రభుత్వపాత్ర, పాలసీ ఏమిటి అనేది స్పష్టం కావాలి. మంత్రిగారు ఇచ్చిన సమాధానంలోనే చెప్పారు. రెండువైపులా పనిచేసే విధంగా మెషీన్లు వున్నాయని అన్నారు. కార్మికులు ఈ రకంగా చేస్తున్నారని మేనేజ్‌మెంట్ చెప్పింది అంటున్నారు. ప్రభుత్వం ఉదాసీనంగా ఊరుకొంటే ప్రయోజనం లేదు. లాకౌట్‌పేరుతో కార్మికులకు జీతాలు ఇవ్వకుండా పస్తులతో చంపుతున్నారు. వారు లాకౌట్ ఎత్తివేయకపోతే అది ఇల్లీగల్‌గా డిక్లేర్‌చేసి కార్మికులు లోపలకు వెళ్లడానికి చర్య తీసుకోవాలి. దీనిపై ప్రభుత్వ పాలసీ ఏమిటి? స్పష్టంగా చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ భజరంగ్‌జూట్‌మిల్ గుంటూరు జిల్లాలో ఉంది. చాలారోజుల నుండీ ఈ ఫ్యాక్టరీ మూతపడి ఉంది. దీనిని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వున్నప్పుడు బి.ఏ.ఆఫ్.ఆర్.కు రిఫర్ చేసింది. 16.6.94లో దీనిని సిక్ ఇండస్ట్రీగా డిక్లేర్ చేయడం జరిగింది. తరువాత దీనిని 21.12.94లో ఏలూరులో ఉన్న జూట్ మిల్ యాజమాన్యానికి అప్పగించడం జరిగింది. దీనిపై యాజమాన్యానికి, కార్మికుల యూనియన్‌కు మధ్య ఒక ఒప్పందం కుదిరింది. తరువాత 21.12.94న ఓపెన్ చేయించి, 18.6.95న తిరిగి లాకౌట్ ప్రకటించడం జరిగింది. అప్పుడు జరిగిన లాకౌట్స్‌ను ప్రభుత్వం లీగల్‌గా గుర్తించిందా లేక ఇల్లీగల్‌గా గుర్తించిందా చెప్పవలసిందిగా కోరుతున్నాను. మొత్తం ఆ రెండువేలమంది కార్మికులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్న ఆస్తులను కూడా అమ్ముకొని బ్రతకలేని పరిస్థితిలో వున్నారు. ఆకలి చావులు వస్తున్నారు. ఇటువంటి ఇబ్బందికర పరిస్థితిలో యాజమాన్యం అవసరమయినప్పుడు, వారికి లాభదాయకంగా ఉన్నప్పుడు ఫ్యాక్టరీ నడిపించాలని ప్రయత్నం చేస్తోంది. అలాగే వారికి ఉపయోగం లేనప్పుడు మూసివేయాలని మాస్తోంది. రాష్ట్రంలోని చాలా ప్రైవేటు ఫ్యాక్టరీల పరిస్థితి ఇదేవిధంగా ఉంది. దీని తరువాత వర్కర్లు తమకు మ్యాన్‌పవర్ ఎక్కువ పడుతోందనీ, వర్క్‌లోడ్ ఎక్కువయిందనీ జీతాలు పెంచమని కోరారు. దానిపై ప్రభుత్వం వారికి రోజుకు రు.51.20 నుంచి 63.00 వరకు పెంచారు. ఆరోజే లాకౌట్ డిక్లేర్ చేయడం జరిగింది. కాబట్టి ఇది లీగలా, ఇల్లీగలా లేక మేనేజ్‌మెంట్ పరంగా చేశారా అని అడుగుతున్నాను. 30.7.96 వరకూ లాకౌట్ అయితే మీరు ఇంత కూడా పట్టించుకోకపోతే ఎట్లా? స్పీకర్‌సార్, కూర్చోమంటే ఎట్లా? వేరేపార్టీ వారు మాట్లాడుతుంటే, వారికి కావలసిన టైమ్ ఇవ్వండి. మేము మాట్లాడితే ఇట్లా ఎందుకు చేస్తారు. దీనిని మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము. మీరు ఆ సీట్లో కూర్చున్నప్పుడు అందరినీ సమానంగా చూడండి. ఇది మంచిపద్ధతి కాదు.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకొని వచ్చిన విషయములు:-
(1) గుంటూరులోని భజరంగ్ జూట్ మిల్స్‌ను లాకౌట్ చేయుట గూర్చి.

30.7.96న డెప్యూటీ కమీషనర్ వద్ద మీటింగ్ అయింది అన్నారు. యాజమాన్యం లేబర్ డిపార్ట్‌మెంట్‌ను ఇంటర్‌ఫియర్ చేశారా? లాకౌట్ డిక్లేర్ చేయకముందే, ప్రభుత్వం తరఫున లేబర్ డిపార్ట్‌మెంట్‌గానీ, మినిస్టరుగానీ, ముఖ్యమంత్రిగారు కానీ మేనేజిమెంటును పిలిచి మాట్లాడారా? ఎందుకు పిలవవలెను? 30.7.96 నుండి లాకౌట్ అయినా 9.9.96 ఈ రోజు. ఇక్కడ చూడండి...సార్, మంత్రిగారినీ లేవమంటే ఎట్లా? మధ్యలో నాకు కాన్‌సన్‌బ్రిషన్ వుండదు. మంత్రిగారికే వుండదు. ఇప్పటికి రెండు నెలల కంటే ఎక్కువ అయింది. ఇన్ని రోజులుగా ఫ్యాక్టరీ మూతపడితే యాజమాన్యం పరిష్కారం చేశారా? కార్మికులు ఇన్నిరోజులనుండి బాధపడుతుంటే ప్రభుత్వంవైపునుండి ఎటువంటి చర్య తీసుకొన్నారు? ఫ్యాక్టరీ సిక్ అయి మూతపడిన తరువాత దాని ఓపెన్ చేయించవలసి ఉంది. ఈ గవర్నమెంట్ వచ్చిన తరువాత ఈ ఫ్యాక్టరీ మూతపడితే ఆ వర్కర్ల పరిస్థితి ఏమిటని మీద్వారా అడుగుతున్నాను.

కార్మిక, ఉపాధికల్పన శాఖమంత్రి(శ్రీ బి. శ్రీనివాసయాదవ్):- అధ్యక్షా, పారిశ్రామిక ఆర్థిక, పునర్‌నిర్మాణ మండలి (బి.ఐ.ఎఫ్.ఆర్), శ్రీ బజ్‌రంగ్ జనపనార మిల్స్ లిమిటెడ్‌ను ఖాయిలాపడిన పారిశ్రామిక కంపెనీగా ప్రకటించింది. 16.6.1994 తేదీన తిరిగి తెరవడం కోసం కంపెనీ యాజమాన్యం కొత్త యాజమాన్యానికి అప్పగించడమయింది. 21.12.1994 తేదీన కొత్త యాజమాన్యం క్రింద మిల్లును తిరిగి తెరిచారు. యాజమాన్యానికి, కార్మికులకు మధ్య పరిష్కారం కుదిరింది. కార్మికులు క్రమశిక్షణ రాహిత్యానికి, న్యాయవిరుద్ధమయిన సమ్మెకు మరియు వివిధ విభాగాలలో పనులను జాప్యం చేయడానికి పాల్పడుతూ, జీవనోపాధి వేతనాల ఒప్పందం అమలులో వున్నప్పటికీ వేతనాలను పెంచాలని బహిరంగంగా కోరారని పేర్కొంటూ, 18.6.95 తేదీనుండి యాజమాన్యం మరల మిల్స్ లాకౌట్‌ను ప్రకటించింది. అంతమంగా, 4.11.95 తేదీన పరిష్కారం కుదిరింది. రూ.51.20 నుండి రూ. 63/- లకు వేతనాలను పెంచేందుకు యాజమాన్యం అంగీకరించింది. కార్మికులు కూడా ఉత్పత్తి ప్రమాణాలకు, నిర్వహన పద్ధతులకు అంగీకరించారు. పాస్సేన్ యార్న్‌పై రెండు ఫ్రేములలోను పనిచేయాలన్నది స్పిన్నింగ్ విభాగంలోని సవరించిన నిర్వహన పద్ధతి అంశాలలో ఒక అంశంగా ఉంది.
కార్మికులు ఒప్పందపు షరతులను పాటించలేదని పేర్కొంటూ యాజమాన్యం మరల 30.7.96 నుండి లాకౌట్‌ను ప్రకటించింది. పాస్సేన్ యార్న్‌ను యంత్రాలకు ఎక్కించినపుడు రెండు ఫ్రేములపై స్పిన్నింగ్ విభాగపు కార్మికులు పనిచేయలేదని, ఈ విభాగంలో కార్మికులు పనిని ఆపివేసేందుకు పాల్పడ్డారని యాజమాన్యం పేర్కొనింది. తమ దగ్గర పాస్సేన్‌యార్న్ నిల్వలు మాత్రమే వున్నాయని, ఒప్పందం ప్రకారం కార్మికులు రెండు ఫ్రేములపై పనిచేసేందుకు అంగీకరించకుండా, పనిని ఆపివేసినపుడు మిల్లును నిర్వహించేందుకు వీలుపడదని, అందువలన లాకౌట్‌ను ప్రకటించామని యాజమాన్యం పేర్కొనింది. ముడిపదార్థం లభ్యంకానందువల్ల లే ఆఫ్ వేతనాలను చెల్లించడాన్ని నిరాకరించే ఉద్దేశంతోను యాజమాన్యం లాకౌట్‌ను ప్రకటించినట్లు కార్మికులకు పూర్తి నిధ్యం వహించే యూనియన్లు పేర్కొన్నాయి.

(1) గుంటూరులోని భజరంగ్ జూట్ మిల్లును లాకౌట్ చేయుట గూర్చి.

కార్మికశాఖ కమీషనరు సమక్షంలో సమావేశాలను నిర్వహించడం జరిగింది. 4.11.95 తేదీగల పరిష్కారంలో కుదిరిన షరతులను అమలుపరచేందుకు అన్ని యూనియన్లు అంగీకరించాలని యాజమాన్యం పట్టుబట్టింది. షరతులు ఏవీ లేకుండా లాకౌట్‌ను ఎత్తివేయాలని, లాకౌట్ వేతనాలను చెల్లించాలని యూనియన్లు కోరాయి. వేతనాలను పెంచాలని హిస్సెస్ యంత్రం రెండు ప్రక్కల పనిచేసినందుకు అదనపు పైకాన్ని చెల్లించాలని కొన్ని యూనియన్లు కోరాయి. డిమాండ్లను అంగీకరించడం సాధ్యమవుతుందో కాదో అనే విషయాన్ని పరిశీలించేందుకు అన్ని యూనియన్లు తమ డిమాండ్లను వ్రాత పూర్వకంగా సమర్పించాలని యాజమాన్యం కోరింది. తమ డిమాండ్లనన్నిటిని సమర్పించ వలసిందిగా యూనియన్లకు సూచించడమయింది. పరస్పరం అంగీకరించదగు పరిష్కారాన్ని కుదుర్చుకునేందుకు యూనియన్లతో సంప్రదింపులు జరిపి, గుంటూరులోని కార్మికశాఖ డిప్యూటీ కమీషనరు ఔక్యం చేసుకోవలసిందిగా యాజమాన్యానికి సూచించడం జరిగింది.

లాకౌట్ కాలం వేతనాలకు సంబంధించి, పరస్పర అంగీకారం కుదరాల్సి వుంటుంది. లేదా ఈ విషయంలో కార్మిక న్యాయస్థానం తీర్పును ఇవ్వవలసి వుంటుంది.

12.20 మ. గౌరవసభ్యులు భారతిగారు, గఫూర్‌గారు, ప్రసాద్‌గారు, జనార్ధనరెడ్డిగారు మాట్లాడారు. ఈ సందర్భంలో అక్కడ రా మెటీరియల్ లేదని, 2 నెలలు డిలే చేయాలనే ఉద్దేశ్యంతో ఆ మిల్లును లాకౌట్‌చేయడం జరిగిందని భారతీగారు చెప్పారు. రామెటీరియల్ 300 టన్నులదాకా ప్రస్తుతం అక్కడ ఉందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

శ్రీమతి పి. భారతి:- అధ్యక్షా, గౌరవమంత్రిగారు చెప్పింది - వ్రాపేటు యాజమాన్యం ఏమి చెప్పిందో అదే వాదనను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇది చాలా అన్యాయం. కార్మికుల తరఫున ఆలోచించకుండా, తమకు నిమోత్యం సరియైన దృక్పథంతో వారు జవాబు ఇవ్వలేదు. వారిని కాల్చుకు తినేలా వారిమీద పని భారం పెంచారు. ఒకే వ్యక్తి 2 మెషిన్లమీద ఒకేసారి పనిచేయడం ఏ రకంగా సాధ్యమవుతుంది? అది క్వశ్చన్ చేయకుండా వారు కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం పనిచేయడంలేదు. అందుకు నిరాకరిస్తున్నారని చెప్పడం మంచిది కాదు. పక్షపాతంగా యాజమాన్యం తరఫునే గవర్నమెంటు మాట్లాడుతోందని మేము ఆరోపిస్తున్నాము. కార్మికులను కాల్చుకు తినే విధంగా ఈ రకమైన పనిభారాన్ని పెంచి. కార్మికుల సంఖ్యను తగ్గించి, ఈ విషమ పరిస్థితికి ఒప్పుకోమంటే మూసివేయాలనే వ్రాఖరి మంచిది కాదు. యాజమాన్యాలు కంపెనీలను మూసివేసి, కార్మికులు ఆకలి చావులకు గురవుతుంటే గవర్నమెంటు మానవత్వంతో ఆలోచించాలని చెబుతున్నాను. గుంటూరులో రెండే రెండు పరిశ్రమలున్నాయి. తాడేపల్లిలో ఉండే సిమెంటు పరిశ్రమ కూడా మూతపడి ఉంది. యాజమాన్యం తరఫున కాకుండా కార్మికుల తరఫున ఆలోచించాలని మరొకసారి మంత్రిగారిని కోరుతున్నాను.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకొని వచ్చిన విషయములు:-
(1) గుంటూరులోని భజరంగ్ జూట్ మిల్లును లాకౌట్ చేయుట గూర్చి.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ(పెదకూరపాడు):- అధ్యక్షా, జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఇది అసలు లీగల్ లాకౌట్ ఇల్లీగల్ లాకౌట్ అనే దాని గురించి ప్రభుత్వ నిర్ణయం చెప్పమంటే మంత్రిగారు దాని గురించి మాట్లాడలేదు. మేము పేపర్లలో చూశాం ముఖ్యమంత్రి యాజమాన్యాన్ని, కార్మిక నాయకులను పిలిపి మాట్లాడారు. దానిమీద అస్యూరెన్సు ఇచ్చారని చూశాం. ఆ విషయమ్మై మీరు ప్రభుత్వపరంగా ఏమి హామీ ఇస్తారు? ఎప్పటిలోగా మీరు ఫ్యాక్టరీని తెరిపించడానికి చర్యలు తీసుకుంటారని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను; ముఖ్యమంత్రిగారు ఇందులో ఇంటర్‌వేన్ అయి వెంటనే ఫ్యాక్టరీని రీ-ఓపెన్ చేయించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి. రాజగోపాల్:- స్పీకర్ సార్, నేను మంత్రిగారినిస్పెషియిట్‌గా అడుగుతున్నాను. మీ స్టేట్‌మెంట్‌లో మేనేజ్‌మెంట్ చేసిన లాకౌట్ లీగల్ లాకౌట్, ఇల్లీగల్ లాకౌట్ అనేది చెప్పలేదు. అది క్లారిఫై చేయండి. ఈ లాకౌట్ ఎత్తి వేయమని డిమాండు చేస్తున్నాము. అందుకు ఏమి చర్యలు తీసుకున్నారు మేనేజ్‌మెంట్ మీద అనేది స్పష్టం చేయాలి. కార్మికులు రోడ్లమీద పడి బ్రతుకులు గడవక ఇబ్బంది పడుతున్నారు. వారి బ్రతుకులు చాలా అధ్వాన్నంగా తయారయ్యాయి. వారికి సగం జీతం ఇవ్వాలి. 4, 5 నెలల నుంచి కార్మికులు ఆందోళన చెందుతున్నారు. వారికి రావలసిన జీతాలు ఇవ్వాలి. పనిలో పెట్టుకోవడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో అది చెప్పకుండా స్టేట్‌మెంట్ ఇస్తే ఉపయోగమేముంది? కార్మికులకు పని కల్పించడానికి, లాకౌట్ ఎత్తివేయడానికి చర్యలు ఏమి తీసుకుంటారో చెప్పండి.

శ్రీ కె. రంగారెడ్డి:- అధ్యక్షా, 2000 మంది కార్మికుల జీవితాలకు సంబంధించిన సమస్య ఇది. అక్రమంగా లాకౌట్ చేశారు. తరువాత లేబర్ కమీషనర్ కాని, ప్రభుత్వం కాని ఈ సమస్యను పరిష్కరించడానికి ఏ రకమైన చర్యలు తీసుకున్నట్లుగా కనిపించడం లేదు. జాయింట్ సమావేశం జరిపితే దానికి యాజమాన్యం రానటువంటి పరిస్థితి కనబడుతోంది. గౌరవమంత్రిగారు ఇంతకు ముందు చెప్పినదాంట్లో యాజమాన్యం ఏమైతే చెప్పిందో దానినే వారు వివరించారు తప్ప, ప్రభుత్వంవైపు నుంచి ఆ లాకౌట్‌ను ఎత్తివేసి కార్మికులకు పని కల్పించడానికి తీసుకోవలసిన చర్యలను గురించి ఏమీ చెప్పలేదు.

పేరల ప్రభుత్వం, కార్మికవర్గ ప్రభుత్వమని చెబుతున్నాము కాబట్టి 2,000 మంది కార్మికులు పనికోల్పోయి రోడ్లమీద ఉన్నారు కాబట్టి వారికి సగం జీతం కూడా ఇవ్వకుండా, లాకౌట్‌ను ఎత్తివేయకుండా ఉన్న పరిస్థితులలో ప్రభుత్వం ఈ విషయంలో అవసరమైన చర్యలు తీసుకోవాలి. మేనేజ్‌మెంట్‌ను పిలిపించాలి. కార్మికులకు పని కల్పించాలి అని నేను కోరుతున్నాను. కార్మికులకు పని ఎప్పుడు కల్పిస్తారో వివరంగా చెప్పాలని కూడా మీద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి.ఎం.ఎస్.వి. ప్రసాద్:- అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ఒకే రకమైన హిస్టేన్ యార్న్ అనేది ఉందని చెప్పారు. అది ప్రత్యేకమైన స్కిల్డ్ వర్కర్ చేయవలసిన పని. ఈ యాజమాన్యానికి గుంటూరులో ఒక మిల్లు ఉంది, ఏలూరులో కూడా ఒక

(1) గుంటూరులోని భజరంగ్ జూట్ మిల్లును లాకౌట్ చేయుట గూర్చి.

మిల్లు ఉంది. ఇక్కడ ఉన్న ముడిసరుకును అక్కడ, ఇక్కడ తిప్పుతారు. గుంటూరులోనే లాకౌట్‌ను ప్రకటించారు. కాని ఏలూరులో ప్రకటించలేదు. ముడిసరుకు లేకపోతే మళ్లీ ముడిసరుకు వచ్చేదాకా లే ఆఫ్ ప్రకటించి జీతాలు ఇప్పించవలసిన అవసరం ఉంది. గవర్నమెంటు ఖచ్చితంగా చెబుతోంది. అక్కడ స్టాకు లేదని. న్యాయంగా స్టాక్స్ లేవు. అటువంటప్పుడు లే ఆఫ్ ఇప్పించాలని మా కోరిక.

శ్రీ టి. శ్రీనివాసయాదవ్:- కార్మికులయొక్క బాగోగులు చూడవలసిన బాధ్యత మా ప్రభుత్వానికి అన్నివిధాలుగా ఉందని ఈ సభద్వారా తెలియజేసుకుంటున్నాను. భద్రంగ్ జూట్ మిల్లుకు సంబంధించి 8-8-96న, 19-8-96న, 20-8-96నవ, 6-9-96న మీటింగులు జరిగాయి. 10 యూనియన్లు ఉన్నాయి. యూనియన్ల వారితో మాట్లాడిన తరువాత నెలాఖరులోగా మిల్లు తెరవడానికి అవకాశం ఉందని నేను ఆశిస్తున్నాను. తప్పకుండా మిల్లు తెరవడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మనవిచేస్తున్నాను. లాకౌట్ విషయానికి సంబంధించి, ఇది ఇల్లీగల్ లాకౌట్ కాదు. 1994 సంవత్సరంలో అగ్రిమెంటు కుదుర్చుకోవడం జరిగింది. అందులో 2 ఫ్లేములలో పనిచేస్తామని కార్మికులు ఒప్పుకుంటూ యూనియన్స్ ద్వారా అగ్రిమెంటు జరిగిందని నేను గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఈ విషయమై మాట్లాడిన సభ్యులందరూ అక్కడ రా మెటీరియల్ లేదని చెప్పడం జరిగింది. లే ఆఫ్ ప్రకటిస్తే సగం జీతం ఇవ్వాల్సివస్తుందన్న ఉద్దేశ్యంతో యాజమాన్యం ఇల్లీగల్ లాకౌట్ చేయడం జరిగింది. మేనేజ్‌మెంట్ ఇల్లీగల్‌గా లాకౌట్ చేస్తే దానిని ప్రభుత్వం సపోర్ట్ చేస్తూ అది లీగలే అని చెపుతోంది. ప్రభుత్వమే అలా సర్టిఫికెట్ ఇస్తే మేనేజ్‌మెంట్‌తో, వర్కర్స్ యూనియన్‌తో, ఏ విధంగా సంప్రదింపులు చేసి సమస్యను పరిష్కరించగలుగుతాము. యాజమాన్యం ఇల్లీగల్‌గా లాకౌట్ చేసింది. దీనిని నిషేధించి రేపటినుంచి ఈ ఫ్యాక్టరీని నడిపించడానికి ప్రయత్నం చేయండి. గవర్నమెంట్‌కి చట్టప్రకారంగా కొన్ని హక్కులు ఉన్నాయి. గవర్నమెంట్ లాకౌట్‌ని ఎత్తి వేస్తుందా? చెప్పమనండి.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్:- అధ్యక్షా, ఈ లాకౌట్ లీగలా? ఇల్లీగలా? అన్నది కోర్టు నిర్ణయం చేస్తుంది.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మంత్రిగారి సమాధానం హాస్యాస్పదంగా ఉంది.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇందాకన లీగల్ అన్నారు. ఇప్పుడు ఇల్లీగల్...

(అంతరాయం)

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకొని వచ్చిన విషయములు:-
(1) గుంటూరులోని భజరంగ్ జూట్ మిల్లును లాకౌట్ చేయుట గూర్చి.

శ్రీ బి. శ్రీనివాసయాదవ్:- అధ్యక్షా, కార్మికుల సంక్షేమంకోసం ఈ ప్రభుత్వం అన్నివిధాల కృషి చేస్తున్నది. భజరంగ్ జూట్‌మిల్‌కి సంబంధించి 'గో సోన్' విధానాన్ని అనుసరిస్తున్నాము. రాబోయే 11వ తేదీన డి.సి.ఓ.ల దగ్గర జాయింట్ మీటింగ్ పెట్టి త్వరలోనే సమస్యా పరిష్కారానికి కృషి చేస్తామని మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎం.ఎ. గఫూర్:- అధ్యక్షా, ఒక స్పష్టమైన విధానాన్ని ప్రభుత్వం ప్రకటించాలి. మేనేజ్‌మెంట్ ఏది చెపితే అదే ప్రభుత్వం చిలక పలుకుల్లాగా చెప్పడం మొదలు పెడితే ఈ రాష్ట్రంలోని కార్మికులకు దిక్కే ఉండదు. కార్మికులు మిమ్ములను నమ్ముతారా? అని అడుగుతున్నాను. మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ చూస్తే హిస్సేన్ యార్న్ నిలువలు మాత్రమే ఉన్నాయని మేనేజ్‌మెంట్ చెప్పిందని చెప్పారు. అంటే ఇతర నిలువలు లేవనేగా. ఆ యంత్రం పైన రెండువైపుల వీరు పనిచేయాలి. అలా పనిచేస్తేనే కార్మికులకు పని లేకపోతే లేదు అనే పద్ధతిలో యాజమాన్యం కార్మికులని బలవంతముగా పనిభారం మోపుతోందని ఆ స్టేట్‌మెంట్‌ని బట్టి చూస్తే కామన్‌సెన్స్ ఉన్న ప్రతి ఒక్కరికి అర్థమౌతోంది. కానీ మంత్రిగారికి అర్థం కావడం లేదంటే విచారిస్తున్నాను. ఇది ఇల్లీగల్ లాకౌట్. కార్మికులపై పనిభారం పెట్టడంకోసం, వారి మెడలు వంచడంకోసం దుర్మార్గంగా పట్టవిరుద్ధమైన పద్ధతిలో యాజమాన్యం ప్రవర్తిస్తే - ఆ లాకౌట్‌ని మీరు నిషేధిస్తారా? లేదా? లాకౌట్ అక్రమంగా విధించారు కాబట్టి వారికి వేతనాలు చెల్లించడానికి అంగీకరిస్తారా? లేదా? స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ బి. శ్రీనివాస యాదవ్:- త్వరలోనే లాకౌట్ నిషేధించడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఎందుకంటే అది సిక్ యూనిట్.

(అంతరాయం)

శ్రీ ఎం.ఎ. గఫూర్:- నిషేధిస్తామని చెప్పమనండి. కృషిచేయడం ఏమిటి?

శ్రీ బి. శ్రీనివాస యాదవ్:- లాకౌట్ ఎత్తివేయాలన్న ఉద్దేశ్యంతోనే గతంలో నాలుగుసార్లు మీటింగ్ పెట్టడం జరిగింది. గతంలో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం హిస్సేన్ యార్న్ అనే మిషనుపై రెండు ఫ్రేమ్‌ల్లో మేము పనిచేస్తామని ఒప్పందంలో కుదిరిందని వారు పూర్తిగా వివరాలు ఇవ్వడం జరిగింది. త్వరలోనే లాకౌట్ ఎత్తివేయడానికి కృషి చేస్తాను. రాబోయే 11వ తేదీన నా దగ్గర సమావేశం ఏర్పాటుచేసి త్వరలోనే లాకౌట్ ఎత్తివేస్తానని తెలియజేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మంత్రిగారు కృషి చేస్తామంటున్నార. తప్పకుండా వారు కృషి చేస్తారు. ఫ్యాక్టరీ తెరిపిస్తారు. మీరంతా కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి:- లాకౌట్ పీరియడ్‌లో జీతాలు ఇప్పిస్తారా?

(1) గుంటూరులోని భజరంగ్ జూట్ మిల్లును లాకౌట్ చేయుట గూర్చి:-

శ్రీ టి. శ్రీనివాస యాదవ్:- త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని, జూట్‌మిల్లు తెరిపించడానికి కృషి చేస్తామని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీతాల గురించి ఏమైనా చెపుతారా?

శ్రీ టి. శ్రీనివాస యాదవ్:- 1990లో దీనిని బి.ఐ.ఎఫ్.ఆర్.కి పంపించడం జరిగింది. బి.ఐ.ఎఫ్.ఆర్. వారు అన్ని విషయాలు పరిశీలించిన తరువాత అడ్వర్టయిజ్‌మెంట్ ఇచ్చి భజరంగ్ జూట్ మిల్స్ వారికి ఇవ్వడం జరిగింది. ఇది సిక్ యూనిట్‌గా ప్రకటించిన తరువాత, ఆ రోజు అగ్రిమెంట్ జరిగిన తరువాత...

(అంతరాయం)

1994వ సంవత్సరంలో ఈ మిల్లుని రీ ఓపెన్ చేసినప్పుడు జరిగిన అగ్రిమెంట్ ప్రకారం రు.51.20 పైసలు ఉండేది. దానిని రు.63 కి ఇవ్వడం జరిగింది. దాని తరువాత...

(అంతరాయం)

మళ్ళీ లాకౌట్ విధించిన తరువాత మళ్ళీ క్రొత్తగా అగ్రిమెంట్ జరిగింది.

(అంతరాయం)

త్వరలోనే లాకౌట్ ఎత్తివేయడానికి కృషిచేస్తామని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ సివెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, పరిశ్రమ లాకౌట్ కావడంవల్ల కార్మికులకు వేతనాలు ఇవ్వలేకపోతున్నామని, బి.ఐ.ఎఫ్.ఆర్. తదితర అంశాలు ఉన్నాయని మంత్రిగారు చెపుతున్నారు. తక్షణం ఈ సమస్యను పరిష్కరించాలని మా అందరి వాదన. గొడవ మీకర్థమయ్యే ఉంటుంది. ఈ సమస్యపై అవసరమైతే ముఖ్యమంత్రిగారితోనో, సీనియర్ మంత్రితోనో మాట్లాడి ఏ సమయంలో ఏ విధంగా పరిష్కరింపుతారో చెప్పండి. జీతాలు ఎవరైనా ఇవ్వాలి కదా? మీరైనా కానీ బి.ఐ.ఎఫ్.ఆర్ అయినా జీతాలుఇవ్వకుండా ఉండలేను కదా? జీతాలు ఇవ్వడానికి తక్షణం ఏర్పాటు చేస్తామని మీరు ఎస్యూరెన్స్ ఇవ్వండి. ఈ సమస్యను పరిష్కరించండి.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్:- అధ్యక్షా, రాబోయే 11వ తేదీన మీటింగ్ ఉంది. త్వరలోనే లాకౌట్ ఎత్తివేయడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీతాల గురించి చెప్పమంటున్నారు.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకొని వచ్చిన విషయములు:-

(1) గుంటూరులోని భజరంగ్ జూట్ మిల్లును లాకౌట్ చేయుట గూర్చి.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్:- లాకౌట్ ఉంది. జీతభత్యాలు ఇప్పించడానికి కుదరదని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. లాకౌట్ ఎత్తివేయించడానికి కృషి చేస్తాను.

(అంతరాయం)

12.40 మ. | శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- లాకౌట్ అన్నది ఇల్లీగలా? లేగలా? లాకౌట్‌ను వెంటనే ప్రొహిబిట్ చేయండి. ప్రభుత్వానికి ఆ అధికారం ఉంది.

శ్రీ సిపెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, ప్రభుత్వానికి ప్రతిపక్షాలకుగానీ కార్మికులకు జీతాలు యిప్పించవలసిన అగత్యం వుందని అంగీకరించారు. లాకౌట్‌లో వున్న దానిని పరిష్కరించి, వారికి జీతభత్యాలు యిప్పించవలసిన బాధ్యత ప్రభుత్వానిది. అలా చేయనప్పుడు ఈ ప్రభుత్వానికి అంతకన్నా అప్రతిష్ట వుందా? కార్మికులు ఎలా బ్రతకాలి?

శ్రీ టి. శ్రీనివాస యాదవ్:- జీతాలు యిప్పించడం కాదండీ. లాకౌట్ విషయంలో..

(అంతరాయం)

శ్రీ సిపెచ్. రాజేశ్వరరావు:- లాకౌట్ సంగతలా ఉంచండి. మీరు ముందు జీతాలు యిప్పించండి.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- మా బాధ అసెంబ్లీలో చెప్పుకుంటూ వుంటే మీరు లాకౌట్ అన్నది లీగలా? ఇల్లీగలా అన్నది చెప్పకుండా, జీతాలు...

(అంతరాయం)

శ్రీ సిపెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, తమకు డైరెక్షను యిచ్చే అధికారం వుంది. ప్రభుత్వం అధికారులకు డైరెక్షను యిచ్చి, జీతాలు...

శ్రీ సిపెచ్. రాజిరెడ్డి:- ఏమి చేస్తారండి. జీతభత్యాలు లేక వారు చచ్చిన తరువాత మీరు ఏమి చేస్తారండీ?

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, యిప్పుడు వారు చదివింది మొత్తం, కమీషనరు, డెప్యూటీ కమీషనరు, యాజమాన్యం అధ్వర్యంలో వారు చెప్పినదే వుంది. మొత్తం బ్లూ ప్రింట్ అది. విషయాన్ని గూర్చి మేమడుగుతూవుంటే మంత్రిగారు ఒకసారి లీగల్ అంటారు. ఒకసారి ఇల్లీగలంటారు. ఇది ఇల్లీగల్ లాకౌట్ అయితే ప్రభుత్వానికి అధికారం ఉంది. మంత్రిగారికి అధికారం ఉంది. ఈ లాకౌట్‌ను వెంటనే నిషేధించవచ్చు. ఫ్యాక్టరీని తెరిపించాలి. కార్మికులకు జీతాలు యిప్పించాలి. కోర్టు డిస్మిడ్ చేసేలోగా మీరు వారికి అడ్వాన్స్ జీతాలు యిప్పించాలి. అలా కాకుండా మీరు యాజమాన్యంతో కొల్యూడ్ అయి మాట్లాడుతున్నారు.

(1) గుంటూరులోని భజరంగ్ జూట్ మిల్లును లాకౌట్ చేయుట గూర్చి.

శ్రీ బి. శ్రీనివాస యాదవ్:- త్వరలోనే లాకౌట్ ఎత్తివేయడానికి కృషిచేస్తాను

(అంతరాయం)

శ్రీ సిపెచ్. వితల్‌రెడ్డి:- ముందు మినిస్టరుగారు సమస్య పరిష్కారం చేయాలి.

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా, తమద్వారా కోరేది, స్పెసిఫికగా చెప్పాలంటే, ఈ సెషన్స్ అయ్యేలోపు మిల్‌ను తెరిపించడానికి, జీతభత్యాలు కార్మికులకు యిప్పించడానికి, నెలలోపుగా సమస్య పరిష్కరించడానికి చేపట్టే చర్యలను తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. శ్రీనివాస యాదవ్:- నేను కృషిచేస్తాను అంటున్నాను. గౌరవసభ్యులకు ఆ విషయమే మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎం.ఎ. గఫూర్:- చట్టంలో తమకు అధికారం వుంది. మీ ప్రభుత్వం మాట వారు వినాలి. అలా జరగనప్పుడు లాకౌట్‌ను ప్రొహిబిట్ చేసే అధకారం ప్రభుత్వానికి ఉంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- యాజమాన్యంవారు ఇదివరకటి ప్రభుత్వంలో ఏమి చెప్పారో, ఈ ప్రభుత్వానికి కూడా అదే మాట చెపుతున్నది. వాళ్ళు ఇల్లీగల్‌గా లాకౌట్ చేశారా? లీగల్‌గా లాకౌట్ చేశారా? ఇప్పటికే రెండుసార్లు వారు లాకౌట్ చేశారు. మీరు వెంటనే దీనిపై చర్య తీసుకోవాలి. కార్మికులకు జీతభత్యాలు యిప్పించండి.

డా. కోడెల శివప్రసాదరావు:- గుంటూరులో ఈ మిల్ ఒక పెద్ద పారిశ్రామిక సంస్థ. ఇందులో గతంలో కూడా యాజమాన్యానికి, కార్మికులకు వివాదం ఉంది. గతంలో కూడా ఈ వివాదాల విషయమై, మేనేజ్‌మెంట్‌తో కార్మికుల తరఫున అందరు మిత్రపక్షాలు, కాంగ్రెసు పక్షం కూడా వాదించడం జరిగింది. యాజమాన్యాన్ని ముక్కుత్రాడు వేసి వంచి ఫ్యాక్టరీని తెరిపించారు. పని మొదలు పెట్టారు. వెంటనే మళ్ళీ యిప్పుడిలా జరిగింది. కార్మికుల ప్రయోజనాలకు భంగం లేకుండా వుండే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుంది. అలాగే ఇది లీగల్ లాకౌటా? ఇల్లీగల్ లాకౌటా అన్నది తెలియాలంటే సమస్య కోర్టులో ఉంది. కోర్టుకు పోయిన తరువాత మన చేతులలో ఏమీ లేదు. ఏది ఏమ్మైనా యాజమాన్యాన్ని చర్చలకు పిలిచి మాట్లాడి కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు మేము ప్రయత్నం చేస్తాము. కండిషన్స్ పెట్టేటప్పుడు జీతాల గూర్చి కూడా తప్పకుండా ప్రస్తావిద్దాము. వారితో చర్చలు జరిపేటప్పుడు నేను కూడా పాల్గొంటాను. కార్మికులకు న్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తాము. మాకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

అధికారులతో చర్చలకు త్వరలో యాజమాన్యం వారు వస్తాం అన్నారు. వారు వచ్చిన తరువాత కార్మిక ప్రతినిధులను, అవసరం అయితే మిత్రపక్షాల ప్రతినిధులను, ఆల్ పార్టీ ఫ్లోర్ లీడర్స్‌ను కూడా పిలిచి, మేము కూడా కలసి మాట్లాడి సమస్య పరిష్కారం చేద్దామని,

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకొని వచ్చిన విషయములు:-
(2) మౌలాలీలోని ఆరుబయలు కారాగారం లోని అవినీతిని గూర్చి:

యాజమాన్యం కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధంగా కండిషన్స్ పెడితే, అవసరమైన చర్యలు తీసుకుందామని తమద్వారా తెలియజేసుకుంటున్నాను. మాకు ఒక మాసం రోజులు యిందుకుగాను టైము యివ్వవలసిందిగా కోరుతున్నాను. నెలలోపు సమస్య పరిష్కారానికి కృషిచేస్తాము.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, లేబర్ మినిస్టర్‌గారు, ఇరిగేషను మినిస్టరుగారు ఇద్దరూ ఈ విషయంలో సమాధానం చెప్పారు. అందరూ ముఖ్యమంత్రిగారితో ఒక మీటింగు పెట్టుకుని, ఈ లాకౌట్ లీగలా? ఇల్లీగలా అన్నది తెలుసుకుని, లాకౌట్‌ను ఎత్తివేసే అధికారం, నిషేధించే అధికారం ప్రభుత్వానికి ఉంది. కనుక లాకౌట్‌ను ఎత్తివేసి, ఫ్యాక్టరీని ఓపెన్ చేయండి. కోర్టుకు పోయినట్లయితే మన చేతులలో ఏమీ లేదు అనడం కాదు. ఫ్యాక్టరీని ఓపెన్ చేయండి.

డా. కోడెల శివప్రసాదరావు:- యాజమాన్యం చర్చలకు వస్తాం అన్నారు. కాబట్టి వారికి ఒక అవకాశం ఇవ్వాలి. అప్పుడు కూడా కార్మికుల ప్రయోజనాలకు భంగం కలుగకుండా మేము తగు చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఫ్లోర్ లీడర్స్‌ను మీటింగుకు పిలవండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- దీనిని వాయిదా వేయడానికి వీలులేదు. కార్మికులు కడుపులు మాడి వున్నారు. ఇదంతా యాజమాన్యం దుర్మార్గం. ఒకనెలలోపు, ఇంటి ఈ నెలాఖరులోపు సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నం చేయండి.

డా. కోడెల శివప్రసాదరావు:- ఇంతకుముందు ప్రభుత్వంలో, కమ్యూనిస్టు పార్టీవారూ, ఇతరులూ ఎవరూ ఈ విషయం పట్టించుకోలేదు. అప్పుడే ఈ సమస్య వుంది. నా మనవి ఏమంటే అవకాశం ఉంటే తప్పకుండా సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తాము.

(2) మౌలాలీ ఆరుబయలు కారాగారంలోని అవినీతిని గూర్చి:

శ్రీ కె. మల్లేష్(అసిఫాబాద్):- అధ్యక్షా, అవినీతి అన్నది ఎయిడ్స్ వ్యాధిలా ప్రమాదకరం అయినది. ఇది జైళ్లకు కూడా వ్యాపించింది.

12-50 మ.

అధ్యక్షా, ఖైదీలను క్రమశిక్షణలో పెట్టవలసిన జైళ్లు అవినీతి నిలయాలుగా తయారు అవుతున్నాయి. మౌలాలీలోని ఓపెన్ ఎయిర్ జైలులో పాలు, కోళ్లు అగ్రికల్చర్‌కు సంబంధించిన వస్తువులు అమ్ముకొంటున్నారు. క్రిందస్థాయి ఉద్యోగులు చెప్పిన, వాళ్ల మాటలను లెక్కచేయకుండా, కమీషన్ పంచుకొని ఉన్నతస్థాయి ఉద్యోగులు అవినీతికి వ్యతిరేకంగా మాట్లాడిన క్రిందిస్థాయి ఉద్యోగులను తొక్కివేయడం జరుగుతున్నది. మౌలాలీ జైలులో ఉన్న ఖైదీలకు సంబంధించిన బియ్యం, పప్పులు,

నూనె పాలు తదితర అనేకరకమైనటువంటి వస్తువులను బహిరంగంగా అమ్మడం జరుగుతున్నది. ఈ రకమైన ఆరోపణలు అన్నీ ఉన్నతస్థాయి ఉద్యోగుల దృష్టికి రావడంలేదని ఒకసారి చూపిస్తున్నారు. అక్కడ ఉన్నటువంటి సూపరింటెండెంటు, అధికారులు అందరూ కలసి కమీషన్ పంచుకొనే వ్యవస్థగా తయారు అవుతున్నది. మొలాలీ కరీంనగర్ కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటివి అనేకం ఉన్నాయి. జైలులో క్రిమినల్సు ఉంటారు కాబట్టి అటువంటి మనస్తత్వం వీరికి వచ్చి ఉంటుంది. ఖైదీలకు సంబంధించిన జైలు అధికారుల మీద చర్యలు తీసుకోవలసి ఉంది. అవినీతిని అంతం చేయకపోతే భారతీయుడు సినిమాలో ఎట్లా వచ్చిందో అలాగే మొత్తం దేశంలో పుట్టబోయేటువంటి రోజులు కూడా దగ్గరే ఉన్నాయి. అందువల్ల మంత్రిగారు యువకులు చాలా పటుత్వం కలవారు, అటువంటి అవినీతిని ఆపడానికి ఎటువంటి చర్యలు తీసుకొంటారో చెప్పాలని మీద్వారా వారికి కోరుతున్నాను.

హోంశాఖ మంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి):- అధ్యక్షా:

మొలాలీలోని ఆరుబయలు జైలులో పాడిపరిశ్రమ, కోళ్ల పరిశ్రమ, వ్యవసాయ కార్యకలాపాల విషయంలో అవినీతి జరిగిందని చేసిన ఆరోపణలు నిరుష్టమైనవిగా లేవు. అవినీతి కార్యకలాపాలు పాల్పడినట్టి సంఘటనలకు సంబంధించి, ప్రభుత్వానికిగాని, జైలు శాఖ డైరెక్టరు జనల్, ఇన్స్పెక్టర్ జనరల్- నేర సంస్కరణల సేవల డైరెక్టరుకు గాని ఎటువంటి నివేదికలు అందలేదు.

<u>కరీంనగర్ జైలు:</u>

ఖైదీలకు వైద్య సౌకర్యాలతోసహా వారికి సకల సౌకర్యాలను కల్పించడమయింది. కరీంనగర్ జిల్లా, జైలులో పూర్తికాలిక వైద్య అధికారి ఒకరు. ఫార్మసిస్టు ఒకరు ఉన్నారు. ఖైదీలకు ఏదేని ప్రత్యేక వైద్య చికిత్స అవసరం అయినప్పుడు, వారిని, బయట ఆసుపత్రులలో అంటే, కరీంనగర్లోని జిల్లా ఆసుపత్రి, హైదరాబాదులోని ఉస్మానియా ఆసుపత్రికి పంపడం జరుగుతున్నది. హెచ్.ఐ.వి. పాజిటివ్కు రియాక్షన్ అయిన తాళ్లపాక బండయ్య అనే ఖైదీ విషయంలో, ఆయనను కరీంనగర్లోని జిల్లా ఆసుపత్రికి పంపి, వారి సలహా మేరకు హైదరాబాదులోని ఉస్మానియా ఆసుపత్రికి పంపడం జరిగింది. ఆయనను ఆసుపత్రిలో రెండు రోజులు ఉంచారు. ఆ తర్వాత ఆయనను కరీంనగర్కు తిరిగి పంపి వేశారు. ఇంతకు మించి, ఉస్మానియా ఆసుపత్రి డాక్టరు ఆయన గురించి ఎలాంటి తదుపరి సమాచారం అందివ్వలేదని కరీంనగర్జిల్లా జైలు సూపరింటెండెంటు తెలియజేశారు. ఇదిలా ఉండగా ఆ ఖైదీ తన శిక్షను పూర్తి చేసుకున్న పిదప, జైలునుండి విడుదల అయ్యారు.

<u>శ్రీ వి. ఉమామహేశ్వరరావు బదిలీ:</u>

మొలాలీలోని, ఖైదీల వ్యవసాయ కాలనీకి అప్పటివార్డరు అయిన శ్రీ వి. ఉమామహేశ్వరరావు బదిలీ విషయంలో, ఆయన 1987 నుండి 1995 వరకు అంటే సుమారు 8 సంవత్సరాల కాలంపాటు మొలాలీలో పనిచేశారు. కరీంనగర్జిల్లా జైలు ఒక చిన్న సంస్థ,

ఆ సంస్థలో వార్డర్ల ఖాళీలను భర్తీ చేయవలసి ఉంది· శ్రీ వి· ఉమామహేశ్వరరావు, మౌలాలీలో వార్డరుగా చాలాకాలం నుండి పనిచేస్తున్నందున, మామూలు బదిలీల సందర్భంగా, 1995, జూన్ నెలలో అయనను కరీంనగర్ జిల్లా జైలుకు బదిలీ చేయడం జరిగింది· అయినా, ఆయనను విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించడం, అసభ్యంగా ప్రవర్తించడం వంటి అక్రమాలకు పాల్పడినందున, 1983, 1984, 1989 సంవత్సరాలలో ఆయనకు గతంలో స్వల్పమయిన శిక్షలను విధించినట్లు నివేదించడమయింది·

ఈ వార్డరు 1996, మార్చి నుండి జగిత్యాల సబ్ జైలులో తాత్కాలికంగా డెప్యుటేషనుపై ప్రస్తుతం పనిచేస్తున్నారు·

అధ్యక్షా, మల్లేష్‌గారు స్పెసిఫిక్‌గా ఆరోపణలు చేసి ఉంటే వారిపైన యాక్షన్ తీసుకోడానికి అవకాశం ఉంటుంది· మౌలాలీలో ఉన్న ఓపెన్ ఎయిర్ జైలు విషయంలో పాలు కాని, విజిటబులు కాని, చికెన్ కాని ఇవి అన్నీ అమ్ముకొంటున్నట్లు చెప్పారు· మౌలాలీలో ప్రతినెల పాలు 6 వేల లీటర్లు, వెజిటబుల్స్ 3,275 కేజీలు, చికెన్ 470 కేజీలు వస్తున్నాయి· సెంట్రల్ జైలుకు, సికిందరాబాదు జైలుకు, జైల్ ఫర్ ఉమెన్‌కు కూడా కొంత సప్లయి చేయడం జరుగుతోంది· వాటికి కావలసిన సరుకు అంతా జైలుకు సంబంధించిన సూపరింటెండెంటు, మార్కెటు నుంచి కొనుగోలు చేయడం జరుగుతున్నది· ఖైదీలు డైటుకు సంబంధించి క్లోజ్డ్ జైలర్‌కు రోజుకు 700 గ్రాములు, ఓపెన్ ఎయిర్ జైలర్‌కు 800 గ్రాములు దాల్ అక్కడ 100 గ్రాములు, ఇక్కడ 120 గ్రాములు, ఆయిల్ 30 గ్రాములు, ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం వాళ్లకు సప్లయి చేయడం జరుగుతున్నది· అవినీతికి సంబంధించిన వివరాలు స్పెసిఫిక్‌గా చెబితే వారిపైన విచారణ జరిపించి తప్పకుండా చర్యలు తీసుకుంటాము·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ముషీరాబాదు జైలులో కానీ చంచల్‌గూడా జైలులో కానీ ఖైదీలకు నీరులేని పరిస్థితి ఏర్పడింది· ముషీరాబాదు జైలులో వారానికి ఒకసారి కూడా స్నానం చేయడానికి అనుమతి ఇవ్వడంలేదు· ఖైదీల ఆరోగ్యం కూడా చూడవలసిన అవసరం ఉన్నది· ఒక్కొక్క బ్యారికేడ్‌లో ఒక బోరు వేయవలసిన అవసరం ఉన్నది· బోరు వేసినా కరెంటు లేదనో మోటారు కాలిపోయిందనో కొద్ది సంవత్సరాల నుంచి చెబుతున్నారు· పాత బస్సీలో ఏమి జరిగినా ఏమి చేయకపోయినా అన్యాయంగా మమ్ములను అప్పుడప్పుడు జైలులో పెడుతూ ఉంటారు· మమ్ములను మూడు జైల్సులో పెడుతూ ఉంటారు· కానీ రాజమండ్రి జైలులో ఏమీ ఇబ్బందిలేదు· ముషీరాబాదు జైలును ఇక్కడనుంచి తరలించకుండా అమ్ముకోకుండా అక్కడే ఉంచి దానినే కాపాడతారా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను·

శ్రీ ఎ· మాధవరెడ్డి:- అధ్యక్షా, బద్దం బాల్‌రెడ్డిగారు అప్పుడప్పుడు జైలుకు వెళ్లడం మంచిది, అక్కడ ఉన్న సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి అవకాశాలు ఉన్నాయి· నేను ముషీరాబాదు జైలుకు, చంచల్‌గూడా జైలుకు వెళ్లడం జరిగింది· పూర్తిగా నీటి ఇబ్బంది ఉన్నది అని అనను కాని నీటికొరత ఉన్న మాట వాస్తవం·

ఆ సందర్భంలో కోదండరెడ్డిగారికి, అమానుల్లాఖాన్‌గారికి, బోర్ గురించి, మోటారు గురించి విజ్ఞప్తి చేశాను. నీటి ఇబ్బందిని తొలగించడం కోసం బోరును వేశారు. ముషీరాబాదు జెన్‌లో సదుపాయాలు తక్కువగా ఉన్నాయి. కాబట్టి వాడ్కోను అప్రోచ్ అయ్యాము, జెన్‌లకు కావలసిన సదుపాయాలు అన్నీ కూడా కల్పించడంకోసం వాడ్కోను అప్రోచ్ అయ్యాము. వాళ్ళు లోను కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. మౌలాలీలో 200 ఎకరాల భూమి ఉన్నది. అక్కడ అన్ని సదుపాయాలు కల్పించి కట్టించాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నది. దీన్ని అమ్ముకోవాలని ఉద్దేశ్యం కాదు, జెన్‌లర్సుకు అన్ని సౌకర్యాలు కల్పించడంకోసం చర్యలు తీసుకోబోతున్నాము.

ప్రకటన:

శాసనసభ్యులు శ్రీ బద్దం బాల్‌రెడ్డిగారి అరెస్టు మరియు విడుదల గురించి:

1.00 మ. Mr. Deputy Speaker:- I am to announce to the House that I have received communication from the Asst. Police Commissioner, Chikkadpalli Division, informing that Sri Baddam Bal Reddy was arrested on 5.9.1996 u/s 151 Cr. P.C. at Liberty X-Road while obstructing the traffic and forcibly closing down the business establishments in connection with the Bandh Call given by B.J.P., Congress, T.D.P. (L.P.) and Samatha Political Parties and later he was released.

ప్రభుత్వ దృష్టికి తేసుకువచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యముగల విషయములు:

గత రెండు నెలలుగా త్రాగునీరు, విద్యుచ్ఛక్తి సరఫరాలేక అదిలాబాద్ జిల్లా,కాగజ్‌నగర్ సర్‌సిల్కు కాలనీలోనివారు పడుతున్న ఇబ్బందులను గూర్చి:

మునిసిపలు పరిపాలన శాఖమంత్రి (శ్రీ టి. సీతారామ్):- కాగజ్‌నగర్ పట్టణంలో, బిర్లాల యాజమాన్యం క్రింద రెండు ఫ్యాక్టరీలు అంటే సిర్‌పూరు పేపరు మిల్లు లిమిటెడ్, సర్‌సిల్కు మిల్లు లిమిటెడ్ ఉన్నాయి. ఈ రెండు ఫ్యాక్టరీలలో సిర్‌పూరు పేపరు మిల్లు మాత్రమే పనిచేస్తున్నది. కాగా, సర్‌సిల్కు లిమిటెడ్‌ను 1985లో మూసివేశారు. సర్‌సిల్కు కాలనీలో సుమారుగా 20,000 మంది నివసిస్తున్నారు.

నెలకొల్పినప్పటినుండి ఒకే యాజమాన్యం క్రింద వున్నందున, ఈ రెండు ఫ్యాక్టరీలకు, వాటి కాలనీలకు నీటి సరఫరా, విద్యుత్ సరఫరాను సిర్‌పూరు పేపరుమిల్లు లిమిటెడ్ నిర్వహిస్తుండేది. సర్‌సిల్కు మిల్లును మూసివేసిన తరువాత కూడా నీటిసరఫరా, విద్యుత్ సరఫరాను సిర్‌పూరు పేపరుమిల్లు లిమిటెడ్ వారే నిర్వహిస్తున్నారు.

ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యముగల విషయములు: (1) గత రెండు నెలలుగా త్రాగునీరు,విద్యుచ్ఛక్తి సరఫరాలేక అదిలాబాద్ జిల్లా,కాగజ్‌నగర్ సర్‌సిల్కు కాలనీలోని వారు పడుతున్న ఇబ్బందులను గూర్చి.

27.6.1996న సర్‌సిల్కు విద్యుత్ సరఫరా వ్యవస్థకు నష్టం కలిగిస్తూ, విద్యుత్ సరఫరా కేబుల్ పేలిపోయింది. ఇందువల్ల 29.7.1996 వరకు విద్యుత్ సరఫరాను, మూడు రోజులపాటు నీటిసరఫరా నిలిపివేయడమయింది. సిర్‌పూరు పేపర్ మిల్లు 19.7.1996న సర్‌సిల్కు కాలనీకి విద్యుత్‌ను సరఫరా చేసింది. 20.7.1996 తేదీ రాత్రి లోగడ మార్చిన కేబుల్ మరోసారి పేలిపోయింది. ఇందువల్ల 20.7.1996 నుండి 29.7.1996 వరకు మరోసారి నీటిసరఫరా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

జిల్లా కలెక్టరు, స్థానిక శాసనసభ్యుడు పార్లమెంట్ సభ్యుడు చేసిన అభ్యర్థన మేరకు, సిర్‌పూర్ పేపరు మిల్లు లిమిటెడ్ 1996, జూలై ఆఖరువారంలో సిర్‌పూరు (సర్‌సిల్కు) కాలనీకి విద్యుత్ సరఫరాను నీటి సరఫరాను పునరుద్ధరించింది. సర్‌సిల్కు కాలనీకి విద్యుత్‌ను, నీటిని సరఫరా చేసే బాధ్యత, సిర్‌పూర్ పేపరుమిల్లు లిమిటెడ్‌వారిది మాత్రమే.

ఈ పరిస్థితిని 31.8.1996న పరిశీలించి, ఆ కాలనీకి నీటిసరఫరా, విద్యుత్ సరఫరా అవుతున్నట్లు కనుగొనడమయింది.

శ్రీ పి. పురుషోత్తమరావు:– అధ్యక్షా, ఏదయితే గౌరవమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగిందో, మీకు తెలుసు. పెద్దలందరకు తెలుసు. 1985లో ఇది మూసివేసిన తరువాత అప్పటినుంచి కూడా బిర్లా మేనేజ్‌మెంటు క్రింద ఉన్నది. ఈ కాలనీలో 20వేల మంది నివసిస్తూ ఉంటే బిర్లా మేనేజ్‌మెంట్ వారే వాటర్ సప్లయి, విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని మంత్రివర్యులు చెప్పడం జరిగింది. 85లో మూసివేసినంతవరకు బిర్లా మేనేజ్‌మెంట్ వారే కాని 1986లో గౌరవనీయ ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దీనిని ప్రభుత్వం టేకోవర్ చేసుకొని, ఇల్లీగల్ లాకవుట్ 40 శాతం షేర్స్ గవర్నమెంటువి అనే దృష్టితో ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌ను జనరల్ మేనేజర్‌గా అప్పాయింట్ చేసుకొని 94 దాకా ఒక గవర్నమెంటు ఆఫీసర్ ఆధ్వర్యములో నడుస్తూ ఉన్నది తరువాత కోపరేటివ్ సొసైటీ ఓపెన్ చేయడం రెండు సంవత్సరాల తరువాత మూతపెట్టడం జరిగింది. మంత్రివర్యులు సత్యదూరమైన విషయం చెపుతున్నారు. మరి ఇంత జరిగాక బిర్లావారు అంటే వారికి ఏమీ సంబంధం లేదు. వారు ఏదో మానవత్వముతో ఎమ్.ఎల్.ఏలు లేక ఎమ్.పీలు చెప్పినందువల్ల ఇంతకుముందు ఇచ్చారు, డబ్బులు కట్టుకొని కూడా ఏదో నాలుగు వేల యూనిట్లు ఇచ్చారు. దాదాపు రెండు మాసాలు 20 వేల మందికి మంచినీటి సౌకర్యం, విద్యుచ్ఛక్తి సౌకర్యం లేకుండా పోయింది. దాని తరువాత మేమందరం ఒత్తిడి చేస్తే వారు ఏదో మానవతా దృక్పథంతో రెండువేల యూనిట్లు ఇచ్చారు కాని అది రాత్రి మూడు గంటలవరకే. ఏవిధంగాను ఇది బిర్లా మేనేజ్‌మెంటుకు సంబంధం లేదు. బిర్లా మేనేజ్‌మెంట్ ఉంటే ఈవేళ కీలకత్వాల కోసం, మిల్లు మూతపడడం, కోపరేటివ్ సొసైటీగా చేయడం, బి.ఐ.ఎఫ్.ఆర్.తో చర్చలు, ఇంత పెద్ద చర్చ జరిగిన తరువాత కూడా సిర్‌పూర్ కాగజ్‌నగర్ సర్‌సిల్క్ కాలనీలో మంచినీటి సరఫరా లేదు. విద్యుచ్ఛక్తి సరఫరా లేదు.

ప్రభుత్వ దృష్టికి తేసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యముగల విషయములు: (1) గత రెండు నెలలుగా త్రాగునీరు విద్యుచ్ఛక్తి సరఫరాలేక అదిలాబాద్ జిల్లా కాగజ్‌నగర్ సర్‌సిల్క్ కాలనీలోని వారు పడుతున్న ఇబ్బందులను గూర్చి.

ఆ కాలనీలో చేకటిపడగానే తేళ్లు, పాములతో భయానక వాతావరణం ఏర్పడుతోంది. అక్కడి పిల్లలకు చదువులేదు. తిండిలేదు. మంచినీరు లేదు. కరంట్ లేదు. పరిస్థితి ఇలా ఉంటే ప్రభుత్వం బాధ్యతారహితంగా బిర్లా మేనేజ్‌మెంట్‌ది రెస్పాన్సిబిలిటీ అనడం ఇది సత్యదూరమైన విషయం. ఇది మునిసిపాలిటీ ప్రాంతములో ఉంది. ప్రభుత్వ అధీనములో ఉన్న ఫ్యాక్టరీ మూతపడడం, కోపరేటివ్ సొసైటీగా చేశాము. ఆ తరువాత మూతపడడం జరిగింది. మనము ఒక కోటి రూపాయలు గ్రాంట్‌గా ఇచ్చాము. ఇంకా బిర్లా మేనేజ్‌మెంట్ వారే నిర్వహించాలనడం సత్యదూరమైన విషయం. అక్కడ ఉన్న 20 వేల మందికి ప్రభుత్వంద్వారా మంచినీటి సరఫరా, విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ బి. సీతారాం:– గౌరవసభ్యులు పురోషోత్తమరావుగారు చెప్పిన దానితో నేను కూడా కొంతవరకు ఏకీభవిస్తున్నాను. ఎందుకంటే మనము స్పెషల్ ఆఫీసర్‌ను అక్కడ వేయడం కొంత డబ్బును మనము దానిని ఓపెన్ చేయించడం కోసం ఇవ్వడం జరిగింది. అయితే జనరల్‌గా ఫ్యాక్టరీల యాజమాన్యాలు వారి ఫ్యాక్టరీలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు కాలనీలు కట్టి ఇవ్వడం, వారికి సివిక్ ఎమెనిటీస్ ప్రొవైడ్ చేయడం ఇంతవరకు మనము కార్మికుల ఛార్టర్ ఆఫ్ డిమాండ్స్‌లో పెట్టి అవి క్లియర్ చేస్తూ వస్తున్నాము. అయితే అది సిక్ అయిన తరువాత మునిసిపాలిటీ బాధ్యత వహించవలసిన అవసరం ఉందని తమద్వారా పూర్తిగా నేను అంగీకరిస్తున్నాను. కాబట్టి, దీనిని దృష్టిలో పెట్టుకొనే, అల్‌రెడీ మునిసిపాలిటీ వేసిన 10 బోర్స్ ఉన్నాయి. పబ్లిక్ హెల్త్ ఇంజనీర్స్ ఏమీ లేవు. కాబట్టి ఇప్పుడు ఇంతవరకు ఈ సమస్య ఉత్పన్నం కాలేదు. ఈ రోజు ఆ సమస్య వచ్చింది కాబట్టి I have given directions to the Commissioner, and public health engineers there. ఇప్పుడు సిర్‌పూర్ కాగజ్‌నగర్ మునిసిపాలిటీ ప్రజలకు ఉద్దేశించి మనము డ్రింకింగ్ వాటర్ ప్రాజక్ట్ స్కీమ్ టేకప్ చేశాము. ఇప్పుడు దానిని ఈ కాలనీవాసులకు ఎక్స్‌టెండ్ చేయడం జరుగుతుంది. ఇప్పుడు అది పూర్తి కావడానికి ఇంకా రు.2.562 కోట్లు అవసరం. ఎస్కలేషన్ ఛార్జెస్ వల్ల. అది కూడా క్లియర్ చేస్తున్నాము. ప్రత్యేకించి ఈ సమస్య వచ్చిన వెంటనే నేను ఆదేశాలు ఇచ్చి ఆ కాలనీకి సంబంధించి రు.20 లక్షల ఎస్టిమేట్ వేయించడం జరిగింది. తప్పనిసరిగా ఈ విద్యుత్‌కి సంబంధించి, నీటిసరఫరాకు సంబంధించి ఏదైతే ప్రాబ్లమ్ ఉందో ఇప్పుడయితే వీలున్నంతమేరకు అటెండ్ అవుతున్నారు. టాంకర్స్‌ద్వారా కొంతమేరకు వెడుతున్నారు. ఒకవేళ కాకపోతే ఇప్పుడు కమీషనర్, అందుకు సంబంధించిన ఇంజనీర్స్ ఇక్కడే ఉన్నారు. వారికి నేను డైరెక్షన్స్ ఇస్తాను. అక్కడ ఉన్నటువంటి సమస్య: డ్రింకింగ్ వాటర్ కోసం తప్పనిసరిగా ప్రభుత్వం కృషి చేస్తుందని గౌరవసభ్యులకు తమద్వారా మనవిచేస్తున్నాను.

1-10 మ. | శ్రీ పి. పురుషోత్తమరావు:– అధ్యక్షా, వారు సమాధానం ఇచ్చినప్పుడు మొదలేమో ఈ రెస్పాన్సిబిలిటీ బిర్లామీద పెట్టారు. తరువాత వారు దయతో చూ

మునిసిపాలిటీదే ఆ బాధ్యత అని చెప్పడం జరిగింది· ఆ ప్రాంతానికి మంచినీటిని సరఫరా చేయాలంటే పైప్‌లైన్స్ లేవు· అదేవిధంగా విద్యుచ్ఛక్తిని సరఫరా చేయాలంటే లైన్స్ లేవు· 45 లక్షల ఎస్టిమేట్‌తో 4 ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటుచేస్తే 20వేల మందికి ఎలక్ట్రిసిటీని సప్లయి చేయగలుగుతాం· అదేవిధంగా వాటర్ సప్లయ్ స్కీమ్‌కు 2 కోట్ల రూపాయలు అవసరమవుతుంది· అయితే ఆ స్కీము కావాలంటే లేట్ అవుతుంది, మంత్రిగారు చెప్పారు, ఎ·సి·డి·ఎఫ్· నుంచి 10 బోర్‌వెల్స్ వేయడం జరిగింది· 10 బోర్‌వెల్స్ వేస్తే 2 వేల మందికి కూడా సరిపోవు· అక్కడ 20 వేల మందికి నీరు కావాలి· స్కీమ్ అయ్యేవరకు 1, 2 సంవత్సరాలు అవుతుంది· అందువల్ల నేనుకోరేది 20 లక్షల రూపాయలు మంచినీటి కొరకు, 40 లక్షల రూపాయలు ఎలక్ట్రిసిటీకోసం –మొత్తం 60 లక్షల రూపాయలు ప్రభుత్వం మునిసిపాలిటీకి గ్రాంట్‌గా ఇస్తేనే ఈ సమస్య పరిష్కారమవుతుంది· అందువల్ల 20వేల మంది ప్రజలను కాపాడేందుకు 20 లక్షల మంచినీటికొరకు, 40 లక్షలు విద్యుచ్ఛక్తి కొరకు ప్రభుత్వం గ్రాంట్ ఇవ్వాలి· లేకుంటే మునిసిపాలిటీల పరిస్థితి మంత్రిగారికి తెలుసు· అక్కడ ఒక్క రూపాయి కూడా లేదు· జీతభత్యాలు కూడా లేని పరిస్థితి ఉంది· అక్కడ కరెంట్ లేక, ఇతర వసతులు లేక లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం కూడా వస్తోంది· కాబట్టి ఎ·పి·ఎస్·ఐ·బి· ద్వారా ఎప్పటిలోగా పవర్ సప్లయి చేస్తారో స్పెసిఫిక్‌గా చెప్పాలని కోరుతున్నాను·

శ్రీ బి· సీతారాం:– అధ్యక్షా, ఎలక్ట్రిసిటీ విషయంలో నేను తక్షణమే ఎ·పి·ఎస్·ఇ·బి· అధికారులతో సంప్రదించడం జరుగుతుంది· అట్లాగే ఎస్టిమేటెడ్ కాస్ట్ 45 లక్షలు అన్నారు· దానికి సంబంధించిన రిపోర్టు కూడా తెప్పించుకొంటాను· ఈ రోజున ఆ మునిసిపాలిటీ ఫైనాన్షియల్ పొజిషన్ తెలుసుకొని, నిధులను ఏవిధంగా ఫిలప్ చేయాలనేది ఆలోచించవలసిన అవసరం ఉంది· ఆల్‌రెడీ ఎగ్జిస్టింగ్ స్కీమ్ ఒకటి ఉంది· ఇప్పుడు ప్రాబ్లం వచ్చింది· ఇదివరలో వేసిన 10 బోర్‌వెల్స్ సరిపోతాయని నేను అనడం లేదు· ఎస్·ఇ· పబ్లిక్ హెల్త్ మొదలైనవారితో మాట్లాడి ఈ మంత్ ఎండింగ్‌కు పరిస్థితిని మెరుగుపరిచే ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను

(2) విశాఖపట్టణం జిల్లా, ఎస్· రాయవరం మండలంలోని ఇందేశమ్మ వాగువద్ద వరాహనదిపై రిజర్వాయరు నిర్మాణం గూర్చి·

భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖామంత్రి (డా) కోడెల శివప్రసాదరావు):– అధ్యక్షా, విశాఖపట్నం జిల్లాలోని రామవంద్రాపురం గ్రామ సమీపాన ప్రస్తుతమున్న పులపర్తి ఆనకట్టకు 200మీటర్ల ఎగువ ప్రవాహం వద్ద వరాహనదిపై ఇందేశమ్మ వాగు రిజర్వాయరు పథకాన్ని ప్రతిపాదించడమయింది· పులపర్తి ఆనకట్ట క్రింద ప్రస్తుతమున్న 7500 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించి, 500 ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీటి సదుపాయం కల్పించేందుకు ఈ పథకాన్ని సాగునీటి పథకంగా మొదట ప్రతిపాదించడమయింది·

2. పథకపు ప్రతిపాదనలను వివిధ ఎఫ్.ఆర్.ఎల్.లలో అధ్యయనం చేసి, తంతిమంగా 92.50 అడుగుల ఎం.డబ్ల్యు.ఎల్.తో 86 అడుగుల ఎఫ్.ఆర్.ఎల్.ను ప్రతిపాదించడం జరిగింది. మూడు ఫిల్లింగుల (86 అడుగుల ఎఫ్.ఆర్.ఎల్.)తో రిజర్వాయరు సామర్థ్యం 1000 ఎమ్.సి.ఎఫ్.టి.లుగా వుంటుందని లెక్కగట్టడమయింది. 8000 ఎకరాల సాగునీటి అవసరాలను తీర్చేందుకు ఈ సామర్థ్యం బొటా బొటీగా సరిపోతుంది. అయినప్పటికీ, సవివరమయిన ఇన్వెస్టిగేషన్లలో ఈ క్రింది అంశాలు వెల్లడయ్యాయి.

(ఎ) ఇప్పటికే నీటి కొరతను ఎదుర్కొంటున్న ప్రస్తుత ఆయకట్టు దిగువ ప్రవాహానికి సంబంధించిన తరగాణి ప్రాంతానికి ఈ నిర్మాణంవల్ల అంతరాయం కలుగుతుంది.

(బి) ఈ నిర్మాణంవలన, 1036 ఎకరాల మేరకు మిక్కిలి అయిన, సారవంతమైన భూములు ముంపుకు గురవుతాయి. నర్సీపట్నంలో 21.3.95 తేదీన జరిగిన ప్రజా సదస్సులో కూడ ఈ నిర్మాణానికి వ్యతిరేకంగా పొంపూరు, రామచంద్రాపురం, గొబ్బిలవాడ దండ, అల్లమల్లాపురం గ్రామస్థులనుండి 8 విజ్ఞప్తులు వచ్చాయి.

(సి) తీరప్రాంతంలో ప్రస్తుతం పాలెపుగెడ్డ ఆనకట్ట, దిండిధర్ల గెడ్డ అనే రెండు ఆనకట్టలు ఉన్నాయి. ఇవి వరుసగా 186 ఎకరాలు, 110 ఎకరాల ఆయకట్టుకు నీటిని అందిస్తున్నాయి. ఈ రెండు ఆనకట్టలు కూడా ముంపుకు గురి అవుతాయి.

(డి) 930 కుటుంబాలకు పునరావాసం కల్పించవలిసిన అవసరం ఉంది.

(ఇ) 150, మంచినీటి, సాగునీటి బావులు, 26 ఆర్.సి.సి. భవనాలు, 205 పెంకుటిళ్ళు, 820 పూరిళ్ళు, 12 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, నర్సీపట్నం రైల్వే స్టేషను నుండి నర్సీపట్నం పొనువరకు గల 8 కి.మీ.ల పొడవు గల రోడ్డు ముంపుకు గురి అవుతాయి.

3. అదనంగా 500 ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించడానికి ముంపుకు గురి అయ్యే స్థాయి తీవ్ర ఆస్థవ్యస్థ పరిస్థితిలో ఉంది.

4. 1995-96 ఎస్.ఆర్.ను అనుసరించి ఈ పథకం వ్యయం రూ.1,064 లక్షలుగా లెక్క కట్టడమయింది. బి-ల్యాండ్ క్రింద రూ.1,064 లక్షల కేటాయింపు ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయంలో అతి ముఖ్యమైన అంశం. ప్రయోజిక వ్యయ ప్రమాణ 1:141:1 గా లెక్క కట్టడమయింది. ఇది తక్కువగా ఉంది. 930 మంది నిర్వాసిత కుటుంబాలలో ఒక్కొక్క కుటుంబానికి రూ.5,000/-ల వంతున సహాయ పునరావాసంకోసం రూ.46.50 లక్షలను కేటాయించడమయింది. ఈ సహాయం కూడా చాల తక్కువ ఉంది. సహాయ పునరావాసం కోసం, ఒక్కొక్క వయోజనుడికి కూడా చాల తక్కువ ఉంది. సహాయ పునరావాసం కోసం, ఒక్కొక్క వయోజనుడికి రూ.2.00 లక్షల వంతున కేటాయించి నట్లయితే, బి-ల్యాండ్ వ్యయం, దరిమిలా పథకం వ్యయం కూడా పెరిగిపోతుంది. చేకూరే ప్రయోజనం కంటే వ్యయం అధికంగా ఉంటుంది.

5. అనేక ప్రతికూల అంశాలు ఉన్నందువల్ల ఈ పథకాన్ని వాయిదా వేయడమయింది

శ్రీ రెడ్డి సత్యనారాయణ(మాడగుల):- అధ్యక్ష, విశాఖపట్టణం జిల్లాలో నీటి పారుదల అవకాశాలు చాలా తక్కువ· ప్రత్యేకంగా వరాహనదిపై ఇండేషమ్మవాక రిజర్వాయరు మరియు అక్కడి బీద రైతాంగం చాలా ఆందోళన చెందుతున్నారు· ఆ పథకం ఇన్వెస్టిగేషన్ పూర్తి అయింది· ఆ ప్రాంతంలో అనేక సంవత్సరాలనుంచి కరువు వుండడం జరుగుతోంది· ఇన్వెస్టిగేషన్ కూడా పూర్తి అయింది కాని ఆ రిజర్వాయరు వల్ల వయబిలిటీ లేదన్న అభిప్రాయాన్ని మంత్రిగారు వెలిబుచ్చారు· అక్కడ వున్నది ఎక్కువమంది పేదరైతులే కాబట్టి మంత్రిగారు దానిగురించి పునరాలోచించాలని మీద్వారా సవినయంగా కోరుతున్నాను·

డా· కోడెల శివప్రసాదరావు:- అధ్యక్ష, నేను మొదటే మనవిచేశాను· ఈ రిజర్వాయరువల్ల అదనంగా 500 ఎకరాలకు మాత్రమే నీరు అందించే అవకాశం వుంటే ముంపుకు గురి అయ్యేది మాత్రం వెయ్యి ఎకరాలపైన ఉంటుంది· అదే విధంగా 930 కుటుంబాలకు పునరావాసం కల్పించవలసి ఉంటుంది· కేవలం 500 ఎకరాలకు నీటికోసం 1800 కోట్లమేరకు ఖర్చయ్యే ఈ ప్రాజెక్టును చేపట్టడంవల్ల మెరిట్స్ అండ్ డిమెరిట్స్ అంటే లాభాలు, నష్టాల గురించి ఆలోచిస్తే ఉపయోగం కంటే నష్టమే ఎక్కువ అని పరిశీలనలో తేలింది· అయితే అక్కడ నీటిని అదించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలగురించి పరిశీలిస్తామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను·

1996-97 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయపట్టిక) గ్రాంట్లకొరకు అభ్యర్థన (మూడవ రోజు)

అభ్యర్థన నెం· XXXVIII- చిన్ననీటి పారుదల
అభ్యర్థన నెం· XXXIX - విద్యుచ్ఛక్తి అభివృద్ధి
అభ్యర్థన నెం· XLV - శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం, పర్యావరణం
అభ్యర్థన నెం· XXXVII - నీటిపారుదల
(ప్రవేశపెట్టబడినవి)

DEMAND No. XXXVIII (MINOR IRRIGATION)

Sri T. Nageswara Rao:- Sir, on behalf of the Chief Minister, I beg to move:

"that the Government be granted a sum not exceeding Rs.175,67,73,000/- under Demand No. XXXVIII - Minor Irrigation." Irrigation."

DEMAND No. XXXIX - POWER DEVELOPMENT

Sri T. Nageswara Rao:- Sir, on behalf of the Chief Minister, I beg to move:

"that the Government be granted a sum not exceeding Rs.562,20,98,000/- under Demand No. XXXIX - Power Development."

Dr. K. Siva Prasada Rao:- Sir, I beg to move:

"that the Government be granted a sum not exceeding Rs.1701,54,27,000/- under Demand No. XXXVII - Major and Medium Irrigation."

Sri N. Janardhan Reddy:- Sir, on behalf of the Chief Minister, I beg to move:

"that the Government be granted a sum not exceeding Rs.3,26,51,000/- under Demand No. XLV - Science, Technology and Environment."

Mr. Deputy Speaker:- Demands moved. All cut motions from 95 to 224 are deemed to have been moved.

DEMAND No. XXXVII - IRRIGATION Rs.1701,54,27,000/-

Sri P. Janardhan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

For failure of Government in taking effective steps to materialize Polavaram Project.

Sri D. Raja Gopal:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

శ్రీ కె.ఆర్.కె. రాజు నర్సాపురం గోదావరి కన్సర్వన్సీగా పనిచేయుమున్న వ్యక్తి డిపార్ట్‌మెంటుగా వివిధ రకాల అవకతవకలు చేసినను, యితనిపై అనేక ఆరోపణలు ఉన్నాయి. క్రిమినల్ కేసులు పెట్టినను డిపార్ట్‌మెంటుగా యితనిపై ఎటువంటి చర్య తీసికొననందుకు నిరసనగా

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

బ్యాంక్ కెనాల్(పశ్చిమ గోదావరి జిల్లా) నీళ్ళువేసి నీరు అందకపోక రైతులకు నీరుఅందక పంటలు పాడవుతున్నవి. బ్యాంక్ కెనాల్ త్రవ్వాలని అనేకసార్లు విన్నవించినను యింతవరకు ఎటువంటి చర్య తీసికోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

సిద్ధాంతం నుండి లక్ష్మీపాలెం వరకు వశిష్ఠగోదావరి ఏటిగట్టుమీద రోడ్డు వేయడానికి తగు గ్రాంట్లు మంజూరు చేయాలని అనేకసార్లు కోరినను యింతవరకు చర్య తీసికోనందుకు నిరసనగా.

Sri M. Kodanda Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

For failure of the Government to provide irrigation facilities to Rayalaseema area by alloting more funds under Telugu Ganga without diverting the Scheme for providing drinking water to Madras.

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

For failure of the Government to take proper steps to convince the Government of Orissa and Karnataka to State River Water disputes.

Sri Ch. Raji Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

జనగామ మెట్టప్రాంతానికి జనగామ డివిజన్‌లో కరువు ప్రజల సమస్యను తీర్చుటకు ఉపయోగపడే "వరద కాలువకు" కేంద్రం అనుమతించిన రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించనందుకు నిరసనగా·

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

నల్గొండ జిల్లా అసిఫ్ నహర్ ఛానల్‌కు నిధులు మంజూరి చేస్తానని ముఖ్యమంత్రిగారు వాగ్దానము చేసినా నేటికి మంజూరి చేసి పనులు ప్రారంభించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

శ్రీశైలం ఎడమగట్టు కాల్వ వరద కాల్వపనులు ప్రారంభించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

శ్రీశైలం ఎడమగట్టు కాల్వ కేంద్రప్రభుత్వము అనుమతికొరకు పంపనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Re. 100/-.

శ్రీశైలం ఎడమగట్టు కాలువ లిఫ్ట్ పనులు ఫిర్మకీ బేస్ పద్ధతిలో టెండర్స్ పిలవాలని ముఖ్యమంత్రిగారు నిర్ణయించిన నేటికి టెండర్లు పిలువనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Re. 100/-.

శ్రీశైలం ఎడమగట్టు కాలువ పనులు టెండర్లు ఫైనల్ అయినా నేటికి పనులు ప్రారంభించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Re. 100/-.

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ పనులుచేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వున్నదానికి నిరసనగా·

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Re. 100/-.

శ్రీశైలం లెఫ్ట్‌బ్యాంక్ కెనాల్‌కు 1995-96లో 100కోట్లు బడ్జెటులో కేటాయించి 1300 కోట్లు మాత్రమే ఖర్చు చేసినందుకు నిరసనగా·

Sri M. Kondanda Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Re. 100/-.

For failure to desilt in canals under various projects resulting in depletion of carrying capacity of water particularly to fail end lands.

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Re. 100/-.

For failure on the part of P.W.D. Staff and Officials to get breaches of canals under various projects repaired.

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Re. 100/-.

For failure of Government to provide adqurate funds for Jurala Project where ther is no water in the Dam for release.

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

For not taking up the modernisation of canals in Krishna and Godavari Delta.

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

For failure of the Government to release adequate water for transplantation in time in delta areas.

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

Far failure on the part of the Government to provide adequate funds for various works and modernisation of canals in different phases under Sriram Sagar Project.

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

For failure of the Government to takeup the left bank tunnel work of Srisailam Project to provide irrigation facilities to Nalgonda District.

Sri P. Ramayya:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

కృష్ణాడిల్టా గుడివాడ డ్రయినేజి డివిజన్ పరిధిలో తూడుకాడ, గుర్రపుడెక్క (లీడ్ రిమువల్) తొలగించినందుకు 1994-95 సంవత్సరమునకు బిల్లులుచెల్లించి 1993-94 సంవత్సరమునకు చెల్లించకుండా వివక్ష చూపినందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

కృష్ణాజిల్లా గుడివాడ డ్రయినేజి డివిజన్ పరిధిలోని నిడుమోలు నియోజకవర్గంలోని ఏనంపూడి డ్రయిన్‌మీద రామన్నపేట వద్ద సింగిల్ లేన్ బ్రిడ్జిని మంజూరు చేసి కొంత భాగం పనిచేసి మొత్తం బ్రిడ్జిని నిర్మించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

కృష్ణాజిల్లా గుడివాడ డ్రయినేజి డివిజన్ పరిధిలోని నిడుమోలు నియోజకవర్గంలో మైనర్ డ్రయిన్లను అభివృద్ధి పర్చనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

కృష్ణాజిల్లా గుడివాడ డ్రయినేజి డివిజన్ పరిధిలోని నిడుమోలు నియోజకవర్గంలో మీడియం డ్రయిన్ అయిన పిల్లిలీవాగుకు మరమ్మత్తులు చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

కృష్ణాజిల్లా గుడివాడ డ్రయినేజి డివిజన్ పరిధిలోని నిడుమోలు నియోజకవర్గంలో వెనంపూడి డ్రయిన్‌కు అయ్యంకి గ్రామంవద్ద కాజ్‌వేను నిర్మించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

కృష్ణాజిల్లా గుడివాడ డ్రయినేజి డివిజన్ పరిధిలోని నిడుమోలు నియోజకవర్గంలో ఇనంపూడి డ్రయిన్ మీద కాజ గ్రామం సుభేదారు రేవువద్ద ఫుట్‌పాత్ బ్రిడ్జిని నిర్మించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

కృష్ణాజిల్లా గుడివాడ డ్రయినేజి డివిజన్ పరిధిలోని నిడుమోలు నియోజకవర్గంలో భీమనది(డ్రయిన్) మీద యద్దనపూడి వద్ద ఫుట్‌పాత్ బ్రిడ్జిని నిర్మించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

కృష్ణాజిల్లా విజయవాడ ఇరిగేషన్ సర్కిల్ పరిధిలోని కె·సి· డివిజన్ క్రింద నిడుమోలు నియోజకవర్గంలో సాగునీటిపారుదల కాల్వలను మరమ్మత్తులు చేసినందుకు బిల్లులు చెల్లించనందుకు నిరసనగా·

Sri N. Raghava Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

ఎన్·ఎస్·పి· ఎడమకాలువపై ఇంతవరకు ఇరిగేషన్ శాఖ నిర్వహిస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను రైతులే నిర్వహించుకోవాలన్న దానికి నిరసనగా·

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

95 నవంబరులో ముఖ్యమంత్రిగారు నల్లగొండజిల్లాకు వచ్చినప్పుడు మధ్యతరహా ప్రాజెక్టు లైను మూసీ ప్రాజెక్టును గేట్లను పున:నిర్మించుటకు అవసరమైన నిధులు కేటాయిస్తే వానిని యిప్పటికీ కేటాయించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

100 సంవత్సరముల క్రితం నిర్మించిన తనేఫ్‌నగర్ ప్రాజెక్టు రిపేర్స్‌కు 95 నవంబరులో సి·ఎం·గారు కేటాయించిన డబ్బు విడుదల చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

కృష్ణా పరివాహక ప్రాంతంలో నిర్మించబడుతున్న ప్రాజెక్టులను 2 వేల సంవత్సరాల లోపు పూర్తిచేయడానికి అవసరమైన చర్యలు కేటాయింపులు చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

ఎస్·ఎఫ్·బి·సి·ని రెండువేల సంవత్సరముల లోపు పూర్తి చేయనందుకు తగినంత నిధులు కేటాయించని దానికి నిరసనగా·

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

శ్రీశైలం ఎడమ గట్టుకాలువ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి బర్నకీ పద్ధతిపైన పైండర్ పిలువని దానికి నిరసనగా·

Sri D. Chinna Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

ఇందుర్తి నియోజకవర్గములోని శనిగరము చెరువులోనికి నీరువచ్చే వోపర్ ధానల్ ఎత్తు. వెడల్పు పెంచి నీరు వృధాకాకుండా త్వరగా చెరువు నిండుటకై ఉపయోగపడే పని ఎస్టిమేటు అయినా బోర్డువారి వద్ద పెండింగులో వున్నందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

కరీంనగర్ జిల్లాలో ఇచ్చంపల్లి మంజూరి చేయబడనందుకు అదేవిధంగా శ్రీరాంసాగర్ వరద కాల్వను 3 సంవత్సరముల క్రితం గౌ· ప్రధానమంత్రి శ్రీ పి·వి· నరసింహారావు గారిచే శంఖుస్థాపన చేయబడి పని ఈనాటికి ప్రారంభించబడనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

మన రాష్ట్రంలోని పెండింగు ప్రాజెక్టులను మంజూరి చేయించి పనులు ప్రారంభించ బడనందులకు నిరసనగా·

Sri V. Yellamanda Rao: Sir, I beg to move:

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

1. Non-Completion of lift irrigation works on Gundlakamma Vagu and Konkera Vagu in VINUKONDA Constitution:

1. Paddavaram lift irrigation scheme.
2. Chatragaddapadu lift irrigation scheme.
3. Kanamarkpudi lift irrigation scheme.

on Gundlakamma Vagu Konkeru.

Sri S. Venkata Veeraiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

ఖమ్మంజిల్లాలో ఎస్·ఎస్·పి· కెనాల్స్ రిపేర్లకోసం రైతు కమిటీలు వేసి నిర్మాణం పనులు పూర్తిచేసి 2 సంవత్సరములు అయినను ఇంతవరకు రైతులకు రావల్సిన 60లక్షల బకాయిలను ఇంతవరకు ఇవ్వనందుకు నిరసనగా·

Sri M.A. Gafoor:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1701,54,27,000/- for Irrigation by Rs. 100/-.

కర్నూలు నియోజకవర్గంలోని అశోక్‌నగర్ మరియు పూడూరు గ్రామాల్లో కె·సి·కెనాల్స్‌కు అండర్‌టోనల్ నిర్మించనందుకు నిరసనగా·

Mr. Deputy Speaker:- Cut motions moved.

DEMAND No. XXXVIII, MINOR IRRIGATION, Rs.175,67,73,000/-

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.175,67,73,000/- for Minor Irrigation by Rs. 100/-.

పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ఎ·పి·ఐ·డి·సి·లచే, గతంలోవలె నిర్వహించేందుకు శాశ్వత విధాన నిర్ణయం ఇంతవరకు తీసుకోనందులకు నిరసనగా·

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.175,67,73,000/- for Minor Irrigation by Rs. 100/-.

రంగారెడ్డిజిల్లా ఇబ్రాహింపట్నం నియోజకవర్గములోని అయిదు మండలాలలో ఈట చెర్వుల నిర్మాణము చేపట్టనందుకునిరసనగా·

Sri Ch. Raji Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.175,67,73,000/- for Minor Irrigation by Rs. 100/-.

జనగామ నియోజకవర్గములో పెద్ద చెరువులు, గోపిచెరువు దేవముప్పెల మండలం చిన్నమడల్ వంటివి రిపేర్‌కోసం చెప్పినా నిధులు విడుదల చేయక, వాటిని రిపేర్ చెయ్య నందుకు నిరసనగా·

Sri N. Narsimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.175,67,73,000/- for Minor Irrigation by Rs. 100/-.

నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలములోని నెమ్మాని వరదకాలువకు నిధులు మంజూరుఅయినా సకాలంలో పనులు పూర్తిచేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.175,67,73,000/- for Minor Irrigation by Rs. 100/-.

నల్గొండజిల్లా కోరటికల్ వాగుపై అనకట్ట మంజూరి అయి కంట్రాక్టు ఎలాటు అయినా నేటికి పనులు ప్రారంభించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.175,67,73,000/- for Minor Irrigation by Rs. 100/-.

నల్గొండజిల్లా మునుగోరు వాగుపై పలివెల గ్రామంవద్ద అనకట్ట మంజూరిలో జరుగుచున్న జాప్యానికి నిరసనగా·

To reduce the allotment of Rs.175,67,73,000/- for Minor Irrigation by Rs. 100/-.

నల్గొండజిల్లా తిప్పుర్తి మండలం గంగనపాలెం చెరువు ఎత్తు పెంచటలో జరుగుచున్న అలస్యానికి నిరసనగా.

To reduce the allotment of Rs.175,67,73,000/- for Minor Irrigation by Rs. 100/-.

నల్గొండజిల్లా కనగల్లు చెరువుకు వచ్చే ఫీడర్ వానల్ రిపేరు మరియు వాగులో గ్రోయర్ ఎత్తు పెంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.175,67,73,000/- for Minor Irrigation by Rs. 100/-.

నల్గొండజిల్లా తిప్పుర్తి మండలం కంకణాలపల్లి గ్రామంవద్ద వున్న మొండి కట్టలను చెరువుగా మార్చుటలో నిర్లక్ష్యానికి నిరసనగా.

Sri S. Venkata Veeraiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.175,67,73,000/- for Minor Irrigation by Rs. 100/-.

ఖమ్మంజిల్లా తర్నాలాయపాలెం మండలంకు సాగునీరందించే ఈనంచర్ల వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకోసం ప్రతిపాదనలు ఉన్నంతవరకు ఈ విషయంలో తగు ప్రణాళిక రూపొందించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.175,67,73,000/- for Minor Irrigation by Rs. 100/-.

ఖమ్మంజిల్లా తర్నాలాయపాలెం మండలంలో పొందోకాయిపేట గ్రామంవద్ద లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు సర్వే చేయాలని ప్రతిపాదన ఉన్నా ఇంతవరకు సర్వే చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.175,67,73,000/- for Minor Irrigation by Rs. 100/-.

ఖమ్మంజిల్లాలో నర్సింహాలగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు ఆర్థికపరమైన మంజూరు ఇచ్చి, డబ్బు కేటాయింపు జరుగనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.175,67,73,000/- for Minor Irrigation by Rs. 100/-.

ఖమ్మంజిల్లాలో ముకాపురం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం 5 దశలుగా ప్రతిపాదనలు చేసి ఆర్థికపరమైన మంజూరు ఇచ్చినను డబ్బులు మంజూరు చేయనందుకు నిరసనగా.

M.A. Gafoor:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.175,67,73,000/- for Minor Irrigation by Rs. 100/-.

కర్నూలునందలి పంచలింగాల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముకు అవసరమైన నిధులు మంజూరు చేయటంలో జరుగుతున్న వైఫల్యానికి నిరసనగా·

To reduce the allotment of Rs.175,67,73,000/- for Minor Irrigation by Rs. 100/-.

ఎ·పి·ఎస్·ఐ·డి·సి· సంస్థలో ఎంతోకాలంగా పనిచేస్తున్న ఎన్·ఎమ్·ఆర్· కార్మికులను పర్మినెంటు చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.175,67,73,000/- for Minor Irrigation by Rs. 100/-.

రాష్ట్రంలో చిన్న, సన్నకారు రైతులకు ఎంతో సహాయంగా వుంటున్న ఎ·పి·ఎస్· ఐ·డి·సి· సంస్థకు అవసరమైన నిధులు మంజూరుచేయనందుకు నిరసనగా·

Sri J. Ranga Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.175,67,73,000/- for Minor Irrigation by Rs. 100/-.

నాగార్జునసాగర్ ఎడమకాలువ క్రింద లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములను ప్రభుత్వం నడిపించాలని కోరినాము కాని చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.175,67,73,000/- for Minor Irrigation by Rs. 100/-.

నల్గొండజిల్లా మతపల్లిమండలములో గుజ్జింపాడు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు కోరనందున ఇంతవరకు మంజూరు చేయనందున నిరసనగా·

To reduce the allotment of Rs.175,67,73,000/- for Minor Irrigation by Rs. 100/-.

మిర్యాలగూడ డివిజన్‌లో గ్రామస్థాయిలోగాని, మండలస్థాయిలోగాని, డివిజన్ స్థాయిలోగాని, ఫండ్ కమిటీ సమావేశాలు అసలు జరుగుట లేదు అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికి ఫలితాలు లేనందున నిరసనగా·

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.175,67,73,000/- for Minor Irrigation by Rs. 100/-.

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం మండలము, కొంగరకలాన్ గ్రామంలో పెద్ద బంధము చెరువు మరమ్మత్తు, నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా.

Sri Kunja Bojji: Sir, I beg to move:

To reduce the allotment of Rs.175,67,73,000/- for Minor Irrigation by Rs. 100/-.

భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలం పగిళ్లపల్లి గ్రామం లిఫ్ట్ ఇరిగేషన్‌కు 2 లక్షలు శాంక్షన్ అయినా అవి బాగు చేసి రైతులకు ఇవ్వనందుకు నిరసనగా.

Sri D. Chinna Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.175,67,73,000/- for Minor Irrigation by Rs. 100/-.

ఇందుర్తి నియోజకవర్గములోని బ్రోని చెరువులోనికి ప్యాపర్ ఛానల్ ప్రారంభించి 4 లక్షలు ఖర్చుచేసి పెండింగులో వున్నందున. (2) సంగోజీపేట చెరువులోనికి రాబడే కాలువ పూర్తిచేయనందుకు. (3) శింగరయ్య ప్రాజెక్టు అయ్యి కాలువపని ప్రారంభించ నందుకు నిరసనగా.

Mr. Deputy Speaker:- Cut motions moved.

DEMAND - XXXIX - POWER DEVELOPMENT Rs. 562,20,98,000/-.

Sri P. Janardhan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

For failure of the Government to prevent and check thefts, Phillferage, mis-use, loss of power in the state resulting in bankrupsy of the Electricity Board.

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

For the total failure of the Government in taking steps to increase the generation capacity of power in the State resulting in shortage of Production and Power cuts in the State.

1996-97 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయ పట్టిక) గ్రాంట్లకొరకు అభ్యర్థన: (మూడవ రోజు).

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

రాష్ట్రంలో విద్యుత్‌సరఫరా సరిగ్గా లేకపోవడంవల్ల మోటార్లు కాలిపోయి రైతులు కేవ్ ఇబ్బందులకు గురి అవుతున్నా ప్రభుత్వం ఏవిధమైన చర్య తీసికోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

Failure of the Government to reduce Power cuts in the state. Regretted for collecting ACD by A.P.S.E.B., though regular power supply is not provided.

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

పట్టపిరుద్ధంగా రాష్ట్రవిద్యుత్ సంస్థలో విద్యుత్ జనరేషన్ విభాగంలో రెగ్యులర్ వర్కర్లో కాంట్రాక్టులేబరును వినియోగిస్తున్నా. అట్టి కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని పలు సందర్భాలలో వాగ్దానం చేసినా వారి సర్వీసులను రెగ్యులరైజ్ ఇంతవరకు చేయనందులకు నిరసనగా.

Sri D. Raja Gopal:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

పోడూరు మండలము పడ్డపర్రు గ్రామము హరిజన రైతులకు నక్కల డ్రైనునుండి ఎత్తిపోతల పథకము మంజూరయి అన్నియు పూర్తయినప్పటికి విద్యుత్ కనక్షను యివ్వడం లేదు. అనేకసార్లుగా విద్యుత్ కనక్షను యివ్వమని కోరినను చేయనందుకు నిరసనగ.

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

పెనుగొండ మండలము నడిపూడి గ్రామములో కరెంటులోడు తక్కువగా ఉన్నందున వేరొక కొత్త ట్రాన్స్‌ఫార్మర్ కల్పించమని అనేకసార్లు కోరినను యింతవరకు ఎటువంటి చర్య తీసికొననందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

ఆచంట మండలము వల్లూరు గ్రామములో కరెంటు లోడు చాలా తక్కువగా ఉన్నందున వేరొక ట్రాన్స్‌ఫార్మర్ కల్పించమని కోరినను యింతవరకు చర్య తీసికోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

యలమంచిలి మండలము నేరుడిమిల్లి గ్రామములో కరెంటు లోడు చాలా తక్కువగా ఉన్నందున వేరొక ట్రాన్స్‌ఫార్మర్ కల్పించమని కోరినను యింతవరకు ఎటువంటి చర్య తీసికొనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

పోడూరు గ్రామములో కరెంటులోడు చాలా తక్కువగా ఉన్నందున వేరొక ట్రాన్స్‌ఫార్మర్ కల్పించమనికోరినను యింతవరకు ఎటువంటి చర్య తీసికోనందుకు నిరసనగా·

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

రంగారెడ్డిజిల్లా ఇబ్రహింపట్నం నియోజకవర్గములో ఉన్న పెనుకబడిన, దళిత, క్షేత్రాంగానికి ట్రాన్స్‌ఫారములు సరఫరాచేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

రాష్ట్రములో దళితులకు ప్రభుత్వము మంజూరిచేసిన సమిష్టిబావులకు, బోర్లకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయనందుకు నిరసనగా

Sri Ch. Raji Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

జనగామ నియోజకవర్గములో రైతులవద్ద కనెక్షన్ రెగ్యులరైజ్ కొరకు వేలాది రూపాయలు వసూలు చేసి సంవత్సరాలు గడిచినా వైరు, మెటీరియల్స్ ఇవ్వకుండా రైతులను ఇబ్బందులపాలు చేస్తున్నందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

జనగామ నియోజకవర్గములో రైతులకు కరెంటు సరిగా సప్లై చేయక క్రింది అధికారులు రైతులవద్ద డబ్బుతీసుకొని కనెక్షన్ ఇచ్చి తిరిగి తెఫ్ట్ కేసులు పెట్టి జైలుకు పంపుచున్న దానికి నిరసనగా·

Sri Venkata Veeraiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

ఖమ్మంజిల్లా నెలకొండపల్లి మండలం బుద్దారు గ్రామంలో మండలంలో లోవోల్టేజ్ సమస్యలను తీర్చేందుకు సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదన ఉన్న ఇంతవరకు అమలు జరుపనందున స్థలసేకరణ జరిగినను డబ్బు మంజూరు అయి నిర్మాణం పనులు మొదలు పెట్టనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

ఖమ్మంజిల్లా కుసుమంచి మండలంలోని లోవోల్టేజి సమస్యను తీర్చేందుకు నాయకన్‌గూడెం గ్రామంలో నిర్మించడానికి తగు ప్రతిపాదనలు ఇచ్చి స్థలసేకరణ జరిగినను ఇంతవరకు సబ్‌స్టేషన్ నిర్మాణంలో తగు చర్య తీసుకోనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

ఖమ్మంజిల్లా తిరుమాలాయపాలెం మండలం తాళ్లచెరువు గ్రామంకు మంజూరు అయిన అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఇంతవరకు ఇవ్వనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

ఖమ్మంజిల్లా కుసుమంచి మండలం గట్టుశింగారం గ్రామంకు అదనంగా మంజూరు అయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఇంతవరకు ఇవ్వనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

ఖమ్మంజిల్లా ముదిగొండ మండలం వల్లాపురం గ్రామంకు మంజూరు అయిన అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఇంతవరకు ఇవ్వనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

ఖమ్మంజిల్లా ముదిగొండ మండలంలో మాదాపురం గ్రామంకు మంజూరు అయిన అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఇవ్వనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

ఖమ్మంజిల్లా తిరుమాలాయపాలెం మండలంలో ఖరీలు గ్రామంకు అదనంగా మంజూరు అయిన ట్రాన్స్‌ఫారం ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

ఖమ్మంజిల్లా తిరుమాలాయపాలెం మండలం సుబ్లేడ్ గ్రామంకు మంజూరు అయిన అదనపు ట్రాన్స్‌ఫారం ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

ఖమ్మంజిల్లా తిరుమాలాయపాలెం మండలం చంద్రవంకకు అదనంగా ట్రాన్స్‌ఫారం మంజూరు అయినను ఇంతవరకు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

ఖమ్మంజిల్లా తిరుమాలాయపాలెం మండలం పాతర్లపాడు గ్రామంకు మంజూరు అయిన ట్రాన్స్‌ఫారంను ఇంతవరకు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

ఖమ్మంజిల్లా తిరుమాలాయపాలెం మండలం జూపడ్ గ్రామంలో అదనంగా మంజూరు అయిన ట్రాన్స్‌ఫారం ఇంతవరకు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

ఖమ్మంజిల్లా తిరుమాలాయపాలెం మండలంలో వ్హాదోశాయిపేట గ్రామంలో అదనంగా ఒక ట్రాన్స్‌ఫారం మంజూరు అయినను ఇంతవరకు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

ఖమ్మంజిల్లా నేలకొండపల్లి మండలంలో మాధాపురం గ్రామంకు అదనంగా ఒక ట్రాన్స్‌ఫారం మంజూరు అయినను ఇంతవరకు ఆ గ్రామంకు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

ఖమ్మంజిల్లా కుసుమంచి మండలం కిష్ణాపురం గ్రామంలో అదనంగా 1 ట్రాన్స్ ఫారమ్ మంజూరు అయినను ఇంతవరకు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

ఖమ్మంజిల్లా కుసుమంచి మండలం పోచారం గ్రామంలో అదనంగా ట్రాన్స్‌ఫారం మంజూరు అయినను ఇంతవరకు ఇవ్వనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

ఖమ్మంజిల్లా కుసుమంచిలో లోవోల్టేజి సమస్యను తీర్చేందుకు అదనంగా ట్రాన్స్‌ఫారం మంజూరు అయినను ఇంతవరకు ఆ గ్రామంకు ఇవ్వనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

ఖమ్మంజిల్లాలో కుసుమంచి మండలం నాయకన్‌గూడెం గ్రామంకు అదనంగా ట్రాన్స్‌ఫారమ్ మంజూరు అయినను ఇంతవరకు ఇవ్వనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

ఖమ్మంజిల్లా కుసుమంచి మండలం గ్నెగొళ్లపల్లి గ్రామంకు అదనంగా ట్రాన్స్‌ఫారమ్ మంజూరు అయినను ఇంతవరకు ఆ గ్రామంకు ఇవ్వనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

ఖమ్మంజిల్లా కుసుమంచి మండలం వేటపల్లి గ్రామంకు అదనంగా ట్రాన్స్‌ఫారమ్ మంజూరు అయినను ఇంతవరకు ఆ గ్రామంకు ఇవ్వనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

ఖమ్మంజిల్లా కుసుమంచి మండలం గోరాలపాడు తాండాకు ట్రాన్స్‌ఫారమ్ అదనంగా మంజూరు అయినను ఆ గ్రామంలో ఇంతవరకు ఇవ్వనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

ఖమ్మంజిల్లా కుసుమంచిమండలం కొత్తతాండాకు ట్రాన్స్‌ఫారమ్(ఇంప్రూవ్‌మెంట్) మంజూరు అయినను ఇవ్వనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

ఖమ్మంజిల్లా కుసుమంచి మండలం కొల్వతాండకు ట్రాన్స్ఫారమ్(ఇంప్రూవ్మెంట్) మంజూరు అయినను ఆ గ్రామంకు ఇవ్వనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

ఖమ్మంజిల్లా తిరుమాలాయపాలెం కుసుమంచి మండలంలో లోవోల్టేజి సమస్యతో ట్రాన్స్ఫారాలు కాలిపోయినను అక్కడ ఇంప్రూవ్మెంటు ట్రాన్స్ఫారాలు మంజూరు చేసి రైతాంగానికి ఇవ్వనందుకు నిరసనగా·

Sri N. Narsimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గములో ఎం·పి·డబ్ల్యు·ఎస్· స్కీముకు విద్యుత్ సరఫరాకొరకు పి·ఆర్· డిపార్టుమెంటు వారు కోరినా నేటికి విద్యుత్ సరఫరా చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

నల్గొండజిల్లా దిద్దుర్తి మండలం సజ్జారు గ్రామ పంచాయతి పరిధిలోని వెంకటాద్రి పాలెం పేదలు ఇండ్లలో విద్యుత్ కనెక్షన్కొరకు మీటర్ ఛార్జీలు కట్టినా నేటికి వారికి విద్యుత్ కనెక్షన్, మీటర్లు ఇవ్వనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

నల్గొండజిల్లాకు 96-97 సంవత్సరములో కొత్తగా విద్యుత్ కనెక్షన్లు వ్యవసాయానికి ఇవ్వటకు ప్రకటించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

నల్గొండజిల్లా చల్లపల్లి గ్రామంలో పవర్టాంక్ కొరకు పవర్ కావాలని దరఖాస్తు చేసుకొన్నారు· వారికి కనెక్షన్ ఇవ్వనిదానికి నిరసనగా

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

నల్గొండజిల్లాలో కాలిపోయిన ట్రాన్స్ఫారమ్ 18 గంటలలో మార్చనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

నల్గొండ టౌన్‌లో మేర్‌బాగ్ కాలనీలో ఇంప్రూవ్‌మెంట్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరి అయినా నేటికి ఏర్పాటు చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

నల్గొండలో ఎ·పి·ఎస్·ఇ·బి· పోల్ను ఉత్పత్తి కేంద్రాలలో పనిచేయుచున్న నల్గొండ తాలూకా సిమెంటు కాంట్రాక్ట్ సహకార సంఘమునకు ఇవ్వవలసిన లేబరు బిల్లు సకాలంలో ఇవ్వకుండా వారిని ఆకలికి అలమటించేటట్లు చేస్తున్న దానికి నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

నల్గొండజిల్లా నార్కట్‌పల్లిలో 220 కె·వి· సబ్‌స్టేషన్‌కు స్థలము సేకరించిన దానిలో భూమిదారునికి నేటికి డబ్బులు చెల్లించనిదానికి నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గములో ట్రాన్స్‌ఫార్మర్స్‌లోఅయిన మార్పిడిని రైతులద్వారా చేయిస్తున్నందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోయిన సందర్భములో ఎ·పి·ఎస్·ఇ·బి· వారు ట్రాన్స్‌ఫార్మర్ రవాణా చేయకుండా రైతులద్వారా రవాణా చేయిస్తూ, రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న దానికి నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒ·వై·బి· క్రింద డబ్బులు కట్టిన దానికి ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వినారు· మ్యాచింగ్ మెటీరియల్స్ ఇవ్వక రైతులను ఇబ్బందులు పెట్టుచున్నదానికి నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని రైతులు అక్రమ కనెక్షను పేరుతో డబ్బులు కట్టిన వారికి సర్వీసు కనెక్షన్ రిలీజుచేసి, పోల్ను మెటీరియల్స్ ఇవ్వనిదానికి నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గంలో 1-1-96న ముఖ్యమంత్రి ఉరుమడ్ల గ్రామాన్ని సందర్శించినప్పుడు వి. దోమలపల్లి మరియు నార్కట్‌పల్లి ఇండస్ట్రియల్ ఎస్టేటులో సబ్‌స్టేషన్ మంజూరికి వాగ్దానము చేసినా నేటికి మంజూరి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గంలో సబ్‌స్టేషన్‌లు ఓవర్‌లోడ్ అయినందున అదనంగా తెలకంటిగూడెం, చందనపల్లి, జి. యెడపల్లి, నర్సింగ్‌బట్ల గ్రామాలలో సబ్ స్టేషన్‌లు మంజూరి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

నల్గొండ పట్టణంలో మాస్టర్‌ప్లాన్ సబ్‌స్టేషన్ మంజూరిచేసి పనులు ప్రారంభిస్తామని పవర్ కార్పొరేషన్ నుండి శాంక్షన్ పొందుతున్నామని శాసనసభలో వాగ్దానము చేసి నేటికీ పనులు ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎ.పి.ఎ. క్రింద వర్షపర్ల గ్రామంలో నర్సింగబట్ల గ్రామంలో సబ్‌స్టేషన్ నేటికి మంజూరి చేయనందుకు నిరసనగా.

Sri N. Raghava Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

లైన్ లాస్‌లను తగ్గించుటకు పటిష్టమైన చర్యలు తీసుకోని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

రైతులకు వ్యవసాయానికి కేవలం 9 గంటలు విద్యుత్తు యిస్తామన్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

నల్గొండజిల్లాలో గత సంవత్సరం మంజూరు అయిన మావిడాలపాలెం, బైరోనిబండ, సెమిరాడం సబ్‌స్టేషన్‌ల పని ప్రారంభించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

నల్గొండజిల్లా శాలిగౌరారం 132 కె·వి· సబ్‌స్టేషన్‌లు పూర్తి అయి చాలాకాలం అయినను ట్రాన్సుకు అవసరమైన కండక్టర్, మీటర్ సమకూర్చనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

నల్గొండజిల్లాలో 3 సంవత్సరముల క్రితం పా·పి·కి 1350 చొప్పున రైతులు చెల్లించిన అనధికార కనెక్షన్‌లకు నేటికి నిధులు, యివ్వనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

ఓవైటి క్రింద కొన్న ట్రాన్స్‌ఫార్మర్లకు అవసరమైన నిధులను కేటాయించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

రైతాంగంమీద విద్యుత్తు ఛార్జీలు పెంచినందుకు నిరసనగా·

Sri Kunja Bojji:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

భద్రాచలం నియోజకవర్గంలో మారుమూల గిరిజన గ్రామాలలో గిరిజనులకు కరెంటు, సౌకర్యం కల్పించనందుకు నిరసనగా·

Sri D.S. Redyanaik:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

For inaction on the part of Government to take term action against the Officials who indulge in grafting.

Sri M.A. Gafoor:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.562,20,98,000/- for Power Development by Rs. 100/-.

కర్నూలు నగరంలోని కల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోగల మురికివాడల్లో నివసిస్తున్న పేదప్రజలకు కుటీరజ్యోతి పథకం ద్వారా విద్యుత్ కనెక్షన్లు ఇవ్వనందుకు నిరసనగా·

Sri K. Ramulu:- Sir, I move:

To reduce the allotment of రూ.562,20,90,000/- for Power Development by Rs. 100/-.

రంగారెడ్డిజిల్లా యాబారము మండలము కొత్తపల్లి తండా, గిరిజనులకు 50 సంవత్సరముల స్వాతంత్ర్యానంతరము కూడా విద్యుద్వ్యక్తి సరఫరా చేయనందుకు నిరసనగా·

Sri J. Ranga Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs.562,20,90,000/- for Power Development by Rs. 100/-.

మీర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో బాగా లోఓల్టేజి సమస్య తీవ్రంగా ఉన్నందున అట్టి సమస్య పరిష్కారము కావటానికి 4 సబ్‌స్టేషన్లు కావాలని· 1· వేములపల్లి, 2· పాలకీడు, 3· కేతవారిగూడెం, 4· అమరావులలో సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేయాలని కోరి ఉంటిమి కాని ఇంతవరకు ఏర్పాటు చేయనందుకు నిరసనగా·

Mr. Deputy Speaker:- Cut motions moved:

<u>DEMAND No. XLV - SCIENCE, TECHNOLOGY AND ENVIRONMENT - Rs. 3,26,51,000/-.</u>

Sri K.R. Suresh Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs.3,26,51,000/- for Science, Technology and Environment by Rs. 100/-.

పారిశ్రామిక వాడలలో కాలుష్యం నివారించనందుకు తగుచర్యలు తీసుకోనందుకు నిరసనగా·

Sri N. Raghava Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs.3,26,51,000/- for Science, Technology and Environment by Rs. 100/-.

రాష్ట్ర సాంకేతిక విషయము ఎడల తగినంత ప్రాముఖ్యత యివ్వి రాష్ట్రంలో అధునాతన పద్ధతులు అవలంభించటంద్వారా ఉత్పాదికతను పెంచటంకొరకు చర్యలు తీసుకోనందుకు నిరసనగా·

Mr. Deputy Speaker:- Cut motions moved.

సభా కార్యక్రమము

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, చిన్న రిక్వెస్ట్. నిన్న కడపలో జరిగిన లారీ యాక్సిడెంట్‌లో వివరాల గురించి మేము ఉదయం అడిగాము. మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. 54 మంది జాడ తెలీయకుండా పోయిందని అన్నారు. రు.50 వేలు ఎక్స్‌గ్రేషియా ఇస్తామన్నారు. కాల్దారి సంఘటనలో ముఖ్యమంత్రిగారు రు. 1 లక్ష గవర్నమెంట్ నుంచి పార్టీ తరఫున రు. 50 వేలో, రు. 1లక్ష, ఇచ్చారు. ఈ లారీ ప్రమాదంలో వారికి కూడా 1 లక్ష ఇచ్చి పార్టీ తరఫున ఏమయినా ఇస్తారా?

(అధికార పక్షంనుంచి అభ్యంతరాలు)

శ్రీ కడియం శ్రీహరి:– పార్టీ తరఫున ఇచ్చేదానికి వారి సజెషన్ ఎందుకు?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:– పార్టీనుంచి ఇచ్చేదానికి వారెందుకు చెప్పడం?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– వాళ్లు కూడా రైతు కూలీలే. చెప్పండి. చనిపోయిన వారు కూలీనాలీ చేసుకునేవారు. ఇస్తే ఇస్తామనండి. లేకపోతే లేదు అనండి. ఏం చెబుతారో చెప్పమనండి.

శ్రీ కడియం శ్రీహరి:– వారి పార్టీనుంచి ఏం ఇస్తున్నారో చెప్పమనండి.

శ్రీ టి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, . . .

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఎవరో ఒకరిని చెప్పమనండి. ప్రతిభా భారతిగారు ఎప్పుడు మంత్రయ్యారో, ఎప్పుడు అవుతారో తెలీదు. రు. 50వేలు తక్కువ మొత్తం, వాళ్లు రైతు కూలీలే. రు. 1 లక్ష ఇచ్చి పార్టీ తరఫున ఏమిస్తారో ముఖ్యమంత్రిగారినే చెప్పమనండి. వారిని రమ్మనండి. ఎక్కడకు పోయారో?

(అధికార పక్షంనుండి అంతరాయం)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– దీనిమీద చర్చ జరిగింది. వారు కూడా ఉన్నారు. మరచి పోయారేమో? చాలా స్పష్టంగా చెప్పాము. చనిపోయిన వారికి రు.50 వేలు ఇస్తాము. మిగతా దానికోసం ప్రధానమంత్రి రిలీఫ్ ఫండ్ నుంచి పొందడానికి రాయడం జరిగింది. నేను ఇందాకే జాయింట్ కలెక్టరుతో మాట్లాడాను. ముగ్గురి డెడ్‌బాడీస్ దొరికాయి. మిగతాయి ట్రేస్‌అవుట్ కాలేదు. వారికి ఘాత్రం ఇవ్వమని చెప్పాము. చనిపోయిన వారు నిర్ధారణ కాగానే ఇస్తాము. వారిది నేషనల్ పార్టీ కదా? వారి పార్టీపరంగా కూడా ఇవ్వవచ్చు. ప్రభుత్వపరంగా చెప్పాను. పార్టీపరంగా నేను అడిగే అవకాశం లేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:– గాజులదిన్నెలో వరద నీరు వచ్చి బస్తిపాడు గ్రామంలో నలుగురు చనిపోయారు. రు. 1 లక్ష ఇచ్చారు. ఇది కూడా అటువంటిదే. కనుక దానిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని వారికి కూడా రు. 1 లక్ష ఇస్తే బాగుంటుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇచ్చారండీ.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– బోలిచౌక్‌లో మహమ్మద్ హసన్ కూతురు షకీనాబేగం మంగళవారం నాడు కవర్ లేని డ్రయినేజి హోల్‌లో పడి కొట్టుకుపోయింది. అయిదు

రోజుల తరువాత తేలింది· ఇక్కడగల మునిసిపల్ శాఖ, పోలీసు అధికారులు ఎటువంటి సహాయం చెయ్యలేదు· మిలటరీవారు పడవ తెప్పి, బయటకు తీశారు· వారి కుటుంబానికి 1 లక్ష ఎక్స్‌గ్రేషియా ఇప్పించాలని కోరుతున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సభ సాయంత్రం గం· 4·00 వరకూ వాయిదా వేస్తున్నాము·

(సభ తిరిగి సాయంత్రం గం· 4·00 లకు సమావేశమగుటకుగాను మధ్యాహ్నం గం· 1·25 నిమిషములకు వాయిదా పడినది)·

(సాయంత్రము గం·4·06లకు శాసనసభ సమావేశం తిరిగి ప్రారంభం అయింది)·

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు·)

1996-97 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయ పట్టిక) గ్రాంట్సుకొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం· XIII - సాంకేతిక విద్య

అభ్యర్థన నెం· XIX - సాధారణ విద్య, క్రీడలు, కళలు, సంస్కృతి·

Mr. Speaker:- Now, discussion on demands.

శ్రీ ఇ· ప్రతాపరెడ్డి:- అధ్యక్షా, సాంకేతిక విద్య, సాధారణ విద్య, క్రీడలు, కళలు మరియు సంస్కృతి డిమాండ్‌మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను· ఈ రోజు మనం ఒక విద్యారంగానికి సంబంధించి చూస్తే ఈ రంగంలో చాలా వెనుకబడిన విషయం వాస్తవమే· అంతేకాదు· ఆంధ్రప్రదేశ్ ఆల్ఫబెటికల్ ఆర్డర్‌లో నెంబర్ వన్‌లో వున్నదే తప్ప ఎ·బి·సి·డి·లలో చాలా వెనుకబడి ఉన్నాము· ఈ రోజు లిట్రసీ రేటు తీసుకుంటే మన ఆంధ్ర రాష్ట్రంలో చదువుకొన్నవారి సంఖ్య 45·11 శాతం వుంటే అదే మిగతా రాష్ట్రాలతో మనం కంపేర్ చేసుకుంటే 25వ స్థానంలో వున్నాము· ఇది నేషనల్ యావరేజ్‌తో చూస్తే కూడా ఇది చాలా తక్కువగా ఉన్నది· మనకు సరైన మార్గంలో బడ్జెట్ లేకపోవడము మరియు చిత్తశుద్ధి లేకపోవడమే దీనికి కారణం అని చెప్పకతప్పదు· పోయిన సంవత్సరం బడ్జెట్‌లో 160 కోట్ల రూపాయలు ఎలకేట్ చేసుకుంటే అందులో రు·113 కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది· ఈ సంవత్సరం బడ్జెట్ ఎలకేషన్ రు·129 కోట్లు· మరి అందులో ఎంత ఖర్చు పెడతారో ఆ దేవునికే తెలుసు·

4·10 సా· ఇక 20 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల వయసు గల స్త్రీ, పురుషులలో లిటరసీ తీసుకుంటే పురుషులలో 47·55 శాతం, స్త్రీలలో 32·72 శాతం

అక్షరాస్యత ఉంది. ఈ రకంగా కొనసాగుతూ పోతే, ప్రపంచ బ్యాంక్ రిప్రజంటేటివ్స్ చెబుతున్నట్లు సెంచరీ వివరకు 50 శాతం నుంచి 52 శాతం, 55 శాతం లిటరసీ భారతదేశంలో ఉంటుందని అంటున్నారు. కానీ ఈ రోజు ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. మూడు సంవత్సరాలలో సంపూర్ణ అక్షరాస్యత కలిగిస్తామన్నారు. అది అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవంగా చెప్పారు. ప్రకటనల వరకే పరిమితం అవుతున్నాము కానీ సాధించడంలో పూర్తిగా విఫలం అవుతున్నామని చెప్పక తప్పదు. ఇన్ఫ్రాస్ట్రక్చర్ లేదు. టీచర్స్ లేరు. స్కూల్స్ సరిగ్గా లేవు. ఈనాటికీ బడ్జెట్ ఎలొకేషన్స్ అదేరకంగా ఉన్నాయి. ముఖ్యమంత్రి ప్రతిసారి ఏ విషయానికి వచ్చినా, ప్రక్క రాష్ట్రాలతో కంపేర్ చేసి చెబుతారు. నీటితేరువా కానీ పన్నుల విషయంలో చెబుతుంటారు. ఆ రాష్ట్రాలవారు కనపడుతున్నారు. మనం చెల్లిస్తే ఏమవుతుందని అంటారు. ప్రక్క రాష్ట్రాలతో కంపేర్ చేస్తే, పర్ క్యాపిటా ఎక్స్‌పెండిచర్ తక్కువ. కేరళలో రు.83.6 ఖర్చు చేస్తున్నారు. మణిపూర్‌లో 120.5 రూపాయలు, పంజాబ్‌లో రు.74.2, వెస్ట్‌బెంగాల్‌లో 52.7 రూపాయలు, గోవాలో రు.121.5, హిమాచల్‌ప్రదేశ్‌లో రు.95, గుజరాత్‌లో రు.59, కర్నాటకలో రు.53.1, తమిళనాడులో రు.54.1 చొప్పున ఖర్చు చేస్తుంటే, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం రు.47 ఖర్చు చేస్తున్నారు. దీనిని బట్టి తెలుస్తుంది. మనం ఎడ్యుకేషన్‌లో ఎక్కడ ఉన్నామో, ప్రీ ప్రయిమరీ ఎడ్యుకేషన్ మనరాష్ట్రంలో ఎంత వరస్ట్‌గా ఉందో మీకు తెలుసు. ఈ రోజు గవర్నమెంట్ స్కూల్స్‌కి పిల్లలను పంపే పరిస్థితి లేదు. గవర్నమెంట్ స్కూల్‌లో పాఠాలు చెప్పే టీచర్లుకూడా తమ పిల్లలను ప్రయివేటు స్కూల్స్‌కే పంపుతారు తప్ప గవర్నమెంట్ స్కూల్స్‌కి పంపరు. దీనిని ఆసరాగా చేసుకుని ప్రయివేటు వారు విపరీతంగా డొనేషన్స్ వసూలు చేస్తున్నారు. కుక్కగొడుగుల్లాగా ప్రయివేటు స్కూల్స్ వస్తున్నాయి. నీతి నియమాలు లేవు. ఎక్కడ పడితే అక్కడ పెంటకుప్పలమీద, మురికి కాలువలమీద వస్తున్నాయి. మేము అడిగాము. వీటిపైన కంట్రోల్ లేదు. డొనేషన్స్ పావేగా కలెక్ట్ చేస్తున్నారు. మన గవర్నమెంట్ స్కూల్స్ సక్రమంగా లేకపోవడమే ఇందుకు కారణం. కొఠారీ కమిషన్ ప్రీ ప్రయిమరీ ఎడ్యుకేషన్ రెగ్యులేట్ చెయ్యాలని 1963లో రికమెండ్ చేసినా దానిని నియంత్రించే పద్ధతులు పట్టించుకోకుండా ఉండడం చాలా దురదృష్టం. మా పజిషన్ ఏమంటే, పావే గ్రేడ్‌లెన్స్ — డిపాజిట్స్ విషయంలో పెట్టడంవల్ల రిజిస్ట్రేషన్స్ కావడం లేదు. స్కూల్స్‌పెట్టేవారికి గ్రేడ్‌లెన్స్ కొంత సడలించి వారికి రిజిస్ట్రేషన్స్ కంపల్సరీ చేసి పీరియాడికల్ ఇన్స్‌పెక్షన్స్ చేసి, నియంత్రణ పెడితే బాగుంటుంది. ప్రయిమరీ ఎడ్యుకేషన్‌కి వస్తే ఆర్టికల్ 45లో డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్ క్రింద ఫ్రీ అండ్ కంపల్సరీ ఎడ్యుకేషన్ 10+4 సంవత్సరాలవరకూ ఉండాలని వ్రాసుకున్నాము కానీ ఈనాటికీ ఆ గోల్ ఎచీవ్ కావడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో ఎన్‌రోల్‌మెంట్ చాలా తక్కువ. 80 శాతం ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నారు. ఎడ్యుకేషన్ అక్కడనుంచే రావాలి. ఇన్ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చెయ్యాలి. డ్రాప్‌అవుట్స్‌ని అరికట్టాలి. 1వ తరగతి నుండి 5వ తరగతి వరకూ డ్రాప్‌అవుట్స్‌ని మాస్తే రాయలసీమలో 64 శాతం ఉంది. వెనుకబడిన జిల్లాలయిన శ్రీకాకుళం, విజయనగరంలో 70 శాతం ఉంది. వీటిని అరికట్టవలసిన అవసరం ఉంది. కూలీనాలీ చేసుకునే వేదలు వారి పిల్లలను స్కూల్స్‌కి పంపడం లేదు.

తమతోపాటు కూలికి తీసుకువోతున్నారు· 71·4 శాతం డ్రాప్–అవుట్స్ ఉంటాయి· వీటిని అరికట్టవలసిన అవసరం ఉంది· వీరికి ఇన్‌సెన్‌టివ్స్ ఇచ్చి, వారిలో ఇంట్రిన్స్ క్రియేట్ చేసి కంపల్సరీగా స్కూల్‌కి పంపే పద్ధతి చెయ్యాలి· విజయభాస్కరరెడ్డిగారు మధ్యాహ్న భోజన పథకం పెట్టారు· పి·వి· నరసింహారావుగారు 10 కిలోల బియ్యం ఉచితంగా పేరెంట్స్‌కు ఇన్‌సెన్‌టివ్‌గా ఇచ్చి వారి పిల్లలను స్కూల్‌కి పంపే విధానం పెట్టారు· ఇన్‌సెన్‌టివ్స్ ఇచ్చి పిల్లలు స్కూల్‌కి పోయేట్లు చూడవలసిన అవసరం ఉంది· స్కూల్స్‌కి పంపాలన్నా, సరైన పాఠశాల భవనాలు లేవు· ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు· 60 శాతం ప్రైమరీ స్కూల్స్‌కి భవనాలు లేవు· 28 శాతం అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌కి భవనాలు లేవు· 17 శాతం వొయ్యర్ ఎడ్యుకేషన్ బిల్డింగ్స్ లేవు· పిల్లలు ఎక్కడ కూర్చుంటారు? డి·ఇ·వో· ఆఫీసులు లేవు· రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫీసులు కూడా సరిగ్గా లేవు· స్కూల్స్ ఉన్నా, బేబుల్స్, కుర్చీలు ఉండవు· బ్లాక్‌బోర్డ్, చాక్‌పీస్‌లు ఉండవు· ఇటువంటి విధానం పోవాలి· ఎట్లా పిల్లలకు ఎడ్యుకేషన్ ఇస్తామనేది ఆలోచించవలసిన అవసరం ఉంది· సరైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చెయ్యాలి· స్కూల్స్ అన్‌హైజనిక్ కండిషన్స్‌లో చాలా ఘోరంగా ఉన్నాయి· చాలా వాటికి కాంపౌండ్‌వాల్స్ లేవు· బిల్డింగ్స్ కారుతూ ఉంటాయి· వర్షంవస్తే వాలీడేనే· కాంపౌండ్‌వాల్ లేక బహిర్నత ప్రదేశంగా మారి, అన్‌హైజనిక్ కండిషన్‌లో ఉన్నాయి· టాయిలెట్స్ లేవు· డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీస్ లేవు· సౌత్ ఆఫ్రికా వంటి వెనుకబడిన దేశంలో కూడా ఇంత దురదృష్ట పరిస్థితి ఉండదేమో· ఇంటర్మీడియెట్‌కి వచ్చేసరికి వృత్తివిద్య పెట్టాము· నాకు బాగా గుర్తు· మా చిన్నప్పుడు క్రాఫ్ట్స్, ఆర్ట్, బుక్‌బైండింగ్ వంటివి నేర్పేవారు· ఇంటర్మీడియెట్ లెవెల్‌లో పెట్టారు కానీ టీచర్స్ లేక· సరైన బడ్జెట్ లేకపోవడం వల్ల, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకపోవడం వల్ల సరిగ్గా రన్‌కావడం లేదు· దానివల్ల ఎడ్యుకేషన్ ఏ విధంగా ఉందంటే – ఏదో చదువుకుని బయటకు వచ్చి, క్లర్క్‌గా పనికివచ్చేలా చేస్తున్నాము కానీ వారి కాళ్లమీద వారు నిలబడే విధంగా చెయ్యలేకపోవడం దురదృష్టం· కొఠారీ కమిషన్ చెప్పింది· Productive basis should be introducd in the educational system. వారి కాళ్లమీద వారు నిలబడగలగాలి· మహాత్మాగాంధీ గారు చెప్పారు· What goes on the name of the education in schools and colleges is the reality. ఇటువంటి కండిషన్స్‌లో అక్షరాస్యత ఎట్లా పెంచాలి అనేది ఆలోచించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను· టీచర్స్ విషయంలో ముఖ్యమంత్రిగారు చెప్పారు· 30 వేల మంది టీచర్ల పోస్టులను భర్తీ చెయ్యాలి· టీచర్–స్టూడెంట్ రేషియోను చూస్తే ఒక రూమ్‌కి 150, 200 మంది వరకు పిల్లలు ఉంటారు· అంతమందికి ఒక్క టీచర్ ఏం చెప్పగలడు? స్టూడెంట్ ఏం నేర్చుకుంటాడు? దీన్ని ఆలోచించవలసిన అవసరం ఉంది· ఈ రోజున టెక్నాలజీ, సైన్స్ ఎంతో అభివృద్ధి చెందింది· టీచర్లు ఎట్లా ఉన్నారంటే, పాత స్టెయిల్‌లోనే ఎడ్యుకేషన్ ఇస్తున్నారు· వారిలో బోధనా శక్తిని ఇంక్రీజ్ చేసి, లెటెస్ట్ విధానానికి సరిపోయేట్లుగా లేదు· ఆ విధంగా లెటెస్ట్ విధానంలో చెప్పేట్లు ఇంప్రూవ్ చెయ్యాలి· ఫారిన్ ఎడ్యుకేషన్ సిస్టమ్‌కి, ఇక్కడి దానికీ తేడా ఉంది· వారు అడ్వాన్స్‌గా ఉన్నారు· ఆ విధంగా డెవలప్ చెయ్యడానికి టీచర్లకు వర్క్‌షాప్ నిర్వహించాలి· వారి టీచింగ్ కెపాసిటీని పెంచాలి· టీచర్స్‌లో రెస్పాన్సిబిలిటీ లేదు· కొన్ని స్కూల్స్‌లో వందశాతం ఫెయిల్యూర్స్· ఒక్క విద్యార్థి కూడా పాస్ కావడం లేదు· వారిమీద

ఎటువంటి యాక్షన్ తీసుకుంటున్నాము, ఏం చేస్తున్నాము అనేది ఆలోచించాలి· టీచింగ్ ఏ రకంగా ఉందంటే నా నియోజకవర్గంలో ఒక విద్యార్థిని అడిగాను· మన భారతదేశం ఎందుకు ముందుకు పోవడం లేదని అంటే చాలా ఇంటెలిజెంట్‌గా చెప్పాడు· హిమాలయాలు అడ్డం వస్తున్నాయి కనుక పోవడంలేదని· ఇంకో టీచర్స్ సరిగ్గా లేరు· ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు· బ్యూరోక్రాట్స్ – వీటివల్ల విద్యారంగం ముందుకు పోవడం లేదని చెప్పక తప్పదు· ఎ·పి· ఎడ్యుకేషన్ యాక్ట్‌ని ఛేంజ్ చెయ్యాలి· డిస్ట్రిక్ట్ లెవెల్‌లో కలెక్టరు, డి·ఇ·ఓ· ఎక్స్-అఫీషియో మెంబర్స్‌గా ప్రత్యేకంగా పెట్టి, లోకల్ ఇండస్ట్రియలిస్ట్స్, ఫిలాంత్రఫిస్ట్స్‌ను, ఎడ్యుకేషన్ ఎకడమిస్ట్స్‌లను పెట్టి, 1వ తరగతి నుండి ఇంటర్మీడియెట్ వరకు వారి కంట్రోల్‌లో ఉంచి, పీరియాడికల్‌గా వారు ఇన్స్‌పెక్షన్స్ చేసేట్లు చేస్తే కొంతయినా విద్యా విధానం మారుతుంది·

వుమెన్ ఎడ్యుకేషన్ వస్తే ఇంటర్నేషనల్ వుమెన్స్ కాన్ఫరెన్స్‌లు జరిపాము· రెజల్యూషన్ పాస్ చేశాము· భారతదేశంలో 73·14 శాతం వుమెన్ ఇల్లిటరసీ ఉంది· దుర్గాబాయి కమిటీ, భక్తవత్సలం ఏమిటీ, కొఠారి కమిటీ, వంటివి ఎన్ని రికమండేషన్స్ చేసినా, వాటిని ఆచరణలో పెట్టకపోవడం దురదృష్టకరం· ఇప్పుడయినా ఆ రికమండేషన్స్‌ను ఇంప్లిమెంట్ చేస్తే బాగుంటుంది·

4·20 సా·

ఇక ఉర్దూ ఎకాడమీకి వచ్చినప్పుడు – ఉర్దూ మీడియం స్కూల్స్ స్థాపించాలని డిమాండు ఉన్నది· ఉర్దూ టీచర్స్ లేరు· పాఠశాల పుస్తకాలు లేవు· చాలా ఘోరంగా ఉన్నది· ఉర్దూ టీచర్స్ ఎంత తక్కువగా ఉన్నారు అంటే చాలా కాలేజీలలో, స్కూల్స్‌లో ఉర్దూ లెక్చరర్స్, టీర్స్ లేరు· దీనికి ఒకసారి అడిగితే మాకు ప్రాబ్లమ్స్ ఉన్నాయి· ఎస్·సి·, ఎస్·టి·లకు రిజర్వేషన్ చేశాము కాని ముందుకు రావడం లేదు· పాసు కావడం లేదు, చదవడం లేదని చెప్పడం జరిగింది· ఉర్దూ స్కూల్స్ ఎలా ఉన్నాయంటే, ఒక చిన్న కథ గుర్తుకు వస్తున్నది· ఒక టీచరు క్లాసురూముకు పోయి, యీ రోజు ఏమి చెపుతున్నానో తెలుసాయని పిల్లలను అడిగారట· పిల్లలు తెలియదు అంటే, తెలియనిది ఎందుకు చెపుతాను అనే పద్ధతికి వచ్చారు· రెండవ రోజు వచ్చి, తెలివిగా తెలుసు అని అన్నారంట· తెలిసిన వారికి ఏమీ చెప్పాలని, బయటకు వచ్చాడంట· మూడవ రోజు వచ్చి అడిగితే పిల్లలు చాలా ఇంటెలిజెంట్‌గా క్లాసులోని పిల్లల్లో కొందరు తెలుసునని, కొందరు తెలియదని చెప్పితే – అయితే తెలిసిన వారు, తెలియనివారికి చెప్పండని అన్నాడంట· ఈ రకంగా వున్నది మన పరిస్థితి· టెక్స్ట్ బుక్సు విషయానికి వస్తే పెద్ద ఫార్సుగా ఉన్నది· ఈ రోజు వరకు ఒకటవ తరగతి పుస్తకాలు దొరకడం లేదు· దురదృష్టకరమైన విషయం· ఆంధ్రప్రదేశ్ టెక్స్ట్ బుక్స్ ప్రెస్ చాలా అధ్వాన్నంగా ఉన్నది· కమిటీ కూడా ఉంది· కమిటీలో నేను కూడా మెంబరును· డిస్కస్ చేస్తే గంటలు, గంటలు పడుతుంది· కోట్లాది రూపాయల కుంభకోణాలు జరుగుతున్నాయి· ఈ రోజు కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయి· అయినా కూడా సరైన సమయంలో పుస్తకాలు ఇవ్వలేకపోతున్నాము· దురదృష్టకరం· 8వ తరగతి వారికి ఇప్పటికి బుక్సు యివ్వలేదు· బ్లాకులో అమ్మడం జరుగుతున్నది· కనుక, యీరకంగా వున్న విద్యావిధానాన్ని మాడిఫై చేసుకోవాలి· దీన్ని సరిచేసుకుంటే తప్ప విద్యారంగంలో ముందుకు పోలేము· ఇది చాల ముఖ్యమైంది· ఇవాళ ఎంక్వైన్సు ఎగ్జామినేషన్స్ జరుగుతున్నాయి కాని, యిట్ యీజ్ ఎ ఫ్రాడ్· ఈ రోజు

యిది ఒక పెద్ద గాంబ్లింగుగా ఉన్నది: ఎక్కడ చూసినా లేకేజీ ఉంది; ఎంసెట్, లాసెట్, బియెడ్, ఏది తీసుకున్నా లేకేజి, లేకేజి, లేకేజి· ఈ రకంగా ఫార్సు చేస్తే పిల్లలు ఏరకంగా ఉంటారో ఆలోచించాలి· యిది మన విద్యావిధానం తప్పుగా తయారయ్యేటట్లు ఉన్నది· చిన్నప్పటినుంచి స్కూలు వరకు, కాలేజీవరకు చదువుకుని ఫస్టు క్లాసు వస్తే అంత చదువుకుని యిక్కడికి వచ్చేసరికి, బాగా వ్రాసినా కూడా పేపర్ లీక్ కావడం జరుగుతున్నది· వారు నిరాశానిస్పృహలకు గురి అవుతున్నారు· కొంతమంది స్టూడెంట్సు ఎందుకు చదువుకోవాలి? ఎట్లా అయినా పేపరు లీక్ అవుతుంది, అప్పుడు చూసి వ్రాయవచ్చు అనుకునేవారు ఉన్నారు· కొంతమంది ఏమో, వ్రాసినా గోల్‌మాల్ చేసుకోవచ్చని ఉన్నారు· అధ్యక్షా, యీ ఎగ్జామినేషన్స్ యొక్క ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మనం మాడిఫై చేయవలసిన అవసరం ఉన్నది· ఈ రోజు స్టూడెంట్స్ కాలేజ్ లెవెల్‌యొక్క రాంకులు తీసుకుని, ఎగ్జామ్స్ యొక్క మార్కులను తీసుకుని, కాలేజీలోని మార్కులకు కూడా ప్రాధాన్యతనిచ్చి మొత్తం కాలేజీ వారికి అడ్మిషన్ ఇస్తే బాగుంటుంది· యిలాంటివి మీ దృష్టిలో పెట్టుకోండి· ఎగ్జామ్స్ గోల్‌మాల్ అవుతున్నాయి· అడ్మిషన్స్‌కు అవకాశం లేకుండా పోతుంది· ఎందుకంటే, యీరోజు ఎంట్రన్సు ఎగ్జామ్స్ కాకుండా, ఇంకొకటి కూడ చెప్పాలి· ఎగ్జామ్స్ అయిన వెంటనే ఎంట్రన్సు ఎగ్జామ్ పెట్టాలి· ఎగ్జామ్స్ అయిన తరువాత వన్ మంతుకో, టు మంత్సుకో ఎంట్రన్సు ఎగ్జామ్స్ కండక్టు చేస్తే బాగుంటుంది· చాలా కాలం తరువాత పెట్టడంవల్ల కోచింగు సెంటర్సు, ట్యుటోరియల్ కాలేజెస్ తయారవుతున్నాయి· గుర్రాలలాగా తయారుచేసి పంపిస్తున్నారు· జనరల్ నాలెడ్జ్ ఇంప్రూవ్ కాకుండా పోతున్నది· కోట్లాది రూపాయలు సంపాదించుకుంటున్నారు· స్టూడెంట్స్‌కు ఏమీ లాభం లేదు· ఇంటర్‌మీడియెట్ ఎగ్జామ్స్ అయిన వెంటనే ఎంట్రన్సు ఎగ్జామ్స్ పెట్టేవిధంగా మాడిఫై చేయవలసిన అవసరం ఉన్నది· టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి కాంగ్రెసు ప్రభుత్వంలో మెడికల్ కాలేజీలు, ఇంజనీరింగు కాలేజీలు పెట్టినప్పుడు యిదే ప్రభుత్వం దాని గురించి ముడుపులు ముట్టాయని నానా రభస చేయడం జరిగింది· ఈ రోజున ఏ బేసిస్‌మీద మెడికల్, ఇంజనీరింగు కాలేజెస్ ఇచ్చారని అడుగుతున్నాను· ఈ రోజు టెక్నికల్ ఎడ్యుకేషన్ బాగులేనిది రాష్ట్రం ముందుకు పోదు అని ముఖ్యమంత్రిగారు చెపుతున్నారు· ఈ రోజు పేపర్లో 60 ప్రభుత్వ పాలిటెక్నిక్‌లను మూసివేస్తున్నట్లు వచ్చింది· ముఖ్యమంత్రిగారు ప్రతిసారి ప్రక్క రాష్ట్రాలతో కంపేర్ చేస్తున్నారు· వీరికి కూడ అదే అలవాటు అయిందా? మా చేతుల్లో ఫ్లెనాన్సుకూడా లేదని చెపుతున్నారు· ప్రక్క రాష్ట్రాలలాగా మాకు కూడా బేసిక్ యివ్వండి? రెండువేలు అక్కడ యిస్తున్నారు· మాకు కూడా యివ్వండని అంటున్నారు· యీ రకంగా ఉన్నది· టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను డెవలప్ చేయవలసిన అవసరం ఉన్నది· దానికి కూడా నిధులు కేటాయించాలి· టెక్నికల్ ఎడ్యుకేషన్ కాలేజీల్లో లాబ్స్ లేవు· టీచర్స్ లేరు· ఇటువంటి స్థితిలో రాష్ట్రం ముందుకు పోతుందా? మనం 21వ సెంచరీలో ప్రవేశిస్తున్నాం· యీ సమయంలో యీ విధంగా వుండడం చాలా శోచనీయమైన విషయం· వాస్తవాలను ప్రక్కన బెట్టి యిప్పటికైనా బడ్జెట్ కేటాయింపులకు సరైన ప్రాధాన్యత యివ్వాలని తెలియ చేసుకుంటున్నాను· స్పోర్ట్స్ విషయానికి వస్తే యిది కూడా విద్యారంగం మాదిరిగానే చాలా వెనుకబడి వున్నాం· మొన్న జరిగిన మద్రాసు నేషనల్ గేమ్స్‌లో 17వ స్థానంలో ఉన్నాం· యింత పెద్ద రాష్ట్రం, యింత జనాభా ఉంది· యీ రోజు కేవలం నాలుగు గోల్డ్, ఆరు సిల్వర్ మెడల్స్ మాత్రమే ఇక్కడ సంపాదించుకోగలిగాము· యితర రాష్ట్రాలతో కంపేర్ చేస్తే

చాలా బెటర్‌గా ఉన్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వున్నది. మంచి గ్రౌండ్సు ఉన్నాయి. కాలేజీలో. మన రాష్ట్రంలో యివన్నీ లోపించడంవల్ల, స్పోర్ట్సులో న్యాయం చేయలేకపోతున్నాము. సౌత్‌కొరియా, నార్త్ కొరియా, ఫ్రెంచ్ దేశాలు ఎంతో ముందున్నాయి. మనదేశం, మన రాష్ట్రం ఏమీ చేయలేకపోవడం విచారకరం. బడ్జెట్ విషయానికి వస్తే లాస్ట్ మూడు సంవత్సరాలనుంచి బడ్జెట్ కేటాయించక, ముందు దానికి ఒక్కపైసా కూడా ఇంక్రీజ్ చేయలేదు. రెండుకోట్ల రూపాయలు పెడితే, కేవలం నాలుగు లక్షలు మాత్రమే డెవలప్‌మెంటుకు ఖర్చుచేశామంటే చాలా శోచనీయమైన విషయం. ఎన్.సి.ఇ.ఆర్.టి వారి సర్వేలో ఏమి జరిగిందంటే – 70 శాతం స్కూల్సుకు యీ రోజు పైన గ్రౌండ్సు లేవు. స్పోర్ట్సు మెటీరియల్ చాలా ఎక్స్‌పెన్సివ్‌గా ఉన్నది. అసలు సామాన్య మానవుడు, క్రీడాకారుడు, నిరుపేదవాడికి అందుబాటులో లేవు. షెటిల్ కాక్, రాకెట్, టెన్నిస్ రాకెట్ మీరు ఏమి తీసుకున్నా కూడ రు.500 నుంచి 5 వేలు వరకు ఉన్నాయి. ఇంత కాస్టుతో ఎక్విప్‌మెంట్ కొనగలుగుతారా? స్కూల్సులో బడ్జెట్ కేటాయించడం లేదు. స్పోర్ట్స ఐటెమ్స్ కొనుక్కోవడానికి డబ్బులు లేవు. మన రాష్ట్రంలో స్పోర్ట్సును డెవలప్ చేయాలంటే, ఐటెమ్ తొందరగా ఈజీగా అందేటట్లు చేయాలి. సేల్స్‌టాక్స్, ఎక్సైజు టాక్సు మినహాయింపు చేయాలి. చెకోస్లావేకియా దేశంలో యిదే పద్ధతిలో తక్కువగా యిచ్చి, కన్‌సెషన్ యిచ్చి స్పోర్ట్సు ఐటెమ్ వారికి అందుబాటులో వుండేటట్లు చేస్తున్నారు. మనం కూడా చేయాలని మీకు తెలియచేసుకుంటున్నాను. రూరల్ లెవెల్‌లో క్రీడాకారులను అప్పాయింటుచేసి వారికి సరైన ప్రోత్సాహం యిస్తే తప్ప యీ స్పోర్ట్సులో ముందుకు పోలేము. కాబట్టి స్పోర్ట్సు ఫెసిలిటీస్‌ను అభివృద్ధి చేయాలి.

4.30 సా.

అంతేకాకుండా ఈనాడు కేంద్రప్రభుత్వమునుండి స్పోర్ట్సు అభివృద్ధికొరకు చాలా ఫండ్స్ వస్తున్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. 1994-95 సంవత్సరంలో కేంద్రప్రభుత్వం నుండి రు.90 లక్షలు వచ్చాయి. ప్రతి మండలంలోను ఒక గ్రామాన్ని సెలెక్టు చేసుకొని, ఆ గ్రామానికి స్పోర్ట్సుకొరకు రు.1 లక్ష యివ్వడానికి అవకాశం ఉన్నా మన రాష్ట్రం ఉపయోగించుకోలేకపోవడం దురదృష్టకరం. మన రాష్ట్రంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. ఆటస్థలాల పరిరక్షణ, గేమ్స్‌ను ఏ రకంగా యింప్రూవ్ చేయాలి అనే దృక్పథం లేదు. స్టేడియంలు కట్టడం గానీ, స్కూల్స్‌కు ఆటస్థలాలు కేటాయించడం గానీ, యిండోర్ స్టేడియంలు కట్టడంగానీ, వీటన్నింటికొరకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రామ్స్ గానీ ప్రభుత్వం దగ్గర లేదు. స్పోర్ట్సును ఎంకరేజ్ చేయలేక పోతున్నాము. కేంద్రప్రభుత్వం గత సంవత్సరం, స్పోర్ట్స ప్రాజెక్ట్స డెవలప్‌మెంట్ ఏరియా ప్రోగ్రామ్‌క్రింద మన రాష్ట్రంలో ఏలూరు, కర్నూలు, నిజామాబాదు, ఈ మూడు పట్టణాలను ఐడెంటిఫై చేసి రు.41 లక్షలు, రు.36 లక్షలు, రు.19 లక్షలు యివ్వడం జరిగింది. దురదృష్టవశాత్తు దాన్ని మనం వినియోగించుకోలేకపోవడం వల్ల ఆ డబ్బు లాప్స్ అయింది. ఈ సందర్భంగా పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ స్పోర్ట్స కౌన్సిల్‌ను మందలించడం జరిగిందనీ విన్నవించుకుంటున్నాను. 1990లో చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా జాతీయ రోయింగ్ అకాడమీ అనేదాన్ని హుస్సేన్‌సాగర్ ప్రక్కనగల సంజీవయ్యపార్క్

ప్రక్కన ఏర్పాటుచేశారు. దాని విషయంలో స్పోర్ట్స్ కౌన్సిల్ ఎటువంటి శ్రద్ధా చూపక పోవడంవల్ల, ఆ స్థలం అన్యాక్రాంతం అయ్యేవిధంగా వుంది. జాతీయ రోయింగ్ అకాడమీ ఏ మద్రాసుకో, పూనాకో తరలిపోయే పరిస్థితి ఉంది.

ఈనాడు స్పోర్ట్స్‌లో ట్యాలెంట్ వుండి కూడా మనం నేషనల్ అండ్ యింటర్ నేషనల్ లెవెల్‌లో సరిగా ఆడలేకపోవడానికి గల ముఖ్య కారణం మనకు సింథెటిక్ కోర్ట్స్ లేకపోవడం ఇక్కడ మామూలు కోర్ట్స్‌లో ఆడి తరువాత సింథెటిక్ కోర్ట్‌లో ఆడాలంటే, సింథెటిక్ కోర్ట్‌లో గేమ్ ఫాస్ట్ అవుతుంది. అందువల్ల కేంద్రప్రభుత్వం ప్రతి రాష్ట్రంలో సింథెటిక్ ప్లేగ్రౌండ్స్ డెవలప్ చేసుకునేందుకుగాను 50 శాతం సబ్సిడీ యిస్తామని ప్రకటించింది upto రు. one crore. పొరుగురాష్ట్రాలు ఈ అవకాశాన్ని వినియోగించుకుంటున్నాయి. మన రాష్ట్రంలో దురదృష్టవశాత్తు ఒక్క సింథెటిక్ కోర్ట్ కూడా లేదు. ఒక్క హాకీ గ్రౌండ్ లేదు. ఇది ఎంతో విచారించదగ్గ విషయం.

స్పోర్ట్స్ ట్యాలెంట్ సెర్చ్ స్కాలర్ షిప్స్ కేంద్రప్రభుత్వం నుండి వస్తాయి. ప్రతి క్రీడాకారునికి రు.4,800 కేంద్రంనుండి వస్తుంది. మనం క్రీడాకారులను ప్రొడ్యూస్ చేసినట్లయితే ఈ స్కాలర్‌షిప్స్ వినియోగించుకునే అవకాశం ఉంటుంది. కేంద్రప్రభుత్వం నుండి కావలసిన ఎంకరేజ్‌మెంట్ ఉంది కాబట్టి మనం యిన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేస్తే బాగుంటుంది. అందువల్ల బడ్జెట్‌లో స్పోర్ట్స్‌కొరకు అంతో, యింతో కేటాయించి స్పోర్ట్స్‌ను డెవలప్ చేయాలని తమద్వారా కోరుతున్నాను. నేషనల్ స్పోర్ట్స్ విషయంలో మనపక్క రాష్ట్రం అయిన కర్నాటక చాలా ముందు వుంది. 1996లో వారు నేషనల్ గేమ్స్ జరపబోతున్నారు. మనం ఆ స్థాయికి ఎప్పుడు చేరుతామో తెలియదు. మనకు తగు యిన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకపోవడం విచారకరం. మనం స్పోర్ట్స్‌లో సరిగా రాణించలేకపోవడానికి కోచ్‌లు కూడా ఒక ముఖ్యకారణం. కోచెస్ విషయానికి వచ్చినప్పుడు పూర్తిగా పొలిటికల్ అపాయింట్‌మెంట్ చేసుకుంటున్నాము. కోచింగ్ యిచ్చేవారు కేవలం సర్టిఫికేట్ ఆధారంగా అపాయింట్ అవుతున్నారు. తగిన రిజల్ట్స్ సాధించనప్పటికీ సంవత్సరాల తరబడి అదే పోస్టులో కొనసాగుతున్నారు. వీరికి అకౌంటబిలిటీ, సిన్సియారిటీ లేదు. స్టూడెంట్స్‌ను అభివృద్ధిపరచాలనే తపన లేదు. కోచెస్ రిజల్ట్ ఓరియంటెడ్ కాకపోతే వారిని తీసివేసి క్రొత్తవారిని కోచెస్‌గా వేయాలని మీద్వారా కోరుతున్నాను. ఈ సందర్భంగా ఒక విషయం గురుతు చేస్తున్నాను. Top Journalist of China said "the more I sacrifice the more I achieve; the more I achieve the more things I get." మన వారిదగ్గర ఆ ఎథీవ్‌మెంట్. ఆ శాక్రిఫైస్ ఉండదు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని లాంగ్ టెర్మ్ కోర్స్ పాలసీ తయారు చేయాలి. స్పోర్ట్స్ వెల్‌ఫేర్ ఫండ్ నొకదాన్ని తయారుచేసి క్రీడాకారులు రిటైర్ అయిన తరువాత ఆ ఫండ్‌నుండి ఆర్థిక సహాయం చేసే విధంగా చేయాలని తమద్వారా తెలియజేస్తున్నాను.

ఆర్ట్ అండ్ కల్చర్ విషయంలో మన రాష్ట్రం చాలా వెనుకబడి ఉంది. మనం ఈనాడు తెలుగు విశ్వవిద్యాలయం ద్వారా సాంస్కృతిక కళలను పెంపొందించడంలో పూర్తిగా

వైఫల్యం చెందాము· అందువల్ల ఈ విషయంలో పునరాలోచన చేసి గతంలో వున్న మాదిరిగా సాహిత్య అకాడమీ, లలితకళా అకాడమీ, సంగీత నాటక అకాడమీలను పునరుద్ధరించవలసిందిగా కోరుతున్నాను· వీటిని డీసెంట్రలైజ్ చేసి సరియగు నిధులను కేటాయించి, ట్యాలెంటెడ్ ఆర్టిస్ట్స్‌కు అవకాశం యిచ్చి, ఎలక్షన్స్ జరిపించి, అటువంటి వారితో గవర్న్ చేస్తే ఏమైనా సాధించగలుగుతాము· ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ వారు కూడా పురాతన నాగరికత, కల్చర్‌ను సేఫ్‌గార్డ్ చేయలేకపోతున్నారు· అవి పరులపాలు అవుతున్నాయి· ఈ విషయం దృష్టిలో వుంచుకోవలసిందిగా కోరుతున్నాను· ఎందుకంటే ఆర్ట్ అండ్ కల్చర్ ఏ రాష్ట్రంలో, ఏ దేశంలో అయితే వుండదో అటువంటి రాష్ట్రం, అటువంటి దేశం ఉప్పులేని పప్పులాంటివి అవుతాయి· ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ ఎన్· ఆంజనేయులు(ఎల్లారెడ్డి):- అధ్యక్షా, అత్యంత ప్రధానమైనటువంటి, ముఖ్యమైనటువంటి పద్దుమీద మాట్లాడే అవకాశం కలిగించినందుకు ముందుగా తమకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను·

నా ప్రయత్నం ఎంతవరకు సఫలీకృతం అవుతుందో తెలియదు గానీ, మన ప్రభుత్వం వారికి ఎంత చెప్పినా కానీ కుంభకర్ణుడి నిద్ర పోతున్నది· విద్యాశాఖకు సంబంధించినంత వరకు· ఎందుకంటే వారిలో ఆచరణలేదు· గౌరవసభ్యులు కాంట్రవర్షియల్ అనుకోకూడదు· స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి మన రాష్ట్రంలో ఏ ప్రభుత్వం పరిపాలించినా, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమైనా, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమైనా, యిది చాలా ముఖ్యమైనదని చెప్పడం తప్ప, కేటాయింపులు గానీ, సమూలమైన మార్పులు తీసుకువచ్చే చిత్తశుద్ధి గానీ, సీరియస్‌నెస్‌గానీ వున్నట్లు ఆచరణలో ఎక్కడా కనబడడం లేదు· గతంలో విద్యను గురించి, విద్య వ్యక్తిగత వికాసానికి ఎంతో అవసరమని చెప్పుకునేవారము· ఇటీవలి కాలంలో అంతర్జాతీయంగానే సోషియాలజిస్టులు, సామాజిక శాస్త్రవేత్తలు విద్యకు, అభివృద్ధికి ప్రత్యక్ష సంబంధం ఉన్నట్లుగా చెబుతున్నారు· కాబట్టి ఏ రాష్ట్రమైనా, ఏ దేశమైనా అభివృద్ధి కావాలంటే, విద్యాశాఖను విస్మరించి, విద్య గురించి ఆలోచించకుండా, దేశంలో అభివృద్ధిని సాధిస్తాము అని చెబితే అది అతిశయోక్తి అవుతుంది· ఇది అందరమూ అంగీకరిస్తాము· మన ఆర్థిక మంత్రిగారు మాట్లాడుతూ జనాభా పెరుగుదల దేశంలో, రాష్ట్రంలో సమస్యలకు మూలకారణం అని చెప్పారు· జనాభా పెరగకుండా తరుగుదల జరగాలంటే, దానికి విద్య అవసరం అనేది అనేక దేశాల పరిస్థితులను, రాష్ట్రాల పరిస్థితులను చూసినప్పుడు, పరిశీలించినప్పుడు తెలుస్తుంది· మన రాష్ట్రంలో కూడా జనాభా పెరుగుదలకు, ఫిమేల్ ఎడ్యుకేషన్‌కు సంబంధం వుందనే విషయం మనం గుర్తించవలసిన అవసరం ఉంది· కేరళ రాష్ట్రంలో ఫిమేల్ ఎడ్యుకేషన్ లెవెల్ వేరు· మన రాష్ట్రంలో ఫిమేల్ లిటరసీ రేటు 33 శాతం లోపుగానే ఉంది· అటువంటప్పుడు సహజంగా జనాభా పెరుగుదల ఉంటుంది· ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మన ప్రభుత్వం విద్యకు యివ్వవలసిన ప్రాధాన్యత యిస్తున్నదా లేదా అనేది ఆలోచించుకోవలసిందిగా నేను మనవిచేస్తున్నాను· యు·యన్·వో·లో ఏమి చెప్పారు? ఇది ఫండమెంటల్ రైట్‌కాదని కొంతమంది చెబుతున్నారు అధ్యక్షా

యు.యన్.ఓ.లో మన భారతదేశం కూడా సభ్యదేశంగా ఉంది. 1948లోనే ర్యిట్ టు ఎడ్యుకేషన్ ఈజ్ ఎ ఫండమెంటల్ హ్యూమన్ ర్యిట్ అని చెప్పడం జరిగింది. ఈనాడు సమాజంలో మానవ హక్కులకు సంబంధించి చాలా మాటలు చెబుతున్నాము. అందువల్ల ప్రైమరీ ఎడ్యుకేషన్‌ను కూడా ఫండమెంటల్ ర్యిట్ క్రిందకు చేర్చాలి. మనం డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌లో వ్రాసుకున్నాము. 14వ సంవత్సరం వరకు మనం విద్యను యిస్తాము అని ఆర్టికల్స్ కూడా పెట్టుకున్నాము, 1960 కల్లా దేశంలో వుండే సామాన్య ప్రజలందరికీ లిటరసీ అందే విధంగా చూస్తాము అని. 1960 పోయి 35 సంవత్సరాలు దాటినా దేశంలో సగానికిపైగా నిరక్షరాస్యులుగానే ఉన్నారు. మన రాష్ట్రంలో పరిస్థితి అంతకంటే దౌర్భాగ్యంగా, దయనీయంగా ఉంది. ఈ దయనీయ పరిస్థితి గురించి విద్యాశాఖ మంత్రిగారికి పట్టినట్లులేదు. వారిలో చలనం కనబడడం లేదు. మనం విద్యా విషయంలో చాలా వెనుకబడి ఉన్నందుకు సిగ్గుతో, లజ్జతో తల వంచుకోవలసిన అవసరం ఉంది. వారు రాజకీయ నాయకులు కావచ్చు, పొలిటీషియన్స్ కావచ్చు. ఎవరైనప్పటికీ సిగ్గుతో తల వంచుకోవలసిందే.

4.40 సా. మన రాష్ట్రంలో నిరక్షరాశ్యత ఎక్కువగా వుండడానికి, 45 శాతం మాత్రమే వుండడానికి కారణం ఏమిటనేది మౌలికంగా పరిశీలించకుండా, ఆలోచించకుండా 2వేల సంవత్సరం నాటికి మేము అందరినీ అక్షరాస్యులను చేస్తాము అనడం సబబు కాదు. అనేక పథకాలు పెడతాము. అక్షరదీపం అంటాము. వయోజన విద్య, అనియత విద్య అంటూ రకరకాల పథకాలు పెడతాము అంటోంది ప్రభుత్వం. పథకాలు ఏమైనా కానీయండి. 1951లో అక్షరాశ్యత 14 శాతం ఉంటే, 45 సంవత్సరాల సుదీర్ఘప్రయాణం తరువాత మనరాష్ట్రంలో 45 శాతం అక్షరాస్యతకు చేరగలిగాము. అందువల్ల రాబోయే నాలుగేళ్ల కాలంలో నూటికి నూరు శాతం అక్షరాశ్యతకు చేరుకుంటాము అంటే అందుకు కావలసిన తలోచనలు, పథకాలు రూపొందించారా? ఏమి చేశారు? ఎందుకు భ్రమలు కల్పిస్తారు? ఇది సాధ్యం కాదు. ముఖ్యమంత్రిగారు కానివ్వండి. విద్యాశాఖమంత్రిగారు కానివ్వండి 2000 సంవత్సరం నాటికి నూటికి నూరు శాతము అక్షరాస్యతను సాధిస్తామని చెబుతున్నారు. ఇంతకంటే అవాస్తవమైన విషయం మరొకటి ఉండదు. మన మంత్రులకు, ముఖ్యమంత్రులకు స్వాతంత్ర్యానంతరం చాలా అలవాట్లు వచ్చాయి. 1994 ఆగస్టు 15వ తేదీనాడు ఆనాటి ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేశారు. ఈ రాష్ట్రంలో మహిళలకు గ్రాడ్యుయేషన్ వరకు ఉచిత విద్య యిస్తామనే ప్రకటనను అధికారికంగా ఆగస్టు 15 నాడు ప్రకటించారు. ఆ సంగతి గురించి అడుగుతే సంబంధిత మంత్రిగారికి తెలియదు. సెక్రటరీకి, ప్రిన్సిపల్ సెక్రటరీకి తెలియదు. తగిన కేటాయింపులు లేవు. అందుకు తగ్గ ఆలోచనలు లేవు. ముఖ్యమంత్రిగారి మనస్సులోకి అమాంతం ఆలోచన వచ్చి ఆ ప్రకటన చేశారు. 2000 సంవత్సరం నాటికి నూటికి నూరు శాతం అక్షరాస్యత సాధిస్తామని ప్రకటించినప్పుడు, దానికి తగు విధంగా పథకాలు రూపొందించకుండా ప్రజలను ఈ విధంగా భ్రమలో పెట్టడం, తప్పుడు సమాచారం యివ్వడం మంచిదికాదు అని మనవిచేస్తున్నాను. గత 15 సంవత్సరాలుగా మన రాష్ట్రంలో తలసరి ఆదాయం ఎప్పుడూ భారతదేశం తలసరి ఆదాయం కంటే తక్కువగానే ఉండడానికి కారణం మనం విద్యలో వెనుకబడి ఉండడమే. ఈ విషయం

శాస్త్రజ్ఞులు చెబుతున్నారు· ఏ లెక్కలు తీసుకున్న ఆల్ ఇండియా లెవెల్‌లో అక్షరాస్యత 52 శాతం ఉండగా మన రాష్ట్రంలో 45 శాతం మాత్రమే వున్నట్లుగా తెలుస్తోంది· ఇందులో కూడా ముఖ్యంగా ఫిమేల్ ఎడ్యుకేషన్ 32·72 శాతమే ఉంది· అది 1991 నాటి పరిస్థితి· నేను అంటున్నాను· ఏ పద్ధతిలో మీరు 2 వేల సంవత్సరం నాటికి నూటికి నూరు శాతం అక్షరాస్యత సాధించగలరు? మహిళలకు ప్రాధాన్యత యిస్తామంటున్నారు· ముఖ్యంగా బాలికల్లో అక్షరాస్యత శాతం చాలా తక్కువగా ఉంది· అందులోను ముఖ్యంగా యస్·సి·, యస్·టి·లలో మరీ తక్కువగా ఉంది· అంతేకాకుండా డ్రాపౌట్స్ పెద్ద సమస్యగా ఉంది· డ్రాపౌట్స్, ప్రైమరీ మరియు సెకండరీ స్టేజ్‌లో కలిపి 50 శాతం దాటి వున్నాయని మీ లెక్కలే చెబుతున్నాయి· కొంతమంది బ్యూరోక్రాట్స్, అధికారులు చెబుతూ ఉంటారు· వెనుకబడిన దేశంలో, పేదదేశం కావడంవల్ల అక్షరాస్యత సాధించలేక పోతున్నామని వారంటారు· డ్రాపౌట్స్‌కు కూడా యిదే కారణం వారు చెబుతున్నారు· పేద దేశం ఎప్పటికి నూటికి నూరు శాతం అక్షరాస్యతను సాధించలేదని చెప్పే మేధావులు కూడా వున్నారు· అది వాస్తవం కాదు· ఉదాహరణకు చైనాను తీసుకోండి· 40 సంవత్సరాల క్రితం మనదేశ తలసరి ఆదాయం ఎలా ఉందో, వారి తలసరి ఆదాయం కూడా అట్లాగే ఉంది· వారు తలసరి ఆదాయంలో పెంపుదలను ఎలా సాధించగలిగారు? అక్షరాస్యతను ఎలా సాధించగలిగారు? దక్షిణ కొరియాను ఇతర దేశాలలో అక్షరాస్యత ఎట్లా పెరుగుతూ వచ్చిందనేది గమనిస్తే మనం నేర్చుకోవలసింది ఎంతో ఉంది· మనం పక్క రాష్ట్రాల వారిని మూసి నేర్చుకోవలసింది కూడ చాలా ఉంది· ఒరిస్సా చాలా వెనుకబడిన రాష్ట్రం· మనం ఎంత అధ్వాన్నస్థితిలో ఉన్నామంటే, అక్షరాస్యత విషయంలో మనం ఒరిస్సా కంటే వెనుకబడి ఉన్నాము· కేరళ కొలికే పోవద్దు మనం· వారిని సమీప భవిష్యత్తులో అందుకోవడం చాలా కష్టం· కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర ఏ విధంగా ఉన్నాయి? మనం త్రిపుర రాష్ట్రంకంటే కూడా వెనుకబడి వున్నాము· త్రిపుర రాష్ట్రంలో 65 శాతం అక్షరాస్యత ఉంది· మన రాష్ట్రంలో 45 శాతం మాత్రమే ఉంది· ఇంత దుర్భరస్థితిలో మనం వుంటే, దీన్ని గమనించకుండా అన్నా ఉండాలి· లేదా గమనించినప్పటి, ఏదో మరో 3 సంవత్సరాల కాలం వుంది కదా· ఈ మూడు సంవత్సరాలు ఇట్లాగే జరుపుకుంటూ పోదాము అనే దృక్పథం అన్నా వుండి ఉండాలి· వీరికి ఇలాంటి ఆలోచనే వున్నట్లుగా కనబడుతూ ఉంది· వివరణ పత్రంలో పరిస్థితిని సక్రమంగా అంచనా వేసినట్లు, పరిస్థితిని సక్రమంగా అర్థం చేసుకొని, దయనీయ పరిస్థితి నుండి బయటపడడానికి వ్యూహం రూపొందించినట్లు కనబడడం లేదు·

ఎలొకేషన్స్ విషయంలో పెద్దగా చెప్పదలచుకోలేదు· ఎందుకంటే భారతదేశం మొట్టమొదటిసారి మాత్రమే కాదు· అనేకసార్లు చెప్పినా, కొఠారి కమీషన్‌వారు మూడు దశాబ్దాల క్రితం, స్కూల జాతీయోత్పత్తిలో 6 శాతం విద్యాశాఖకు కేటాయించాలని చెప్పినా ఏ ప్రభుత్వంలోను పాటించలేదు· కాంగ్రెస్‌పార్టీవారు అధికారం నుండి పోతూ, పోతూ చెప్పి వుండవచ్చు· స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొట్టమొదటిసారిగా స్కూల జాతీయోత్పత్తిలో 6 శాతం యున్నెటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం ఎలకేట్ చేస్తూ ఉంది· మన రాష్ట్రం మన రాష్ట్ర స్కూల ఉత్పత్తిలో 6 శాతం ఎలకేట్ చేయగలుగుతే బాగానే ఉంటుంది·

మొత్తం కలిపి మానిటా, ఆర్ట్స్, కళలు, టెక్నికల్ ఎడ్యుకేషన్ అన్నీకలిపినా 4 శాతంకంటే తక్కువగా ఉందనేది మనం గుర్తించాలి· ఉన్న దానిలో బాగానే చేశాను· నేను అందుకు విమర్శించను· విద్య విషయంలో ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించినట్లు కనబడదు· విద్య అంటే అది ప్రైమరీ ఎడ్యుకేషన్ కావచ్చు· సెకండరీ ఎడ్యుకేషన్ కావచ్చు· హయ్యర్ ఎడ్యుకేషన్ కావచ్చు· ఎందుకంటే గత అనుభవాలు తీసుకుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వాలు కాంగ్రెస్ పార్టీ కావచ్చు· తెలుగుదేశంపార్టీ కావచ్చు· విద్య గురించి ఆలోచించినట్లుగా కనబడదు· మొదట్లో ఎడ్యుకేషన్ అనేది స్టేట్ సబ్జెక్ట్‌గా ఉంది· 1976లో అనుకుంటాను ఇది కాంకరెంట్ సబ్జెక్ట్ అయింది· మనం చేసే కార్యకలాపాలను కోఆర్డినేట్ చేయాలి· యు·జి·సి· మరియు యితర దేశాల సంస్థలు ఆలోచిస్తున్నాయి వెనుకబడిన దేశాలకు సహాయం చేయాలని· మనం ఈ సహాయం ఉపయోగించుకోగలుగుతున్నామా? బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు విదేశీ సంస్థలనుండి సహాయం తీసుకున్న విధంగా మనం సహాయం పొందగలిగామా? యూనిసెఫ్ కావచ్చు· యుజిసి కావచ్చు· వారినుండి వచ్చిన సహాయం, గ్రాంట్స్ మనం పూర్తిగా ఉపయోగించుకోలేని దౌర్భాగ్య పరిస్థితిలో వున్నాము· పరిశోధకులు కావాలని పత్రికల్లో వస్తూ ఉంటుంది· పరిశోధనకు వచ్చే మొత్తాన్ని వినియోగించుకోలేక పోతున్నాము· వచ్చిన గ్రాంట్స్ సక్రమంగా యుటిలైజ్ చేయలేక పోతున్నామని నేను తమద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను· పొలిటికలైజేషన్ ఎక్కడ కావాలో అక్కడ కావడం లేదు· మన రాష్ట్రం వెనుకబడి ఉందని చెబుతున్నాము· నేషనల్ యావరేజ్ కంటే అక్షరాస్యత విషయంలో మూడు జిల్లాలలో తప్ప మిగతా జిల్లాలలో మనం వెనుకబడి ఉన్నాము· రాష్ట్రసగ్గాయికంటే 13 జిల్లాలలో తక్కువలో ఉన్నాము· మహబూబ్‌నగర్, మెదక్, ఆదిలాబాదు, నిజామాబాదు, విజయనగరం, ఈ ఐదు జిల్లాలు అత్యంత వెనుకబడి ఉన్నాయి· ఇది గమనంలోకి తీసుకోవాలి· మనకు ఓ·డి·ఎ ఫండ్స్‌వచ్చేయే జిల్లాలలో ప్రయోగాత్మకంగా పథకాలను అమలు చేస్తున్నామనేది కొంచెం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను· ఎవరు ఎక్కువగా కేకలు వేయగలరో, రాజకీయ వత్తిడి ఎక్కడ ఉంటుందో, అటువంటి ప్రాంతాలకు, ఆయా జిల్లాలలో పథకాలను రూపొందిస్తున్నారు· నేను ఏ జిల్లాకు, ఏ ప్రాంతానికి వ్యతిరేకం కాను· వెనుకబడిన ప్రాంతాలను కాకుండా, అక్షరాస్యత ఎక్కువగా ఉన్న జిల్లాలను ఎందుకు మనం ఆ పథకాల కొరకు తీసుకుంటున్నామో నాకు తెలియదు· రాజకీయ ఒత్తిడులకు తలవొగ్గకుండా, న్యాయం చేయవలసిన అవసరం ఉంది· మనం అనవసరమైన రాజకీయాలకు పోయి అక్షరాస్యత విషయంలో కూడా రాజకీయాలను చొప్పిస్తున్నాము· నేను హయ్యర్ ఎడ్యుకేషన్ గురించి మాట్లాడతాను· ఎందుకంటే మనం వెనుకబడి వున్నాము కాబట్టి ప్రైమరీ, సెకండరీ ఎడ్యుకేషన్‌మీద ఎక్కువ ఎలకేషన్ చేశాము· హయ్యర్ ఎడ్యుకేషన్ విషయంలో ప్రైవేటైజేషన్ చేయాలనే ఆలోచనతో ఎక్కువగా చెబుతున్నారు· దానికి యిచ్చే ఎయిడ్ తగ్గించాలని అంటున్నారు· మీద్వారా ప్రభుత్వానికి ఒక విషయం తెలియజేయాలనుకుంటున్నాను· యాక్చువల్‌గా జరుగుతోంది ఏమంటే In the name of privatisation, nasty commercialisation is going on. ఎప్పుడైతే కమర్షియలైజేషన్ జరుగుతూ ఉంటుందో, ప్రైవేటైజేషన్, కమర్షియలైజేషన్‌కు తేడా వుందని మనవిచేస్తున్నాను· ఈవేళ ఈ విద్య అంతా కమర్షియలైజ్ అవుతున్నది·

4-50 పా· ఈ అవినీతి అన్నది లా·సెట్‌లోను, ఎం·సెట్‌లోను, ఎం·బి·ఏ·లోనూ అన్నిటిలోనూ లీక్ అవుతున్నాయి· వీటిని లింక్‌చేసి చూసినట్లయితే, కాంగ్రెసు ప్రభుత్వంలోనూ, ఈ ప్రభుత్వంలోనూ కూడా జరిగింది· ఒకటి రెండా ప్రతీదీ లీక్ జరుగుతున్నది· మనం పేపర్లలో చూస్తూనే వున్నాము· ఈ విషయాలను చిన్న అంశాలుగా మనం చూడకూడదు· ఎప్పుడయితే విద్యావిధానం కమర్షియల్మెడ్ అయిందో, అది ప్రైమరీ ఎడ్యుకేషన్‌లోగానీ, హ్రాయర్ ఎడ్యుకేషన్‌లోగానీ, అన్నిటిలోనూ అవినీతి దొరబడుతున్నది· కనుక ఈ లీకేజెస్ గురించి మనం ఆలోచించాల్సి ఉంది· గత జూన్, జూలై మాసాలలో విశ్వ విద్యాలయాలలో జరిగిన ఈ అవినీతి కుంభకోణం గురించి ఎంత అసహ్యకరంగా వ్యాయబడిందో మనం గమనించాలి· ఇది విశ్వవిద్యాలయాలలో గాఢంగా, వర్టికల్‌గా హారిజంటల్‌గా వేళ్ళూనుకు పోయిందని విమర్శించబడింది· అయితే మరి మనం దీనికి తగిన విధంగా స్పందిస్తున్నామా? ఈవేళ యూరియా కుంభకోణం, మరోకుంభకోణం అని వింటున్నాం· అయితే విద్యారంగంలో కుంభకోణాలు, అవినీతి అన్నది వుంటే అది మొత్తం సమాజాన్నే పట్టి పీడిస్తుంది· పీల్చి పిప్పి చేస్తుంది· మరి ఈ విషయాన్ని ప్రభుత్వం ఖండించక తప్పదు· ఈనాడు విద్య విషయంలో కుంభకోణాలను చూసినట్లయితే, నేడు పి·హెచ్·డి·లు విశ్వవిద్యాలయాలలో అమ్మబడుతున్నాయి· ప్రభుత్వం బాధ్యతారహితంగా అప్పాయింట్‌మెంట్స్ చేస్తున్నది· విశ్వవిద్యాలయంలో పరిస్థితుల గురించి, లీకేజీల గురించి వచ్చినప్పుడు కోర్టులకు, హ్రాకోర్టులకు పోవడం వాళ్లు తీర్పులు చెప్పడం, వాటిని మనం పట్టించుకోకపోవడం జరుగుతున్నది· గౌరవ శాసనసభ్యులు అందరికీ తెలిసిన విషయమే· ఉపాధ్యాయులకు, నాన్-టీచింగ్ స్టాఫ్, విద్యార్థులకు ఆంధ్రా విశ్వ విద్యాలయంలో తగాదాలు వచ్చి గందరగోళ పరిస్థితులు ఏర్పడితే, ఆ విషయంలో చట్టం అంటూ ఈ ప్రభుత్వం తరఫున ఫైనాన్స్ మినిస్టరుగారు హామీ యిచ్చారు· సీనియర్ అధికారిని పంపించి విచారణ జరిపిస్తామని చెప్పారు· అది చెప్పి 7, 8 నెలలు అయింది· ఆరోపణలపై విచారణకుగాను ఆఫీసరును యింతవరకూ పంపించలేదు· మరి నిజంగా అవినీతిని నిర్మూలించే ఆలోచన ఉంటే ఎందుకు విచారణకు పంపించలేదు? పనిచేసే ప్రభుత్వం, చాలా గొప్ప ప్రభుత్వం అని అంటున్నారు· కానీ దురదృష్టవశాత్తూ మాటలు తప్ప, పనులు జరగడం లేదు· ఉస్మానియా, వైంకటేశ్వర విశ్వవిద్యాలయాలలో ఆచార్యులు, వి·సి·లు ఈ కుంభ కోణాలలో ఇన్వాల్వ్ అయి వున్నారు· వేరే డిపార్ట్‌మెంట్స్‌లో అవినీతి జరిగితే, అది ఆ ఆఫీసరుకు, ఆఫీసుకు, ఆ డిపార్ట్‌మెంటుకు మాత్రమే పరిమితమై కొందరికి మాత్రమే నష్టం జరుగుతుంది· కానీ యిలా విశ్వవిద్యాలయాలలో జరిగితే విశ్వవిద్యాలయాలనుండి తయారై బయటి ప్రపంచంలోకి వచ్చే వారంతా అవినీతిపరులు అయి, సమాజం అవినీతి పరం అవుతుంది·

పెద్ద పెద్ద అధికారులు, మేధావులు, వివిధ శాఖలకు సంబంధించినవారు అక్కడే తయారవుతారు· కనుక విశ్వవిద్యాలయంనుండే అవినీతిలో శిక్షణ పొంది సమాజాన్ని అవినీతిపరంగా మారుస్తారు· కనుక ఈ కుంభకోణాలను ప్రభుత్వం తక్కువగా అంచనా వేయకూడదు· these are all manifestations of correupt practices.

కనుక తగు పర్యవేక్షణ చేసి కారకులను శిక్షించాలి· కనుక ప్రభుత్వం ఈ విషయంలో తగువిధంగా స్పందించాలని మనవిచేస్తున్నాను·

ఆంధ్ర విశ్వ విద్యాలయంలో జరిగిన సంఘటన నాగరిక సమాజం అంతా తలవంచుకునే సంఘటన· 15 రోజుల క్రితం జరిగింది· మంత్రిగారికి ఈ విషయం తెలిసిందో తెలియదో మరి· బ్లూ ఫిలింస్ వేస్తున్నారని తెలిసి ప్రొఫెసర్ ఆ విద్యార్థులను పట్టుకున్నారనీ, ఏదో అన్నారనీ, విద్యార్థులు అతనిన్ తన్నుకుంటూ తీసుకువెళ్ళారు· ధర్నా చేశారు·

మరి మహిళల విషయానికి వస్తే, కాఫీ కొడుతున్నాడని ఒక విద్యార్థిని మహిళాటీచర్ పట్టుకుంటే ఆ విద్యార్థి ఆమెను దుర్భాషలాడడంతో, ఆమె అతనిని బయటకు పంపించింది· ప్రక్కన వున్న అధ్యాపకులు అతనిని బ్రతిమలాడి పరీక్షలు వ్రాయించారు· మంత్రిగారు ప్రతిదానికీ యాక్షను తీసుకుంటామంటారు· మీకీ విషయంలో సమాచారం లేదా? విశ్వ విద్యాలయాలు ఏమీ చేస్తున్నాయి· ఏ విశ్వ విద్యాలయం అయినా, ఉస్మానియాగానీ, ఆంధ్రాగానీ, వేంకటేశ్వరలోగానీ వచ్చిన అవినీతి కుంభకోణాలపై మీరు తీసుకున్న చర్యలేమిటి?

ఈ ప్రభుత్వంలో మంత్రులు ఎంతమందో సన్మానాలు చేయించుకున్నారు· విశ్వ విద్యాయంలో సన్మానం పొందిన మంత్రులు, కేంద్రంవారూ, రాష్ట్ర మంత్రులు ఎందరో ఉన్నారు· అసలు సన్మానాలు ఎందుకు జరిపించుకుంటున్నారు? ప్రభుత్వం తరఫున విద్యావంతులు, ఆచార్యులు, వి·సి·లు వీరికి ఎందుకు సన్మానాలు చేస్తున్నారు? వీరెందుకు చేయించుకుంటున్నారు? ప్రభుత్వం ఫండ్సు యిస్తున్నది అంటూ వాళ్ళు చెప్పినట్టు చేస్తారంటూ, సూపర్‌విజన్, ఇంటరాగేషన్ లేకుండా వీళ్ళు చేయడం జరుగుతోంది· విశ్వవిద్యాలయం పరిస్థితి అలా వదిలితే, యిక డిగ్రీ కళాశాలలు మనకు 800దాకా ఉన్నాయి· 1992-93లో హఠాత్తుగా ప్రైవేటు కళాశాలల నిష్పత్తి పెరిగింది· 800 కళాశాలలు వచ్చాయి· ప్రభుత్వం 10శాతం యిచ్చే ఎయిడ్ తగ్గించిందంటూ, పున: నియామకాలలో రిటైర్డైన వారిని తీసుకుంటున్నారు· అన్ ఎయిడెడ్ అంటూ తక్కువ ఫీజులు యిస్తున్నారు· వున్నచోటే కళాశాలలున్నాయి· లేని చోట్ల అసలే లేవు· There is uneven growth in the degree colleges of our state. ఈ విషయంలో మీరు ఆలోచిస్తున్నారా? వున్నచోట్ల కళాశాలలెక్కువ, కొన్నిచోట్ల లక్షలాది జనాలకు ఒక్క కాలేజీ కూడా లేని పరిస్థితి ఉంది·

ఇక ప్రాథమిక విద్య విషయం ఆలోచించినట్లయితే యశ్‌పాల్ కమిటీని వేయడం జరిగింది· కన్వీనర్ రామకృష్ణారావు· అమృతసింగ్ విశ్వవిద్యాలయంకొరకు ఒక కమిటీ వేశారు· అది యిచ్చిన సిఫార్సులను మన ప్రభుత్వం 5, 6 నెలల లోపు అమలు చేయాలని, దాని సిఫార్సులకు లోబడి ప్రభుత్వం నిర్ణయాలు చేయాల్సి ఉంది· ఇంతవరకూ అది చేసిన సిఫార్సులు, యిచ్చిన రిపోర్టు రాలేదు· వారు చేసిన సిఫార్సులు, చేసిన నిర్ణయాలు అమలుచేయకపోవడం మంచిది కాదు·

ఇక సెకండరీ విద్య విషయంలో టీచర్స్ లేరు· అనేకచోట్ల టీచర్స్‌లేరు· కమిటీలవారు టీచర్స్‌ను పెట్టుకుంటున్నారు· జిల్లాపరిషత్ స్కూల్స్‌లో టీచర్స్ లేరు· టీచర్స్ వున్నా పోనీ వారు కొందరున్నారు· ఇన్‌స్పెక్టింగ్ స్టాఫ్ సరిపోవడం లేదు· వాళ్ల సర్వీసు కండిషన్స్, టీచర్స్ సర్వీసు కండిషన్స్ అధ్వాన్నంగా వున్నాయి· పెద్ద టీచర్స్ పని చేయడంలేదు· వాళ్లు కూడా హ్వార్ చేస్తున్నారు· ప్రభుత్వాని కళ్లు లేవు· వి·ఎం·సి·కాలేజీలో అత్యధికులు డాక్టరేట్స్ చేసినవారు 900 రూపాయలకు పనిచేస్తున్నారు· కళాశాలల్లో పట్టింపుకోవడం లేదు· కంట్రోలు మాత్రం ఉండాలి· అవి ప్రయివేటు కళాశాలలని నేను చెప్పను·

5·00 సా· ప్రైవేటు కళశాలలు ఉన్నప్పటికీ వాటిమీద కంట్రోలు, నియంత్రణ ఉండడం లేదు· దురదృష్టవశాత్తు మనప్రభుత్వం వీటిని పెంచడానికి గానీ, వీటిలో ఉండే సర్వీసు కండిషన్స్‌ను తనిఖీ చేయడంలో కానీ సర్వేన అజమాయిషీ లేక గాలికి వదిలివేశారు· దీనివలన ఇది ఒక అసహ్యకరమయిన వ్యాపారముగా మారింది· చివరకు ఇది ఒక కమిటీగా తయారయి, కొనుక్కొనేవారు, అమ్ముకొనేవారు తయారయి, ప్రశ్నపత్రం కొనుక్కోవడం, అమ్ముకోవడం అనే పద్ధతిలో తయారయింది· ప్రైమరీ ఎడ్యుకేషన్‌నుండి హయ్యర్ ఎడ్యుకేషన్ వరకు, చివరకు టెక్నికల్ ఎడ్యుకేషన్, ఇది చాలా గొప్పది అని చెబుతున్నారు· ముఖ్యమంత్రిగారు స్వయంగా చూస్తున్నారు· ఇంజనీరింగ్ కాలేజీలలో విద్యార్థులు పట్టభద్రులయి ఉద్యోగాలు లేకబాధపడుతున్నారు· ఐ·టి·ఐ· పరీక్షాఫలితాలు అమ్మబడుతున్నాయి· కొనబడుతున్నాయి· ఇంత దౌర్భాగ్యకరమయిన పరిస్థితి ఉంది· దీనిని సమూలంగా మార్చాలంటే, ఉపాధ్యాయ సంఘాలతో గానీ, విద్యార్థి సంఘాలతో గానీ ఆలోచించి సమూలమయిన మార్పులు తేవడానికి రాష్ట్రప్రభుత్వం ప్రయత్నం చేస్తే ఒక మలుపు తెచ్చినట్లు అవుతుంది· లేకపోతే గతంలో ఏదో మాటలు చెప్పినట్లు పోతారు· కానీ నేను ఈ ప్రభుత్వంనుండి చాలా ఆశిస్తున్నాను· ప్రభుత్వం తన లోపాలను స్వంతిఫిక్‌గా ఆలోచించి, ఇతర రాష్ట్రాలనుండి నేర్చుకొని, మన రాష్ట్రంలో విద్యావంతుల్నెన వారితో ఆలోచించి – ఇక ఈ విషయంలో కొత్త కమిటీలు అనవసరం· యశ్‌పాల్ కమిటీ ప్రీ ఎడ్యుకేషన్, సెకండరీ ఎడ్యుకేషన్‌కు కోనేరు రామకృష్ణారావుకమిటీ, ఇంకా డి·ఎస్· రెడ్డి కమిటీ వీటిని పరిశీలించి మంచి విషయాలను అమలు జరిపించవలసిందిగా కోరుతున్నాను· ఈ రాష్ట్రాన్ని అంధకారబంధురంగా ఉంచకుండా అభివృద్ధి తోవలోకి తేవాలని, విద్యలో సమూలమయిన మార్పులు తేసుకువచ్చేందుకు కృషిచేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ డి· రాజగోపాల్:– అధ్యక్షా, ఈ రోజు ఎడ్యుకేషన్ డిమాండ్స్‌కు సంబంధించిన చర్చ జరుగుతోంది· మన రాజ్యాంగంలోని 45వ ఆర్టికల్ ప్రకారం అందరికీ కంపల్సరీ ఎడ్యుకేషన్ ఉండాలని ఉంది· దీనిని అనుసరించి 1948లో ఒక కమీషన్ వేశారు· అదే లక్ష్మణ నరసింహా మొదలియార్ కమీషన్· తరువాత 1960లో మాధ్యమిక విద్య గురించి డా·రాధాకృష్ణ కమిటీ వేయడం జరిగింది· కానీ ఈనాడు మన భారతదేశంలో 60 శాతం

మంది నిరక్షరాశులు వున్నారని మన లెక్కలు చెబుతున్నాయి· 1964లో మరల కొఠారీ కమీషన్ వేశారు· అందరికీ విద్య, ఉపాధి అనే లక్ష్యంతో ఈ కమిటీ వేసినప్పటికీ, విద్యావ్యవస్థలో అభివృద్ధి గానీ, విద్యాప్రమాణాలు పెరగడంకానీ అనుకొన్నంతగా జరగలేదని ఎందుకు చెబుతున్నానంటే, విద్యను ఈ రోజు కాన్‌కరెన్స్‌లో చేర్చడం జరిగింది· కేంద్ర ప్రభుత్వానికి కూడా ఇందులో భాగం ఉంది· కావలసిన నిధులు కేటాయించకుండా, కేవలం మాటలు కోటలు దాటేవిధంగా చెప్పడం జరుగుతోంది· ఈనాడు విద్యావ్యవస్థ అభివృద్ధి కావాలన్నా, ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ అభివృద్ధి కావాలన్నా, బడ్జెట్ ఎలాట్‌మెంట్ సక్రమంగా లేకపోతే లాభం ఉండదు· ఒకవిధంగా చూస్తే కేంద్రప్రభుత్వం కూడ అన్యాయం చేస్తోంది· ఫస్ట్‌ప్లాన్‌లో 5·3 బడ్జెట్ పెట్టారు· సెకండ్ ప్లాన్‌లో 4·9, మూడవప్లాన్‌లో 3·4, నాలుగవ ప్లాన్‌లో 2·2, ఐదవ ప్లాన్‌లో 2·2, ఆరవప్లాన్‌లో 2·2, 7వ ప్లాన్‌లో 2·00 ఈ విధంగా కనీసం 10 శాతం కూడా బడ్జెట్‌లో కేటాయించక పోవడం వలన ఈ వ్యవస్థ దెబ్బతినే ఫరిస్థితి ఏర్పడుతోంది· ఒక భాగం ఎలాట్‌మెంట్ లోపమయితే మరొకభాగం ఎడ్యుకేషన్ స్ట్రక్చర్‌లో లోపం, దీనిపై సుందరేశన్ కమీషన్ వేశారు· టీచింగ్, నాన్ టీచింగ్ ఏ విధంగా ఉండాలనే దానిపై ఎ·పి· ఎడ్యుకేషన్ సభార్డినేట్ వింగ్, ఎ·పి· ఎడ్యుకేషన్ సర్వీసెస్ వింగ్ అని రాశారు· ఈ రిపోర్టు స్టడీచేసి లోపం ఎక్కడవుందో, దానిని సరిచేయవలసి ఉంది· కానీ చేయడం లేదు· ఇందులో టీచర్ల వర్కింగ్ డేస్‌ను 220గా ఇందులో ఫిక్స్‌చేశారు· కానీ వారు 220 రోజులు విద్యనేర్పడానికి అవకాశం లేకండా, వరదలు వచ్చినా, తుఫానులు ఫచ్చినా, రేషన్ కార్డులు పని వచ్చినా, ఇన్నోవేషన్ వర్కు వచ్చినా వీరినే ఉపయోగించడం వలన విద్యాభివృద్ధి కుంటుపడుతోంది· దీనిమీద గత ప్రభుత్వం గానీ, ఇప్పుడు వున్న విద్యామంత్రులు గానీ స్టడీచేయడం లేదు· దీనిమీద టీచర్స్ లీడర్స్‌తో మాట్లాడాలి· ఖచ్చితంగా 220 రోజులు వచ్చే విధంగా అమలుజరపాలి· కావాలంటే సెలవల్లో ఇటువంటి బాధ్యతలు చేసి అదనంగా రెమ్యూనరేషన్ ఇవ్వండి· వర్కింగ్ డేస్ తగ్గడంవలన విద్యార్థులు నష్టపోతున్నారు·

ఇక ఆపరేషన్ బ్లాక్‌బోర్డు సెంట్రల్ గవర్నమెంట్ స్కీము· ఇది ఎంత నిర్లక్ష్యం చేయబడిందంటే, మన అధికారుల నిర్లక్ష్యంవలన కేంద్రప్రభుత్వం నుండి వచ్చే 4430 పోస్టులు నింపుకోలేకపోయాము· మన ముఖ్యమంత్రిగారి జిల్లా చిత్తూరులోనే 1750 పోస్టులు ఈ విధంగా నష్టపోయాము· ఎందుకంటే మన అధికారులు స్పెషల్ టీచర్లను రెగ్యులర్ టీచర్లుగా కన్వర్ట్ చేస్తున్నారు· దీనివలన మనకు అంతులేని నష్టం జరుగుతోంది· కాబట్టి దీనిని స్టడీచేసి తగుచర్య తీసుకోవాలి·

ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు సంబంధించి 1991లో 10 స్కూల్సు ఉండగా 95లో 6కు తగ్గించారు· ఈనాడు గ్రామీణ ప్రాంతాలలో ప్రైవేటు కాన్వెంటు వదువులపై ఎక్కువ ఆసక్తిని చూపిస్తున్నారు· ఎందుకంటే ప్రభుత్వం ఈ ప్రీ ప్రైమరీ స్కూల్సును నామినల్‌గా పెట్టారు గానీ వీటిపై తగుశ్రద్ధ చూపించడం లేదు· ఒక ఫార్మల్ ఎడ్యుకేషన్, నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్, అడల్ట్ ఎడ్యుకేషన్, అంగన్‌వాడీ అవన్నీ నాలుగు భాగాలు· ఇవి నాలుగు భాగాలుగా వుండడం వలన ఒకవ్యక్తే నాలుగు డిపార్టుమెంట్లలో పేరు నమోదు చేయించుకొని

నాలుగుచోట్ల లబ్ధిపొందుతున్నాడు· అట్లాకాకుండా, ఈ నాలుగు వింగ్‌లను ఒకే గొడుగు క్రిందకు తీసుకువస్తే సక్రమంగ అమలుజరగడానికి అవకాశం ఉంటుంది· డబ్బు కూడ దుబారా కాకుండా ఉంటుంది·

ఇక టెక్స్ట్ బుక్స్ విషయానికి వస్తే ఇప్పటివరకు 1వ తరగతి పుస్తకాలు రాలేదు· మనం యు·కె· సహాయంతో ఇవి ప్రింట్ చేసుకొంటున్నాము· ఫీల్డ్ ఆయన మధ్యవర్తిగా ఉండడంవలన ఈ పరిస్థితి వచ్చింది· కానీ సుబ్రహ్మణ్యంగారు సిన్సియర్ ఆఫీసరు మనకు తెలుసు· పాఠ్యపుస్తకాలతోపాటు 1 నుండి 7వ తరగతి వరకు పాఠ్యపుస్తకాలు ఉచితంగా ఇచ్చేందుకుగాను సెంట్రల్ గవర్నమెంట్ సహాయం తీసుకొంటే బాగుంటుంది· మనకు 1 నుండి 7 వరకు నిర్బంధ విద్య ఉంది కాబట్టి, ఆ తరగతులకు సెంట్రల్ గవర్నమెంట్ సహాయంతో ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇచ్చేదానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను·

5·10 సా·

ఇంక సిలబస్ సిలబస్ రాదు· అది ఇంతవరకు ప్రింట్ కాలేదు· సిలబస్‌నుబట్టి టీచర్లు పాఠాలు చెప్పడంలేదు· టెక్స్ట్‌బుక్‌ను బట్టి పాఠాలు చెబుతున్నారు తప్ప సిలబస్ రాలేదు· ఇది చాలా ఘోరం· ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌లో సిలబస్ కాని, టెక్స్ట్‌బుక్స్‌కని సకాలంలో ఇవ్వకపోవడంవల్ల విద్యార్థులు నష్టపోతున్నారు· ఈ విషయాలపై చర్య తీసుకోవాలి·

వృత్తివిద్యా కోర్సులు· ఇది చాల పెద్ద బోగస్· ఇవి 1983లో ప్రారంభించారు· 1985లో రివైజ్డ్ అయ్యాయి· అప్పుడు వాటిని 230 పాఠశాలలకు పరిమితం చేశారు· అచంటలోని ఒక జూనియర్ కళాశాలలో ఒకేషన్ ట్రైనింగ్‌కోర్సు స్టార్ట్ అయింది· బిల్డింగ్స్ ఉన్నాయి· టీచర్లు లేరు· విద్యార్థులు లేరు· రాష్ట్రం మొత్తంమీద ఒకేషనల్ ట్రైనింగు కోర్సులు ఎక్కడ అమలు జరుగుతున్నాయంటే, ఐ·టి·ఐ· ఇన్‌స్టిట్యూషన్స్, పాలిటెక్నిక్ కళశాలలు ఉన్నచోట్ల తప్ప మిగతాచోట్ల అవి అమలు జరగడం లేదు· ఒకేషనల్ ట్రైనింగు కోర్సులు సక్రమంగా అమలు జరగాలంటే, స్టాఫ్‌ను, బిల్డింగ్స్‌ను ప్రొవైడ్ చేయాలి· బడ్జెట్ ప్రొవైడ్ చేయాలి· అదేమీ లేకుండా మీరు కేవలం కంటితుడుపు చర్యలనే చేపడుతున్నారు·

క్రాఫ్ట్ను టీచర్స్ చాలా స్కూల్స్‌లో లేరు· అటువంటివాట్ల జనరల్ టీచర్స్‌ను క్రాఫ్ట్ టీచర్స్‌గా కన్వర్ట్ చేయండి·

మాతృభాషలో విద్యాబోధన, దీని గురించి రాఘవరెడ్డిగారు ప్రతిరోజూ చెబుతున్నారు· ఇది పైకి చెప్పుకోడానికే తప్ప మాతృభాషలో విద్యాబోధన సరిగా అమలు జరగడం లేదు· కర్నాటక రాష్ట్రంలో ఒక చట్టాన్ని తీసుకువచ్చారు· 1 నుంచి 4 తరగతుల వరకు వారి మాతృభాషలోనే విద్యబోధన జరగాలని వారు చట్టం చేశారు· ఇక్కడ కూడా అట్లాగే తీసుకురండి· ఎందుకంటే ప్రైవేటు స్కూల్స్‌లో తెలుగు ఉండదు· ఇంగ్లీషు మీడియం కాన్వెంట్స్ ఉన్నాయి మన మంత్రిగారూ, అధికారులూ బాగా ఆలోచన చేసి కర్నాటక రాష్ట్రంలో ఉన్న విధంగానే మనకు కూడా మాతృభాషలో విద్యాబోధన జరిగేవిధంగా ఒక చట్టం తీసుకురండి·

ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో, కాన్వెంటులో విద్యార్థులు కె.జి.లకు కె.జి.లు బుక్స్ తీసుకెళ్తున్నారు. యశ్‌పాల్ కమిటీ వేశారు. ఇన్ని బరువుల పుస్తకాలు తీసుకెళ్లడం మంచిది కాదని వారు చెప్పారు. ఇంకా కొన్ని సిద్ధాంతాలను కూడా చెప్పారు. అయితే అవి మీ బడ్జెట్‌లో ఉండవు. మీ ప్రణాళికలో ఉండవు. చాలా ప్రైవేటు, ప్రభుత్వ ఎలిమెంటరీ స్కూల్స్‌లో పుస్తకాలబరువు తప్ప విద్యార్థులకు ఏమీ రావడం లేదు. అందుచేత మీరు యశ్‌పాల్ కమిటీ సిఫార్సులను ఒకసారి పరిశీలించి, దానిని ఏ మేరకు ఉపయోగించాలో ఆ మేరకు ఉపయోగించండి.

స్పోర్ట్స్: హైస్కూల్, యు.పి. స్కూల్ లెవెల్‌లో స్పోర్ట్స్ అధ్వాన్నంగా ఉన్నాయి. ఒక గ్రౌండ్ ఉండదు. పి.ఇ.టి. ఉండదు. రెండూ ఉంటే అక్కడ ఆడుకోవడానికి వసతులు ఉండవు. స్పోర్ట్స్ విషయంలో ప్రపంచంలోనే భారతదేశం వెనుకబడి ఉంది. కేంద్రప్రభుత్వం ఎన్ని కబుర్లు చెప్పినా, వాస్తవంగా స్పోర్ట్స్ విషయంలో ఆచరణలోకి వచ్చేసరికి ఒక గ్రైడెన్స్ లేదు. ఫండ్స్ లేవు. విద్యార్థులు పర్సనల్‌గా డెవలప్ కావాలంటే, స్పోర్ట్స్ చాలా అవసరం. స్పోర్ట్స్‌కు సంబంధించి తగిన వసతులు, టీచర్లు, నిధులను ప్రభుత్వం వెంటనే కల్పించాలి.

1985లో యు.పి. స్కూల్స్ హైస్కూల్స్‌గా అప్‌గ్రేడ్ అయ్యాయి. 1985 నుంచి అప్‌గ్రేడ్ అయిన స్కూల్స్‌లో పనిచేసే టీచర్లకు ఇంతవరకు సేలరీస్ ఇవ్వడంలేదు. హైస్కూల్ స్థాయి అయినప్పటినుంచి 5 సంవత్సరాలవరకు జీల్లా పరిషత్ జనరల్ ఫండ్స్‌నుంచి జీతాలు యివ్వాలి. 5 సంవత్సరాలు దాటితో గవర్నమెంట్ రెగ్యులర్ స్కేల్స్ ఇవ్వాలి. 1985 సంవి యు.పి.స్కూల్స్ నుంచి హైస్కూల్స్‌గా అప్‌గ్రేడ్ అయిన మా జీల్లాలో 10 స్కూల్స్ ఉన్నాయి. అందులో పనిచేసే 150 మంది జీతాలు లేకుండా ఇబ్బందిపడుతున్నారు. వాటిని పరిశీలించండి.

కంటింజెంట్ గ్రాంట్ 1993వ సంవత్సరంనుండి ఇప్పటివరకు ఒక్కపైసా కూడా ఇవ్వలేదు. సర్వెంట్స్, అటెండర్స్ ఇచ్చే చిన్నమొత్తాలు, చాక్‌పీసెస్ కొనడానికి కూడా వారిదగ్గర డబ్బులు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. 1992-93 కంటింజెంట్ గ్రాంటును రిలీజ్ చేయకుండా, బడ్జెట్‌లో ఆ విషయం చెప్పకుండా ఈనాడు మమ్మల్ని మీరు మోసం చేస్తున్నారు. కంటింజెంట్ గ్రాంటును రిలీజ్ చేయాలని, స్పోర్ట్స్‌ను అభివృద్ధి చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

స్టేట్‌లో మొత్తం జూనియర్ కళాశాలలు అన్నీ కలుపుకుని 1818 ఉన్నాయి; అందులో ప్రభుత్వానికి 427, ఎయిడెడ్ 210, కోఆపరేటివ్ 131, ఎటువంటి ఎయిడ్ లేకుండా 87 కాలేజీలు ఉన్నాయి; ఈ జూనియర్ కళాశాలలలో ఎడ్యుకేషన్ ఎందుకు వెనుకబడి ఉందంటే, కేంద్రప్రభుత్వం న్యూ ఎడ్యుకేషన్ పాలసీ అనే పేరుమీద అనుసరిస్తున్న విధానాలు, రాష్ట్రప్రభుత్వం కూడా ప్రైవేటు ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యతనివ్వడంవల్ల ఎడ్యుకేషన్

దెబ్బతింటోంది. అనాడు పి.వి. నరసింహారావుగారు ప్రధానమంత్రిగా ఉండగా మేము ఈ విధానాన్ని అపోజ్ చేశాం. రాజ్యాంగంలోని 45వ అధికరణంలో ఎడ్యుకేషన్ కంపల్సరీ అన్నాము. ఇప్పుడు ఎడ్యుకేషన్ ప్రైవేటుపరం చేస్తున్నారు. ఆ పర్యవసానం చూసినట్టయితే మొత్తం జూనియర్ కళాశాలలలో 2,000 లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే, 1500 పోస్టులు కొన్ని ప్రత్యేకించిన సబ్జక్టులలో లేరు. అందువల్ల ఎందరో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. వాటిని ఇంతవరకు ఫిలప్ చేయడంలేదు. ఎన్.పి.పి.ఎస్.సి. టెస్టులు పెడుతోంది. పాస్ అయిన 3 ఏళ్ల తరువాత కూడా ఫిలప్ చేయడం లేదు. ఆర్థిక సంక్షోభం అనే పేరుమీద గ్రాంట్చిన పోస్టులను కూడా ఫిలప్ చేయడం లేదు. కాలేజ్ లెవెల్లో సైన్సు కానీ, మ్యాథమెటిక్స్ కాని, ఎకనమిక్స్ కాని ఇటువంటి సబ్జక్టులలో లెక్చరర్లు లేక చాలా జూనియర్ కళాశాలలలో పిల్లలు గోళ్లు గిల్లుకుంటున్నారు. అరాచకమైన పద్ధతులలోకి పోతున్నారు. దానికి కారణం ప్రభుత్వ విధానమని స్పష్టమవుతోంది. అందుచేత జూనియర్ కాలేజీలలో పోస్టులను ఫిలప్ చేయాలి.

ఇంక డిగ్రీ కళాశాలలు మొత్తం 705 ఉన్నాయి· ప్రైవేటు కళాశాలలు 583, గవర్నమెంటు కళాశాలలు 167 ఉన్నాయి· ఈ కళాశాలలు మాస్టే, చాలా కళాశాలల్లో, చాలా సబ్జక్టులలో సైన్సు, మాథ్స్, ఎకనమిక్స్ వంటి సబ్జక్టులలో లెక్చరర్లు లేరు· ఈ లెక్చరర్ పోస్టులను వెంటనే ఫిలప్ చేయాలి· వేలాది పోస్టులను ఫిలప్ చేయకుండా పార్ట్టైమ్ లెక్చరర్లతో మీరు కాలేజీలను నడుపుతున్నారు· డిగ్రీ స్థాయిలో విద్య పటిష్టంగా ఉండాలంటే, ఈ పోస్టులను వెంటనే ఫిలప్ చేయండి· బడ్జట్లో తగిన కేటాయింపులు చూపకుండా విద్యాభివృద్ధి అవుతుందంటే నన్నే పరిస్థితులలో ఎవరూ లేరు· లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయకపోతే విద్య నడవదు· విద్యను ప్రైవేటీకరణ చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తోంది· విద్యను వ్యాపారంగా చేస్తున్నారు· కంప్యూటర్ కోర్సులవంటివి పెట్టి లక్షలాది రూపాయలను కలెక్ట్ చేస్తున్నారు· ప్రభుత్వమే కంప్యూటర్ కోర్సులు, ఇతర టెక్నికల్ కోర్సులవంటివి పెడితే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుంది· అట్లాకాకుండా ప్రైవేటువ్యక్తులు వ్యాపారంచేసే విధంగా ప్రభుత్వం ప్రైవేటీకరణను ఎంకరేజ్ చేస్తోంది· ఇది చాలా దారుణం· ఇప్పటికైనా ప్రభుత్వం ఈ ప్రైవేటీకరణను మానుకోకపోతే, ప్రభుత్వం అశించింది, రాజ్యాంగం అశించింది నెరవేరదు·

ఇంక పాలిటెక్నిక్ కాలేజీలు. టెక్నికల్ ఎడ్యుకేషన్ గురించి చెప్పాలంటే, 69 పాలిటెక్నిక్ కాలేజీల లెక్చరర్స్ స్ట్రయిక్ చేస్తున్నారు· వారి డిమాండు, వారి శాలరీస్ వారికి ఇవ్వాలని కోరుతున్నారు· న్యాయంగా వారికి ఇవ్వవలసిన శాలరీస్ ప్రభుత్వం వారికి ఇవ్వకపోవడంవల్ల 60 పాలిటెక్నిక్ కాలేజీల లెక్చరర్స్ స్ట్రయిక్ చేయడంవల్ల 40,000 మంది విద్యార్థులు బయటపడ్డారు· 1000 మంది టీచర్లు బయటపడి ఉన్నారు· ప్రభుత్వం యాక్షన్ తీసుకోలేదు· అందుచేత వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించాలి· ప్రైవేటు కాలేజీలలో ఫీజు కలెక్షన్కు మీరు యాక్ట్ తెస్తున్నారు· కాని వారికి పి.ఆర్.సి. స్కేల్స్ ఇవ్వాలని చట్టంలో క్లాజు లేకపోవడంవల్ల వారికి కేవలం నామినల్ స్కేల్స్ మాత్రమే

ఇస్తున్నారు· అందుచేత వారు చాలా ఆందోళన చెందుతున్నారు· ఎడ్యుకేషన్ బిల్లును అమెండ్ చేసి, వారు ఇచ్చే సూచనలను పరిగణనలోకి తీసుకొనడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలి· వారికి పి·ఆర్·సి· స్కేల్స్ ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించాలి· ఆ విధంగా చేసి, వారి స్థాయికును పెరమీంపజేయాలి· వారి సమస్యను పరిష్కరించకపోతే టెక్నికల్ కోర్సులు మూతపడతాయి·

ఇంజనీరింగ్‌కాలేజీలు: లాసెట్, ఎంసెట్, ఎడ్‌సెట్ ఏ పరీక్ష చూసినా, పేపర్ లీకేజీ లేకుండా ఏ సంవత్సరమూ సరీక్షలు జరగలేదు· ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ, ఏ మంత్రులున్నప్పటికీ, సీరియస్‌గా వీటిని ఎలా కంట్రోల్ చేయాలనే విషయాన్ని ఆలోచించడం లేదు· గత 10 సంవత్సరాలుగా నేను ఎం·ఎల్·ఎ·గా ఉన్నాను· ఎవరు విద్యామంత్రిగా ఉన్నప్పటికీ కూడా ఈ లీకేజెస్‌ను కంట్రోలు చేయడానికి నిర్దిష్టమైన ప్రోగ్రామ్ తయారు చేయకుండా, విద్యను ప్రైవేటు ట్యుటోరియల్· కాలేజీలకు అమ్ముకోడానికి ప్రయత్నిస్తున్నారు· ఈ లీకేజీలను అరికట్టాలి·

ఈనాడు విశ్వవిద్యాలయాలలో, డిగ్రీ కళాశాలలో చాలా అశాంతిగా ఉంది· ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరపరు· లెక్చరర్లలో గ్రూపులు, విద్యార్థులలో గ్రూపులు, దీనికి కారణమేమిటి? సమర్థవంతమైన అజమాయిషీ లేకపోవడమే· అవి అటానమస్ బాడీలు అయినప్పటికీ, మీ ఫైనాన్స్ సెక్రటరీ సిండికేట్‌లో ఉన్నారు· మీ మంత్రిద్వారా వారికి కంట్రోల్‌చేసి, ప్రతి సంవత్సరం ఎన్నికలు పెట్టి, వారి ఇబ్బందులను తీర్చి, వారి సమస్యలను పరిష్కరించండి· అటానమస్ బాడీ కాబట్టి మీరు ఫండ్స్ అలొకేట్ చేస్తున్నారు· వారు ఎంజాయ్ చేస్తున్నారు· యూనివర్సిటీ, డిగ్రీ కళాశాల స్థాయిలో విద్య చాలా అధ్వాన్నంగా ఉంది· దానిని అరికట్టాలంటే అవినీతి చోటు చేసుకోకుండా చూడాలంటే, ప్రభుత్వం సిన్సియర్‌గా ఆలోచించాలి·

5:20 సా· విశ్వవిద్యాలయాలలో విద్యను పటిష్టము చేసి, మంచి విద్యావకాశాలు కల్పించాలంటే మంత్రులు, కార్యదర్శులు చాలా సీరియస్‌గా ఆలోచించి వర్యలు తీసుకోవాలని కోరుతున్నాను· ఆపరేషన్ బ్లాక్‌బోర్డు (ఓ·బి·బి·) స్కీమ్ క్రింద కేంద్రప్రభుత్వం చేసింది· దీంట్లో ప్రతి పాఠశాలకి ఇద్దరు టీచర్లు ఉండాలని నిబంధన ఉన్నప్పటికీ, రాష్ట్రంలో ఎలిమెంటరీ స్కూల్‌లోనూ, అప్పర్ ప్రయిమరీ స్కూల్‌లోనూ టీచర్లు లేరు· స్కూల్ బిల్డింగ్స్ లేవు· ఈ విషయాలు బడ్జెటులో ప్రస్తావించలేదు· పాఠశాలలు భవన నిర్మాణం గురించి, టీచర్ల పోస్టుల గురించి, టీచర్లకు సంబంధించిన గ్రాంట్లగురించి, ఈ బడ్జెటులో కేటాయించకుండా టీచర్ల పోస్టులను మేము భర్తీ చేస్తామంటే ఎవరు నమ్ముతారు· నూతన విద్యావిధానం ప్రకారం విద్యను ప్రయివేటైజ్ చేయమని కేంద్రప్రభుత్వం చెపుతోంది· ఈ విద్యను ప్రయివేటైజ్ చేస్తే చాలా ప్రమాదకరమైన పరిస్థితులు ఎదురౌతాయి· ఈనాడు గ్రామీణ ప్రాంతాలలో పేద, వెనుకబడిన వర్గాల అల్పాదాయ వర్గాలు పూటలు చెల్లించి తమ పిల్లలను చదివించే పరిస్థితులలో వారు లేరు· వారికి కనీసం కాలేజీ లెవెల్ వరకైనా

ఖచ్చితంగా ప్రభుత్వం నిర్ణయను ఫ్రీహ్యాండ్ ఇస్తే ఇంకా విద్యాభివృద్ధి చెందుతుంది· ఈనాడు రాష్ట్రంలో విద్యారంగం అభివృద్ధి చెందాలంటే, విద్యారంగాన్ని ప్రయివేటైజ్ చేయాలన్న ఆలోచనను మానుకోవాలి· నూతన విద్యావిధాన పాలసీని విరమించుకోవాలి· ప్రభుత్వం అన్ని కాలేజీలను నడపాలి· విద్యాభివృద్ధి విషయమ్మై వేసిన కమీషన్స్ చెప్పిన సూచనలను పరిగణనలోకి తీసుకోవాలి· విద్యారంగం అభివృద్ధి లోటుపాట్లు లేకుండా సరైన స్క్రిప్చర్ అమలుచేయడానికి రాధాకృష్ణ కమీషన్ వేసిన సూచనలను పాటించాలి· వాటికి బడ్జెటులో కేటాయింపులు చేయాలి కాని ఈ బడ్జెటులో కేటాయించిన కేటాయింపులు చూస్తే అవి కితభత్యాలకే సరిపోతాయి· కొత్త కోర్సులు వచ్చే అవకాశం కనిపించడం లేదు· అవి రావాలంటే బడ్జెటులో కేటాయింపులు చేయాలి· కాని చేయలేదు· ప్రభుత్వం కొత్త కాలేజీలను, జూనియర్ కాలేజీలను ఏర్పాటుచేయాలి· సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయి· ఇవి సాంఘిక సంక్షేమశాఖకి అనుబంధంగా ఉండడంవల్ల సరిగా పనిచేయడం లేదు· ఆరు సంవత్సరాల క్రితం విద్యార్థులకు అందజేయు ఫుడ్‌బేట్స్ ఏవైతే ఉన్నాయో నేడు అవే ఉన్నాయి· కాబట్టి ఇప్పుడు ఉన్న ధరలను ఆధారంగా చేసుకొని డబ్బు కేటాయించాలని కోరుతున్నాను· విద్యార్థులకు అందజేయు స్కాలర్‌షిప్ పెంచండి·

గత సంవత్సరంకంటే ఈ సంవత్సరం బడ్జెటులో కేటాయింపులు ఎక్కువ చేశారని మీరు అనుకొంటున్నారు· అది తప్పు· పెరిగిన 10 శాతం ద్రవ్యోల్బణంరేటు ప్రకారమే పెంచారని తెలియజేస్తున్నాను· మీరు అదనంగా కేటాయించింది ఏమీ లేదు· కేవలం కబుర్లు చెప్పడం తప్ప, విద్యారంగాన్ని అభివృద్ధి చేసే దృష్టి, సీరియస్‌నెస్ ప్రభుత్వానికి లేదని తెలియజేస్తున్నాను·

విద్యారంగాన్ని అభివృద్ధి చేయడానికి కేంద్రప్రభుత్వంనుంచి రావలసిన పథకాలను తెచ్చి ఉపయోగించుకోండి· ఉన్న లోపాలను సరిదిద్ది ఖచ్చితంగా విద్యాభివృద్ధికి ప్రయత్నాలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూనాను·

శ్రీ టీ· రామమోహన్(గన్నవరం):- అధ్యక్షా, విద్యావిధానం మన జీవితానికి మూలకందం లాంటిది· ఒక మొక్కకు దుంప ఎట్లా ఆధారమో విద్య కూడా మన దేశాభివృద్ధికి ప్రగతికి మూలకందంగా పనిచేస్తుంది· మన నాగరికత, ప్రాచీన కాలంనుంచి వస్తున్న సంస్కృతి ఈనాటి పరిస్థితులతో కలిసి కొత్త విధానంగా రూపొందించినదే· విద్యా విధానం· అలాంటి విద్య ఈనాడు అశ్రద్ధకు గురౌతోందనిపిస్తోంది· దానికి కారణాలు అనేకం· ప్రత్యేకమ్మైన కారణం మన ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా ఉండడమే· ఈ రోజు తల్లిదండ్రుల మనస్తత్వంలో మార్పులు తీసుకురావల్సిన అవసరం ఉంది· కుటుంబం కోసం పోషణ ఏదో 10 రూపాయలు వస్తాయి కదా అని పిల్లలను పనులకు పంపితే వారి జీవితాలు అన్యాయమ్మైపోతాయి· ఈ విషయమ్మై ప్రభుత్వం తల్లిదండ్రుల మనస్సు మార్పుటకు తగిన చర్యలు తీసుకోవాలి· ప్రతి బిడ్డ చదివి ఇంజనీర్, డాక్టర్, ఐ·ఎ·ఎస్· కావాలనో అనుకోకుండా తన కాళ్లమీద తాను నిలబడగలిగేలా, తాను వేసే ప్రతి అడుగు మంచా, చెడా అని తెలుసుకొనేలా ప్రభుత్వం నిర్బంధముగానైనా నేర్పాల్సిన అవసరం ఉంది· ఈ విషయమ్మై ప్రభుత్వం కృషిచేయాలి· ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిడ్ డే మీల్ పథకం సరిగా కొనసాగడం లేదు· దానికి అనేకరకాలైన ఆర్థికపరమ్మైన ఇబ్బందులే కాకుండా అది

అమలుపరిచే విధానంలోకూడా ఇబ్బందులు ఉన్నాయి· ఈ మిడ్ డే మీల్స్ పథకంలో కోడిగుడ్డును ఇచ్చే విధంగా చేస్తే దీనివల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి· కోడిగుడ్డు సంపూర్ణమైన ఆహారం· దీనిని విద్యార్థులు ఎంతో ఇష్టపడతారు కూడా· దీనివల్ల పౌల్ట్రీ పరిశ్రమను కూడా అభివృద్ధిపరచినవారం అవుతాము·

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)·

గతంలో పాఠశాలలు నెలకొల్పడానికి రైతులు, ధనికులు ముందుకు వచ్చి డొనేషన్స్ ఇచ్చి ఆయా గ్రామాలలో పాఠశాలలు ఏర్పాటు చేసేవారు· కానీ నేడు ఎవరూ డొనేషన్స్ ఇవ్వడం లేదు· ఈ రోజు విద్య వ్యాపారంగా మారింది· పాఠశాలలలో మినిమం ఫర్నిచర్ కూడా లేకుండా ఉన్నాయి· బిల్డింగ్స్ కూడా చాలా చోట్ల లేవు· చెట్లక్రిందే చదువుకొంటూ, పరీక్షలు వ్రాస్తున్నారు· బాలికలు కూడా క్రింద కూర్చొనే చదువుతున్నారు· పాఠశాలలలో చాక్‌పీస్‌లు కొనుగోలు చేసే పరిస్థితులు కూడా లేవు· పాఠశాలయొక్క సెట్రింగ్స్‌ని బట్టి మేన్‌టెనెన్స్‌కి ప్రభుత్వం డబ్బు కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అలాగే ఎగ్జామినేషన్స్ విషయంలో కూడా అనేక మార్పులు తీసుకురావాలి· ఏడవ తరగతి, పదవ తరగతిలలోనే కామన్ పరీక్షలు నిర్వహించడంవల్ల మీగతా క్లాస్‌లలో విద్యార్థులు కాలక్షేపం కోసం పాఠశాలకు వెళ్లడం జరుగుతోంది· తల్లిదండ్రులు కూడా ఈ సంవత్సరం కామన్ పరీక్ష లేదు అన్న ఉద్దేశ్యంతో శ్రద్ధ చూపించడం లేదు· దీనివ్ల పునాది కోరపడుతోంది·

5·30 సా· ఒకేసారిగా పదవ తరగతిలో పరీక్షలు పెట్టేసరికి అనేకమంది డ్రాప్‌అవుట్ అవుతున్నారు· ఫెయిల్ అయినవాళ్లను కొనసాగించలేకపోతున్నారు· ప్రతి క్లాసులోనూ పరీక్షలు పెట్టి పాస్ అయినవాళ్లను మాత్రమే తరువాతి క్లాసులోకి పంపించే విధానం ప్రవేశపెట్టాలి·

విద్యార్థులలో పాలిటిక్స్ ప్రవేశించకుండా వుండాలంటే ఎలక్షన్ను లేకుండా ఒక చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉంది· ప్రతి సంవత్సరం ఎలక్షన్లుకోసం ఖర్చుపెట్టి చదువులో వెనకబడిపోయేవారిని ఎందరినో చూస్తున్నాం· గత పది సంవత్సరాల నుండి ఎలక్షన్లు లేకపోవడంవల్ల, సమ్మెలు లేకపోవడంవల్ల విద్యార్థులు ఎక్కువ సమయాన్ని చదువుకోసం వెచ్చించగలుగుతున్నారు· ఈ సంవత్సరం ఎలక్షన్లు జరుగుతాయని కొందరు చెబుతున్నారు· విద్యార్థి దశలో ఎలక్షన్లకు బ్యాన్ చేయాలి·

ఈ రోజు స్పోర్ట్స్ విషయానికి వస్తే, మన ఆర్థికపరిస్థితిలాగానే నిరాశాజనకంగా వుంది· ఒక వాలీబాల్‌లో గాలిపోతే, తిరిగి గాలికొట్టడానికి కూడా పరికరాలు లేవు· ఈ క్రీడలు జీవితంలోఅంతర్భాగం కావాలి· స్పోర్ట్స్ అంటే ఏదో నేషనల్ ప్లేయర్స్ కావడంకోసం మాత్రమే కాదు· కనీసం గేమ్స్ ఆడడంవలన విద్యార్థులలో క్రీడాస్ఫూర్తి వృద్ధిచెందాలి· అది లేకపోవడంవల్ల ఈనాడు కులమత విద్వేషాలు ఏర్పడుతున్నాయి· ప్రతి విద్యార్థి జీవితంలో చదువుతోబాటు క్రీడలు కూడా అంతర్భాగం కావాలి·

స్కూల్సులో ఈనాడు ఒక నైట్‌వాచ్‌మన్ రిక్రూర్ అయితే తర్వాత ఆ పోస్టును భర్తీ చేయడంలేదు· అందువల్ల కాపలా లేక స్కూళ్లలో ఆస్తులు దొంగలపాలవుతున్నాయి, · కొన్నిచోట్ల

టీచర్సు వంతులవారీగా కాపలా కాసుకుంటున్నారు· బల్బులను పొయ్యిలో పుల్లలుగా విరిచి వాడుకుంటున్నారు· కాబట్టి స్వెటర్‌మన్, అటెండరు వంటి పోస్టులను వెంటనే భర్తీ చేసి స్కూల్సుయొక్క ఆస్తులను కాపాడాలని కోరుతున్నాను·

స్కూల్సులో టీచింగు, నాన్ టీచింగుస్టాఫ్ వుంటారు· నాన్‌టీచింగ్‌స్టాఫ్ రిట్సెరు అయితే వారికి రావాల్సిన బకాయిలు రానందువల్ల యిబ్బందులకు గురవుతున్నారు· మరణానంతరం యివి అంది వారు అన్యాయానికి గురవుతున్నారు·

టీచర్సుకు ఎలక్షను డ్యూటీలు, కొత్త కార్యక్రమాలేవైనా వస్తే అవి – ఇలాంటి అదర్ యాక్టివిటీస్ అప్పగించడంవల్ల వారి వర్కింగ్ అవర్సు దెబ్బతింటున్నాయి· విద్యార్థులమీద వారు కాన్‌సంట్రేషను చేయలేకపోతున్నారు· ఇది చాలా ప్రధానాంశంగా భావించి, విద్యా విధానం భావితరాలవారికి ఆదర్శంగా వుండేలా ఒక చక్కని విధానం రూపొందించాలని కోరుతున్నాను·

శ్రీ రెడ్డి సత్యనారాయణ:– అధ్యక్షా, విద్యాశాఖ డిమాండుమీద నాకు మాట్లాడే అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు· డిమాండును పూర్తిగా బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను· మిత్రులు చెప్పినట్లు ఏ దేశం అభివృద్ధి చెందాలన్నా, ఏ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా అది వారి విద్యాశాతం మీద ఆధారపడి ఉంటుంది· ఇందులో అనుమానం లేదు· అటువంటి విద్య గురించి మొట్టమొదటిసారి డా॰ అంబేద్కర్‌గారు చాలా స్పష్టంగా చెప్పారు· 6 నుంచి 8 సంవత్సరాల వరకూ విద్యను నిర్బంధం చేయాలని రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరచారు· కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం అనేక సంవత్సరాలుగా నిర్లక్ష్య వైఖరితో వుండటంవల్ల ఈనాడు కేవలం 40 నుంచి 44 శాతం మాత్రమే అక్షరాస్యత వున్నది· ఇప్పటికైనా సరే, కొన్ని మార్పులు చేయగలిగితే, భవిష్యత్తు బంగారుబాట కాగలదు· గతంలో చేసిన పొరబాట్లను విమర్శించకుంటూపోతే భవిష్యత్తు ఆశాజనకంగా ఉండదు· అనేక కమిటీలు వేశారు· బేసిక్ ఎడ్యుకేషన్ గురించి, కొఠారి కమీషను వేసి విద్యావిధానంపైన అవగాహనకోసం ప్రయత్నం జరిగింది· కాని సైంటిఫిక్ యాటిట్యూడ్ లేదు· ప్రస్తుత పరిస్థితులలో విద్య పూర్తిఅయినాక ఉద్యోగాలు యిచ్చే పరిస్థితి లేదు· ఎలక్షన్సులో పబ్లం గడుపుకోడానికి వీలో చెబుతాము· కంప్యూటరు, ఎలక్ట్రానిక్సు యుగంలో వృత్తివిద్యకు సైంటిఫిక్ యాటిట్యూడ్‌తో కార్యక్రమాలు తీసుకోవాలి· ప్రభుత్వానికి శ్రమ అయినప్పటికీ ఎక్కువ కాలేజీలు కేటాయిస్తే మంచిది· చిత్తశుద్ధితో, సీరియస్‌నెస్‌తో ముఖ్యమంత్రిగారు కార్యక్రమాలు చేపడుతున్నందుకు ధన్యవాదాలు· 30వేల టీచర్ల పోస్టులు భర్తీ గురించి వారు తీసుకున్న నిర్ణయం శ్లాఘనీయం· నేను 30 సంవత్సరాలు ఉపాధ్యాయుడుగా పనిచేశాను· గత 15 సంవత్సరాలుగా రాజకీయాలలో ఉన్నాను· ఒక్కసారిగా యింత పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులను తీసుకున్న సందర్భాలు గతంలో ఎన్నడూ లేవు· అందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను·

ఆపరేషన్ బ్లాక్‌బోర్డు పథకం క్రింద 24,711 గదులు నిర్మాణం చేపట్టారు. అయినా ఇంకా వీటి అవసరం ఉంది. అనేక పాఠశాలలు చెట్లక్రింద, పాడైపోయి మరమ్మత్తుకు నోచుకోని భవనాలలో వున్నాయి. వీటి విషయంలో తగు శ్రద్ధ తీసుకోవాలి. గత సంవత్సరం రమారమి 42,887 పాఠశాలలకు బోధన ఉపకరణాలు సప్లయి చేశారు. చాలా సంతోషం. పరికరాలు లేకపోతే సరైన బోధను ఉండదు. ఆ రకంగా వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు. 2వ తరగతి నుంచి 10వ తరగతి వరకూ పాఠ్యపుస్తకాలు అందజేశారు. సంతోషం. అయితే 1వ తరగతి పుస్తకాలు మాత్రం యింకా అందలేదు. మొన్ననే డైరెక్టరేటులో భోగట్టా చేశాను. సబ్‌స్టాండర్డు పేపరు యివ్వడంవల్ల, మార్చువేయడంవల్ల ఆలస్యం జరిగిందన్నారు. 1వ తరగతి విద్యార్థి దశలో ముఖ్యమైన సంవత్సరం. ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని, భవిష్యత్తులో యిటువంటి ఆలస్యం జరగకుండా చూడాలని కోరుతున్నాను. డ్రాప్‌అవుట్స్ ఎక్కువ వున్నాయి. పేదవాళ్ల వల్ల యిపి ఉన్నాయి. 80 శాతం హాజరువుంటే వారికి 3 కేజీల బియ్యం ఉచితంగా యిచ్చేటట్లు యిటీవల చేశారు. దీనివల్ల అటెండెన్సు 10 నుంచి 20 శాతం పెరిగింది. ఈ 3 కేజీల బియ్యం పేదవాళ్లకు ఈ విధంగా పంచితే కొంతవరకూ ఈ డ్రాప్ అవుట్స్‌ను నిర్మూలించుకోవచ్చును. అయితే పూర్తిగా మాత్రం నిరోధించలేము. అలాగే వచ్చే 4 సంవత్సరాలలో మంచినీటి పథకం కోసం రూ.43.29 కోట్లు పెట్టారు. అది చాలా అవసరం. గౌరవ ముఖ్యమంత్రిగారు పాఠశాలలో మొక్కలను పెంచే కార్యక్రమం కూడ ప్రారంభించారు. ఈ విధంగా విద్యార్థులు పనిచేసే విధానం మంచిది. దీనివల్ల వాతావరణ పరిరక్షణ కూడా జరుగుతుంది. ఈ మంచి కార్యక్రమం చేపట్టినందుకు ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు. ప్రైమరీ పాఠశాలల్లో రూ.1.44 కోట్లతో మంచినీటి పథకం చేపట్టారు. అప్పర్‌ప్రైమరీ స్కూళ్లలో రూ.3.91 కోట్లు కేటాయించారు. పాఠశాలల్లో టాయిలెట్సు ముఖ్యంగా చేపట్టాలి. ముఖ్యంగా బాలికలకు ఈ టాయిలెట్సు లేకపోవడం చాలా యిబ్బందికరంగా వుంటుంది. వయసు వచ్చిన బాలికలను పాఠశాలలకు పంపుతున్నారు. ఈ యిబ్బందిని తొలగించడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు ధన్యవాదాలు. జిల్లాలలో ప్రైమరీ ఎడ్యుకేషను పోస్టాఫీసు పెట్టారు. 23 జిల్లాలలో పెట్టాల్సిన అవసరం ఉంది. కేవలం యిది 5 జిల్లాలకు మాత్రమే పరిమితం కారాదు. కేంద్రప్రభుత్వంతో సంప్రదించి, బడ్జెటును పెంచి ప్రతి జిల్లాలో ఈ కార్యక్రమం చేపట్టాలి.

5.40 సా.

అనియత విద్య కాని వయోజన విద్య కాని వచ్చే 4 సంవత్సరాలలో నూరుశాతం కాకపోయినా ఈ యొక్క కార్యక్రమాలు కొంత శాతాన్ని అయినా పెంచడానికి కృషిచేయాలని సవినయంగా మనవిచేస్తున్నాను. ప్రభుత్వం ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల భవనాలు కట్టించడానికి 10, 12 లక్షల రూపాయలు కేటాయించారు. విడి విడిగా బోధన చేయడంవలన కొంతవరకు స్టాండర్డు పెంచడానికి అవకాశం ఉంది. విద్యావిధానంలో సైంటిఫిక్ యాటిట్యూడ్ మనకి రావాలి. బ్రిటిష్ పరిపాలనలో మెకాలిన్ అనేటటువంటి ఆయన కేవలం గుమాస్తాలుగా తయారుచేయడానికి ఉపయోగపడే విద్యా విధానం ఏర్పాటుచేయడం జరిగింది. నాటినుంచి నేటివరకు ప్రభుత్వాలు ఎన్ని మారినా అదే

పోకడలో ఉన్నది· కేవలం వృత్తివిద్యకే పనికివచ్చే విద్యావిధానం ఉన్నది· భవిష్యత్తులో ఉద్యోగాలు వచ్చేటటువంటి పరిస్థితి లేదు· ఇప్పుడు అంతా ఎలక్ట్రానిక్, కంప్యూటర్ యుగంలో ఉన్నాము· 10 మంది చేసే పని ఇప్పుడు ఒక్కరే చేస్తున్నారు· మనం ప్రాక్టికల్‌గా చూసినట్లయితే ఇప్పుడు ఎవరైనా చనిపోతే వాళ్ల కొడుకుకు ఉద్యోగం ఇవ్వమని చెప్పే పరిస్థితి ఉన్నది· వెయిటింగ్ లిస్టు అలాగే ఉండిపోతున్నది· వృత్తి విద్యకు ప్రాముఖ్యత ఇవ్వాలని కోరుతున్నాను· రకరకాల మేనేజ్‌మెంటులు ఉన్నాయి· మండలం, జిల్లాపరిషత్తులు, కార్పొరేషన్, మునిసిపాలిటీలు, ఐటీడిఎలు ఇవి అన్నీ ఒకే గొడుగు క్రిందకు తీసుకురావాలని అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్·టి· రామారావుగారు కృషిచేశారు· అప్పుడు ప్రభుత్వం మారడంలో చేయలేని పరిస్థితి ఏర్పడింది· ఇప్పటికైన కేవలం ఒకే మేనేజ్‌మెంట్ క్రింద ఉండాలి తప్ప వివిధ మేనేజ్‌మెంటుల క్రింద ఉండడం మంచిది కాదు· పరీక్షా విధానం లేకపోవడంవలన ఉపాధ్యాయులు పాఠాలు చెప్పరు· ఇది మనందరికి తెలిసిన నగ్నసత్యం· ఇప్పటికైనా దీనిని మార్చివేసి పరీక్షా విధానాన్ని పునరుద్ధరణ చేయవలసిన అవసరం ఉన్నది· ప్రైవేటు స్కూల్సును మనం ప్రోత్సహించిన వాళ్లము అవుతున్నాము· వాళ్లు వారం వారం వ్రాతపరీక్షా, నోటి పరీక్షా పెడుతూ ఉంటారు· మనం 7వ తరగతికి మామూలు పరీక్ష, 10వ తరగతికి డైరక్టుగా పెడుతున్నాము· దీనివలన విద్యార్థులు చదవడం లేదు· ఇది మనందరికి తెలిసినవిషయం· విద్యావిధానంలో వెంటనే మార్పులు తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉన్నది· ఇక ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడానికి కొన్ని నెలలు పడుతున్నది· మనకు ఎన్ని ఖాళీలు ఉన్నాయో అంతవరకే ఉపాధ్యాయులను ఎన్నిక చేసుకొంటున్నాము· ఈ లోపల రిటైరు కావడమో చనిపోవడమో జరుగుతున్నది కాబట్టి ఎక్కువగా ఉపాధ్యాయులను ఎంపిక చేసుకొని ఉంచడం ఎంతైనా అవసరం· వెయిటింగ్ లిస్టు ఒక సంవత్సరానికో రెండు సంవత్సరాలకో సరిపోను తయారుచేసుకొని అవసరం అయితే రూల్సును కూడా మార్పు చేసుకొంటే మంచిదని మనవిచేస్తున్నాను· ఎక్కడ కూడా ఆటస్థలాలు ఉన్న పరిస్థితి కనపడడం లేదు· దానికి కావలసిన పరికరాలు ఇచ్చేటటువంటిన పరిస్థితి కూడా ప్రభుత్వం వద్దలేదు· నేషనల్, ఇంటర్‌నేషనల్ స్థాయికి వెళ్లే పరిస్థితినలో లేము· నేను స్థానికంగా ఇక్కడ ఉన్న స్టేడియంకు వెళుతూ ఉంటాను· అక్కడ వాళ్లకి సరైన ప్రోత్సాహం లేదు· ఏమైనా వాళ్లకి ఆటవస్తువులు ఇస్తూ ప్రోత్సహించాలి· యూత్ కేవలం ఇండోర్ గేమ్సుకే పోతారు· (ఇండోర్ గేమ్ అంటే పేకాట) స్కూల్సులో కాని కాలేజీలలో కాని ఔట్‌డోర్ గేమ్స్ ప్రోత్సహించకపోతే ఇండోర్‌గేమ్‌కే ప్రోత్సహించినవారం అవుతాము· వాళ్ల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి· ఉపాధ్యాయ శిక్షణ లేకపోయిన, 5,10 వేల రూపాయలు ఖర్చుపెట్టిన శిక్షణ పొందినట్లు అన్నామల్లై యూనివర్సిటీనుంచే మరి ఎక్కడనుంచో సర్టిఫికెటు తెచ్చుకొంటున్నారు· వాళ్లకు సబ్జెక్టు రాదు· ఉపాధ్యాయ శిక్షణకోసం ఎక్కువగా ఖర్చు పెట్టుకోవలసిన పరిస్థితి ఉన్నది· ఈ విద్యను రాష్ట్రప్రభుత్వం నడుపుతుందనే నమ్మకంలేదు· కేంద్రప్రభుత్వ సహాయం కూడా తీసుకోవలసిన అవసరం ఉన్నది· ఏమైనప్పటికి ఇంకా ఎక్కువ శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉన్నది· అనీయత విద్య నాన్‌ఫార్మల్ ఎడ్యుకేషన్, వయోజన ఎడ్యుకేషన్ చూసినట్లయితే కాలేజీలు పెట్టుకొనే పరిస్థితి

ఉన్నా పోస్టులు భర్తీ చేసుకోలేని పరిస్థితి ఉన్నది వేకెన్సీ పోస్టులు కొనసాగుతున్నాయి· దానివలన ఫలితాలు కుంటుపడిపోతున్నాయి· ముఖ్యమంత్రిగారు చెప్పే 4 సంవత్సరాలలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి· వనరులను పెంచుకోవాలని కోరుతున్నాను· లోటుపాట్లను ఎప్పటికప్పుడు తెలుసుకోడానికి విద్యార్థులతోను కమిటీ పెట్టి ఎప్పటికప్పుడు రెవ్యూ చేసుకొంటూ పోవాలి· కేవలం బడ్జెటులో ఏదో మాట్లాడుకొంటాము· విమర్శిస్తాము· లేకపోతే అభినందిస్తాము· తరువాత అలుసే ఉండదు· ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంటుంది· విద్యావిధానంలో మార్పులు తీసుకురావలసిన అవసరం ఉన్నది· పరిశీలించుటగా మేధావులతోను, తల్లిదండ్రులతోను కలిపి ఒక సంస్థను ఏర్పాటు చేయాలి అని నేను వ్యక్తిగతంగా అనుకొంటున్నాను· నాన్ అఫీషియల్స్ క్రింద విద్యావిధానం ఉంటే పాడై పోతుందని నేను అభిప్రాయపడుతున్నాను· కారణం మనకు తెలుసు· మండలాల్లో కాని, జిల్లా పరిషత్తులోకాని మునిసిపాలిటీలు కాని, అక్కడ ఉపాధ్యాయులు ఏదో ఒక పార్టీ వెనుక తిరుగుతూ ఉంటారు· వాళ్ళు స్కూల్సుకు వెళ్ళకపోయినా ఫర్వాలేదు· వాళ్ళను రాజకీయంగా మనం ప్రోత్సహిస్తున్నాము· ఉపాధ్యాయులు ఎలక్షన్సులో సహాయం చేశామనో, వ్యతిరేకించామనో వాళ్ళు విద్యాబోధన చేయడంలేదు· మామూలుగా ఈ యొక్క నాన్ అఫీషియల్సుకు సంబంధం లేకుండా వాళ్ళకి సర్వీసటువంటి సూపర్‌విజన్ ఉండి, విద్యా విధానంలో పరీక్షలు పెట్టినట్టయితే : కొంతవరకు బాగుంటుందని నేను అనుకొంటున్నాను· ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ ని· కృష్ణయాదవ్:– అధ్యక్ష, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఏవిధంగా ఉన్నా పల్లె, గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక విద్య అందించాలనే ఉద్దేశ్యంతో ప్రయత్నం చేస్తున్నటువంటిది మనకు స్పష్టంగా కనిపిస్తున్నది· దీనిపైన ముందుగా ప్రతాపరెడ్డిగారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం బడ్జెటులో ఏమీ కేటాయించలేదు ప్రతిదానికి తక్కువ కేటాయించారనే విషయాన్ని ప్రస్తావన చేశారు· 1994లో వున్నటువంటి అప్పటి ముఖ్యమంత్రిగారు ఎన్నికలు వస్తున్నాయని చెప్పి పాఠశాలలకు శంకుస్థాపన చేశారు· బడ్జెటులో డబ్బులు కేటాయించకుండా హడావుడిగా జిల్లాలలో వివిధ పాఠశాలలకు ఫౌండేషన్ వేయడం కూడా జరిగింది· అయితే రెండు విషయాలు చెపుతాను···

3·50 సా·	(ఇంటరప్షన్స్)
5·50 సా·	ఈరోజు స్వాతంత్ర్యం వచ్చి ఇంతకాలం అయినప్పటికి చాలా బాధాకరమైన విషయం ఏమిటంటే ఇంకా విద్యను క్రిందిస్థాయివరకు తీసుకువెళ్ళలేదని నేను అభిప్రాయపడుతున్నాను· ఉన్నటువంటి ప్రాథమికవిద్య పాఠశాలల్లో చూస్తున్నటువంటి పరిస్థితి ఏవిధంగా ఉందంటే చాలా బాధాకరమైన విషయాలు కూడా అక్కడక్కడ చూస్తున్నాము· ఈ రోజు అర్బన్ ఏరియాస్‌లో, పట్టణనగరాలలో ఎవరి కుటుంబాల పిల్లలు అయినాగాని మంచిగా చదువుకోవాలి· చదువు నేర్పించాలి· మా పిల్లలకు భవిష్యత్తు బాగా ఉండాలనే కోరుకుంటారు· కాని ఈ ప్రభుత్వ పాఠశాలలకు అర్బన్ ఏరియాస్‌లో ఉండేటటువంటి వాటికి పిల్లలను పంపించడం లేదనేటటువంటిది కూడా మనము చూస్తున్నాము· అదేవిధంగా ఈ పట్ట

నగరాలలో మాస్తే మొన్న ప్రజలవద్దకు పాలన అనేటటువంటి కార్యక్రమంలో అధికారుల వెంబడి స్కూల్స్‌కి వెడితే ఇక్కడ సి·డి·ఆర్· హాస్పిటల్ దగ్గర హైమాయత్‌నగర్ సెంటర్‌లో ఒక స్కూలు ఉంది· దాని ముందర తెలుగు మీడియం స్కూలు ఒక దగ్గరే హైస్కూలు ఒక దగ్గరే ప్రైమరీ స్కూలు, ఆ భవనంలో లోపలికి వెడితే వారు ఏ విధంగా చదువు కొంటున్నారో అర్థం కావడం లేదు· అంటే ఇవన్నీ కూడా ఒక సంవత్సరంలోనే జరిగేటటువంటివి కావని మనము క్లియర్‌గా అర్థం చేసుకోవాలి· ఈ రోజు వాటిని అన్నిటిని ఏ విధంగా సరిదిద్దాలి అనేటటువంటి ప్రయత్నం చేయాలనే నేను భావిస్తున్నాను· ఈ బడ్జెట్‌లో కేటాయించిన డబ్బులు ఏవయితే ఉన్నాయో ఆ ప్రయత్నములో ఉన్నదనే విషయాన్ని నేను ఈ సందర్భముగా తెలియజేస్తున్నాను· అయితే ఈ రాష్ట్రములో ఉండేటటువంటి ప్రాథమిక విద్య పాఠశాలల్లో ఉండేటటువంటి సౌకర్యాలలో చిన్నచిన్న విషయాలకు వస్తే అక్కడ ఉండేటటువంటి హెడ్‌మాస్టర్ కానివ్వండి· ఉపాధ్యాయులు కానివ్వండి వారికి ఉండేటటువంటి పరిధిలో there is no accountability. అనేటటువంటిది కూడా మనము మాస్తున్నాము· ఎకౌంటబిలిటీ అనేటటువంటిది పెట్టవలసిన అవసరం ఉందని నేను అభిప్రాయపడుతున్నాను· ఎకౌంటబిలిటీ అంటే ఎక్కువమంది పేరెంట్స్ తమ పిల్లలను ప్రైవేట్ స్కూల్స్‌కి, ఇంగ్లీష్ మీడియం స్కూల్స్‌కి పంపించడం మాస్తున్నాము· ఈ రోజు శాసనసభలో ఉండేటటువంటి శాసనసభ్యుల పిల్లలు కూడా ప్రైవేటు స్కూల్స్‌లోనే చదువుతున్నారన్న అభిప్రాయం నాకు ఉంది· అయితే ఈ గవర్నమెంటు స్కూల్స్‌కి ఎందుకు పంపించడం లేదో ఒక విధంగాన ఆలోచించవలసిన అవసరం ఎంతయినా ఉందని చెప్పి మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను· అయితే ఆ స్కూల్స్‌లో సరయినటువంటి సౌకర్యాలు కల్పించవలసిన అవసరం ఈరోజు ఎంతయినా ఉందని నేను అభిప్రాయపడుతున్నాను· అంటే కనీసం మంచినీరు, సానిటేషన్ – అక్కడ ఉండేటటువంటి మెయిన్‌టినెన్స్‌కు తప్పకుండా మీరు ఇచ్చేటటువంటి రు·5 వేలు సరిపోదనేటటువంటిది· నేను అభిప్రాయపడుతున్నాను· జిల్లాకు కేటాయించేటటువంటి రు·50వేలు సరిపోదనేటటువంటిది నేను అభిప్రాయపడుతున్నాను· అయితే ఈ రాష్ట్రములో ఉన్నటువంటి మూడు విధాల స్కూల్స్ (1) పంచాయతీరాజ్ స్కూల్స్(2) మునిసిపాలిటీ స్కూల్స్(3) విద్యాశాఖన స్కూల్స్· అంటే కొన్ని కొన్ని ప్రాంతాలకు వెళ్లినప్పుడు మున్సిపల్ స్కూల్స్ ఉన్నాయి· కొన్ని ప్రాంతాలకు వెళ్లినప్పుడు పంచాయతీరాజ్ స్కూల్స ఉన్నాయి· కొన్ని ప్రాంతాలకు వెళ్లినప్పుడు విద్యాశాఖకు సంబంధించినటువంటి స్కూల్స్ ఉన్నవన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను· అయితే మనకు ఉండేటటువంటి డెప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ కాని, డి·ఇ·వో·లు కాని వారి పరిధిలో ఉండేటటువంటి స్కూల్స్, ప్రైవేటు స్కూల్స్ కాని, ప్రభుత్వ స్కూల్స్ కాని వారి పరిధిలో ఎక్కువగా స్కూల్స్ ఉండడంవలన వారు సరయినటువంటి సమయములో తనిఖీ చేయలేనటువంటి పరిస్థితి కూడా ఉందని చెప్పి ఈ సందర్భముగా తెలియజేస్తున్నాను· ఈ స్కూల్స్‌లో మీరు ఇచ్చేటటువంటి ఏడ్నెనా ట్రైయినింగ్ ప్రోగ్రామ్స్ కాని, మీరు గతములో స్కూల్స్‌లో వి·సి·ఆర్·లు పెట్టి, కలర్ టివీలు పెట్టి ప్రాథమిక విద్యలో విజుయల్ ఎడ్యుకేషన్ ఇవ్వాలనేటటువంటి దానికి గతములో అవన్నీ శాంక్షన్ చేసినవి ఆ స్కూల్స్‌లో ఉన్నాయి· అక్కడ మాస్తే అక్కడక్కడ కొన్ని ప్రాంతాలలో ఈ ఎడ్యుకేషన్ ఇవ్వడంలేదనేది క్లియర్‌గా మాస్తున్నాము· దీనికి కారణం

ఒకటే· ఎలక్ట్రిసిటీ లేకపోవడంవలన, విజుయల్ ఎడ్యుకేషన్ మనము అందించలేకపోతున్నాము· అనేటటువంటిది మనము గమనిస్తున్నాము· వీ·సి·ఆర్·లు కాని, కలర్ టీవీలు కాని, అదే విధంగా టీచింగ్ స్టాఫ్ ఎవరయితే ఉన్నారో వారందరిపై ప్రభుత్వం ధనం ఏవిధంగా వృధా అవుతోందన్నది నేను మీకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను· మనము టీచింగ్ ఇవ్వడం లేదు· టీచర్‌ని అప్పాయింట్ చేశాము, డబ్బును మాత్రం ప్రతినెలా తీసుకొనే విషయాలు కూడా మాస్తున్నాము· పాఠశాలల్లో దీనిని మెరుగుపరచడానికి తప్పకుండా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది· సరే, ప్రభుత్వాలు ఏమి ఉన్నా, ఎవరు వచ్చినా ఎవరు పోయినా ప్రాథమిక విద్యను ఇంప్రూవ్ చేసుకోవలసిన అవసరం ఉందని చెప్పి మనవి చేస్తున్నాను· ఇది ఒక రాజ్యాంగబద్ధమైనటువంటిది· కానిస్టిట్యూషనల్ రైట్‌ను ప్రతి ఒక్కరికి ప్రాథమికన విద్యను అందించాలనేటటువంటిది ప్రభుత్వ ఉద్దేశముగా ఈ బడ్జెట్‌లో చూశామని ఈ సందర్భముగా తెలియజేస్తున్నాను· అదే విధంగా మెయిన్‌టినెన్స్ రిపేర్స్‌లో తప్పకుండా మంత్రిగారు బడ్జెట్ ఎక్కువచేస్తే బాగుంటుందని నేను అభిప్రాయ పడుతున్నాను· ఈ స్కూల్స్‌ను మీరు ఏదయినా వాలంటరీ ఆర్గనైజేషన్స్‌కు లైక్ లైన్స్ క్లబ్, రోటరీ క్లబ్ వారికి ఇచ్చేటటువంటి ప్రతిపాదన ఏదైనా ఉండేటటువంటిది మీరు ఆలోచించాలని నా అభిప్రాయంగా వ్యక్తం చేస్తున్నాను· ట్విన్ సిటీస్‌లో, అర్బన్ ఏరియాస్‌లో కేవలం తెలుగు మీడియం స్కూల్స్ ఉండడంవల్ల కొంతమంది తల్లిదండ్రులు, పేదప్రజానీకం వారు తమ పిల్లలను పాఠశాలల్లో చదివించకుండా ఇంగ్లీషు మీడియమ్ స్కూల్స్‌వైపే ఎక్కువ మొగ్గు చూపుతున్నారు· అర్బన్ ఏరియాస్‌లో మీరు ఇంగ్లీషు మీడియమ్ స్కూల్స్ ప్రపోజ్ చేయడానికి అవకాశం ఉందనేటటువంటిది ఒకసారి ఆలోచించాలని మంత్రిగారిని కోరుతున్నాను· అదే విధంగా హయ్యర్ ఎడ్యుకేషన్‌లో ఇంటర్‌మీడియట్ వరకు తెలుగులో కాని, ఉర్దూలో కాని మీడియా ఉన్నాయి· ఉర్దూ మీడియమ్ కాలేజీలో, అదే విధంగా తెలుగు మీడియమ్ కాలేజీలలో చదివినవారు పై స్థాయికి పోవాలంటే గ్రాడ్యుయేషన్ చేసిన తరువాత పి·జి· కోర్సుకి వెళ్లాలంటే ఇబ్బంది ఉంటుందని ఈ ప్రభుత్వం ఆలోచించాలని మీద్వారా తెలియజేస్తున్నాను· ఎందుకంటే పి·జి·కి పోయిన తెలుగు మీడియమ్ స్టూడెంట్స్‌కి ఇంగ్లీషు అర్థంకాకుండా అదే విధంగా ఉర్దూ మీడియమ్ చదివి వారికి ఇంగ్లీషు, తెలుగు అర్థం కాకుండా ఉంటుందనే విషయం ఒకసారి ఆలోచించాలని మీద్వారా తెలియజేస్తున్నాను· అదే విధంగా జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలలో కాని ఆ ప్రాంతాలలో కాంపౌండ్ వాల్స్ కాని, మెయిన్‌టినెన్స్‌లో కాని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫ్రావైడ్ చేయవలసిన అవసరం ఎంతయినా ఉందని మంత్రిగారికి మనవి చేస్తున్నాను· అదే విధంగా ఈ లేబర్ స్కిల్స్, అంటే ఎరస్ట్‌వైల్ లెర్నింగ్ స్కీమ్ రీఇంట్రడ్యూస్ చేయడానికి ఏదయినా అవకాశం ఉంటుందా అని నేను మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను· ప్రైవేటు కళాశాలల్లో పేరెంట్స్ ఈ రోజు తమ పిల్లలను ఈ జంట నగరాలలో రు·5 వేల నుంచి రు·25వేల వరకు డొనేషన్స్ కట్టి చదివిస్తున్నారు·

6·00 సా· | అదేవిధంగా అర్బన్ ఏరియాలలో ప్రతి విద్యార్థినుంచి కనీసం 5 రూ·ల చొప్పున వసూలుచేసి పాఠశాలల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటుచేసి చక్కటి వాతావరణాన్ని

కల్పించి విద్యాబోధన చేసినట్లయితే విద్యార్థులు తప్పకుండా 5 రూ·లు కడతారని నేను

అభిప్రాయపడుతున్నాను· అందువల్ల ఈ విషయాన్ని గురించి తప్పనిసరిగా ఆలోచించవలసిందిగా ఈ సందర్భంగా మంత్రిగారిని కోరుతున్నాను· ఇకపోతే ఈనాడు అనేక వాలెంటరీ ఆర్గనైజేషన్స్ డొనేషన్స్ పేరిట విపరీతంగా డబ్బు వసూలుచేస్తున్న విషయం మీకు తెలుసు· అలాంటి ఆర్గనైజేషన్స్‌పై ప్రభుత్వంయొక్క నిఘా వుండవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను·

అదేవిధంగా టెక్నికల్ ఎడ్యుకేషన్ విషయానికి వస్తే పాలిటెక్నిక్, ఐ·టి·ఐ·, ఇంజనీరింగ్ కోర్సులు పూర్తిచేసినవారు ఆ తరువాత ఏం చేయాలో· అర్థంకాని పరిస్థితి ఏర్పడుతోంది· ఈ కోర్సులు పూర్తిచేసిన వారు స్వయంకృషితో వారి కాళ్లమీద వారు నిలబడాలన్న ఉద్దేశంతో ఈ కోర్సుల్ని ప్రవేశపెట్టాం· అయితే తరువాత పై చదువులు చదవాలంటే చదవలేని పరిస్థితి ఉంది· ఉదాహరణకు షుగర్ టెక్నాలజీకి సంబంధించిన కోర్సులు, వెజాగ్, చిత్తూరు, నిజామాబాద్ – ఈ మూడు ప్రాంతాలలోఉన్నాయి· అదే విధంగా ఫ్యాషన్ టెక్నాలజీ కెమికల్ ఇంజనీరింగ్, ఆటోమొబైల్ ఇంజనీరింగ్, బయోమెడికల్ ఇంజనీరింగ్, టి·వి· ఎండ్ సౌండ్ ఇంజనీరింగ్ మొదలైన వాటిలో డిప్లొమా కోర్సులు చేసినవారు పై చదువులు చదవాలంటే చదవలేని పరిస్థితి కనిపిస్తున్నది· ఆ కోర్సులను పూర్తిచేసినవారు కేవలం సర్టిఫికెట్లు తీసుకొని కూర్చునే పరిస్థితి కనిపిస్తున్నది· స్వయం ఉపాధికి అవకాశాలు ఉన్న బ్రేడ్‌లో ట్రెయినింగ్ పొందినవారు కూడా వారి కాళ్ల మీద వారు నిలబడలేని విషయాన్ని కూడా మనం గమనిస్తున్నాం· కాబట్టి నేను మీద్వారా మంత్రిగారికి మనవిచేసేది ఏమిటంటే సాంకేతిక విద్యను అభ్యసించిన వారిని మనం చక్కగా ఉపయోగించుకోవలసిన అవసరం ఉంది·

ఇకపోతే ఈనాడు స్పోర్ట్స్ విషయానికి వస్తే రాష్ట్రంలో అనేక స్పోర్ట్స్ హాస్టల్స్ ఉన్నాయి· వాటి పరిస్థితి మీకు తెలుసు· నగరంలో ఫతేమైదాన్ దగ్గర ఉన్న హాస్టలు మూతపడివున్న విషయాన్ని మనం గమనిస్తున్నాం· మన ఆర్థిక పరిస్థితి ఏ విధంగా వున్నప్పటికీ వున్నటువంటి బడ్జెట్‌లోనే వీటన్నింటినీ ఏ విధంగా స్ట్రీమ్‌లైన్ చేయాలో ఆలోచించవలసిన అవసరం ఉందనీ ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను· స్పోర్ట్స్ విషయంలో ఏవిధమైన పరిస్థితి ఉందో ఒక ఉదాహరణ చెపుతాను· మన రాష్ట్రానికి చెందిన ధనలక్ష్మి అనే క్రీడాకారిణికి 1994లో జరిగిన ఏషియన్ గేమ్స్‌లో సిల్వర్ మెడల్ వచ్చింది· ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్· టి· రామారావుగారు ఈ రాష్ట్రంనుంచి వెళ్లినవారికి 2 ఫ్లాట్స్ కూడా ఇచ్చారు· ఇద్దరు వైజాగ్‌లో స్థలాలు ఇవ్వమనీ కోరుకొంటే వారికి అక్కడ ఇచ్చారు· ఇంకొకరేమో హైదరాబాదులోన స్థలం కావాలని అప్లికేషన్ పెట్టుకొని సెక్రటేరియట్, మిగతా ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు· ఇలాంటి విషయాలలో జాప్యం చేయకుండా క్రీడాకారుల్ని ప్రోత్సహించవలసిన అవసరం ఉందని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను· క్రీడాకారుల ప్రతిభను మనం గుర్తించి వారిని ప్రోత్సహించాలి· అదే విధంగా ఎవరైతే ఎస్·ఐ·ఎస్· చేశారో, స్పోర్ట్స్‌లోన ప్రావీణ్యత పొందారో అలాంటి వారిని తప్పకుండా కోటాగా నియమించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను· అదేవిధంగా

ఉద్యోగాలలో నియామకాలు జరిపేటప్పుడు కూడా క్రీడాకారులకు ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉందని నేను అభిప్రాయపడుతున్నాను·

ఇకపోతే ఈ సందర్భంలో నేను మైనారిటీ విద్యాసంస్థల విషయం మీ దృష్టికి తేదలచుకున్నాను· మైనారిటీస్‌కు చెందిన పాఠశాలల్లోగానీ, కళాశాలల్లోగానీ వారికే అడ్మిషన్స్ ఇవ్వాలి· కాని ఈనాడు ఎం·బి·ఏ·లోగాని, ఎం·సి·ఏ· లోగానీ, ఇంజనీరింగ్ కోర్సులలో ఏవిధంగా అడ్మిషన్లు జరుగుతున్నాయో మీరు చూస్తున్నారు· మైనారిటీస్ ఇనిస్టిట్యూషన్స్‌లో మైనారిటీస్‌కే అడ్మిషన్స్ ఇవ్వవలసివుండగా నాన్-మైనారిటీస్‌నుంచి అధికంగా డబ్బులు తీసుకొని వారికి అడ్మిషన్స్ ఇస్తున్న పరిస్థితిని చూస్తున్నాం· అందువల్ల దీనిని కూడా స్క్రీమ్‌లైన్ చేయవలసిన అవసరం ఉంది· మనం మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్స్‌కు ఏ ఉద్దేశ్యంతో పర్మిషన్ ఇచ్చామో ఆ ఉద్దేశం నెరవేరేందుకు వీలుగా ఈ సంస్థలలో అడ్మిషన్లను స్క్రీమ్‌లైన్ చేయవలసిన అవసరం ఉందని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను· మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్స్ ఏ యూనివర్సిటీ పరిధిలో ఉన్నా వాటిపై నిఘా ఉంచి మైనారిటీస్‌కు విద్యావకాశాలు ఉండాలన్న ఏ సదుద్దేశ్యంతో ప్రభుత్వం వాటికి అనుమతినిచ్చిందో ఆ సదుద్దేశం నెరవేరేట్టు చూడాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను· ఇకపోతే మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు 25 వేలనుంచి 30వేల టీచర్స్ పోస్టులను భర్తీచేయడానికి చర్యలు తీసుకొంటున్నామని చెప్పారు· దీనిని బట్టి చూస్తే ఈ రాష్ట్రంలో పేదవారికి విద్యను అందించడమే ఈ ప్రభుత్వం తన ధ్యేయంగా భావిస్తోందనేది స్పష్టంగా మనకు అర్థమవుతోందని మనవిచేస్తున్నాను· ఈ నెల 15 లోపల వారందరికీ పోస్టింగ్స్ ఇచ్చేందుకు ప్రభుత్వం ఖచ్చితంగా ఆదేశాలు ఇవ్వాలి· వేలాది సంఖ్యలో టీచర్ పోస్టులను భర్తీ చేస్తున్నందుకు ఈ ప్రభుత్వాన్ని, శ్రీ చంద్రబాబు నాయుడుగారిని నేను అభినందిస్తున్నాను·

ఇకపోతే కాలేజీల స్థలాల ఎంక్రోచ్‌మెంట్‌ను నిరోధించడానికి కాలేజీల సిబ్బంది తగిన చర్యలు తీసుకోవడంలేదు· ఒక విషయం మీ దృష్టికి తెస్తున్నాను· గగన్‌మహల్‌లోని గవర్నమెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీవారు ఒక ఫంక్షన్‌కు నన్ను చీఫ్ గెస్ట్‌గా పిలిస్తే వెళ్లాను· అక్కడ ప్రభుత్వానికి చెందిన భూమిని కొంతమంది ఎంక్రోచ్ చేశారు· దానికి కాంపౌండ్ వాల్ లేదు· కొద్దిమేరకు వున్నా మిగతాది ఓపెన్‌గా వుండడంతో కొంతమంది ఎంక్రోచ్ చేసి డబ్బాలు పెట్టడం, ఇళ్లు కట్టడం చేశారు· ఈ విధమైన పరిస్థితి ఉంది· అక్కడ ఉన్న ప్రిన్సిపాల్‌ను ఈ విషయం గురించి అడిగితే మేము ఆర్·అండ్·బీ·కి వ్యాశాం· వారికి వ్యాశాం· వీరికి వ్యాశామని చెప్పి తప్పుకోవడం తప్ప అక్కడి ప్రిన్సిపాల్‌గానీ, సంబంధిత అధికారులుగానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు· అందువల్ల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా స్క్రీమ్‌లైన్ చేసి తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను· అక్కడ చదువుకొనేందుకు వివిధ ప్రాంతాలనుంచి విద్యార్థులు రావడం జరుగుతోంది· కాబట్టి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేస్తున్నాను·

ఇకపోతే రూరల్ స్పోర్ట్స్‌ను కూడా ఎంకరేజ్ చేయవలసిన అవసరం ఉంది· ముఖ్యంగా కబడి, కోకోవంటి రూరల్ స్పోర్ట్స్ ఉన్నాయి· మండలానికి ఒక స్టేడియంను ఏర్పాటుచేస్తామని బడ్జెట్‌లో చెప్పారు· అది చేయండి కాని, అంతకంటే ముందు ఉన్నటువంటి వాటిని స్ట్రెమ్‌లైన్ చేయండని విజ్ఞప్తిచేస్తున్నాను· ఈ సందర్భంగా ఇంకో విషయం మీ దృష్టికి తెస్తున్నాను· ఎవరైతే ప్రైవేట్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నారో వారు రికగ్నిషన్‌గురించి దరఖాస్తుచేసుకోవడం జరుగుతోంది· అయితే ప్రైవేట్ స్కూల్స్ ఏర్పాటుకు కొన్ని రూల్స్, గైడ్‌లైన్స్ ఉన్నాయి· 800 గజాల ప్లే గ్రౌండ్ ఉండాలని, ఇతర సదుపాయాలు ఉండాలని గైడ్‌లైన్స్ ఉన్నాయి· కొన్ని కొన్ని ప్రాంతాలలో స్కూల్స్ ఏర్పాటుచేసి 15, 20 సంవత్సరాలైనా ఇంతవరకూ రికగ్నిషన్ లేకుండా వున్నందువల్ల విద్యార్థుల్ని ఎస్·ఎస్·సి· ఎగ్జామినేషన్స్‌కుగానీ, 7వ తరగతి ఎగ్జామినేషన్స్‌కు గానీ పంపించాలంటే ఇతర స్కూల్స్‌నుంచిపంపిస్తున్న పరిస్థితి ఉంది·

6·10 సా·

ఈ రోజు ప్రభుత్వం దగ్గర డబ్బు లేదన్న విషయం మనం గమనిస్తున్నాం· ఈ రోజు ప్రైవేటు పాఠశాలలవారు ముందుకువచ్చి మేము ఇంత డబ్బు కడతాము మాకు రికగ్నిషన్ ఇవ్వమని అభ్యర్థిస్తున్నారు· దానిని కూడా దృష్టిలో పెట్టుకుని పరిశీలించవలసిన అవసరం ఉంది· దానినుంచి మనకు కొద్దిగా రెవిన్యూ వస్తుంది· వారికి కొద్దిగా ఎక్జంప్షన్స్ ఇవ్వవలసిన అవసరం ఉంది· ఈ రోజు పెట్టిన స్కూల్స్ తీయలేము· కాబట్టి ఏదో విధంగా వారికి ఎక్జంప్షన్స్ ఇచ్చి వారి అభ్యర్థన తప్పకుండా పరిశీలించవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను· ఈ డిమాండ్స్‌పైన మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు స్పీకర్‌గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఈ డిమాండ్స్‌లో చాలా అంశాలు ఉన్నాయి· వివిధ డిమాండ్స్ గురించి వివరంగా చర్చించే అవకాశం లేనప్పటికీ కొన్ని అంశాలను మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను· మనకు రాజకీయాలలో కాని, ప్రభుత్వాన్ని విమర్శించేటప్పుడు కాని ప్రభుత్వం ఏదయినా విధానపరమైన నిర్ణయాలు తీసుకునేటప్పుడు విద్యా ప్రమాణాల గురించి, విద్య గురించి అతి తక్కువగా మనం మాట్లాడుకోవడం జరుగుతోంది· డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, కట్టమంచి రామలింగారెడ్డి వీరందరూ తీర్చిదిద్దిన విద్యావిధానాన్ని వారు నెలకొల్పిన విద్యాప్రమాణాలు దిగజారిపోతున్నాయి· దీనికి కారణం ఏమిటని అన్వేషించవలసిన అవసరం ఎంతయినా ఉంది·

అధ్యక్షా, మంత్రిగారు బడ్జెటు ప్రవేశపెట్టారు· శ్రీనివాసయాదవ్‌గారు బ్రహ్మాండంగా మద్దతు ఇస్తున్నారు· మద్దతు ఇవ్వక తప్పదు· మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటులో కేవలం జీతభత్యాలే కాకుండా ఆంధ్రరాష్ట్రానికి కావాల్సిన అవసరాలను తీర్చిదిద్దడానికి కేవలం ఒక్కశాతం అయినా సమస్యను తీర్చే పరిస్థితి లేదు, నీధులు లేవు· మంత్రిగారు ఎక్కడనుంచి డబ్బు తెచ్చే ప్రసక్తే లేదు· ఉన్న ప్రాధాన్యతను గుర్తించి ఎంతో కొంత బడ్జెటు కేటాయించారు· ఇంత పెద్ద విశ్వరూపంగా ఉన్న విద్య గూర్చి చర్చించుకోవడం కోసం మనం ఈ సమయాన్ని కేటాయించుకున్నాము· విద్యాదానం అన్ని దానాలలోని పెద్ద

దానం అనుకుంటున్నాము· కాని ఈనాడు అన్ని వ్యాపారాలలోకన్నా విద్యా వ్యాపారం మీద అన్న ఆలోచన వచ్చింది· పూర్వం ధాతలు దానధర్మాలు చేసేవారు- ఈ విద్యకు సంబంధించి కళాశాలలు, చిన్న స్కూల్స్‌కు వారి స్థలాన్ని దానం చేయడం డొనేట్ చేయడం చేసేవారు· పాఠశాలలు ప్రారంభం చేసేవారు· కాని ఈనాడు మన రాష్ట్రంలో మానుకుంటే రియల్ ఎస్టేట్ వ్యాపారులు, సారా వ్యాపారులు అక్రమంగా స్కామ్‌లో సంపాదించిన డబ్బుతో కాలేజీలు స్కూల్స్ ప్రారంభించాలనే ఆలోచనతో ఉన్నారుఁ వీరి సంఖ్య చూస్తున్నా విద్యా ప్రమాణాలు ఏ విధంగా దిగజారిపోతున్నాయో విద్యను వ్యాపారంగా ఆలోచించి చాలామంది ఆ ప్రయత్నంలో ఉన్నారు కాబట్టి విద్యా ప్రమాణాలు దిగజారిపోతున్న సందర్భంలో వాటిని కనీసం మనం ఏ విధంగా మెరుగుపరచలేకపోయినా, వాటిని గురించి ఆలోచించి భవిష్యత్తులో ఏ విధంగా తీర్చిదిద్దుతాము అన్న ఆలోచన చేయవలసిన అవసరం ఉంది· మెకాలే విద్యా విధానం మొత్తం భారతదేశంలో సర్వనాశనం కావడానికి కారణం ఏమిటో మా పార్టీపరంగా చెబుతాను· మెకాలే విద్యా విధానం మొత్తం భారతదేశ వ్యాప్తంగా ఉన్న విద్యా విధానానికి పూర్తిగా విరుద్ధంగా ఒక సరికొత్త విద్యావిధానం రూపొందించ లేకపోవడం, ఉన్న పరిస్థితులను ఆ విధంగా మెరుగుపరచాలంటే మారుమూల ప్రాథమిక అవసరాలను చూస్తే గ్రాంట్ ఇన్ ఎయిడ్ ప్రాథమిక విద్య కాని వివిధ కాలేజీలు కాని అసలు ఒకవేళ గ్రాంట్ ఇన్ ఎయిడ్ ప్రభుత్వం ఇవ్వడానికి పూనుకుంటే ఎన్ని కోట్ల రూపాయల్లో ప్రభుత్వానికి కావాలి· ప్రభుత్వం వద్ద కాలేజీకి సంబంధించి పాఠశాలలకు సంబంధించి గ్రాంట్ ఇన్ ఎయిడ్ అప్లికేషన్ కన్సిడర్ చేసే శక్తి ఉన్నదా? ఈ సభద్వారా ప్రజలకు తెలియ జేయవలసిన అవసరం ఉంది· రెండు రూపాయలకు కిలో బియ్యం కాని, ప్రొపొజిషన్ కాని ఇవన్ని శ్వేతపత్రాలు సంధించుకున్నాము· ఇన్ని కోట్ల రూపాయలు నష్టం వస్తుంది ఇన్ని కోట్ల రూపాయలు కావాలనుకున్నాము· కాని విద్యకు సంబంధించి మొత్తం గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఎన్ని ఫ్లెల్స్ పెండింగ్ ఉన్నాయి? వీటికి ఎన్ని కోట్లు అవసరం ఉంటుంది? ఈ డబ్బు ఏ విధంగా ప్రపంచ బ్యాంక్‌ను అడుగుదామా? మీరేదయినా ఉపాయం ఆలోచించి ఫ్లెల్స్ డిస్కస్ చేసి సంబంధిత పాఠశాలలు, కాలేజీలలో ఉపాధ్యాయులను, స్టాఫ్‌ని మిగతా సదుపాయాలను కలుగజేసే పరిస్థితి ఉన్నదా? అవన్నీ ఆలోచన చేయాలి· కాబట్టి దీనిమీద శ్వేతపత్రం ఏదయినా చాలా ప్రధానం· ప్రయారిటీ ఇచ్చి మంత్రిగారు స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉంది· ఈనాడు మారుమూల ప్రాంతాలలో ఉన్న పాఠశాలల్లో అక్కడున్న విద్యార్థులకు మనం రాజ్యాంగబద్ధంగా ఈనాడు ఖచ్చితంగా చదువు చెప్పవలసిన అవసరం ఉంది· అది మన నైతిక బాధ్యత· సాంఘిక బాధ్యత· మారుమూల ప్రాంతాలలో ఉన్న విద్యార్థులకు విద్య ఇచ్చే పరిస్థితి లేదు· అక్కడ ఒక టీచరీని ఇచ్చే పరిస్థితి లేదు· పాఠశాల భవనం ఇచ్చే పరిస్థితి లేదు· బ్లాక్‌బోర్డ్స్, చాక్‌పీస్‌లు ఇచ్చే పరిస్థితి లేదు· బెల్ కొట్టడానికి, పాఠశాల శుభ్రం చేయడంకోసం అటెండర్‌ని పెట్టే పరిస్థితి లేదు· ఒకవేళ పెట్టినా జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు· కంటింజెన్సీ ఫండ్స్‌లేవు· టీచరే ఊడ్చుకోవాలి· టీచరే బెల్ కొట్టాలి· తన జీతభత్యాల గూర్చి ఇతర పద్ధతులద్వారా డబ్బు సమీకరించి కనీసం ఆ పాఠశాల నడిపే పరిస్థితి మారుమూల ఉన్న పాఠశాలలకు ఉంది· ఈనాడు ఉన్నత చదువుల కోసం పోయే పరిస్థితి ఎమ్‌సెట్ కీ నోట్‌లో తప్పు ఉంది· కీ నోట్ తప్పు ఉందని ప్రథమంగా ఈ రాష్ట్ర హైకోర్టు 4 సంవత్సరాల క్రితం మెడికల్ స్టూడెంట్స్‌కి సంబంధించి తీర్పు ఇచ్చింది· మెడికల్ ఎంట్రెన్స్ ఎగ్జామ్‌లో విద్యార్థులు వ్రాసిన జవాబులే

సరిగా ఉన్నాయని అధ్యాపకులు వ్రాసిన కీ నోట్ తప్పు ఉందని ప్రభుత్వానికి డైరెక్షన్ ఇచ్చింది· వారందరికి సీట్స్ రిజర్వేషన్ చేయండని, తమరు ఇచ్చిన కీ నోట్ తప్పు ఉందని అన్నారు· విద్యార్థులే బ్రహ్మాండంగా వ్రాసారని తీర్పు ఇచ్చింది· దాని తరువాత ఎన్నో తీర్పులు వచ్చాయి· విద్యార్థులు తల్లిదండ్రులు ఎన్నో సందర్భాలలో మానసిక క్షోభకు గురయ్యారు· దానిని ఏ విధంగా పరిష్కరించాలో ఆలోచన లేదు· మారుమూల ప్రాంతంలో ఉన్న అన్ని పాఠశాలలలో సమస్యలు పరిష్కారం చేయలేని పరిస్థితిలో ఉన్నాము· కీ నోట్ సమస్యలు పరిష్కారం చేయలేని పరిస్థితిలో ఉన్నాము· ఎన్నోసార్లు లీకౌట్స్ అయ్యాయి· ఎంతోమంది అరెస్టయ్యారు· సభ్య సమాజంలో తల వంచుకోవలసిన పరిస్థితి· ప్రభుత్వం విఫలం అయింది· తన బిడ్డలకోసం ప్రొఫెసర్లు, ఉన్నత చదువులు చదివినవారు ఉన్నత స్థానంలో ఉన్నవారు ఇటువంటి దిగజారిని పరిస్థితులు అవలంభించారు· దానిని ప్రివెన్షన్ చేయడం లేదు· ఇటువంటివి పునరావృతం కాకుండా చూడడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది· చివ్వచివరకు హైకోర్టు డైరెక్షన్ ఇచ్చింది· కీ నోట్‌లో కూడా సబ్జక్ట్స్‌లతో బాటు ప్రకటించాలని ప్రకటించడం జరిగింది· ఇంజనీరింగ్ విద్యార్థులను చూసుకుంటే కీ నోట్ ప్రచురితమైన తరువాత మళ్లీ హైకోర్టులో 15 ప్రశ్నలు లెక్క కట్టడానికి వీలులేదని దానిని డిలీట్ చేసి మిగతా మార్కులు లెక్కకట్టమని హైకోర్టు తీర్పు ఇచ్చింది· హైకోర్టు ఈ విధంగా ఇవ్వడం వల్ల మళ్లీ విద్యార్థులు వెళ్లారు· మొత్తం రిజల్ట్స్ ఎలాట్‌మెంట్ ఆఫ్ సీట్స్ నిలుపుదల చేయవలసిందిగా హైకోర్టు డైరెక్షన్ ఇచ్చింది· ఎం·బి·బి·ఎస్· కాని మిగతా కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌లో పాస్ అయ్యే విద్యార్థులకు హైకోర్టు తీర్పుతో ముడిపెడితే ఏ విధంగా ముందుకు పోతున్నాము? దానిని గురించి ఇన్‌వాల్వ్ చేయండి· ప్రకటన ఇవ్వండి· చదువుకున్నవారు మొత్తం రాష్ట్రంలో ఎవరయినా ఉంటే వారు అధ్యాపకులు కాని ఎవరు కాని మీరే ఏదయినా కీ నోట్ రూపొందించండి· మనం విఫలం అయిపోతున్నాము· ఈ వ్యవస్థ సరిదిద్దడానికి ఆలోచించుకోవాలి· ఎన్నిసార్లు తప్పవుతాయి· ప్రశ్నలు ఎన్నిసార్లు తప్పవుతాయి· కీ నోట్ రూపొందించే జ్ఞానం కాని కామన్‌సెన్స్ వదిలిపెట్టండి· ఏదయినా సమర్థతలేని పరిస్థితి మన ఆంధ్రరాష్ట్రంలో దాపురిస్తున్న దానిని ఎవరు పరిష్కరిస్తారు? అంతేకాదు రీసెర్చ్, పి·హెచ్·డి· పొందినవారు కొంతమంది లోకాయుక్తకు పోయారు· మేము సబ్మిట్ చేసిన థీసిస్ మక్కీకి మక్కీ కాపీ కొట్టి ఇంకొకరు థీసిస్ సబ్మిట్ చేస్తే వారికి డాక్టరేట్ ఇచ్చారు· ఇది తప్పు· అతనికి పురస్కారం చేశారు· స్టయిఫండ్ ఇస్తున్నారు· ఇలాంటివి లోకాయుక్తలో కొన్ని ఉన్నాయి· అవి ఎన్ని ఉన్నాయో చూడండి· అసలు వారికి డాక్టరేట్ ఇవ్వడం లేదు· అక్కడినుంచి మొదలుపెడితే అవినీతికి దిగజారిపోయిన ప్రమాణాలు ఉన్న పరిస్థితిలో చాలీచాలని బడ్జెట్ ప్రవేశపెట్టి దీనిమీద మంత్రిగారు చర్చించమన్నారు· చర్చిస్తాము కేవలం చర్చతో అయ్యేది కాదు· ఖచ్చితంగా ప్రభుత్వం కొన్ని విధానాలు రూపొందించవలసిన అవసరం ఉంది· ఈనాడు ప్రాథమిక విద్య చూసుకుంటే మన ఆంధ్రరాష్ట్రంలో మూడులక్షల మంది సుశిక్షితులైన అధ్యాపకులున్నారు· అంతేకాకుండా ఈనాడు 20వేల మందికి బి·ఇ·డి·ట్రైనింగ్ అయిపోయింది· కొంతమంది అధ్యాపకులున్నారు· ఇప్పుడున్న వేకెన్సీస్ ఫిలప్ కావాలి· మునిసిపల్ పాఠశాలల్లో 8 వేల నుంచి 10 వేల మంది అధ్యాపకులు కావాలి· రిక్రూట్‌మెంట్ చేయవలసిన అవసరం ఉంది· 12 సంవత్సరాల నుంచి

చూస్తున్నాను· భవిష్యత్తంగా రిక్రూట్‌మెంట్ చేస్తాము అంటున్నారు· కొంతమందికి ఇప్పుడు శిక్షణ ఇచ్చారు· ఏ విధంగా చేస్తారో కానీ ఇక్కడ ఈ మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థుల సంఖ్య చూసుకుంటే ఇన్ని వేలమందిని మీరు అపాయింట్ చేసినా కూడా సరిపోను అలాంటి పరిస్థితి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఉంది· ఒక మారుమూల ప్రాంతంలో ఒక పాఠశాలలో ప్రభుత్వంయొక్క బడ్జెటు సరిపోకున్నా కానీ విధానపరమైన నిర్ణయాలవల్ల ఇటువంటి పరిస్థితిని అధిగమించవచ్చు· కాబట్టి ప్రభుత్వం ఆలోచించాలి·

ఎమ్‌సెట్‌కు సంబంధించి ఒక నిర్ణయానికి రండి· ఈనాడు కీ నోట్ రూపొందించవలసి వచ్చినప్పుడు ఆ పరీక్షకుల్‌లో వారికి ఉన్న ఎక్స్‌పీరియన్స్ కాని ఫర్వాలేదు అని ఉన్నవారికి పేపర్ సెట్ చేయడానికి అప్పగిస్తారు· ఒక స్కేట్ ఎవ్వరు వచ్చినంటికీ కీ నోట్ ఇచ్చేవారు కూడా ఏ విధంగా లీకౌట్ చేస్తారోనని భయంతో కంప్యూటర్స్‌కు అప్పచెప్పే పరిస్థితి కూడా ఆలోచిస్తున్నాము· కంప్యూటర్స్ లీకౌట్ చేస్తాయన్న విషయం మనం తెలుసుకోవాలి· కంప్యూటర్స్‌కి అప్పచెబితే పీడాపోతుంది· లేకపోతే ఎవరికి అప్పచెప్పినా కూడా ఎంత పెద్ద స్థాయిలో ఉన్నా కూడా లీకౌట్ చేసే ప్రమాదం ఉంది· దాని తరువాత తప్పులుంటే కంప్యూటర్ లీకౌట్ చేసింది అనిపించుకోవచ్చు· కంప్యూటర్ ఈసారి ఏ విధంగా ఆ పేపర్ సెట్ చేయాలన్నా అప్పగించాలన్నా ఆలోచన ఆ స్థాయిలో పోయే పరిస్థితి ఉంది· దీనిమీద పోలసీ ఇన్‌వాల్వ్ చేయండి· వ్యాకోర్సు తీర్చు, కీ నోట్ తప్పు ఉండడం ఇటువంటి పద్ధతులు కాకుండా విద్యార్థులకు కానీ, వారి తల్లిదండ్రులకు కానీ మానసిక క్షోభలేని పద్ధతి వెంటనే అమలులోకి తీసుకోవాలి· ఇది చేయడంలో విఫలం అయ్యారు· మీ క్రింద ఎంతోమంది సమర్థవంతమైన ఐ·ఎ·ఎస్· అధికారులున్నారు· ఎంతోమంది చదివిన వారున్నారు· విదేశీ పర్యటనలు చేసి మొత్తం ప్రపంచంలో వివిధ దేశాలలో విద్య ఏ విధంగా ఉన్నదో అన్ని దేశాలు పర్యటించి దానిని చక్కగా అవగాహన చేసుకున్న సమర్థవంతమైన అధికారుల్ ఉన్నప్పటికీ కూడా ప్రభుత్వం ఘోరంగా విఫలం అయింది· విద్యార్థులకు కానీ, తల్లిదండ్రులను కానీ తృప్తిపరచడంలో ఈనాడు రాష్ట్రప్రభుత్వం సమస్యను పరిష్కారం చేయడంలేదు·

6·20 సా· ఈనాడు మారుమూల ప్రాంతాలలో కంటిన్యూస్ క్రింద ఎన్నో సంవత్సరాలుగా ఈ ఛాక్‌పీస్‌లు కాని, డస్టర్‌కానీ బ్లాక్‌బోర్డ్ కాని ఏదీ లేదు· ఆంధ్రప్రదేశ్‌లో చాలా పాఠశాలల్లో టాయిలెట్స్ కాని చాక్‌పీస్‌లు కాని, డస్టర్ కాని ఏదీ ఇచ్చే పరిస్థితిలేదు· కొన్ని పాఠశాలల్లో 200, 300 మంది విద్యార్థులున్నారు· ముఖ్యంగా ఈనాడు అధ్యాపకుల, విద్యార్థుల మధ్య సమన్వయం పెంపొందించడంలో ప్రభుత్వం విఫలం అయింది· ఈ దేశంలో 'గురుబ్రహ్మా, గురుర్విష్ణుం, గురుసాక్షాత్ పరబ్రహ్మా తస్మై శ్రీ గురవేనమ:' అని మనం కార్యక్రమాలు ప్రారంభిస్తాము· కాని రాష్ట్రప్రభుత్వం గురు సాక్షాత్ పరమ శత్రువు అన్న విధంగా ప్రయత్నం చేస్తున్నది· ఎంతోమంది మీద లాఠీఛార్జ్ చేశారు· ఎంతోమంది తలలు పగలగొట్టారు· మనం చూశాము· గురువుల గురించి ఆలోచించే పరిస్థితి లేదు· వెంగళరెడ్డి అన్న టీచర్ 1995లో నర్సరావుపేటలో, గుంటూరు టీచ్‌లో, కాసు బ్రహ్మానందరెడ్డి, రాఘవమ్మ కాలేజీలో పనిచేస్తుంటే ఒక పిల్లవాడు కాపీ కొడుతున్నాడని పట్టుకుంటే ఆ టీచర్‌ని చంపేశారు· చనిపోయిన తరువాత

ఆయన పెన్షన్‌కోసం, గ్రాట్యుయిటీ ఫండ్స్‌కోసం ఎ.జి. ఆఫీసులో అప్లికేషన్ పెట్టుకున్నారు. ఒక సంవత్సరం తరువాత రిటర్న్ చేశారు. వాటికి ఎలిజబుల్ కాదు. రిటైర్ అయ్యేంతవరకూ నీవు ఎసిపో యినా కూడా రిస్కీ కాదు. ఎవరో విద్యార్థి చంపాడు. కాని లాభం లేదు అని చచ్చిపోయిన వెంగళరెడ్డి దరఖాస్తు రిటర్న్ అయ్యే పరిస్థితి ఉంది. విద్యార్థులకు, అధ్యాపకులకు సమన్వయం పెంపొందించే పరిస్థితుల గురించి ఆలోచించాలి. వ్యతిరేకంగా నేయాలన్న ఆలోచన మీరు చేస్తున్నారు. అమెరికా వారిని చూసి మనం చాలా నేర్చుకోవలసిన అవసరం ఉంది. అందులో విద్యార్థులు, అధ్యాపకులకు సంబంధించి వారు ఇచ్చే రిపోర్టు మీదనే అధ్యాపకుల భవిష్యత్తు ఆధారపడే సందర్భాలున్నాయి. వీరి ప్రమోషన్స్ కాని ఎన్నో అంశాలు వారిచ్చే రిపోర్టుమీద ఆధారపడి ఉన్నాయి. అధ్యాపకులు స్కూల్స్‌కి సరిగా వస్తున్నారా, లేదా, ఆ పాఠ్యాంశాలు సమర్థవంతంగా చెబుతున్నారా, విద్యార్థులకు అవి అర్థం అవుతున్నాయా, లేదా, అసలు టీచర్‌కి సబ్జెక్టు గురించి తెలుసా, లేదా అనీ లిఖితపూర్వకంగా ఇస్తారు. ఆ పాఠశాలకు సంబంధించిన యాజమాన్యం విద్యార్థులిచ్చిన ఇన్‌ఫర్మేషన్ అధ్యాపకులకు పంపడం, దానిద్వారా ఆ టీచర్ తనను తాను కరక్టు చేసుకుంటారు. దానిపైన టీచర్ భవిష్యత్తు ఆధారపడే పరిస్థితి ఉన్నది. అటువంటి ప్రమాణాల గురించి ఆలోచించాలి. ఈనాడు అధ్యాపకులు ఏ విధంగా ఉన్నారు. విద్యార్థులు ఏ విధంగా ఉన్నారు అని దానికి కావలసిన సమన్వయం గూర్చి మాసుకోవాలి. ఒక ఉదాహరణ చెబుతాను.

నా కానిస్టిట్యుయన్సీలో గోదావరి ఒడ్డున ఒక పాఠశాల ఉంది. నేను ఎం.ఎల్.ఎ.గా థర్డ్‌టైం ఎలక్టయ్యాను. పి.టి. టీచర్ గురించి అపాయింట్‌మెంట్ చేయించలేక విసిగి పోయాను. వ్యాయామ పండితుని పోస్టింగ్ చేసే పరిస్థితిలేదు. ఎంతోమంది పి.టి. టీచర్స్ ఏడే బార్ అయ్యే పరిస్థితి ఉంది. వారిని రిక్రూట్ చేయడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్కూల్స్‌లో ఒక్క పి.టి. టీచర్ లేరు. వేయలేదు. నేను చెప్పాను. నేను నిస్సహాయంగా ఉన్నాను. మీరు కబడీ ఆడుకోండి. దానికి పి.టి. టీచర్ అవసరం లేదు. పి.టి. టీచర్‌ని ఇచ్చే పరిస్థితి లేదు అని చెప్పడం జరిగింది. ఒక పాఠశాలలో 200, 300 మంది విద్యార్థులు ఉన్నారు. నా కానిస్టిట్యుయెన్సీకి పోతూ అక్కడ ఆగి చూశాను. గది లేదు. ఆ టీచర్ నాకు చెప్పాడు. అయ్యా ఎం.ఎల్.ఎ.గారూ నన్ను జంగిల్‌కి ట్రాన్స్‌ఫర్ చేసినా ఫర్వాలేదు. అక్కడ సంతోషంగా ఉంటాను ఈ పిల్లలకు నేను పాఠాలు చెప్పలేను. ఎందుకంటే 3వ తరగతి, 4వ తరగతి, 5వ తరగతి పిల్లలు ఒకే గదిలో చదువుకుంటున్నారు. ఒక లైనులో మూడవ తరగతి, రెండో లైనులో 4 వ తరగతి, మూడో లైన్‌లో 5వ తరగతి పిల్లలు వరుసగా కూర్చుంటున్నారు. ఆ టీచర్ కొద్దిసేపు 3వ తరగతికి, కొద్దిసేపు 4వ తరగతికి, మరి కొంచెంసేపు 5వ తరగతికి పాఠాలు చెబుతున్నారు. ఇవి అన్ని తరగతులవారూ వింటున్నారు. పరీక్షా సమయంలో పేపర్ సెట్‌చేసి ఇస్తే మూడవ తరగతి వాడు క్వశ్చన్ కాబట్టి 5వ తరగతికి రాశాడు. 5వ తరగతి పిల్లవాడు డల్‌కాబట్టి మూడవ తరగతిని వ్రాశాడు. ఇక 4వ తరగతి వాడు ఏమీ వ్రాయలేదు. ఏ విధంగా పాస్ చేయాలి? నేను ఈ స్కూల్‌లో పనిచేయలేను. గదుల్నైనా కట్టించండి. 2, 3 టీచర్లను వేయండి. లేకపోతే విద్యాశాఖమంత్రిగారి ఇంటికియినా పంపండి కాని ఈ పనిచేసే పరిస్థితి లేదు అన్నాడు. ఇలాంటివి ఎన్నో పాఠశాలలున్నాయి. మీకు మనవి చేస్తాను. కాని వీటిని ఏమి

చేస్తారు? ఈనాడు బడ్జెటు రూపొందించే మంత్రిగారు ఆలోచించాలి· మారుమూల ప్రాంతాలలో 5వ తరగతి అయిన తరువాత ఆంధ్రప్రాంతంలో మున్సిపల్ స్కూల్స్ ఉన్నాయి· కానీ తెలంగాణాలో ఉన్న పాఠశాలల్లో జిల్లా పరిషత్తులు ఉన్నా ఆ గ్రామాలలో అయిన తరువాత ఆ గ్రామ పెద్దలు మా పిల్లలను పక్క గ్రామాలకు పంపడానికి వీలులేదు మా గ్రామాలలోనే 6వ తరగతి ఓపెన్ చేయించండి అని సర్పంచ్‌గారికి చెబితే ఆ సర్పంచ్‌గారు జడ్·పి· చైర్మన్‌గారికి చెబితే ఆ చైర్మన్‌గారు మంత్రిగారికి చెబితే 5వ తరగతి నుంచి 6వ తరగతికి అప్‌గ్రేడ్ చేశారు· అలా చేసేటప్పుడు తెలంగాణాలో ఒక పద్ధతి ఉంది· ఆ గ్రామానికి సంబంధించిన విద్యా కమిటీ ఒక అఫిడవిట్ ఇవ్వాలి· మీరు అప్‌గ్రేడ్ చేయండి· వాటికి కావలసిన అధ్యాపకులను నియామకం చేస్తాము· 5 సంవత్సరాలు ఖర్చు కూడా మేము పెట్టుకుంటాము అని అఫిడవిట్ ఇస్తే 6వ తరగతికి అప్‌గ్రేడ్ చేశారు· 5 సంవత్సరాలలో ప్రభుత్వం గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇచ్చేంతవరకు ఆ విద్యాకమిటీ అధ్యాపకులను నియామకం చేస్తుంది· తెలంగాణా జిల్లాల్లో 5 నుంచి 6 కు 6 నుంచి 7 కు, 7 నుంచి 8 కి, 8 నుంచి 9 కి, 9 నుంచి 10 కి 10వ తరగతికి వచ్చినా కూడా ఈనాడు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇవ్వలేదు· గ్రామ కమిటీ కొన్ని లక్షల రూపాయలు ఖర్చు పెడుతోంది· ఈనాడు నేను మీద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను· ఒక్కసారయినా ఆలోచించండి· ఈనాడు ఎన్నికయిన తరువాత మన శాసనసభ్యులం మనమే పరిపాలన కొనసాగించడం లేదు· మనం ప్రాథమిక విద్య గురించి ఆలోచించడం లేదు· నిరక్షరాస్యుల్నైన గ్రామ ప్రజలకు ఎం·ఎల్·ఏ·లు కాని, మంత్రులు కాని న్యాయం చేకూర్చడం లేదు· వారు డబ్బు జమ చేసుకొని ఈనాడు ఒక ప్రైవేట్ టీచరీని పెట్టుకుని ఫారి పిల్లలను వదివించుకుంటున్నారు· ఇటువంటివారికి సన్మానం చేయండి· మనం సన్మానం చేసుకోవడం కాదు· ఆంధ్రరాష్ట్రంలో ఈ విధంగా గ్రామకమిటీలు, విద్యా కమిటీలు ఎంతోమంది ప్రైవేటు టీచర్లను పెట్టుకుని ఎన్నో లక్ష రూపాయలు పెట్టుకుంటున్నారు· ఏ గ్రామానికి పోయినా ఇన్నివేల రూపాయలు గ్రామ పెద్దల ముందు జమ చేసుకున్నారు· టీచరీని పెట్టుకుంటున్నారు· 1, 2 కాదు 3, 4 టీచర్లను పెట్టుకున్న పాఠశాలలు ఉన్నాయి· కాబట్టి వీటి గురించి ఆలోచించాలి· ఎంతోమంది వ్యాపారాలు వస్తుంటారు· ఆఫీసర్లను పంపించి గ్రామ పరిస్థితి సమీక్షించాలని, సమీక్షించి ఒక విధానపరమైన నిర్ణయం తీసుకోండి· నేను ప్రైవేటీకరణ అనడం లేదు· కృష్ణారావు కమిటీ రిపోర్టు ఇవ్వడం జరిగింది· ఎన్·టి·ఆర్· బ్రతికి ఉన్నప్పుడు పెద్ద ఆర్భాటంగా కమిటీ కూడా వారు పెట్టడం జరిగింది· ఆ కమిటీలో చర్చ చేశాము· ప్రైమరీ ఎడ్యుకేషన్ ప్రైవేటుపరం చేయాలనే ఆలోచన అందులో ఉంది· దానితో ఏకీభవించలేకపోయినా ఎంతోమంది అధ్యాపకులు అభిప్రాయాలు ఇచ్చారు· వారి అభిప్రాయాలు పూర్తిగా వ్యతిరేకంగా లేవు· దానికి బిల్లును రూపొందిస్తారో, వట్టిది వస్తుందో? దానిని గురించి మళ్లీ మర్చిపోయారు· మర్చిపోయి ఏదో తాత్కాలికంగా ట్రూత్‌పాలిష్‌గా బడ్జెట్‌పెట్టడం దానిని దులుపుకోవడం, మంత్రిగారు రేపయితే, ఈ సబ్జెక్టును మర్చిపోవడం ఆ పద్ధతి కాకుండా, ఆ రిపోర్టు ఇచ్చిన దానిమీద ఈ ప్రైవేటీకరణ మీద మీ ఆలోచన ఏమిటి? ప్రైవేటీకరణ కాకపోతే ప్రాథమిక విద్యకు కావలసిన సదుపాయాలు, కంటిన్‌జెన్సీ డబ్బు కానీ టీచర్స్ కాని ఉన్నత ప్రమాణాలు మెరుగుపరచడానికి ఏ విధంగా ప్రయత్నం చేస్తారు అన్న విషయం మనం తెలుసుకోవలసిన అవసరం ఉంది·

6·30 సా· చాలా సంవర్సాలలో నేను విన్నాను· యుక్లిప్ కమిటీ కానీ, ఎన్·సి·ఆర్టీ· రిపోర్టులు కానీ, ఇవన్నీ ఉన్నాయి· ఇంతమంది సుశిక్షితులైన అధ్యాపకులు వున్నా కూడా జీరో రిజల్ట్ వస్తున్నది· గత సంవత్సరం దాదాపు 91 పాఠశాలల్లో జీరో రిజల్ట్ వుంటే ఈ సంవత్సరం 161 పాఠశాలల్లో జీరో రిజల్ట్ వచ్చినట్లు నాకు తెలుసు· సబ్జెక్ట్ ఇజ్ ది కలెక్షన్ మంత్రిగారు చెప్పాలి· ఇలా ఎందుకు జరుగుతున్నదనే ఆలోచన ఎప్పుడు లేదు· కనీసం స్కూల్ డేస్‌లలో కూడా ఎంతోమంది అధ్యాపకులు పాఠాలు చెప్పడం లేదు· అసలు విద్యార్థులను పైకి తీసుకురావాలనే పట్టిమ అధ్యాపకులలో తగ్గిపోయింది· జీరో రిజల్ట్‌ను రాకుండా చూడడంకోసం, డ్రాపౌట్స్ రాకుండా వుండడంకోసం మరల మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేయవలసి ఉంటుంది· గ్రామాలవారీగా దీనిని తీర్చిదిద్దే పరిస్థితి ఆలోచించాలి· ప్రయివేట్ కళాశాలల గురించి, స్కూల్స్ గురించి కానీ హైదరాబాద్‌లో చూస్తే బ్రహ్మాండంగా, ప్రయివేట్ స్కూల్స్‌వల్లనే హైదరాబాద్‌లో ట్రాఫిక్ జామ్ అవుతున్నది· ఈ ప్రయివేట్ స్కూల్స్ ఎంత సమర్థవంతంగా నడుస్తున్నాయనేది, వాళ్ల భవనాలు ఎంత బ్రహ్మాండంగా వున్నాయనేది విద్యార్థులను తీసుకువెళ్లే వాహనాలు ఏ విధంగా ఉన్నాయనేది మంత్రిగారు ఒకసారి చూస్తే వారికే నీస్సహా వచ్చే ప్రమాదం వున్నది· మన ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో వున్న టీచర్స్ కానీ, ఆ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన వాళ్లు సమర్థవంతంగానే ఉన్నారు· గురుకుల పాఠశాలల్లో బ్రహ్మాండమైన రిజల్ట్‌లు వున్నాయి· చాలీ, చాలని తిండి తిని, బీద పరిస్థితిలో వున్న విద్యార్థులయొక్క, వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థుల ప్రతిభను మనం చూస్తున్నాము· అదే మనకు గర్వకారణం· ఈ ప్రయివేట్ స్కూల్స్‌ను ఎంకరేజ్ చేయకుండా ఏ విధంగా నియంత్రించాలి? అసలు ఫీజ్ షెడ్యూల్ అంటే ఏమిటి? ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఫీజ్ షెడ్యూల్‌ని ప్రతి పాఠశాల ముందు పేస్ట్ చేసి దానికన్నా మించి ఫీజు కలెక్ట్ చేయవద్దు, ఒకవేళ ఎవరన్నా అలా కలెక్ట్ చేస్తే వారిమీద చర్య తీసుకుంటామనే పద్ధతి ఉండాలి· కానీ అలా జరగడం లేదు· చర్య తీసుకున్న సంఘటనలు ఒక్కటి కూడా లేవు· ఎందుకు లేవంటే మంత్రిగారు, శాసనసభ్యులు, ముఖ్యమంత్రిగారు రికమండేషన్ లెటర్స్ వాళ్లకే పంపుతారు· ప్రయివేట్ స్కూల్స్‌లో అడ్మిషన్ కొరకు ఫలానా స్కూల్‌లో రెండవ తరగతికో లేక 7వ తరగతికో అడ్మిషన్ కావాలని మంత్రిగారి దగ్గరనుంచో, శాసనసభ్యుల దగ్గరినుంచో లెటర్‌వోతే దానిని తీసి అవతల పడవేస్తున్నారు· ఎందుకంటే ఈ మంత్రులతో మాకు జరిగేది ఏమీ లేదు, నా స్కూలు నా ఇష్టం అనే పద్ధతిలో వున్నది· ప్రభుత్వ పాఠశాలల పనితీరు సరిగ్గా లేనందున తల్లిదండ్రులందరు వారి పిల్లలను ఖచ్చితంగా మా పాఠశాలకే పంపుతారనే నమ్మకం ప్రయివేట్ పాఠశాలల వారికి వున్నది· జిల్లాలవారీగా ప్రయివేట్ పాఠశాలలు ఈ ఆంధ్ర రాష్ట్రంలో ఎన్ని వున్నాయనేది ప్రభుత్వానికి లెక్క తెలియదు· ఏదన్నా స్కూల్ ప్రారంభం చేయాలంటే అక్కడ సంబంధించిన డి·ఇ·ఓ· స్కూల్ స్థాపించిన వాళ్ల జాయింట్ ఎకౌంట్‌లో 25,000 పెట్టాలని, అదే విధంగా ఫిజిన్డ్ టీచర్స్‌ను అక్కడ అప్పాయింట్ చేయాలని, అదేవిధంగా స్కూల్ ప్లేగ్రౌండ్ వుండాలనే నిబంధనలు వున్నా అక్కడున్న డి·ఇ·ఓ·లు ప్రయివేట్ మానేజ్‌మెంట్ వారితో కుమ్మక్కు కావడం వలన ఈ నిబంధనలను ఉల్లంఘించి ఈనాడు విశృంఖలంగా ఈ ప్రయివేట్ పాఠశాలలు వెలుస్తున్నాయి· పిల్లవాడికి తల్లిపాలు

ఎంత శ్రేష్ఠమో అలాగే ప్రతి విద్యార్థి కూడ తన మాతృభాషలోనే విద్య నేర్చుకోవాలనే విషయాన్ని చాలా స్పష్టంగా కొఠారి కమీషన్‌లో చెప్పడం జరిగింది. కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో పబ్లిక్ సర్వీస్ కమీషన్, లేక మిగతా వున్నతస్థాయి ఎగ్జామినేషన్స్‌లో అప్పియర్ కావాలన్నా వారి మాతృభాషలో ఎడ్యుకేషన్ అవడం తప్పనిసరి. కానీ మన ఆంధ్ర రాష్ట్రంలో దీనిని అవలంభించడం లేదు కాబట్టి ఏ రాష్ట్రంవాళ్లు అయినా, మాతృభాష ఏదయినా, తెలుగు నేర్చుకోలేకపోయినా ఈనాడు ఎగ్జామినేషన్స్‌కు అప్పియర్ అయ్యే అవకాశం వున్నది. అంతేగాకుండా ఇందాక కృష్ణయాదవ్‌గారు మనవిచేశారు. శాసనసభ్యుల పిల్లలు కానీ, మిగతా వాళ్ల పిల్లలు కానీ ఎంత మంది తెలుగు మీడియంలో చదువుతున్నారు? నా స్వానుభవం చెబుతున్నాను. ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియంలో నా బిడ్డను నేను చదివించాను. 10వ తరగతి అయిన తరువాత, ఇంటర్మీడియట్ తెలుగు మీడియం అయిన తరువాత ఎంసెట్‌కు పోవాలంటే విశాఖపట్టణంలో కానీ, వరంగల్‌లో కానీ, హైదరాబాద్‌లో కానీ తెలుగు మీడియంలో ఒక్క కోచింగ్ సెంటర్ అయినా లేదు. అందుచేత ప్రతిరోజు మా బిడ్డ మమ్మల్ను విమర్శించే పరిస్థితి వున్నది. దయనీయమైన పరిస్థితి ఉన్నది? ప్రభుత్వపరంగా ఎంకరేజ్‌మెంట్ యివ్వాలి. 10వ తరగతి, ఇంటర్మీడియట్ తెలుగుమీడియంలో చదివి వస్తే ఖచ్చితంగా కోచింగ్ సెంటర్స్ ఇస్తామని, వారికి బాసటగా నిలవడానికి ప్రభుత్వం వున్నదనే ధైర్యం ప్రభుత్వం యివ్వకపోతే తల్లిదండ్రులం అయిన మేము మా పిల్లలతో నానా బూతులు తిట్టించుకొని ఇంగ్లీషు మీడియంకు వెళ్లే పరిస్థితి వున్నది. ఈ విషయం మీద ఒక్కసారి అయినా ప్రభుత్వం ఆలోచించిందా? ఒక్కసారి అయినా ప్రభుత్వం స్టేట్‌మెంట్ చేసిందా? లక్షలాది మంది సువర్ణమైన భవిష్యత్తును భ్రష్టుపట్టిస్తున్న విషయం క్యాబినెట్‌లో చర్చించలేదు. మాతృభాషలో వాళ్లు ముందుకు వస్తే ఏ విధంగా ప్రభుత్వం సహకరించబోతున్నదనేది మనవిచేయాలి. జిల్లాపరిషత్‌కు రాజ్యాంగ సవరణద్వారా మనం ఎన్నికలు జరుపుకుంటున్నాము. టీచర్స్ ట్రాన్స్‌ఫర్ అనేది అవినీతికి నిలయమయింది. ప్రతి మండలంలో కానీ, జిల్లా పరిషత్‌లో కానీ, టీచర్స్ ట్రాన్స్‌ఫర్ ఒక పెద్ద సమస్యగా మారిపోయింది. ట్రాన్స్‌ఫర్ విషయంలో ముందు మండల్ అధ్యక్షుని దగ్గరకు తరువాత జడ్.పి.టి.సి.ల దగ్గరకు అక్కడి నుంచి జిల్లాపరిషత్ ఛైర్మన్ల దగ్గరకు రావడం, ఛైర్మన్లు సరిగ్గా సమాధానం చెప్పకపోతే విద్యాశాఖ మంత్రిగారి దగ్గరకు వెళ్లడం, అక్కడినుంచి ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్లే పరిస్థితి ఉన్నది. ఒక టీచర్ వచ్చి నాకు అన్యాయం జరిగింది, నన్ను తీసివేసి ఇంకో టీచర్‌ను అక్కడ అప్పాయింట్ చేయించింది మండలాధ్యక్షురాలు లేకపోతే జిల్లాపరిషత్ ఛైర్మన్ చేశారంటే మేము కూడా ప్రభుత్వానికి రిప్రజెంట్ చేసే దయనీయమైన స్థితి ఉన్నది. అందుచేత రాజస్థాన్‌లో వున్నట్లు వారు కూడా ఒక రూల్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్‌ను ఎవాల్వ్ చేసినట్లయితే పంచాయతీరాజ్‌కే గాకుండా మొత్తం ప్రభుత్వంలోని అన్ని విభాగాలకు అవసరమే అవుతుంది. కానీ ఇప్పుడు ఎక్సపర్మెంటల్‌గా టీచర్స్‌కు సంబంధించి రూల్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్‌ను ఎఫెక్ట్ చేయాలి. రూల్ అనేది ప్రత్యేకంగా లేదు. దానికి కోడ్ అని అందులో లేదు. జిల్లాపరిషత్‌లో అయితే ప్రభుత్వం కొన్ని రోజులు ట్రాన్స్‌ఫర్స్ స్టాప్ అని చెబుతున్నది. ట్రాన్స్‌ఫర్స్ ఫలానా తేదీలోపల చేయాలని పెడితే అందులోని అన్ని లావాదేవీలు

జరుగుతాయి· వేల లక్షల రూపాయలు ఈనాడు చేతులు మారుతున్నాయి ఈ రాష్ట్రంలో· ఎన్ని మారినా చివరకు మరల ముఖ్యమంత్రిగారి దగ్గరకు వస్తే ప్రత్యేక జి·ఒ· మన కార్యదర్శిగారు ఇస్తారు· వీటన్నిటిని అతిక్రమించి జి·ఒ· ఇచ్చే అధికారం వున్నది· ఈ ప్రత్యేక జి·ఓ·లు స్పెషల్ ట్రాన్స్‌ఫర్స్ అనేవే లేకుండా ఒక రూల్‌ను ఎవాల్వ్ చేస్తే మంచిది· ఆ విధంగా యాక్ట్ తేసుకురావాలి· ఏ టీచర్ అయినా మూడు సంవత్సరాలు లేక రెండు సంవత్సరాలు దానికన్నా ఎక్కువ వుండడానికి వీలులేదు· వుంటే ఆటోమాటిక్‌గా సస్పెండ్ చేయండి· అలాంటి కఠినమైన రూల్స్ పెడితేనే విద్యార్థుల భవిష్యత్తు బాగుపడే అవకాశం ఉన్నది· లేకపోతే టీచర్స్ ట్రాన్స్‌ఫర్స్‌తోనే ఈ రాజకీయాలతోను టీచర్స్ రాజకీయనాయకులు అయిపోతున్నారు· ఇలాంటి పరిస్థితి వున్నది కాబట్టి ఒక రూల్‌ను ఎవాల్వ్ చేయాలి· యశ్‌పాల్‌కమిటీ రిపోర్టు ఇచ్చిన తరువాత కూడా నర్సరీ మరియు ఫస్ట్ క్లాస్‌కు వెళ్లే విద్యార్థులకు ఇంటర్వ్యూలు కాదు గదా· వాళ్ల తల్లిదండ్రులకు ఇంటర్వ్యూలకు ఇంటర్వ్యూలు, తల్లిదండ్రులకే కాదు వాళ్ల తాతల ఇంటర్వ్యూలు ఇవన్నీ చూస్తూ ఉంటే అల్‌సేషియన్ డాగ్స్‌కానీ, ఇలా కొన్ని జీవిత చరిత్రలు చదువుతాము· ఇది జర్మనీలో పుట్టింది· అక్కడ పుట్టింది అనే పద్ధతిలో ఈ ఇంటర్వ్యూలు వున్నవి· హృదయాలకు గాయం కలిగించే విధంగా పెద్ద, పెద్ద పుస్తకాలు, ఆ బరువు పుస్తకాలు మోయలేక, దారుణంగా వున్న పరిస్థితుల చూసి యశ్‌పాల్ కమిటీ రిపోర్టు ఇవ్వడం, అలాగే చతుర్వేది కమిటీ రిపోర్టు ఉన్నది· ఆ రిపోర్టులలో జాతీయస్థాయిలో చాలా స్పష్టంగా చెప్పారు· పసిపిల్లలకు ఇంటర్వ్యూలు అనేది లేదని నిషేధించారు· మరి అలా నిషేధించినప్పుడు మన రాష్ట్రప్రభుత్వంలో ఏ పాఠశాలల్లో ఇంటర్వ్యూలు పెడుతున్నారు అనేది చూసే బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది· దాని గురించి ఆలోచించే పరిస్థితి లేదు· అంతేగాకుండా 8వ తరగతి వరకు ఫీజు లేదనేది హ్యూమన్ రీసోర్సెస్ వాళ్లు పెట్టారు· కర్నాటకలో, మహారాష్ట్రలో, తమిళనాడులో లేదు· మరి ఇక్కడ ఉన్నదో, లేదో మంత్రిగారు చెప్పాలి· హ్యూమన్ రీసోర్సెస్ నుంచి లెబర్ వచ్చిన తరువాత ప్రభుత్వం ఒక నిర్ణయం 1994వ సంవత్సరంలో తీసుకుని ప్రకటన చేసిందని అనుకుంటాను· ఆ ప్రకటనను చూసి తల్లిదండ్రులంతా చాలా సంతోషపడ్డారు· 7వ తరగతి వరకు ఫీజు లేదన్నారు· కానీ అది అమలు అయిందా, లేదా? ఆ కాగితాలు అక్కడినుంచి ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు వెళ్లినాయా, లేదా అనే విషయాన్ని మంత్రిగారు స్పష్టం చేయాలి· ఇకపోతే స్పోర్ట్స్ కానీ, మిగతా ఎన్నో అంశాలు వున్నాయి· ఈనాడు క్రీడలు చాలా అవసరం· స్కౌట్స్ మరియు గైడ్స్ ట్రయినింగ్ కూడా చాలా గ్రామాలలో అవసరం అయినా కూడా రాష్ట్రప్రభుత్వం అది రద్దు చేసింది· ఇప్పుడు శిక్షణ ఇచ్చే పరిస్థితి లేకుండా పోయింది· అదేవిధంగా పి·ఇ·టి·లు లేరు· స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌లో సమర్థవంతమైన ఆఫీసర్ల శ్రమను ప్రభుత్వం ఏ విధంగా తీసుకోబోతున్నారు? ఇవాళ సెప్టెంబర్ నెల జీతభత్యాలు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదు·

ర6·40 సా·

ఈనాడు వాలీబాల్ క్రీడలను, కోకో క్రీడలను తొలగించారు· హాస్టల్స్‌లో ఎడ్మిషన్స్‌ను తక్కువ చేశారు· వరంగల్లులో, శ్రీకాకుళంలో, సంగారెడ్డిలో అక్కడ వుండే ఎడ్మిషన్స్‌ను తక్కువ చేశారు· ఆఫీసులో 40మంది ఉద్యోగస్థులు వున్నారు· వారికి జీతభత్యాలు యిచ్చే పరిస్థితి లేదు· అటువంటి పరిస్థితుల్లో స్పోర్ట్స్ అథారిటీ

వుంటే, ఆంధ్ర రాష్ట్రంలో స్పోర్ట్సుకు ఎంకరేజ్‌మెంటు యిచ్చే పరిస్థితి వుంటుందా అని మనవిచేస్తున్నాను· స్టేడియమ్స్‌ను వదిలిపెట్టండి? వున్న ప్లే గ్రౌండ్స్‌లో మళ్ళీ స్పోర్ట్స్ బిల్డింగ్సు వస్తున్నాయి· ప్రతి మండలంలో కేటాయించిన స్థలాలు వెంటనే ఎంక్రోచ్‌మెంటు అవుతున్నాయి· కోకో కాని, వాలీబాల్‌కాని తీసివేశారని పేపర్లో వార్తద్వారా తెలుసుకున్నాం· ఆంధ్రరాష్ట్రంలో ఇక ఆటలు వుండవు· ప్రపంచ క్రీడల్లోకి గ్రామాలలోని పేదప్రజలనుంచి వస్తున్నారు· ఇతర దేశాల్లో చూస్తే వారు చాలా సమర్థంతంగా ప్రదర్శిస్తున్నారు· వారు గోల్డ్ మెడల్స్ తీసుకుంటున్నారు· మారుమూల ప్రాంతాలలో, పట్టణాలలోగాని, క్రీడలు, క్రీడాకారులు వచ్చే అవకాశం లేదు· ఇది చాలా ధారుణంగా ఉన్నది· నివేదిక యిస్తున్నట్లు పేపర్లో చూశాను· వెంటనే ప్రత్యేక కేటాయింపు చేసి, క్రీడలను ప్రోత్సహించకపోతే యీ గోలీల ఆట ఆడుకునే పరిస్థితి ఉన్నది· ఇటువంటి దయనీయమైన స్థితి వున్నది· వీటన్నిటి మీద కొన్ని విధానాలు, ప్రత్యేకమైన నిర్ణయాలు తీసుకోవాలి· ప్రస్తుతం వున్న పరిస్థితిని ఎలా అధిగమిస్తారు? ఏ ప్రైవేటు స్కూల్సును మీరు నియంత్రిస్తారు? కన్‌సెషన్ యిస్తున్న యాజమాన్యాన్ని సరైనవిధంగా నియంత్రించడానికి ప్రయత్నం చేయాలి· ఉన్నత ప్రమాణాలు, ఎంసెట్ కోసం మొదలుకొని, మారుమూలప్రాంతాల్లో విద్యాప్రమాణాలు పెంచవలసిన అవసరం ఉన్నది· ఈ బడ్జెట్ సరిపోదు· ఇంకా ఎక్కువ కేటాయించాలి· కేటాయింపులతోబాటు మంత్రిగారు కొన్ని విధానాలను రూపొందించితే వున్న పరిస్థితిని సరిదిద్దే అవకాశం వుంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను·

(అధ్యక్షస్థానములో శ్రీ ఎం· రాజయ్యగారు వున్నారు)·

శ్రీ డి· నాగేందర్(అసిఫ్‌నగర్):- అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా విద్యారంగం నుంచి మొదలు కావడం చాలా సంతోషకరంగా ఉన్నది· యీ సబ్జెక్టు రెండు, మూడు రోజులనుంచి పోస్టుపోన్ అవుతూ యీ రోజు రావడం ఎబ్బీసేమ్ టైమ్ చాలా బాధాకరంగా వున్నదని చెప్పక తప్పదు· గౌరవ ముఖ్యమంత్రిగారు నిన్న రవీంద్రభారతిలో జరిగిన అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవంలో మాట్లాడుతూ రాష్ట్రంలో సంపూర్ణమైన అక్షరాస్యతను మూడేళ్లలో అంటే 2,000 సంవత్సరం నాటికి తీర్చిదిద్దడానికి యీ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పడం జరిగింది· నాకేమో అర్థంకావడం లేదు· ఏ రకంగా రెండువేల సంవత్సరం నాటికి చేస్తారు? ఏ రకంగా పూర్తి అవుతుంది? ఇది పేపర్లకు పరిమితమా; ప్రాక్టికల్‌గా అయ్యే అవకాశం వున్నదా అని తమద్వారా అడుగుతున్నాను· యీ స్టేట్‌మెంట్‌ను చూసిన తరువాత మాకు ఏమి అనిపిస్తున్నది అంటే, బచావత్ అవార్డు కమిటీ రెండువేల సంవత్సరానికి ప్రాజెక్టుల కంప్లీట్ చేయాలని తీర్పు ఉంది· అందులో ఎంత అవస్థ వున్నదో, ఇందులో కూడా అదే అవస్థ వున్నదని నేను భావిస్తున్నాను· యిది ఏ రకంగా సర్దుబాటు అవుతుందో యీ ప్రభుత్వం యొక్క ప్లాను ఏమిటో నాకు తెలియదు కానీ, కొన్ని వాస్తవాలు మాత్రం ప్రభుత్వం దృష్టికి తేవాలనే ఉద్దేశ్యంతో ఉన్నాను· ఈ రోజు రాష్ట్ర పరిస్థితిని ఒకసారి మీరు ఆలోచించవలసి వుంటుంది· ఒకటవ తరగతి టెక్స్ట్ బుక్సు ఇంతవరకు సప్లయి కాలేదు· ఒక ప్రక్కన యీ రాష్ట్రప్రభుత్వం

2,000 సంవత్సరం నాటికి అందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతామని చెప్పడం జరుగుతూ ఉంది· ఇన్ని మాసాలు అయినప్పటికీ ఇంతవరకూ బుక్సు రావడం లేదు· ఒక ఎగ్జాంపుల్ చెపుతాను· మా స్వంత సిస్టర్ సన్ మొన్ననే యు·కె·జి· కంప్లీట్ చేసిన తరువాత ఫస్టు క్లాసుకు వెళ్లడం జరిగింది· ఇంకా బుక్సు రాలేదని అందోళన పడుతున్నారు· చిన్నపిల్లలు అందరు కూడా అందోళన పడుతున్నారు· నేను సహచర శాసనసభ్యులతో మనవిచేసేది ఏమిటంటే, నేను విద్యారంగం విషయంలో కాంట్రవర్సీలోకి పోకుండా పార్టీ ఏది అయినా మీ ఉద్దేశ్యం, మా ఉద్దేశ్యం ఒకటే· అందులో ఎలాంటి బేదాభిప్రాయం లేదు· కాని, విద్యారంగాన్ని ఎలా మెరుగుపరచాలి, రాష్ట్రాన్ని ప్రగతిబాటలో ఎలా తీసుకెళ్లాలి అనేది ఆలోచించాలని కోరుచున్నాను· పార్టీలకు అతీతంగా కోరుచున్నాను· ఒకటవ తరగతికి వచ్చిన పిల్లాడు ఏమి కొనుక్కుంటాడు? ఇక్కడి నుంచి ఓల్డు బుక్సుతోనే కంప్లీట్ అవుతుందాయని ఆలోచనలో వున్నారు, నాలుగుమాసాలు అయినప్పటికీ బిక్సుబుక్సు ప్రింటింగు పెన్సు ఒక 6 లక్షల బుక్సు ప్రింటు అయ్యాయి· తరువాత ప్రైవేటువారికి యివ్వడం జరిగింది· కాని ఎన్ని సంవత్సరాలు? నేను పార్టీని కించపరచడం గాని, క్రిటిసైజ్ చేయడం గాని కాదు· ముఖ్యమంత్రిగారు పదేపదే చెపుతున్నారు· ఎక్కడ అయినా అవకతవకలు జరిగితే మా దృష్టికి తీసుకురండని చెపుతున్నారు· చర్య తీసుకుంటామని అంటున్నారు· స్కూల్ ఎడ్యుకేషన్ మరియు హయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టర్లు ఉన్నారు· కొంత మంది అధికారపార్టీకి బంధువులు అయిన ప్రైవేటు ప్రింటింగు ప్రెస్‌కు ప్రింటింగు ఆర్డర్స్ యిచ్చారు· ప్రైవేటు ప్రెస్సుకు రావాలని ప్రయత్నం చేస్తున్నారు· దానిని అరికట్టి, వీళ్లెనంతవరకు చర్య తీసుకోవడానికి ఇదివరకే ఒక హౌసు కమిటీని కూడా వేయడం జరిగింది· దానికి ఈ విషయం రిఫర్‌చేయాలని తమద్వారా కోరుచున్నాను· రెండవది, ముఖ్యమంత్రిగారు కొన్ని కళాశాలలను కొన్ని జూనియర్ కాలేజీలను ఇతర ప్రాంతాలలో ఇవ్వాలని కూడా నిర్ణయిస్తున్నారు· మొన్న మన ముఖ్యమంత్రిగారు మన రాష్ట్రంలో పర్యటించినప్పుడు అందులో ప్రత్యేకంగా ఎక్కడ అయితే రాబోయే ఎలక్షన్స్ జరుగబోతున్నాయో అక్కడ జూనియర్ కాలేజెస్‌ను ఇస్తామని ప్రకటించడం జరిగింది· ఎన్నికలకు భారం కాకుండా, ఎన్నికలు అయిన తరువాత కూడా ఆ కార్యక్రమాలపై కూడా చిత్తశుద్ధి వుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను· ఏది అయితే ప్రజల వద్దకు పాలన అనే కార్యక్రమం వుందో, నా నియోజకవర్గంలో స్కూలు ఎడ్యుకేషన్ మినిస్టరుగారి దృష్టికి తీసుకురావాలని ప్రయత్నం చేశాను· కాని టీజీగా చుండడంవల్ల రాలేదు· మారుమూల గ్రామాలలోని పరిస్థితి గురించి మిత్రులు శ్రీ వేంకటేశ్వరరావుగారు చెప్పారు· నీజామాబాగు రూరల్ ఏరియాలో ఏ రకంగా వుందో తెలియదు కాని ఇతర గ్రామాల గురించి ఆలోచించాలని కోరుచున్నాను· ప్రజల వద్దకు పాలన కార్యక్రమంలో మా నియోజకవర్గంలో వుమయూనీనగర్‌లో గవర్నమెంటు స్కూలు ఉన్నది· దాని పరిస్థితి ఎంతో అధ్వాన్నంగా ఉన్నది· దాంట్లో సుమారు రెండు శాఖలు ఉన్నాయి· శ్రీ సుబ్రహ్మణ్యంగారు జిల్లా కలెక్టరుగా వున్నప్పుడు వారితోబాటు కొంతమంది మంత్రులు విజిట్ చేయడం జరిగింది? అదేవిధంగా గవర్నమెంటు హైస్కూలు పాస్టానీలో ఉన్నది· పిల్లలు ఏ రకంగా చదువుతున్నారు? విద్యను నిజంగా పిల్లలకు కల్పించాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి వుండాలి·

ప్రజా ప్రతినిధులకు అందరికి ఆ ఉద్దేశ్యం వుండాల్సిన అవసరం ఉంది· మనమీద ఎంతో గురుతరమైన బాధ్యత ఉంది· బాధ్యతలను విమర్శించి ప్రవర్తిస్తున్నారు· పాస్టాన్‌లో ఉన్న ప్రభుత్వస్కూలు గురించి ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను· అక్కడ పిల్లలు చదువు కోవడానికి కాదు గాని – ఆ స్కూలు బిల్డింగు చాలా పురాతనమైనది· కూలిపోవడానికి సిద్ధంగా ఉంది· కాబట్టి పిల్లలు చదువుమీద కాన్‌సంట్రేషన్ చేయక డ్రవర్డ్ అవుతున్నారు· విజయనగర్‌కాలనీ ఆ ఏరియాలోనే పెద్ద కాలనీగా వున్నది· అక్కడ వున్న స్కూలు చూసినట్లయితే గ్రౌండుఫ్లోర్‌లో ఎన్ని క్లాసులు రన్ అవుతున్నాయో, మొన్న వచ్చిన భారీ వర్షాల్లో మొత్తం క్లాసులన్నీ వాటర్‌తో నిండి, ఫ్లడింగు అయిన పరిస్థితి మీ దృష్టికి తీసుకువస్తున్నాను· ఇలాంటి చిన్న చిన్న మార్పులు విద్యారంగంలో చేయకపోతే ఏ రకంగా పిల్లలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతారో ఒకసారి ఆలోచించుకోవాలని కోరుతున్నాను·

6·50 సా· | నాంపల్లి జూనియర్ కాలేజీలో చదువుతున్న విద్యార్థుల పరిస్థితిని ఒక్కసారి వైూయర్ ఎడ్యుకేషన్ మంత్రిగారు విజిట్‌చేస్తే తెలుస్తుంది· నేను ప్రతీ సంవత్సరం ఏదయినా అడ్మిషన్ గురించి అక్కడి ప్రిన్సిపాల్ దగ్గరకు వెడితే వారు ఎప్పుడు కూడా మాకు స్కూల్ బిల్డింగ్స్ ఎక్స్‌టెన్షన్ కావాలి· మా పరిస్థితి ఈ రకంగా ఉన్నది· కూర్చోవడానికి కూడా సరైన ఫెసిలిటీస్ లేవు అని చెప్పడం జరుగుతున్నది· ఈ డిమాండ్ ఇద్దరు ఎడ్యుకేషన్ మంత్రులకు సంబంధించినది కాబట్టి చెబుతున్నాను· ప్రయివేట్ కళాశాలల్లో జరుగుతున్న అవకతవకల గురించి కృష్ణయాదవ్‌గారు మాట్లాడుతూ దానికి బడ్జెట్ ఎలొకేషన్ చేస్తున్నామని, ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో వున్నదని అన్నారు· మేము కాదనడం లేదు· చిత్తశుద్ధితో వుంటే చాలా సంతోషమే· విద్యారంగానికి సంబంధించినది కాబట్టి రాజకీయాలకు పోకుండా దీనిని ఎలా మెరుగుపరచాలా అనేది చూడాలి· మన రాష్ట్రానికి మంచిపేరు వచ్చేది కాబట్టి ఎలాంటి కాంట్రవర్సీకి పోకుండా మన రాష్ట్రాన్ని ఏ రకంగా ముందుకు తీసుకుపోవాలనే ఉద్దేశ్యంతో మాట్లాడవలసిన అవసరం ఉన్నది· ప్రయివేట్ స్కూల్స్ విషయం చూసినట్లయితే ఎంతో విచ్చలవిడిగా డబ్బులు కలెక్ట్ చేస్తున్నారు· ఈ పరిస్థితులను చూస్తూఉంటే తల్లిదండ్రులు ఏదోరకంగా మా పిల్లవాడు వున్నతస్థాయికి ఎదగకపోయినా టెక్నికల్‌కు వెడితే సరిపోతుంది అనే ఉద్దేశ్యంతో ఎస్·ఎస్·సి· పూర్తి కాగానే ఐ·టి·ఐ·కి· గానీ లేకుంటే పాలిటెక్నిక్‌కు వెడతానని ఆ రకంగా డిప్లోమా హోల్డర్స్‌గా తయారుచేసుకుంటున్నారు· ఐ·టి·ఐ·లను కూడా మెరుగుపరచాలనే చిత్తశుద్ధితో ప్రభుత్వం వున్నదని కృష్ణయాదవ్‌గారు చెప్పారు· పేద కుటుంబానికి చెందిన కొంతమంది విద్యార్థులు గవర్నమెంట్ ఐ·టి·ఐ·లో దరఖాస్తులు పెట్టుకుంటే ప్రయివేట్ ఐ·టి·ఐ·లకు వెళ్లండి· ఇక్కడ మీకు అవకాశం దొరకదు అని వాళ్లే రికమెండ్ చేస్తున్నారు· ఇది వాస్తవం· ఎందుకంటే ఇది నా నియోజకవర్గం మల్లేపల్లి ఐ·టి·ఐ· పరిస్థితి· దీనిలో ఎన్నో అవకతవకలు జరుగుతూ ఉన్నాయి· ఏ రకంగా విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారో ప్రభుత్వమే ఆలోచించాలి· విడవ తరగతినుంచే లేకేడేలు మొదలయ్యాయి· జగన్‌మోహన్‌రెడ్డిగారు ఎడ్యుకేషన్ సెక్రటరీగా వున్నప్పుడు సుమారు

8 సంవత్సరాలు లేదా 10 సంవత్సరాల క్రితం అనుకుంటాను వారు బోర్డ్ ఎగ్జామినేషన్స్ తీసివేసి ఓపెన్‌గా గ్రేడ్ ఇచ్చి ఎగ్జామినేషన్స్ కండక్ట్ చేస్తే మంచిదని, పిల్లలలో కూడా మంచి కెరీర్‌కాన్షస్ ఉంటుందనే ఆలోచన అప్పుడు వుండినది· మరి అలాంటి ఆలోచన ఈ ప్రభుత్వానికి ఏదయినా ఉన్నదా? ఇంజనీరింగ్ కాలేజీల గురించి, మెడికల్ కాలేజీల గురించి ఈ రాష్ట్రప్రభుత్వం మొన్ననే పత్రికలలో ప్రకటన చేసింది· మరి ఆ మెడికల్ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలు ఇస్తున్నారో, ఇవ్వలేదో తెలియదు కానీ, దానిలో ఉన్న గ్రేడ్‌లెన్స్ ఏమిటి? ఏ గ్రేడ్‌లెన్స్ ప్రకారంగా ఇస్తున్నారు? స్పోర్ట్స్ విషయంలో మనం వేరే రాష్ట్రాలతో కంపేర్ చేసుకున్నట్లయితే ఎంతో వెనుకబడి ఉన్నాము· స్పోర్ట్స్‌మెన్‌కు ప్రాపర్ ఎంకరేజ్‌మెంట్ మన రాష్ట్రంలో లేదు· స్పోర్ట్స్‌కు సంబంధించిన మంత్రిగారు హౌస్‌లో లేరు· నేను స్కూల్ ఎడ్యుకేషన్ మంత్రిగారికి, అదే పద్ధంగా హ్యూమన్ ఎడ్యుకేషన్ మంత్రిగారిని కోరేది ఏమిటంటే మనం ఏ రకంగా వ్యక్తిని పెట్టిన తరువాత అది నేడును ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఆలోచిస్తామో అదేరకంగా విద్యారంగంలో కంపల్సరీగా స్పోర్ట్స్‌కు సంబంధించి ఒక పీ·టీ·పీరియడ్ పెట్టినట్లయితే ఆ విద్యార్థులు మంచి స్పోర్ట్స్‌మెన్‌గా తయారు అయి ఈ రాష్ట్రానికి పేరుతెచ్చే అవకాశం ఉంటుంది· మన రాష్ట్రంలో హైదరాబాద్ సిటీలో ఉన్న ఎల్·బీ· స్టేడియం గురించి వారు ఒక్కసారి ఆలోచించాలి· పేపర్లలో పెద్ద, పెద్ద ఫోటోలతో రావడం జరిగింది· ఇతర రాష్ట్రాలనుంచి కానీ, మన రాష్ట్రంలోని వేరే జిల్లాలనుంచి వచ్చినా స్పోర్ట్స్‌మెన్‌లకు హాస్టల్ ఫెసిలిటీ ఉండేది· అక్కడ వారికి టాయిలెట్ అవకాశం ఉండేది· దానిని కూలగొట్టి షాపింగ్ కాంప్లెక్స్‌లు కట్టారు· రకరకాలైన బిజినెస్‌లు నడుస్తున్నవి· మంత్రిగారు ఒకసారి అక్కడికి వెళ్ళి చూస్తే తెలుస్తుంది· అర్జున్ అవార్డ్ కానీ, లేక అంతర్జాతీయ స్థాయిలో పోల్చాని ఈ రాష్ట్రానికి పేరు తేవాలనే ఉద్దేశ్యంతో జీవితాంతం కృషిచేసిన స్పోర్ట్స్‌మెన్స్‌కు ఎల్·బీ· స్టేడియంలో ఎలాంటి అవకాశాలు లేకుండా అక్కడ బిజినెస్ సెంటర్‌గా మారిపోతే ఎలా? సెకెండ్ సదరన్ స్టేట్ లెజిస్లేచర్స్ స్పోర్ట్స్ అని పెట్టుకున్నాము· దానికి డబ్బు ఎలకేట్ చేయడం జరిగింది· అదే రకంగా స్పోర్ట్స్‌మెన్‌కు ఎంకరేజ్‌మెంట్ ఇచ్చి డబ్బు కేటాయించినట్లయితే మంచి అభివృద్ధి వస్తుంది· మన రాష్ట్రానికి మంచి పేరు వస్తుంది· షటిల్ ఆడడానికి మన రాష్ట్రంనుంచి పుల్లెల అనే అమ్మాయి ఒలింపిక్స్ గేమ్స్‌కు వెళ్ళడం జరిగింది· ఎంతవరకు సక్సెస్‌ఫుల్ అనేది తెలియదు· కానీ స్పోర్ట్స్‌మెన్‌కు ప్రాపర్ ఎంకరేజ్‌మెంట్ లేదు· 18 రోజుల క్రితం విశాఖపట్టణానికి చెందిన గోపీనాథ్, 5 సంవత్సరాల పిల్లవాడి ఫర్‌ఫార్మెన్స్ మానిటర్ చేసినట్లయితే మనం అందరం ఆశ్చర్యపోవాలి· కరాటే ఛాంపియన్, జపాన్‌కు వెళ్ళడం జరిగింది· అంత చిన్న పిల్లవాడు జపాన్‌కు వెళ్ళాడంటే అది మనందరికీ పేరు· మన రాష్ట్రానికి ఎంతో పేరు· ఆ పేద కుటుంబానికి చెందిన పిల్లవాడు మా దగ్గరకు ఆర్థికసహాయం కొరకు రావడం జరిగింది· మా చేతనయినంత ఉదుతా భక్తిగా సహాయం చేయడం జరిగింది· మన ప్రభుత్వం ఆ పిల్లవాడికి సహాయం అందించినట్లయితే రాబోయే రోజులలో ఆ పిల్లవాడు మన రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చే అవకాశం వుంటుందని మనవిచేసుకుంటున్నాను·

7·00 | స్పోర్ట్స్ గురించి మరీ మరీ ఎందుకు చెబుతున్నానంటే, మన రాష్ట్రానికి విద్యా రా· | ఎంత అవసరమో స్పోర్ట్స్‌కూడా అంత అవసరమని మనవిచేస్తున్నాను·

ఇంటర్నేషనల్ ఫ్లేల్డ్ లేబర్ ప్రాజెక్టులో పిల్లలకు విద్య విషయంలో ప్రాధాన్యత యివ్వడం కోసం కేంద్రప్రభుత్వం కూడా నిధులు కేటాయించడం జరిగింది. 23 జిల్లాలలో ఎన్ని జిల్లాలను దీనికింద సెలక్టు చేశారో తెలియదు. వెంకటాపురం, నీకిందరాబాదులను సెలక్టు చేశారు. అయితే యిందులో లక్షలాది రూపాయల అవకతవకలు జరుగుతున్నాయి. ప్రాజెక్టు డైరెక్టరుగా ఒక వ్యక్తిని నియమించడం జరిగింది కాని కేంద్రప్రభుత్వ నిబంధనల ప్రకారం, స్పెసిఫిక్‌గా చెప్పారు. ప్రాజెక్టు డైరెక్టరుగా గవర్నమెంటు ఎంప్లాయినే ఎపాయింటు చేయాలని. కాని ఎపాయింటు కాబడిన వ్యక్తి స్వచ్ఛంద వ్యక్తి. అయనకు రూ.15 వేలు జీతం. రెండు కార్లు.. సుమో జీపు యిచ్చారు. ఏ ఉద్దేశంతో ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలనుకున్నారో అని వెనక్కుపోయి అవకతవకలు జరిగే ప్రమాదం ఉంది. కాబట్టి మంత్రిగారిని కోరుతున్నాను దీనిమీద తగు చర్య తీసుకోమని. రాష్ట్ర ప్రభుత్వానికి పేరువచ్చేలా చూడమని. ఏదైనా సలహాయిస్తే కాంగ్రెసువాళ్ళు విమర్శించారని, మమ్మల్ని అనుకునే అవకాశం ఉంది. అది మంచిదీ కాదు. నేను కోరేది, రాష్ట్రంలో మంచి కార్యక్రమాలు చేపట్టినప్పుడు అందరితో కలసి మెలసి వేదోడు వాదోడుగా ఉంది. కాంట్రవర్సీస్ లేకుండా, చేస్తున్న సజెషన్సును మంచి ఉద్దేశంతో తీసుకుంటారని ఆశిస్తూ, నాకీ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు చెబుతున్నాను.

శ్రీ కె సుబ్బరాజు (విజయవాడ-వెస్ట్):- అధ్యక్షా, ప్రపంచవ్యాప్తంగా నిన్న, ఈ రోజు అక్షరాస్యతా దినోత్సవాలు జరుపుకుంటున్న ఈ తరుణంలో మన రాష్ట్రంలో విద్యాపద్ధు మీద చర్చ జరగడం చాలా హర్షణీయం. గౌరవసభ్యులు అనేకమంది ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్య, సాంకేతిక విద్యను గురించి చెప్పారు. వారు స్పృశించని కొన్ని విషయాలను ఈ పద్ధులకు సంబంధించినని ప్రస్తావిస్తాను. ప్రత్యేకంగా వయోజనవిద్యకు సంబంధించినంతవరకూ పవిత్రమైన జాతీయ కార్యక్రమంగా దానిని భావించాల్సివుంటుంది. 1980వ సంవత్సరంనుంచి 1992 వరకూ దాదాపు 19 లక్షల 88వేల మందిని మాత్రమే అక్షరాస్యులుగా చేయడం జరిగింది. జనాభా పెరుగుతున్న నిష్పత్తిలో యిది పెరగకపోవడంవల్ల మనం అనుకునే లక్ష్యాలు వెనుకబడుతున్నాయి. 1996-97 సంవత్సరానికి సంబంధించి, 8 జిల్లాలలో అక్షరాస్యత విషయంలో కేంద్రప్రభుత్వం యిచ్చిన నిధులు తప్ప రాష్ట్రప్రభుత్వం నుంచి నిధులు లేవన్నది దురదృష్టకరమైన విషయం. అలాగే బాలలకు సంబంధించి, బాలభవన్ల పేరుతో రాష్ట్రవ్యాపితంగా నిర్వహిస్తున్న వాటికోసం రు.70 లక్షలు ప్రణాళికేతరంగ ఖర్చు పెడుతున్నారు. రాష్ట్రంలోని 10 బాలభవన్లు, 31 బాలల కేంద్రాలకు కేవలం రూ.5 లక్షల మొప్పున ఖర్చు చేస్తే బాలలకోసం ఏ రకంగా ఈ కార్యక్రమాలను చేపట్టి, వారిని ఉద్ధరిస్తారో ఆలోచించాలని కోరుతున్నాను. అలాగే గ్రంథాలయాల పరిస్థితి. ఎప్పుడో వున్న గ్రంథాలయాలే తప్ప పెరుగుతున్న జనాభాకు ప్రాంతాలకు అనుగుణంగా వీటిని విస్తరింప జేయడం లేదు. ఇది ఆలోచించాల్సిన విషయం. దీనికి ప్రణాళికా పద్ధులో కేటాయించింది రూ.28 లక్షలు మాత్రమే. 23 జిల్లా గ్రంథాలయాలు 110 మునిసిపల్ పరిధిలో గ్రంథాలయాలు, మరియు బ్రాంచి గ్రంథాలయాలు 140 వుంటే వీటికి కేవలం రూ.28 లక్షలు కేటాయిస్తే ఏ రకంగా కొత్త కొత్త గ్రంథాలు వారు సేకరిస్తారు? ప్రతి

కుటుంబం చేస్తుంచే పన్నులో ప్రతి రూపాయిలో 8 పైసలు గ్రంథాలయ సెస్సుగా వసూలవు తోంది- ఈ డబ్బును దానికి అనుగుణమైన రీతిలో గ్రంథాలయాల ఉద్ధరణకు ఖర్చు పెడుతున్నారా? దీనిని ఆలోచించాల్సిన అవసరం ఉంది- తెలుగు అకాడమీకి సంబంధించి మంచి గ్రంథాలు గతంలో వెలువడేవి- అది యిప్పుడు పేరుకు మాత్రమే ఉంది- కేవలం అది 48 పుస్తకాలు మాత్రమే ప్రచురించిందంటే దానిని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది- ఉర్దూ అకాడమీకి సంబంధించి రూ-38 లక్షలు జీతభత్యాలకోసం ఖర్చుచేస్తూ కేవలం రూ-2 లక్షలు దీనికి కేటాయిస్తే ఏ విధంగా దీనిని అభివృద్ధి చేస్తారు? ఉర్దూ కమ్యూనిటీ హాల్సు కొన్ని ప్రాంతాలలో ఎస్టాబ్లిష్ చేస్తున్నారు- ఉర్దూ మాట్లాడే ముస్లిం ప్రజానీకం వున్న విజయవాడ, గుంటూరు వంటి ప్రాంతాలలో యివి లేవు- దీనిని గురించి ఆలోచించాలి- ప్రభావంగా ఈ ప్రభుత్వానికి సాంస్కృతికరంగం పట్ల సవతితల్లి ప్రేమ వుందేమో ననిపిస్తోంది- ఇది దురదృష్టకరమైన విషయం- కళలను, సంస్కృతిని పోషించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది- మన ప్రభుత్వం గత సంవత్సరం దాదాపు రూ-90 లక్షలు యిందుకు కేటాయిస్తే ఈ సంవత్సరం రూ-46 లక్షలు మాత్రమే బడ్జెటులో కేటాయించారు- 50 శాతం కోత ఎందుకు వచ్చింది? జిల్లాలలో సాంస్కృతిక కేంద్రాలలో కార్యక్రమాలు అసలు కానడం లేదు- రాష్ట్రం వెలుపలకు యితర ప్రాంతాలకు మన సాంస్కృతిక కార్యక్రమాల వ్యాప్తి విషయంలో రూ- 5 లేక 6 లక్షలు వున్నదానిని ఈ సంవత్సరం రూ-50 వేలకు మాత్రమే కేటాయించారు- ఈ రకంగా సాంస్కృతిక ఉద్ధరణ ఏ విధంగా జరుగుతుందో చెప్పండి- ఇది చాలా దురదృష్టకరమైన విషయం- రాష్ట్రంలోని నిష్ణాతులకు, పేద, వృద్ధ కళాకారులకు యిచ్చే పెన్షన్లు దాదాపు సంవత్సరం నుంచి యివ్వడం లేదు- కేంద్రప్రభుత్వం యిచ్చేది కూడా డ్రైవర్లు అయిందా? రాష్ట్రంలో యిచ్చే పెన్షన్లు యివ్వడం లేదు- దీనికి కేటాయించింది కేవలం రూ-7 లక్షల 50 వేలు- దీనిని పెంచాల్సిన అవసరం ఉంది- గతంలో సంస్కృత పండితులకు సహాయం పెద్ద మొత్తంలో వుండేది- ఇది కేవలం వేలకు తగ్గిపోయింది- క్రీడారంగానికి సంబంధించి చాలామంది చెప్పారు- దీనికి సంబంధించిన పద్దులలో గిరిజన క్రీడలకు అవకాశం లేదు- గ్రామీణ క్రీడలకు, యూత్‌క్లబ్బులకు, జిమ్ములకు కేటాయింపులు లేవు- వృద్ధ క్రీడాకారులకు, సహాయం విషయంలో కేటాయింపులు లేవు- ఇది ఆలోచించాల్సిన అవసరం ఉంది- క్రీడా రంగానికి 1994-95లో దాదాపు రూ-293 లక్షలు, 1995-96లో రు-291 లక్షలు కేటాయిస్తే, 1996-97లో 14 లక్షలు మాత్రమే కేటాయించారంటే, ఏ రకంగా క్రీడలను అభివృద్ధి చేస్తారు? అంతర్జాతీయ క్రీడలు క్రికెట్టువంటివి నిర్వహిస్తే, వివిధ వ్యాపార సంస్థలు అడ్వర్టైజ్‌మెంట్ల కోసం ఒకరోజు ఖర్చుపెట్టే డబ్బుకు సమానంగా కూడా ఈ కేటాయింపు లేదు- త్వరలో సదరన్ స్పోర్ట్స్ మీట్ యిక్కడ జరపబోతున్నాం- ఈ స్పూర్తితోనైనాసరే క్రీడోత్సవాలకు, గ్రామీణప్రాంతాల క్రీడలకు, వికలాంగుల క్రీడలకు కేటాయింపులను పెంచాల్సిన అవసరం ఉంది- స్పోర్ట్స్ స్కూల్సులో సీట్ల పరిమితంగా 7-10 రూ- ఉన్నాయి- నిష్ణాతులైన చిన్న చిన్న పిల్లలను ప్రోత్సహించే పద్ధతులలో ఈ స్పోర్ట్స్ స్కూలులో సీట్లు పెంచాల్సిన అవసరం ఉంది- ఇకపోతే, యూత్ సర్వీసెసుకు సంబంధించి లక్షలాది యువకులు పాల్గొన్నవిషయం ఏమిటంటే, గతం

సంవత్సరం కేవలం యూత్ సర్వీసెస్‌కొరకు రూ· ఒక కోటి కేటాయించగా, ఈ సంవత్సరం దానిని రూ·75 కోట్లకు పెంచాలని చేసిన నిర్ణయం నిజంగా హర్షించదగినది· రాష్ట్రంలోని యువతీయువకులకు, నిరుద్యోగులకు చైతన్యం కలిగించడానికి, ఉపాధికల్పించడానికి, వాళ్ల కాళ్లమీద వారు నిలబడడానికి ప్రభుత్వం కేటాయించిన ఈ రూ·75 కోట్లను ఖర్చు పెట్టడానికి కృషిచేయాల్సిన అవసరం ఉన్నది· ఎడ్యుకేషన్‌కు సంబంధించి హైస్కూల్సులో దృశ్య శ్రవణ పథకం క్రింద కొన్ని లక్షల రూపాయలు ఖర్చు చేశారు· కరెంటు లేని చోట్ల కలర్ టీ·వీ·లు· వీ·సీ·ఆర్·లు పెట్టారు· ఇవి ఆ రకంగా నిరుపయోగంగా ఉన్నాయి· వీటిని సక్రమమైన పద్ధతులలో అమలుచేయాల్సిన అవసరం ఉంది· 564 పాఠశాలలకు సంబంధించి, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస అవసరాలైన ఫర్నిచరు, టాయిలెట్సు లేవు· వాటిని సమకూర్చాల్సిన అవశ్యకత ఉన్నది· బాలబాలికలలో శాస్త్రీయ పద్ధతులలో మంచి అవగాహన కల్పించడానికి, చిన్నతనం నుంచి, మారుతున్న కాలమాన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి జిల్లా కేంద్రంలో శాశ్వతంగా సైన్స్ ఎగ్జిబిషన్సును నెలకొల్పితే ఎక్కువ ప్రయోజనాలను సాధించడానికి అవకాశం ఉంటుంది· విద్యాశాఖ వారు ఇది ఆలోచించాలి· చివరిగా, విద్యాలయాలు అంటే కేవలం నిరుద్యోగులను తయారుచేసే కేంద్రాలుగా మాత్రమే కాకుండా విద్యాలయాలు పవిత్రమైన దేవాలయాలుగా, విద్యను బోధించే దేవాలయాలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది· వృత్తివిద్యను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది· వట్టి నినాదాలకు కాదు· ఆచరణ కావాలి· ఉపాధికి తోడ్పడే విద్యావిధానాన్ని బిల్లుద్వారా మార్పుచేయడానికి ప్రభుత్వం తగినటువంటి చర్యలు తీసుకోవాలి· ఈ విషయాలను ఆలోచించి సముచితమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ ఎస్· వెంకటవీరయ్య(పాలేరు):– అధ్యక్షా, ప్రధానంగా క్రీడలకు సంబంధించిన విషయానికి వస్తే, ప్రభుత్వం ప్రతి సంవత్సరం స్పోర్ట్సు గురించి కేలండరు ప్రకటించి, నిర్ణీత వ్యవధిలో వివిధ రకాల ఆటల పోటీలను గ్రామస్థాయి నుంచి, మండలస్థాయి నుంచి, జిల్లా స్థాయివరకూ నిర్వహించే సంప్రదాయం గతంలో వుండేది· కాని ఈనాడు స్కూలు గేమ్సు క్యాలండరు ప్రకటించిన విధంగా సక్రమంగా ఆటల పోటీలు జరగడం లేదు· ఉత్తమ క్రీడాకారులను తయారుచేయాలి· గతంలో అనవాయితీ ప్రకారం హైస్కూలు నుంచి జిల్లాస్థాయి వరకూ నిర్ణీత వ్యవధిలో టైంబౌండు ప్రోగ్రాముగా కేలండర్లను నిర్వహించి ఇంప్లిమెంటు చేయాలి· ఆ రకంగా చేస్తే ఛాంపియన్సు తయారు కావడానికి అవకాశం ఉంటుంది· ఆ రకంగా కాకుండా కేవలం ఆర్భాటంగా పేపరు ప్రకటనల కోసం ప్రభుత్వం నిర్వహిస్తోంది· అందువల్ల క్రీడలు వెనకబడిపోతున్నాయి· ఈ విషయాన్ని సీరియస్‌గా ఆలోచించాలి· గతంలో ప్రతి క్లాసుకి గేమ్స్ పీరియడ్ స్కూల్సులోను, కాలేజీలలోను వుండేది· అది యిపుడు యింప్లిమెంటు కావడం లేదు· అనేక స్కూల్సులో పి·ఇ·టి·లు లేకపోవడం, ఆటస్థలాలు లేకపోవడం, ఆటల పీరియడ్ వున్నప్పటికీ ఆడించకపోవడం చేస్తున్నారు· దీనివల్ల రాష్ట్రంలో క్రీడలు వెనకబడిపోతున్నాయి· కాబట్టి ప్రభుత్వం కంపల్సరీగా చదువుతోబాటు ఆటల పీరియడ్సును ఆటలకోసం కేటాయించాలి· అందువల్ల క్రీడలలో మనం ముందంజ వేసే అవకాశం ఉంటుంది· దీనికోసం సమగ్రమైన క్రీడావిధానం

రూపొందించడంకోసం ప్రయత్నం చేయాలి· అంతర్జాతీయ క్రీడల నిమిత్తం తాత్కాలికంగా ఆర్భాటంగా ఎంపికచేయడం కాక ఉత్తమ క్రీడాకారులను ముందుగా తయారు చేసుకోవాలి· స్కూల్సులో ఉత్తమ క్రీడాకారులకు శిక్షణ యివ్వడమేకాక, కొన్ని రాయితీలు కూడా యిస్తే ప్రత్యేకమైన స్కాలరుషిప్పులు యివ్వడంద్వారా జాతీయస్థాయిలో రాష్ట్రానికి పేరు తెచ్చేలా ప్రయత్నం చేయాలి· సమగ్రమైన విధానం లేకుండా ఆర్భాటంగా అప్పటికప్పుడు ఎంపిక చేస్తే క్రీడాకారులు రాణించలేకపోతున్నారు· వచ్చే 3 సంవత్సరాలకు ముందే ఉత్తమ క్రీడాకారులను ఎంపికచేసి తర్ఫీదు యిచ్చి ప్రోత్సహిస్తే రాష్ట్రం క్రీడారంగా ముందుంటుంది· గ్రామీణప్రాంతాలలో సాంప్రదాయక క్రీడలకు ప్రాధాన్యత యివ్వకపోవడం వల్ల, క్రికెట్ వంటి వాటికి ప్రాధాన్యత యివ్వడంవల్ల సాంప్రదాయక క్రీడలు మరుగున పడిపోతున్నాయి· వాలీబాల్, కబడీ వంటి సాంప్రదాయక క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది· సంప్రదాయాలను పరిరక్షించాల్సిన అవసరం ఉంది· రాష్ట్రంలో కనీస వేతన చట్టప్రకారం రోజుకు వ్యవసాయ కూలీకి రూ·36 యివ్వాలని వుండగా, స్కూల్సులో పనిచేసే స్వీపర్లకు రూ·50 యిస్తూ, కంటిన్‌జెన్సీ ఫండు లేదని 4 సంవత్సరాలుగా ఖమ్మంజిల్లాలో, 8 మండలాలలో నెల్లించడం లేదు· స్కూలు పనిదినాలలో పనిచేస్తున్న స్వీపర్లు, అటెండర్లకు ఈ విధంగా చెల్లించకపోవడం వల్ల వాళ్లు ఏ విధంగా బ్రతుకుతారు? ప్రభుత్వం యీది ఆలోచించాలి· విద్యాశాఖ డిమాండ్సులో కంటిన్‌జెన్సీ ఫండు గ్రాంట్ను గురించి యివ్వలేదు· స్వీపర్ను, అటెండర్లను ప్రభుత్వం మరచిపోయిందా? ఈ విషయం వెంటనే ఆలోచించాలి· స్కూల్సులో కనీస అవసరాలైన చాక్‌పీసులు, బ్లాక్‌బోర్డులు కూడా సమకూర్చలేని పరిస్థితి ఉంది· వీటి విషయంలో స్పష్టమైన విధానాన్ని ప్రకటించి అమలుచేయాల్సిన అవసరం ఉంది· ఈనాడు ప్రైమరీ స్కూల్సు అప్పర్‌ప్రైమరీ స్కూల్సు, హైస్కూల్సు 63,620 రాష్ట్రంలో వుండగా వీటిల్లో 1,05,79,000 విద్యార్థులు, 2 లక్షల 51 వేల మంది టీచర్సు ఉన్నారు· విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేరు· 250 నుంచి 300 మంది విద్యార్థులున్న స్కూల్సులో సింగిల్ టీచర్ కావలా కాస్తున్నాడే తప్ప చదువు చెప్పే అవకాశం లేదు· ఖమ్మంజిల్లాలో 80 పాఠశాలల్లో ఈ పరిస్థితి వున్నందున, గ్రామస్థాయిలో కూడా ప్రైవేటు విద్య వచ్చింది· ఈ విధానానికి స్వస్తి చెప్పి సింగిల్ టీచర్స్ వున్నచోట ఇద్దరు లేక ముగ్గురు టీచర్లను ఏర్పాటుచేయాలి· ఏజన్సీ ఏరియాలలో ఈ సింగిల్ టీచర్ల పరిస్థితివల్ల విద్యావ్యవస్థ దిగజారిపోయి గిరిజనులు విద్యకు దూరం అయ్యే ప్రమాదం ఉంది·

7·20 రా· కేంద్రంద్వారా ప్రాథమిక విద్యను గ్రామీణ ప్రాంత ప్రజలకు అందించవలసిన నైతిక బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉన్నది· అందుకని ఈ విషయంలో ఆలోచించవలసిన అవసరం ప్రభుత్వానికి ఉన్నది· ఈనాడు కోఆపరేటివ్ కాలేజీలు, ప్రయివేటీ కాలేజీల విషయం ఆలోచించవలసిన అవసరం ఉన్నది· ఈనాడు ప్రభుత్వం పర్మిషన్ ఇస్తున్న ఈ కాలేజీలలో వివిధ మండలాల్లో 10వ తరగతి పాసు అవుతున్న విద్యార్థుల సంఖ్య ఎంత? ఆ కాలేజీలకు వున్న వనరులు ఏమిటి? ఇవన్నీ చూడకుండా ఈనాడు ప్రయివేటీ రంగంలో విపరీతంగా కాలేజీలు ఇస్తున్నారు· దానివలన ప్రయివేటీ యాజమాన్యాలు కృత్రిమ కోర్సులు సృష్టించి విద్యను మొత్తం వ్యాపారం చేసి అడ్మిషన్లుకూడా చివర రోజున వాడవిడిగా

చేయడం, విద్యార్థుల దగ్గరనుంచే ఎక్కువగా ఫీజులు వసూలుచేయడం ఈ విధంగా చేస్తున్నాయి. అందుకని కోఆపరేటివ్ కాలేజీలకు కానీ, ప్రయివేట్ కాలేజీలకు కానీ పర్మిషన్ ఇచ్చేప్పుడు అక్కడ విద్యార్థుల సంఖ్య ఏ విధంగా ఉన్నది. 10వ తరగతి పాస్ అవుతున్న విద్యార్థుల ఉత్తీర్ణత శాతం ఎంత ఉన్నదనేది ప్రభుత్వం ఆలోచించి పర్మిషన్ ఇవ్వవలసిన అవసరం ఉన్నది. అదే విధంగా ఈ ప్రయివేట్ కాలేజీలలో కానీ, కోఆపరేటివ్ కాలేజీలలో కానీ అడ్మిషన్స్ విషయంలో రిజర్వేషన్స్ పాటించబడడం లేదు. యాజమాన్యాలు వారి ఇష్టం వచ్చినట్లు అక్కడ విద్యార్థులను ఫిలప్ చేస్తున్నారు. ప్రయివేట్ కళాశాలల్లో, కోఆపరేటివ్ కాలేజీలలో కంపల్సరీగా రిజర్వేషన్ విధానం అమలు అయ్యే విధంగా ఈ ప్రభుత్వం పూనుకోవలసిన అవసరం ఉన్నది. రిజర్వేషన్ పాటించని యాజమాన్యాల మీద చర్య తీసుకోవలసిన అవసరం ఉన్నది. ప్రభుత్వం పర్మిషన్లు ఇస్తున్నది తప్ప అక్కడ అడ్మిషన్స్ ఏ రకంగా జరుగుతున్నానే పర్యవేక్షణ లేని కారణంగా ఆ కాలేజీలలో రిజర్వేషన్ అనేది ఇంప్లిమెంట్ కావడం లేదు. అందుకని ప్రభుత్వం ఈ విషయం ఆలోచించాలి. జూనియర్ కాలేజీలలో లెక్చరర్స్ నియామకం విషయంలో ఎ.పి.పి.ఎస్.సి. కానీ అలాగే ఆంధ్రప్రదేశ్ కాలేజ్ సర్వీస్ కమీషన్ నిబంధనలు కానీ పాటించకుండా వాళ్ల ఇష్టం వచ్చినట్లుగా లెక్చరర్స్‌ను నియామకం చేసుకోవడం జరుగుతున్నది. కొన్నిచోట్ల వాళ్ల ఇష్టం వచ్చినప్పుడు ఆ లెక్చరర్స్‌ను తీసివేయడం, కొత్తవాళ్లను వేసుకోవడంలో ఈ ప్రయివేట్ కాలేజీలలో పని చేస్తున్న లెక్చరర్స్‌కు ఉద్యోగ భద్రత లేకుండా పోతున్నది. వాళ్లకు రు.3,000 లేదా రు.4,000 జీతాలు ఇస్తున్నట్లు రికార్డులలో చూపించుకుని ఆచరణలో మాత్రం రు.1000 లేదా 1,500లకు మించి ఇవ్వడం లేదు. ఈనాడు ఈ ప్రయివేట్ యాజమాన్యాలు రిజర్వేషన్ పాటించకపోగా అక్కడ పనిచేస్తున్న లెక్చరర్స్‌కు కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం జీతం ఇవ్వకపోగా వారి ఇష్టం వచ్చినప్పుడు తీసివేసి ఉద్యోగ భద్రత కూడా లేకుండా చేస్తున్నారు. అందువలన ఈ విషయంలో ఒక నియంత్రణ అవసరం. ఇది ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉన్నది. ప్రయివేట్ కాలేజీలలో కూడా స్కాలర్‌షిప్స్ విషయంలో మిస్‌యూజ్ జరుగుతున్నది. ప్రభుత్వం వెంటనే దీని విషయంలో ఆలోచించవలసిన అవసరం ఉన్నది. కొన్ని ప్రయివేట్ కాలేజీలకు ఎగ్జామినేషన్ సెంటర్స్ ఇవ్వకపోవడం వలన మాస్ కాపీయింగ్ జరుగుతున్నది. ప్రభుత్వమే దీనిని ప్రోత్సహించినట్లు అవుతున్నది. 10 సంవత్సరాలుగా ఆ ప్రయివేట్ యాజమాన్యంలో ఏ రకంగా పరీక్షలు జరుగుతున్నాయనే దానిని సమీక్షించిన తరువాత ఇవ్వాలే తప్ప ఇష్టం వచ్చినట్లు ఒత్తిడులకు తలఒగ్గి ఎగ్జామినేషన్ సెంటర్స్ యివ్వడంవలనే ఈనాడు మాస్ కాపీయింగ్‌కు ప్రభుత్వం అవకాశం ఇచ్చినట్లు అవుతున్నది. అందుచేత ప్రయివేట్ కాలేజీలకు ఎగ్జామినేషన్స్ సెంటర్స్ ఇచ్చేప్పుడు కూడా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉన్నది. ఇక లైబ్రరీలకు సంబంధించి లేటెస్ట్ రెఫరెన్స్ బుక్స్ విద్యార్థులకు, టీచర్లకు అందుబాటులో ఉండేదానికి ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకోలేదు. లైబ్రరీలను ప్రభుత్వం మరచిపోయినట్లు ఉన్నది. ఈనాడు మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న క్రొత్త సిలబస్‌ను విద్యార్థులకు, లెక్చరర్స్‌కు అందుబాటులో వుంచడానికి లైబ్రరీలకు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించవలసిన అవసరం ఎంతయినా వున్నది. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ యివ్వవలసిన అవసరం ఉన్నది. అలాగే లాబ్‌కు సంబంధించి కూడా కెమికల్స్‌కానీ, గ్లాస్‌వేర్

అయిన ల్యాబ్ అసిస్టెంట్‌ను కూడా నియమించవలసిన అవసరం ఉన్నది· ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉన్నది· ఈనాడు ప్రభుత్వం 18 సంవత్సరాల వయస్సు కలిగిన వారికి ఓటు హక్కు కల్పిస్తున్నప్పుడు మరి యూనివర్శిటీలలో కానీ, కాలేజీలలో కానీ ఎన్నికలు నిషేధించడం ఎంతవరకు సమంజసం· అప్పటికి కూడా విద్యార్థులు చదువుకోసం పోరాటం చేయవలసిన అవసరం ఉన్నది· పోరాడకుంటే ఈ ప్రభుత్వాలు విద్యార్థులకు విద్యను అందించే అవకాశం లేదు· అందుకని ప్రభుత్వం ఆలోచించి యూనివర్శిటీ కాలేజీలలో వెంటనే ఎన్నికలు పెట్టవలసిన అవసరం ఉన్నది· ఈ అవకాశం ఇచ్చినందులకు తమరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ ఎం· వెంకటేశ్వరరావు(డిచ్‌పల్లి):- అధ్యక్షా, బడ్జెట్‌మీద చాలా విషయాలు పెద్దలందరు చెప్పారు· అలాగే చాలా మౌలికమైన విషయాలను కూడా సభ దృష్టికి తీసుకు వచ్చారు· అలాగే తమద్వారా ప్రభుత్వానికి కొన్ని విషయాలు తెలియజేయదలచుకున్నాను· బడ్జెట్‌లో వున్న అంకెలను కానీ, కమిట్‌మెంట్స్‌ను కానీ మార్చడం సాధ్యం కాదు· కానీ ఈ రోజున ప్రభుత్వం వాస్తవిక దృక్పథంతో ముందుకు వెడుతున్న సందర్భంలో ఎడ్యుకేషన్ పాలసీని త్వరలో అనౌన్స్ చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉన్నది· ఈ బడ్జెట్‌మీద రెండు గంటలు చర్చ చేసుకుని మన బాధ్యత అయిపోతుందని నేను అనుకోవడం లేదు· ఎడ్యుకేషన్ పాలసీని ఎనౌన్స్ చేయబోయే ముందు దానిని కూడా శ్వేతపత్రాల ద్వారా ప్రాపగాండా ఇచ్చి ఆ మేరకు సలహాలు తీసుకుని రేపు పొద్దున ఎడ్యుకేషన్ పాలసీని ఇంప్లిమెంట్ చేయడానికి పూనుకోవలసిందిగా కోరుతున్నాను· ఎందుకంటే ఎడ్యుకేషన్ చాలా ముఖ్యమైనది· నిరక్షరాస్యతను నిర్మూలన చేయాలని మనం ఎన్నో కార్యక్రమాలకు డబ్బులు వెచ్చించి గ్రామస్థాయికి తీసుకువెళ్లడం జరిగింది· దీనిద్వారా అడల్ట్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి పిల్లలకు చదువునేర్పాలనే ఆలోచనా విధానం గ్రామస్థులలో చాలా పెరగడంతో ఏ తాండాలకు వెళ్లినా, ఎక్కడకు వెళ్లినా పిల్లలను స్కూల్‌కు పంపించే ఏర్పాటు జరుగుతున్నది· ఇప్పటి వరకు మీత్కులు పెప్పినట్లు చదువుకోడానికి పిల్లల సంఖ్య పెరుగుతున్నది కాని క్లాస్ రూమ్స్ లేవు· చాలాచోట్ల చాక్‌పీసులు, బోర్డులు లేవు· ఇదే సందర్భంగా ప్రయివేట్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఇక్కడ విభిన్న పార్టీలు విభిన్న అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నాయి· ప్రభుత్వం చేయగలిగినంత మేరకు ఈ రోజున ఎడ్యుకేషన్ మీద ధనాన్ని వెచ్చిస్తున్నది· ఇంకా అదనంగా రెట్టింపు చేసినా కూడా అభినందనీయమే అని తెలుపుతూ, ప్రయివేట్ ఎడ్యుకేషన్ మీద వున్న అభిప్రాయాన్ని ఈ రోజున మనం మార్చుకోవలసిన అవసరం ఉన్నది· ఎక్కడయినా ప్రయివేట్ ఎడ్యుకేషన్ చేస్తున్నారంటే మనం పోత్సహించాల్సిన అవసరం మన ముందు ఎంతయినా ఉన్నదనేది గుర్తించాలి· అక్కడ వారికి వున్న పరిమిషన్‌లు కానీ, నిబంధనలు కానీ మనం ఒకసారి సమీక్షించవలసిన అవసరం ఉన్నది· స్కూల్స్‌కు పరిమిషన్ యివ్వడానికి ఈ రోజున ప్రభుత్వం దగ్గరకు వచ్చి పరిమిషన్స్ తీసుకొనే పరిస్థితి ఏర్పడుతున్నది· పరిమిషన్స్ విషయంలో క్రమబద్ధమైన, ఆచరణ యోగ్యమైన నిబంధనలు పెట్టి అందులో డి·ఇ·ఒ· ఎడ్యుకేషన్ వరకు మనం చేస్తే బాగుంటుంది· కానీ వారు ఆర్·జె·డి· స్థాయిలోనో, డైరెక్టర్ స్థాయిలోనో, ప్రభుత్వ స్థాయిలోనో తెచ్చుకుంటున్నారు· మనం దానిని ఆక్షేపం లేదు· పరిమిషన్లు ఇస్తున్నాము·

దీనివలన పెరవీలు ప్రోత్సహించిన వాళ్లం అవుతున్నాము. ప్రభుత్వ స్కూల్స్‌కే మనం రూమ్స్ ఇవ్వలేకపోతున్నాం. చాక్‌పీసులు, బోర్డులు ఇవ్వలేకపోతున్నాము. కనీస వసతులు సమకూర్చలేని మనం ప్రయివేట్ స్కూల్స్‌కు పర్మిషన్ కావలసివస్తే, 5 ఎకరాలు భూమి కావాలి. లేకపోతే వెనుక ఒక పెద్ద లిస్ట్ ఉంటుంది. ఇవన్నీ కళ్లనీళ్లు తుడువడానికి రిలాగేషన్స్ మనం ఇస్తూ ఉన్నాము. ఇలాంటి విధానాలకు స్వస్తి పలికి ఆచరణ సాధ్యం అయిన నిబంధనలు పెట్టి పర్మిషన్‌లు ఇచ్చి జిల్లాస్థాయిలో పెడితే మనకు వాళ్లకు ఉపయోగం ఉరుగుతుంది కాబట్టి ప్రభుత్వం, వాస్తవికత దృక్పథంతో ఈ విధానాన్ని అవలంభించాలని కోరుతున్నాను. ఈ రోజున ఎడ్యుకేషన్‌ను ఒక మౌలిక దృక్పథంతో మనం ఆలోచించాలి. ఐ.టి.ఐ.లను ప్రయివేటైజేషన్ చేసే దానిలో మనం ఇంకా కొన్ని ఇబ్బందులు పెడుతున్నాము. కొన్ని కాలేజీలకు పర్మిషన్స్ యివ్వడం లేదు.

7.30 ర. కనుక ఈ విధానాలను మానుకొని, 10వ తరగతి తరువాత వచ్చే విద్యా విధానంలో ప్రైవేటురంగంలో ప్రవేశపెట్టే కోర్సుల విషయంలో ప్రభుత్వం లిబరల్‌గా అనుమతులను ఇవ్వాలని కోరుతున్నాను. బి.యిడి. విషయంలో 3 కోర్సుకు పర్మిషన్స్ యివ్వడంలో మనం ఎందుకు రేస్ట్రిక్ట్ చేస్తున్నామో నాకు అర్థం కావడం లేదు. కాలేజీలు ఇవ్వడానికి ఎందుకు భయపడుతున్నామో నాకు అర్థం కావడంలేదు. బి.యిడి. కాలేజీలు వస్తే, ప్రభుత్వానికి కాని, వ్యవస్థకు కాని వచ్చే నష్టం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. ఎం.బి.ఎ. ఎం.సి.ఎ. బి.యిడి. వంటి కోర్సులలో ఏర్పాటు చేయబోయే కాలేజీలకు నిబంధనలను సడలించి పర్మిషన్లను ఇవ్వాలి.

కొన్నిచోట్ల బి.యిడి. కాలేజీలకు పర్మిషన్లు ఇచ్చారు. వాస్తవంగా ఏ ప్రయివేటు కాలేజీల్నైతే ప్రభుత్వ నిబంధనల ప్రకారం లెక్చరర్లకు జీతాలు ఇస్తున్నారో, ఆ కాలేజీలు సక్రమంగా నడవవు. వారికి 2, 3 లక్షల రూపాయల నష్టం వస్తోంది. నిబంధనలను పెట్టుకుని, లెక్చరర్లకు జీతాలు తక్కువగా ఇచ్చే కాలేజీలవారు తమ కాలేజీలను లాభాలలో నడుపుకుంటున్నారు. కావాలంటే నేను లెక్కలు కూడా చెబుతాను. రు.4,000 ఫీజు ఇస్తున్నారు. స్టూడెంట్స్‌ను లెక్కపెడితే, ఆ కాలేజీలలో రు.3.00 లక్షలదాకా నష్టం వస్తోంది. లెక్చరర్లకు సగం జీతం మాత్రమే ఇచ్చి, వారి పేరుమీద దొంగ అటెండెన్స్ తీసుకునేవారికి లాభాలు వస్తున్నాయి. అటువంటి విధానాలకు స్వస్తిచెప్పి, జీతాలు ఖచ్చితంగా ఇచ్చే విధానాన్ని అమలుపరచాలి. కాలేజీలకు పర్మిషన్స్ ఇచ్చే విషయంలో మీరు కూడా లిబరల్‌గా ఉండాలి.

ఇంజనీరింగ్ కాలేజీల విషయానికి వస్తే, జిల్లాస్థాయిలో ఇంజనీరింగ్ కాలేజీలు వస్తుంటే, మీరు వాటిని ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. పాత విధానాలు మానుకోవాలి. సిలబస్ విషయంలో పిల్లలు పుస్తకాల బరువును మోయలేక పోతున్నారు. మిత్రులు చెప్పారు. మేము కూడా మాస్తున్నాము. బాగా సిలబస్ ఎవరిమీద ఇంపోజ్ చేస్తున్నామో, వారికి 35 శాతానికి పాస్ ఇస్తున్నాము. కొన్ని స్కూల్స్‌లో పరీక్షలు జరగడం లేదు. హయ్యర్ కోర్సెస్‌కు వచ్చేసరికి చాలా సబ్జక్టులు తగ్గిపోతున్నాయి. పెట్టిన సిలబస్‌లు ఎక్కువగా ఉంటున్నాయి. అవసరమైతే కొంత సిలబస్‌ను తగ్గించి, పాస్ పర్సంటేజ్‌ను పెంచాలని కోరుకుంటున్నాను.

యూత్ పాలసీని ప్రభుత్వం ప్రవేశపెడుతోంది· దానికోసం దాదాపు రు·150·00కోట్లు వెచ్చించడానికి ముందుకు వస్తున్నారు· ఇది అభినందనీయం· మేము కూడా హర్షిస్తున్నాము· నేను ప్రభుత్వాన్ని ఒకటే కోరుతున్నాను· ఇక్కడ మేధావి వర్గంగా ఎన్నో స్కీములు చేస్తున్నాము కాని గ్రౌండ్‌లెవెల్‌లో ఇంప్లిమెంట్ కావడం లేదు· ఉదాహరణకు దృశ్య శ్రవణ విధానం గురించి అందరికీ తెలుసు· ఎన్నో స్కూల్స్‌లో టి·వి·లు, వి·సి·ఆర్·లు ఇచ్చాము· నాకు తెలిసి వాటిలో 90 శాతం పని చేయడంలేదు· మళ్లీ బడ్జెట్‌లో క్యాసెట్స్ కొని ఇస్తున్నట్లుగా చూపించడం జరిగింది· ఇవి ఖర్చులు, నష్టాలను పెంచుతున్నాయి· కాని సక్రమంగా అమలు జరగడం లేదు· చట్టాలు, పాలసీస్‌ను పెట్టినప్పుడు అవి జరుగుతున్నాయా లేదా అనేది చూడాలి· ఒక పాలసీ [illegible] ఇక్కడ ఉన్న శాసనసభ్యులతో విస్తృతంగా చర్చలు జరిపి పాలసీని తీసుకోవాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ ఎ·జె·వి·బి· మహేశ్వరరావు(అల్లవరం):– ఛైర్మన్ సర్, ఈ రోజు మన విద్యాశాఖామంత్రిగారు ఇక్కడ జనరల్ ఎడ్యుకేషన్ మీద, స్పోర్ట్స్‌మీద, కల్చరల్ యాక్టివిటీస్ మీద ప్రవేశపెట్టిన రు·2,139 కోట్ల 78 లక్షల 23 వేల డిమాండుకు నేను మద్దతు తెలుపుతూ, ఈ నామ్మె ఎంత కేటాయించామో, అది అంతా కూడా ఖర్చుపెట్టే పరిస్థితి వచ్చేవిధంగా చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను· మొన్న నేను పి·ఎ·సి·లో చూస్తే కేటాయించిన నామ్మలో 5ర శాతం కూడా ఖర్చు పెట్టకుండా మురిగిపోతే ప్రభుత్వానికి జమకట్టిన పరిస్థితిలో విద్యాశాఖ ఉన్నదంటే, అది విచారించదగ్గ విషయం· ప్రస్తుతం ఈ రోజున ఉన్న విద్యా వ్యవస్థలో పోటీ ఎక్కువగా ఉంది· ప్రభుత్వ పాఠశాలలలోనూ, ప్రైవేటు పాఠశాలలలోనూ చదువుతున్న విద్యార్థులలో పోటీ దృక్పథం చాలా ఉన్నది· గవర్నమెంటు స్కూలులో చదివే పిల్లవాడికి 40 శాతం మార్కులు వస్తుంటే, ప్రైవేటు స్కూలులో చదువుకునే పిల్లవాడికి 90, 95 శాతం మార్కులు వస్తున్నాయి· విద్యాశాఖ మంత్రిగారు ఈ వ్యత్యాసాన్ని ఏ విధంగా సరిచేసుకోవాలో చూడాలి·

అక్కడ ఉన్న పేరెంట్స్‌తో, టీచర్స్‌తో ఒక కమిటీని వేసి, స్కూలుయొక్క అభివృద్ధి కార్యక్రమాలు, ఆ స్కూలుకు కావలసిన వసతులను, విద్యా విధానాన్ని వారే నిర్వహించుకోవాలని ముఖ్యమంత్రిగారు సూచించిన విధానం పట్ల మీద్వారా వారికి నా హృదయవాదాలు తెలియజేసుకుంటున్నాను·

మన రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీచేసి సుమారు 20,286 టీచర్ పోస్టులను శాంక్షన్ చేశానని మంత్రివర్యులు తెలియజేశారు· వారికి నా అభినందనలు· అలా శాంక్షన్ చేసి ఇచ్చిన పోస్టింగులలో, వారు అక్కడకు వెళ్లి జాయిన్ కాని పరిస్థితులున్నాయి· అది కూడా మంత్రిగారు గుర్తించి, వారికి ఒక టైము పెట్టి జాయిన్ కాకపోతే, ఆ పోస్టులను లిస్టులో ఉన్న తర్వాత అభ్యర్థులతో భర్తీ చేయాలి· ఇంకా చాలామంది అభ్యర్థులు వయసు పూర్తయిపోయి డాబ్ రానివారు ఉన్నారు కాబట్టి ఎక్కడైనా వేకెన్సీ ఉంటే, ఈ లిస్టు నుంచి భర్తీ చేయవలసిందిగా కోరుతున్నాను·

మంత్రిగారు ఈ బడ్జెట్‌లో 20,388 క్లాసు రూమ్స్‌ను ఒ·బి·బి· క్రింద ఇస్తామని చెప్పడం జరిగింది· ఇది ఎంతవరకు పూర్తవుతుందో మంత్రిగారు గమనించాలి· రు·1·10 లక్షలు ఒక రూమ్‌కు ఇస్తే అక్కడ ఉన్న కాంట్రాక్టర్లు సగం వారే తీసుకునే పరిస్థితులుంటే, ప్లాన్‌స్టరింగ్ చేయక, తలుపులు పెట్టనటువంటి పరిస్థితులలో ఆగిపోయిన స్కూల్స్ చాలా ఉన్నాయి· మీద్వారా కోరేది ఒ·బి·బి· క్రింద రూమ్స్ నిర్మాణానికి సరిపడా గ్రాంటును శాంక్షన్ చేసి పూర్తిగా ఇచ్చిన రోజున ప్రజలు సంతోషిస్తారు· విద్యావిధానం ముందుకు వెళుతుంది· 42,887 స్కూల్స్‌కు మొత్తం మెటీరియల్ అంతా పప్లయి చేశామని చెప్పడం జరిగింది· వాటినీ కాపలా కాసుకోవడానికి అవసరమైన వాచ్‌మెన్‌లను నియమించుకునే విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టి ఎంతో కొంత డీతంతో వారినీ తీసుకుంటే బాగుంటుందని కోరుతున్నాను· ఎడ్యుకేషన్ విధానంలో దగ్గరగా 19 స్టేజీలు నడుస్తున్నాయి· లిటరసీ శాతం చూస్తే, ఎన్నో కోట్ల రూపాయలు గత 50 సంవత్సరాల నుంచి ఖర్చు పెడుతున్నా, లిటరసీ శాతం 40 శాతం ఉంది· 60 శాతం ఇల్లిటరసీ ఉందని బడ్జెట్‌లో చెప్పారు· ఈ పరిస్థితిని ఏ విధంగా అధిగమించాలనేది ఆలోచించాలి· సెంట్రల్ గవర్నమెంటు నుంచి ఫండ్స్ వస్తున్నాయి· అక్షరజ్యోతి, అక్షర దీపం వంటి కార్యక్రమాల క్రింద వచ్చే నిధులు దుర్వినియోగమయ్యే పరిస్థితులున్నాయి· వాటిని సరియైన రీతిలో ఖర్చు పెట్టి అనుకున్న ఫలితాలను సాధించాలి· నా ఏరియాలో కొన్ని చెప్పవలసిన విషయాలు ఉన్నాయి· ప్రైవేటు ఇంజనీరింగు కళాశాలలను శాంక్షన్ చేశామని చెప్పారు· ఆ 8 ఇంజనీరింగ్ కాలేజీలలో ఒకటి ఓడల రేవు గ్రామం దగ్గర ఉన్నది· బిల్డింగులు కట్టడం అన్నీ జరిగిపోయాయి· జీ·ఓ· ఇస్యూ కాని పరిస్థితులలో విద్యార్థులు, ప్రజలు కూడా చాలా ఆందోళన చెందుతూ, నిన్న, మొన్న స్ట్రయికు చేయడం జరిగింది· ఆ విషయాన్ని మంత్రిగారు దృష్టిలో పెట్టుకుని, ఈ సంవత్సరం నుంచైనా కాలేజీ నడుపుకోడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను·

7·40 రా· ఎస్·కె·బి·ఆర్·కాలేజీ, అమలాపురం, చాలా పెద్ద కాలేజీ· అక్కడ కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది కాబట్టి, అక్కడ వి·జి· సెంటర్‌కి అనుమతి ఇవ్వాల్సినదిగా కోరుతున్నాను· మా ప్రాంతములో రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని స్కూల్ ఎడ్యుకేషన్ మంత్రిగారు చెప్పారు· కానీ ఇంతవరకు ఏర్పాటు చేయలేదు· వెంటనే చర్యలు గైకొని రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను· రెసిడెన్షియల్ పాఠశాలలను జూనియర్ రెసిడెన్షియల్ కాలేజీలుగా మార్చేందుకు ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకొన్నందుకు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను· 10వ తరగతి అయిపోయిన తరువాత కాలేజీ స్టడీస్‌లో బాల బాలికలకు హాస్టల్ వసతి కల్పించినందుకు కూడా నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను· ఒక సదుద్దేశ్యంతో బాలబాలికలకు, విద్యాపరంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సమకూరుస్తున్న గ్రాంట్లను పూర్తిగా ఖర్చు చేసేవిధంగా కృషి చేయాలని ఆయా శాఖల మంత్రులను కోరుతున్నాను· సాంస్కృతిక కార్యక్రమాలకు చాలా తక్కువ మొత్తాలు కేటాయించారు· గురు పూజోత్సవంలోనూ అవార్డులు వచ్చిన టీచర్లను సత్కరించాలంటే కూడా డబ్బులు ప్రజలనుంచో, సర్పంచుల నుంచో సేకరించి సన్మానించాల్సిన పరిస్థితులు ఉన్నాయి· అది మంచి పద్ధతి కాదు·

కాబట్టి ప్రభుత్వం కొంత డబ్బుని కెటాయించాలని కోరుతున్నాను· పైన చెప్పిన విషయాలను మంత్రిగారు దృష్టిలో పెట్టుకొంటారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ ఆర్· చంద్రశేఖర్‌రెడ్డి (వనపర్తి):- అధ్యక్షా, గౌరవ మంత్రులు ప్రవేశపెట్టిన ఈ రెండు డిమాండ్‌లకు నేను సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాను· రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యతను సాధించుటకు గాను ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుతున్నాను· స్వాతంత్ర్యం సిద్ధించి 50 సంవత్సరాలైనా మన రాష్ట్రం అక్షరాస్యత విషయంలో చాలా వెనుకబడి ఉంది· భారతదేశంలో అక్షరాస్యత 52·21 శాతం ఉండగా మన ఆంధ్రప్రదేశ్‌లో 44·11 శాతం మాత్రమే ఉంది· పొరుగు రాష్ట్రాలైన కేరళలో 89 శాతం, తమిళనాడులో 62 శాతం, కర్నాటకలో 56 శాతం ఉంది· అక్షరాస్యత క్రమంలో మన రాష్ట్రంలోని చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయి· ఉదాహరణకు మహబూబ్‌నగర్ జిల్లాను తీసుకొంటే వందమంది ఎస్·సి·లకు గాను ఒక అమ్మాయికి మాత్రమే వ్రాయడానికి వస్తోంది· రెండు వందల మంది ఎస్·టి·లకు గాను ఒకరికి మాత్రమే వ్రాయడానికి వస్తోంది· ఇన్ని ప్రణాళికలు ఉన్నప్పటికీ కనీస అక్షర జ్ఞానం కూడా ఇన్నేళ్ల వ్యవస్థలో కల్పించలేదు· ఈ వ్యవస్థ ప్రభుత్వ వైఫల్యం అని చెప్పవచ్చు· అలా అని ఎవర్ని నిందించడం కాదు· ఇంకెవర్నో బాధ్యులను చేయడం కూడా భావ్యం కాదనిపిస్తోంది· అయినప్పటికీ గత ప్రభుత్వ వాయాంలో ఈ విద్య విషయంలో తీసుకొన్న శ్రద్ధ, కృషి గురించి ఆలోచించాలి· సఫలమైనామా? లేక విఫలమైనామా? అనేవి అంకెలే చెపుతున్నాయని తెలియజేస్తున్నాను· మన రాష్ట్రంలో ఈ రోజుకి ఎన్‌రోల్ అయిన విద్యార్థుల సంఖ్య 76 లక్షలు· టీచర్స్ అవైలబిలిటీ చూస్తే ఒక లక్షా తొమ్మిదివేల మంది ఉన్నారు· రాబోయే 15వ తేదీన నియామకం చేయబోయే 30 వేలమంది టీచర్‌లతో కలిపితే ఒక లక్షా నలభైవేల మంది అధ్యాపకులుగా ఉండబోతున్నారు· ప్రయిమరీ స్కూల్స్‌లో ఉన్న ఈనాటి స్టాండర్డ్ రేషియో తీసుకొంటే ఇప్పటికి, ఈ కొత్త రిక్రూట్‌మెంట్ అయిన తరువాత 1:55 నిష్పత్తిలో ఉండబోతున్నారు· మామూలుగా 1:40 నిష్పత్తి యావరేజ్ అనుకొంటే ఇంకా ఉపాధ్యాయులను నియామకం చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వపరంగా చెపుతున్న లెక్కలవల్ల తెలుస్తోంది· ఈనాడు ప్రభుత్వం ఆరు సంవత్సరాల విరామం అనంతరం 30 వేల మంది ఉపాధ్యాయులను నియమించడమన్నది హర్షణీయం· ఇంకా కొంతమందిని భర్తీచేసి 1:40 రేషియోకి తగ్గించడానికి అవసరమైనంత రిక్రూట్‌మెంట్ చేసుకోవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను·

ఇక డ్రాప్‌అవుట్స్ విషయానికి వస్తే పేద జిల్లాలు, వెనుకబడిన జిల్లాలను పరిగణనలోకి తీసుకొంటే, మహబూబ్‌నగర్, అనంతపూర్ జిల్లాలు వస్తాయి· ఇక్కడే ఎక్కువగా డ్రాప్ అవుట్స్ ఉన్నాయి· దీనికి కారణం ఆసక్తి లేక కాదు, అక్కడ పరిస్థితులు అనుకూలంగా లేవు· పేదరికం, అవిద్య ఉంది· అధిక జనాభా కూడా ఉంది· సరైన వసతులు లేని పరిస్థితుల వల్లనే డ్రాప్ అవుట్స్ ఉంటున్నాయి· లిటరసీ రేటు తక్కువగా ఉంది· ఈ జిల్లాల విషయంలో ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ వహించాలని కోరుతున్నాను· గతంలో కొన్ని పాఠశాలలలో ఎన్·సి·సి· ఎప్పటినుంచి వుంది· ఈరోజు క్వాలిఫైడ్ టీచర్స్‌లేరని ఈ ఎన్·సి·సి·ని, రద్దు చేస్తామని అంటుంటే విద్యార్థులు బాధ పడుతున్నారు· కాబట్టి ఈ విషయంలో అవసరమైన రిలాక్సేషన్స్ ఇచ్చి ట్రాన్స్‌ఫర్స్‌పై బ్యాన్ వున్నా ఎవరైనా

మ్యూవ్‌వల్‌గా ట్రాన్స్‌ఫర్స్ పెట్టుకొంటే వాటిని పరిగణనలోకి తీసుకొని ఈ ఎన్·సి·సి·ని కంటిన్యూ చేయాలని కోరుతున్నాను·

మారుతున్న కాలానుగుణంగా విద్యావిధానంలో కూడా మార్పులు రావాలి· ఈ విషయంలో పూర్తిస్థాయిలో సమీక్ష చేసుకొని మారుతున్న కాలానుగుణంగా విద్యావిధానంలో మార్పు చేసుకోకపోతే వేగంగా మారుతున్న ఇతర దేశాల, రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి చూస్తే ఇంకా వెనుకకు నెట్టివేయబడతామని తెలియజేస్తున్నాను·

ప్రయివేటు కళాశాలలకు పర్మిషన్ ఇచ్చేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించకపోతే అనేక అనర్థాలు ఏర్పడతాయి· కళాశాలల ఏర్పాటుకు ఎక్కువగా రిలాక్సేషన్ ఇచ్చినట్లయితే ఒకటి, రెండు సంవత్సరాలు కాలేజీ పెట్టి ఫీజులు తీసుకొని కాలేజీలు మూసివేస్తారు· ఇలా అనేక సందర్భాలలో జరిగాయి· నేను చదువుకున్నప్పటి సంఘటన ఒకటి చెపుతాను· 1971లో నేను ఇంటర్ పాస్ అయిన తరువాత లా చదవాలనే ఉద్దేశ్యంతో నేను హైదరాబాద్ వచ్చాను· శ్రీ పి·వి· రంగారావుగారు 'సత్తెమ్మ నర్సింహారావు మెమోరియల్ కాలేజి' అనే ఒక కాలేజీని ఆబిడ్స్‌లో ఏర్పాటుచేశారు· దాంట్లో మేము జాయిన్ అయ్యాము· జాయిన్ అయిన ఒక సంవత్సరానికే ఆ కళాశాలను మూసివేశారు· మేము వీధిలోకి వచ్చేయగా అప్పటి వైస్ ఛాన్సలర్ మాపైన దయతలచి మమ్ములను వివిధ కూశాలలలో అడ్జస్ట్ చేస్తే మేము లా చదువుకోగల్గాము· అలా పెద్ద పెద్ద వాళ్ళ కాలేజీలే మూసివేశారు· ప్రయివేటు కళాశాలలకు పర్మిషన్ ఇచ్చేప్పుడు పూర్తిస్థాయిలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందా? లేదా? సస్టేనబిలిటీ ఉందా? లేదా? చూడాల్సిన అవసరం ఉంది· ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తారని ఆశిస్తున్నాను· మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ మధ్య ఒక సర్వే జరిగింది· దాని ప్రకారం· 35 సంవత్సరాల వయస్సు ఉన్నవారు ఎంతమంది వేలిముద్రలు వేసేవారు ఉన్నారని చూస్తే దాదాపు 8 లక్షల మంది ఉన్నారు· కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలసి 5 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఒక బృహత్తరమైన లిటరసి కార్యక్రమాన్ని చేపట్టారు· అది కేవలం ఆరు నెలలకు, 8 నెలలకు కాకుండా, కంటిన్యూవస్‌గా పెట్టి, ఇతర జిల్లాలతో బాటు మా మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా లిటరసీ స్థాయి పెంచాలని కోరుతున్నాను· ఇతర అంశాలతోబాటు ప్రాథమిక విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను· ప్రభుత్వం సంపూర్ణ అక్షరాస్యత పట్ల దృష్టిసారించాలని విజ్ఞప్తి చేస్తున్నాను·

శ్రీ జి· బుచ్చయ్యచౌదరి:– తిండికి బకాసురుడు, పనికి పోతరాజు లాగా మారిన విద్యాశాఖ పరిస్థితులను పూర్తిగా మార్చాల్సిన అవసరం ఉంది· రాష్ట్రంలో వేలాది, కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నప్పటికీ ఫలితాలు సాధించలేనప్పుడు దానికి కారణాలు కనుగొని సమస్యా పరిష్కారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది· కేరళ, తమిళనాడు, రాష్ట్రాలతో పోల్చి చూసినప్పుడు మనం ఎందువల్ల లిటరసీలో ముందుకు వెళ్లలేక పోతున్నాము అన్న విషయాలపై ఆలోచించాలి· ఎన్నో స్కీమ్స్ ప్రకటిస్తున్నాము· ఎంతో డబ్బు ఖర్చు పెడుతున్నాము· వయోజన విద్యా కేంద్రాలు అంటున్నాము అవి ఎక్కడ పని చేస్తున్నాయి· ఎంతవరకు అక్షరాస్యత సాధించగలిగామో చూడాల్సిన అవసరం ఉంది·

7-50 రా. అదేవిధంగా స్కూల్ డ్రాపౌట్‌లను నిరోధించాలి. ఆ విషయంలో ఎందుకు విఫలం అవుతున్నాం అన్నది సర్వే చేయాలి. 6 సంవత్సరాల నుంచి 11 సంవత్సరాల వరకూ డ్రాపౌట్ అవుతున్నారు. అందుకు కారణాలు ఏమిటి? వాళ్లంతా పనికి పోతున్నారా? ఎందువల్ల మానుతున్నారన్నది మనం తెలుసుకోవాలి. భవనాలు కడుతున్నారు. అయితే కట్టినవాటి మెయిన్‌టెయిన్ చేసేందుకు గ్రాంట్స్ లేవు. అనేకచోట్ల పాఠశాలల్లో పిల్లలు చెట్లక్రింద చదువుకోవలసి వస్తున్నది.

శ్రీ కె. బాపిరాజు:- చెట్లక్రింద వుంటే మంచిదే.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:- దుర్గా ప్రసాదరావుగారిని మా ఊళ్లో స్కూలుకు తీసుకుపోయి చూపించాలనుకుంటున్నాను. అక్కడ ఒక బాలికల పాఠశాల ఉంది. వంద శాతం పిల్లలు వున్నారు. ప్రీ ప్రైమరీ, ప్రైమరీ, ఎలిమెంటరీ హైస్కూలు వరకు ఉంది. 1200 మంది విద్యార్థులు వున్నారు. గతంలో అందులో ఒకేషనల్ కోర్సులు కూడా వుండేవి. ఇప్పుడు ఆ మెషినరీ అంతా, చేతి వృత్తులకు సంబంధించిన మగ్గాలు, యితర వస్తువులన్నీ తీసేసి, పాడైపోయాయి అంటూ అడిటోరియం పెద్దది ఒకటి వుంటే అందులో పడేసి సీల్ చేశారు. పాడైపోయిన వాటిని బాగుచేసేందుకు అవసరమైన గ్రాంటు లేవంటున్నారు. మరి పని తీరును పర్యవేక్షించే ఇన్స్పెక్టింగు అథారిటీ వారు ఏమి చేస్తున్నారు? అక్కడ ఆరు క్లాసులు వున్నాయి. అందులో విద్యార్థులు వున్నారు. బేవర్స్ లేరు. కారణం అడిగితే వర్షం పడింది కనుక బేవర్స్ రాలేదని విద్యార్థులు చెప్పారు. మరి డి.ఇ.ఓ.లు యితర అధికారులు ఈ విషయాలలో ఎంతవరకు ఇన్స్పెక్ట్ చేస్తున్నారు? అలా వారు పర్యవేక్షించక పోవడానికి కారణాలను తెలుసుకుంటారా? వాటిని గూర్చి ఆలోచించండి. మనం గమనించినట్లయితే డైరెక్టరు నుంచి క్రిందిస్థాయి వరకు అధికారులు వున్నారు. కానీ క్రింది స్థాయిలో సరైన విధంగా నిర్వహణ జరుగుతున్నదా లేదా అని గమనించేందుకు అవకతవకలను నివారించేందుకుగాను ఏ చర్యలు చేపట్టాలన్న విషయాలను గూర్చి ఆలోచించాల్సి వుంది.

పిల్లలు కూర్చునేందుకు క్లాస్ రూమ్స్ లేవు కానీ, అక్కడ పుస్తకాలను అమ్మేందుకుగాను బెక్స్ బుక్స్‌కోసం ఎస్.బి.సి. వారు క్లాసులను గొడౌన్స్‌గా వాడుకుంటున్నారు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే నేను చెపుతున్నాను. మా ఊరే కాదు. మొత్తం ప్రతిచోటా పరిస్థితి యిదేవిధంగా ఉంది.

అంతేకాదు. క్లాసురూమ్ సంగతలా ఉంచి మరుగుదొడ్ల విషయానికి వస్తే, శానిటేషన్, మరీ అధ్వాన్నంగా ఉందది. కరెంటు విషయంలో డబ్బు యివ్వకపోగా కరెంటు లేక మోటార్లు పనిచేయక, నీరులేదు. రాష్ట్రంలో వున్న అన్ని పాఠశాలల పనితీరు యిలాగే ఉంది. కనుక ఈ విషయాలపై బాధ్యత, తగు శ్రద్ధ ప్రభుత్వం వహించవలసి ఉంది. ప్రైవేటురంగం వద్దని అనను. కనీస సౌకర్యాలు లేకుండా పాఠశాలలకు, కళాశాలలకు శాంక్షను యివ్వవద్దని, వున్న పాఠశాలలు, మునిసిపల్, ప్రభుత్వ పాఠశాలలు పనితీరును సమీక్షించడము, భవనాలను యివ్వడమే, యిచ్చినచోట్ల వాటి మరమ్మత్తులపై చేయించడం వంటి చర్యలు తీసుకోవలసిందిగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

కొన్నిచోట్ల కళాశాలలో, పాఠశాలల్లో 90, 100 విద్యార్థులు వుంటున్నారు· అలాంటప్పుడు విద్యార్థులను క్లాసురూమ్స్‌లో వుంచి, ఉపాధ్యాయులు కిటికీలలోంచి, తలుపులలోంచి తొంగి చూస్తూ పాఠాలు చెపుతున్నారు; అవసరమ్మైనచోట్ల సిబ్బందిని పెంచి, ఎడిషనల్ క్లాసెస్‌ను ప్రారంభించాలి· అందుకు ప్రయారిటీ యివ్వాల్సి ఉంది· అలాకాకుండా రికమండేషన్స్‌తోనూ, మరోవిధంగానూ, అవసరంలేని చోట్ల అడిషనల్ క్లాసులు యివ్వడం, వున్నచోట్ల యివ్వకపోవడం వంటి యిబ్బందులు పరిశీలించి తగువిధమ్మైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను·

మా రాజమండ్రిలోనే మొత్తం ఆంధ్రరాష్ట్రం అంతా ఉంది· అక్కడ పబ్లిక్ లైబ్రరీ, గౌతమీ లైబ్రరీ ఉంది· ప్రతి సంవత్సరం దానికోసం 2 లక్షల రూపాయలు భవన నిర్మాణానికి శాంక్షను చేస్తున్నారు· కానీ భవన నిర్మానం మాత్రం జరగడం లేదు· విలువైన సంపద అక్కడ ఉంది· అది భవనం సరిగా లేక వర్షాలకు తడిసి పోతున్నది·

దామెర్ల రామారావు చిత్రాలు వున్నాయి· అవి వర్షాలకు అక్కడ పాడైపోతున్నాయి· విదేశాలలో ఆ చిత్రాలు కోట్లాది రూపాయల విలువ కలిగి వున్నాయి· వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదు· కనీసం అవసరమ్మైనచోట్ల భవనం మరమ్మత్తులు చేయించేందుకు నిధులు అవసరం అవుతాయి·

యూత్‌వెల్ఫేర్ కోసం కోటి రూపాయలు ఇచ్చారు· పెళ్ళిళ్ళలో సర్వాభరణ, సర్వ అలంకార సమీత్తం అని ఆశీర్వదించినట్లుగా యూత్ వెల్ఫేర్‌కోసం కోటి రూపాయలు యిచ్చినా, కోట్లాది రూపాయలు అవసరం అయినచోట్ల అవి ఏ కార్యక్రమాలకు పనికి వస్తాయి? ఎంతవరకు చేయగలుగుతారు? పరిస్థితులను బట్టి నిధుల కేటాయింపులు చేయాలి· అవసరమ్మైన ఎక్విప్‌మెంట్ యివ్వాలి· అవి లేక పాఠశాలలు సరిగా లేక, పిల్లలు యిబ్బందులు పడుతున్నారు· పాఠశాలలకు గ్రాంట్స్ లేవు· పనితీరు సరిగా లేదు· సర్వెన కమాండర్స్‌లేరు· స్కూల్ పరీక్షలలో సర్వెన ఫలితాలు లేవు· ఏ ఒక్కరిద్వారి సభ్యులకోసమో మరోదానికోసమో అవసరమ్మైనచోట్ల సిబ్బందినివ్వక, అనవసరమ్మైన చోట్ల యిచ్చి చేయడం మూలంగా మన విద్యార్థులు వెనుకబడి పోతున్నారు· వాళ్ల పరిస్థితులను గూర్చి ఆలోచించవలసిన అగత్యం· మనకు ఎంతైనా ఉంది· తెలుగు విశ్వవిద్యాలయాల విషయానికి వస్తే అక్కడ అవినీతి పొంది పొర్లుతున్నది· తెలుగువారి సాంప్రదాయాలకు, ఆశలకు చేడ పట్టింది· విశ్వ విద్యాలయంలో కుళ్ళుహాసన వేస్తున్నది· దయచేసి దానిని పరిశీలించి ప్రక్షాళనా చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నాను· పొట్టి శ్రీరాములుగారు ఆంధ్రరాష్ట్ర అవతరణకోసం తమ ప్రాణాలను కోల్పోయారు· ఆంధ్రరాష్ట్రం, ఆంధ్రభాష కోసం న్యాయంచేసే విధంగా నిధులు కేటాయించి, వారిని ఉత్సాహపరచి, నిధులు సక్రమ ఉపయోగంకోసం తగు చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నాను·

అలాగే ఆడియో విజుయల్ ఎయిడ్స్‌ద్వారా టెక్నికల్‌గా పిల్లలకు ప్రైమరీ స్కూల్స్‌లో పాఠాలను చెప్పేవిధానం ఏర్పాటుకు రామారావుగారి ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది· అందుకుగాను టీ·వీలు·, వీ·సీ·ఆర్·లను ఆయా స్కూల్స్‌కు యివ్వడం జరిగింది·

ప్రస్తుతం ఆ విధానం పాఠశాలలలో అమలుకావడం లేదు. మనం తనిఖీ చేసినట్లయితే ఆ వస్తువులు పాడైనాయనో, మరో విధంగానో చెపుతారు. పిల్లలకు పాఠాలు చెప్పడంలేదు కానీ, బహుశా ఉపాధ్యాయులు సినిమాలు చూడడానికి టీ.వీ.లను వాటిని ఉపయోగిస్తున్నారు కాబోలు. మరి ఆ విషయాలను కూడా ప్రభుత్వం పరిశీలించి ఈ ఆడియో విజుయల్ ఎయిడ్స్‌ద్వారా తగు సిలబస్‌ను ఏర్పాటుచేసి పిల్లలకు విద్యను బోధించే విధానాన్ని గూర్చి ప్రభుత్వం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. అలాగే ఒకేషనల్ కోర్సులకు సంబంధించి మనం ఆలోచించినట్లయితే ప్లస్ టు విద్యావిధానంలో స్వయంగా ఉపాధి అవకాశాలను విద్యార్థులు పొందేందుకుగాను పాఠశాలల్లో వృత్తి విద్యను బోధించాలన్నది ప్రభుత్వ విధానం. అయితే ఆ ధ్యేయంలో కూడా మనవారు విజయం సాధించలేకపోయారు. వాస్తవాలను మనం గమనిస్తే ఎం.ఏ.లు, పి.హెచ్.డి.లు చేసినవారు కూడా ఉపాధిలేక కండక్టర్లుగా, డ్రైవర్లుగా పనిచేయవలసి వస్తున్న తరుణమిది. అలాంటప్పుడు పాఠశాలల్లోనే వృత్తివిద్యను విద్యార్థులకు అందించినట్లయితే ఉపాధి అవకాశములు మెరుగవుతాయి. కనుక తిరిగి ఆయా పాఠశాలల్లో వృత్తివిద్యా ఉపాధ్యాయులను నియమించి తగువిధంగా విద్యార్థులకు శిక్షణను యిప్పించవలసిందిగా తమద్వారా నేను మనవి చేస్తున్నాను.

ఇకపోతే స్పోర్ట్స్ అండ్ కల్చరల్ యాక్టివిటీస్‌ను గురించి ఆలోచించినట్లయితే ఉదయం నేను మంత్రిగారికి ఈ విషయంలో చెప్పడం జరిగింది. మన రాష్ట్రంలో యిందుకు తగువిధంగా నిధులు కేటాయించడం లేదు.

గత్యంతరం లేని పరిస్థితులలో కొన్ని డిగ్రీ కాలేజీలలో స్కూలు టీచర్స్ టీచింగ్‌చేయడం, పి.డి. కోర్సులకు డిగ్రీ కాలేజీవాళ్ళు బోధించడం జరుగుతున్నది. ఈ విధానాన్ని నిరశిస్తూ గత వారంరోజులుగా విద్యార్థులు నిరాహార దీక్షలు చేస్తున్నారు. దయచేసి ఈ అధ్యాపకులను నిర్ణయించండి.

డయట్ అనుసంధాన స్కూల్స్‌వలన యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయి. ప్రస్తుతం ఆ స్కూల్స్ పనిచేయడం లేదు. కనుక దీనికి అనుసంధించబడిన స్కూల్స్‌ను ఏర్పాటు చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

అదేవిధంగా స్కాలర్‌షిప్స్ విషయానికి వచ్చినట్లయితే గత సంవత్సరం యివ్వవలసిన స్కాలర్‌షిప్స్ ఈ సంవత్సరం ఈ రోజువరకు కూడా వారికి యివ్వలేదు. బి.సి.లకు యింకా స్కాలర్‌షిప్స్ రిలీజ్ చేయలేదు. కనుక సకాలంలో వీటిని విడుదల చేయవలసిందిగానూ, విద్యార్థులకు ఉపయోగించేవిధంగా సహాయం చేయవలసిందిగానూ తమద్వారా కోరుతున్నాను. అసలు ఈ స్కాలర్‌షిప్స్ వలన విద్యార్థులు తమ చదువును కొనసాగించేందుకు ఉపకరించే విధంగా సకాలంలో యిప్పినట్లయితే బాగుంటుంది. అందుకు తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. బడ్జెటులో యూత్‌కోసం 75 కోట్ల రూపాయలు కేటాయించాము అన్నారు.

8-00 ఎందుకంటే బడ్జెటులో పెడుతున్నారు. ప్రకటనలు వస్తున్నాయి, ఫలితాలు
ల్లో శూన్యంగా ఉంటున్నాయి. గురువుగారిపూజకు పిలిపిస్తే, గురువుగారికే బడిత

పూజ చేసేటటువంటిది సరైన విధానం కాదు· ఇది బాధాకరమైన విషయం· ఎలాంటి లోపాలు లేకుండా చూడండి· గురువును గురువుగా చూడండి· పాఠశాలల పనితీరును మార్చి విద్యా శాఖను ప్రక్షాళన చేయండి· పుస్తకాలు కొనుగోలులో లోపాలను తొలగించి సకాలంలో పుస్తకాల పంపిణి చేయించవలసిందిగా మీద్వారా మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను··

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, సాధారణ విద్య, క్రీడలు, సాంస్కృతిక వ్యవహారాలకు సంబంధించి 2 వేల 38 కోట్ల 78 లక్షల రూపాయలతో ఈ డిమాండు ఉన్నది· ఇంత పెద్ద బడ్జెటును మనం కేటాయించిన తరువాత మన విద్యావిధానం మార్చడానికి కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నా నిరక్షరాస్యతను తొలగించలేకపోతున్నాము· ప్రభుత్వ పాఠశాలలు చాలా అధ్వాన్న పరిస్థితిలో వున్నాయని చాలామంది సభ్యులు చెప్పారు· మనకు స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అవుతున్నా భవనాలు లేక రెండు షిఫ్టులు, మూడు షిఫ్టుల్లో పనిచేసే పరిస్థితి ఏర్పడింది· భవనాలు కూలిపోయి పిల్లలు చదువుకోడానికి అసలు స్థలం లేకుండా పోయింది· రెండు విషయాలలో ప్రభుత్వం వివరణ ఇచ్చింది· బ్లాక్‌బోర్డు ఆపరేషన్ పథకం క్రింద భవనాలు కట్టించాలని ఒకటి· రెండవది· ఒకటవ తరగతి పిల్లలకు 6 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి రంగు రంగుల పుస్తకాలు ప్రింటుచేసి ఇవ్వమని చెప్పింది· మూడు నెలలు అవుతున్నా 6 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టలేదు· పాఠశాలలకు పుస్తకాలు ఇవ్వలేకపోతున్నాము· ప్రభుత్వం మాత్రం ఒకటి చెప్పింది· ఆర్థిక సంఘం నిర్దిష్టమైన జిల్లాల్లో గ్రాంట్ల స్థాయిని పెంచడంద్వారా స్కూలులో అక్షరాస్యత తక్కువగా వున్నచోట్ల నిధులు, సమకూర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకొన్నది· ప్రయిమరీ, అప్పర్ ప్రయిమరీ పాఠశాలలో మంచినీరు, ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లు వంటి అదనపు సౌకర్యాలు కల్పించే అవశ్యకతను గుర్తించింది· ఈ కార్యక్రమాన్ని 1997లో ప్రారంభించవచ్చు అని చెప్పారు· ఇంతవరకు హైదరాబాద్ సిటీలో కొన్ని పాఠశాలలో మరుగు దొడ్లు లేవు· యూరినల్స్ లేవు అసలు విద్యార్థి వెళ్లడానికి స్థలం లేదు· నేను ఎం·ఎల్·ఏ·ను అయి 12 సంవత్సరాలు అయింది· నేను స్కూలు గురించి ఒక అప్లికేషన్ పెట్టినాను· 10 లక్షల రూపాయలతో కులికుతుబ్‌షా డెవలప్‌మెంటువారు ఒక బిల్డింగ్ కట్టి ఇస్తామంటే ఇంతవరకు విద్యాశాఖ వారు పట్టించుకోలేదు· టోలీచౌక్‌లో మహాత్మాగాంధీ స్కూల్ ఉంది· అక్కడ బ్లాక్‌బోర్డు ఆపేషన్ పథకం క్రింద లక్ష రూపాయలు ఖర్చుపెట్టి వాళ్లు బిల్డింగ్ కట్టించడానికి ముందుకువస్తే ఎవరూ పట్టించుకోరు· కిరాయి వాళ్లు తప్పుడు రికార్డులు సృష్టించి పిల్లలను రోడ్డుమీద పడవేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు· ఇవాళ ప్రయివేటు స్కూల్సులో నూరుశాతం రిజల్టు వస్తున్నాయి· ప్రభుత్వ స్కూల్సులో జీరో నుంచి 25 శాతం వరకు రిజల్టు వస్తున్నాయి· పల్లెటూర్లలో కొంచెము బాగానే ఉంది· 50 నుంచి 80 శాతం వరకు రిజల్టు వస్తున్నాయి· నేను మెచ్చుకొంటాను· కాని సిటీలో మాత్రం పిల్లలు ఏ విధంగా తెలుగుభాషను నేర్చుకొంటారని అడుగుతుఉన్నాను· నాకు నలుగురు కుమారులు· వారికి సరస్వతీ విద్యాపీఠంలోనే తెలుగును నేర్పిస్తున్నాను· కాని ఇవ్వాళ సర్వస్వతీ విద్యాపీఠం వారికి 350 స్కూల్సు ఉన్నాయి· ఒక్కొక్క స్కూలుకి ఒక ఎకరం స్థలం పెట్టుకొన్నాము· నూరు శాతం రిజల్టు వస్తున్నాయి· డి·ఇ·ఒ·కాని, ఆర్·జె·డి·

కాని డైరెక్టరు కాని బాధ్యత తీసుకొని పరిషన్ ఇవ్వరు·. రికగ్నిషన్ ఇవ్వరు· ఎక్కడైతే స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తాయో వాళ్లను ముప్పుతిప్పలు పెడతారు· వీళ్లు ఎక్కడైతే కమర్షియల్ అయిపోతారో, మిషనరీ స్కూల్సు నడుపుతారో, మతం మార్పిడి చేస్తూ ఉంటారో వాళ్లకు మాత్రం తలొగ్గుతారు· విద్యాశాఖ కుళ్లిపోయింది· స్వచ్ఛంద సంస్థలు పాఠశాలలు నడుపుతూ ఉంటే వాళ్లకి వీరు గ్రాంట్సు ఇవ్వరు· టీచర్సును భర్తీ చేయరు· డి·ఇ·ఒ· ఆర్·జె·డి· డి·ఎస్· మరియు జాయింట్ సెక్రటరీ దగ్గర ఫైల్సు పెట్టుకొని ఒక నెల రోజులు తిరిగినా ఫైలు కదలదు· స్థానిక సంస్థల పాఠశాలలో ఒకటి నుంచి 5వ తరగతి చదివే పిల్లలందరికీ పాఠ్యపుస్తకాలను ఉచితంగా సరఫరా చేస్తున్నాము అన్నారు· ఇంతవరకు సరఫరా చేశారా అని నేను అడుగుతున్నాను· రెండువేల సంవత్సరం చివరికి అందరికి విద్య నేర్పాలనే ప్రభుత్వ సంకల్పానికి అభినందిస్తున్నాను· కాని అది సాధ్యమయ్యేపనా అని నేను అడుగుతున్నాను· ఇప్పటివరకు ఉన్న లెక్కల ప్రకారం అక్షరాస్యత శాతం 1991 జనాభా లెక్కల ప్రకారం పురుషులలో 55·13 శాతం, స్త్రీలలో 32·72 శాతం ఉన్నది· 2 వేల సంవత్సరం నాటికి పూర్తిగా అక్షరాస్యులను చేస్తామంటే సంతోషం · మేము కూడా సహకరిస్తాము· ప్రభుత్వ పాఠశాలలో సీటీలోనే 3వేల మంది టీచర్సు లేరు· వాళ్లను వెంటనే భర్తీ చేయవలసిన బాధ్యత ఉన్నది· పాఠశాలలను రెండు షిప్టులలో నడపకుండా ఒకే షిప్టులో నడపాలని మీద్వారా మనవిచేస్తున్నాను· స్కూలు బిల్డింగ్సు లేనిచోట డబ్బు కేటాయించాలి· ఫర్నిచర్‌ను కూడా కేటాయించాలి త్వరగానీ సదుపాయం కల్పించాలని కోరుతున్నాను·

8·10 రా· కరెంటు లేని దగ్గర యీ టి·వి· వీడియో క్యాసెట్సుపై ఖర్చు చేస్తున్నారు· వృధా అవుతున్నాయి· హెడ్ మాస్టర్సు ఇళ్లల్లోనో, ఎవరి యింట్లోనో ఉంటున్నాయి· పాఠ్యపుస్తకాలు, భవనాలు, ఫర్నిచర్ విషయంలో శ్రద్ధ తీసుకోవడం మంచిది· స్వచ్ఛంద సంస్థలకు గ్రాంటు ఇన్ ఎయిడ్ యిచ్చి నడిపించాలని కోరుకుంటూ నాకు సమయం యిచ్చినందుకు మళ్ల ఒకసారి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను·

శ్రీమతి పి·. భారతి:– ఈరోజు విద్యాప్రమాణాలు హాస్యాస్పదంగా వున్నాయి· దిగజారిపోతున్నాయి· నైతిక విలువలు కూడా దిగజారిపోతున్నాయి· యీ విషయం ఎందుకు చెపుతున్నానంటే, ప్రాథమిక పాఠశాలలు, విద్యా సంస్థలలో బాలికలు, యువతులు చదువుకోవాలంటే చాలా సాహసం చేయాల్సిన అవసరం వస్తున్నది· మొన్న ఇదే హౌసులో ప్రస్తావన చేశాను· మొన్న జరిగిన సంఘటన తరువాత తల్లిదండ్రులు సాహసంతో బిడ్డలను పాఠశాలలకు పంపే పరిస్థితి లేదు, సాధ్యం కాదు· అందుకని ప్రభుత్వం యిటువంటి వాటిని పరిశీలన చేయకుండా ప్రక్షాళన చేయకుండా, కంట్రోలు చేయకుండా, దుష్టశక్తుల మీద చర్యలు తీసుకోకుండా విద్యాప్రమాణాలు పెరగడం జరగదు· రెండువేల సంవత్సరానికి అందరు విద్యావంతులు కావాలని అంటున్నారు· అది జరిగేది కాదు· యిది చాలా హాస్యాస్పదమైన విషయం· మనం పెద్ద ఎత్తున యీ నిరక్షరాస్యతను తొలగించాలని ఉద్యమం కొనసాగించవలసి వున్నది· అది కూడా చాలా హాస్యాస్పదంగా వున్నది· ఎక్కడా అది పనిచేయడం లేదు· 10 మంది ఒక్కొక్కచోట – ఒక్కొక్క సెంటరులో ఉంటున్నారు·

అనేకచోట్ల ఇద్దరు, ముగ్గురు కూడా వుండడం లేదు· పరిశీలించి చూశాం· ప్రభుత్వ పాఠశాలలను చూస్తే భవనాలు పురాతనమైనవి, ఎప్పటినుంచో వున్నాయి· రిపేర్లు లేవు· టీచర్లు లేరు· టీచరు కూర్చోడానికి కుర్చీలేదు· అంత అధ్వాన్నంగా ఉన్నది· ఆ రకమైన పరిస్థితికి దిగజారిపోతుంటే, ప్రైవేటు పాఠశాలలు మాత్రం విరాజిల్లుతున్నాయి· ఎందుకు యీ పరిస్థితి వచ్చింది? అందుకని రెండువేల 40 కోట్లు కావచ్చు, 5 వేల కోట్లు కూడా కావచ్చు· చిత్తశుద్ధితో, సరైన దృక్పథంతో యీ విద్యా ప్రమాణాలు పెంచడానికి పూనుకోకపోతే మెరుగుపడవు· యిది మనజాతిని సరైన మార్గంలో నడిపించడానికి ఉపయోగపడదని తమద్వారా తెలియచేస్తున్నాను· శాస్త్రీయ విద్యావిధానం అవసరమని చెపుతున్నాను· యిప్పుడు బడ్జెట్ పెట్టినా, భవిష్యత్తులో మారుతున్న సమాజానికి అనువుగా విద్యను పోషించాలని చెపుతున్నాను· వృత్తివిద్యా కోర్సులను ప్రవేశపెట్టాలి· వాటిలో ఉన్నత ప్రమాణాలు ప్రవేశపెట్టి స్కూల్సు, కాలేజీలను ఏర్పాటుచేయాలి· అలా ఎక్కడా లేవు· అడపిల్లల్లో, బాలబాలికల్లో ముఖ్యంగా మానసికంగా, శారీరకంగా, దృఢత్వం పెరగడానికి విశ్వాసం పెరగడానికి కరాటే వ్యాయామం లాంటివి స్కూల్లో కంపల్సరీగా అందరికి ఒక పీరియడ్ పెట్టాలని కోరుతున్నాను· అటువంటి శిక్షణ ఉంటే అడపిల్లలు బలికావడానికి అవకాశం ఉండదు· అటువంటివి అమలుచేయడం లేదు· గత మూడు సంవత్సరాల కాలంలో ఒక్క గుంటూరు జిల్లాలో 18 మంది బాలికలు – హరిజన బాలికలు, వెనుకబడిన తరగతుల వారి బాలికలు అనేక హాస్టల్స్‌లో చదువుకుంటున్నవారు వార్డెన్‌గాని, వారి బంధువులద్వారానో గాని లైంగిక చిత్రహింసలకు గురిచేసి, బయట ప్రపంచానికి చెపుతారని భయపెట్టి బావిలో వేసిన సంఘటనలు అక్కడ 18 ఉన్నాయి· నా దగ్గర రుజువులు ఉన్నాయి· ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవడము, శిక్షలు పడడం కానీ జరగలేదు· నారాయణఖేడ్‌లో బాలికలమీద లైంగిక వేధింపులు కొనసాగుతున్నాయి· ప్రతిరోజు పేపర్లో వార్తలు చూస్తున్నాము· విద్యార్థులమీద జరుగుతున్నటువంటి యీరకమైన వేధింపులు పెరుగుతున్నాయి· అందుచేత నేను చెప్పేది కూడా కంపల్సరీగా కరాటే బాలికలకు నేర్పించడం మంచిది· అది ప్రవేశపెట్టాలని కోరుతున్నాను· దానితోబాటుగ మన దేశంలో కోట్లాది రూపాయలు ఖర్చుచేసి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు· మన దేశంలో జీవనాధారం చూపించకపోవడం వల్ల పనిలేక, ఉద్యోగాలు లేక విదేశాలకు వెళ్లి బ్రతుకుతున్నారు· వారికి ఉన్న పాండిత్యాన్ని, శక్తిని విదేశాల్లో ఖర్చు చేస్తున్నారు· విదేశాలలో అమ్ముకుంటున్నారు· అందుచేత విద్యాప్రమాణాలు చాలా దిగజారిపోతున్నాయి· అందుచేత ఉన్నత విలువలు, నైతిక విలువలు కాపాడుకోవాలంటే, ఉన్నత విద్యా ప్రమాణాలను సరిదిద్దుకోవాలి· 'విద్య లేనివాడు వింత పశువు' అనేవారు· విద్యావంతులు కూడా అనేక మంది కట్నాలకోసం వేధిస్తున్నారు· ఎందుకు చదువుతున్నారు? ఇంజనీర్లు, డాక్టర్లు అయిన వారు ఇక్కడ కోట్లాది రూపాయలు కట్నం కొల్లగొడుతున్నారు· సంపాదించుకుంటున్నారు· యీ దేశంలో చదువుకుని ఉపయోగం లేదు· ఇక్కడి శాస్త్రీజ్ఞులను, యీ దేశంలో మనకు ఉపయోగపడే విధంగా, వారికి సెలవు చూపించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది· యీ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ ఎం· మల్లేశం(మెండారం)·– విద్యావిధానంపై తీసుకున్న చర్చను సమర్థిస్తూ న్నాను· ముఖ్యంగా, చాలారోజుల నుంచి టీచర్లపై విధించిన బ్యాన్‌ను ప్రభుత్వం మొన్న ఇంటర్వ్యూలు చేసి, సెలక్టు చేయడం చాలా సంతోషించదగ్గ విషయం· నేడు ఎన్నో స్కూల్సుకు టీచర్లు వచ్చే అవకాశం ఉంది· ఎడ్యుకేషన్ పెరిగే అవకాశం ఉంది· దీంట్లోనే స్పోర్ట్సు, కల్చరల్ యాక్టివిటీస్ డెవలప్‌మెంటుకోసం బడ్జెట్ కేటాయించారు· ఇక్కడ నుంచి, రాష్ట్రం నుంచి వచ్చే బడ్జెట్ ఎక్కువగా జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లోనే ఖర్చుచేయడం జరుగుతుంది తప్ప, మండలాలలో మాత్రం ఆ డబ్బును వినియోగించడం లేదు· ఉదాహరణకు కరీంనగర్‌జిల్లాలో మా గ్రామం దాదాపు 3 లక్షల 80వేల జనాభా కలిగినటు వంటిది· ఇదేకాకుండా, మంథనిలాంటి పెద్ద పెద్ద టౌన్లు కూడా వినియోగించడం లేదు· దయచేసి దానిని తప్పకుండా వినియోగించుకునేలా ఆదేశాలు యివ్వాలి· మా గ్రామానికి 40 సంవత్సరాల వయస్సు ఉన్నది· గోదావరి ఖని అదిలాబాదు, ఖమ్మం, వరంగల్లు నుంచి వచ్చి ఉద్యోగాలు చేస్తున్నారు·

8·20 ప్రా· అక్కడ సింగరేణి కంపెనీవారు స్కూల్స్‌ను· కట్టారు· ప్రభుత్వమే టీచర్స్‌ను నియమించింది· 40 సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన స్కూల్స్ మూతపడి పోయినా, వాటి రేకులు, కిటికీలు ఊడిపోయినా వాటిగురించి పట్టించుకొనే నాథుడే లేడు· సింగరేణి కాలరీస్‌వారిని అడిగితే మీ గవర్నమెంట్‌ను అడగండి· మాకు సంబంధం లేదు అంటారు· కేవలం స్కూల్స్‌ను కట్టించామంటారు· ప్రభుత్వం వారిని అడిగితే అది సింగరేణి స్థలం· ఎడ్యుకేషన్ విషయంగానీ, అక్కడ ఇతర వెల్ఫేర్ యాక్టివిటీస్ గురించి గానీ కాలరీస్‌వారే చూస్తారని అంటున్నారు· కాబట్టి ఈ విషయంలో మంత్రివర్యులు శ్రద్ధ తీసుకోవాలి· ఇక హయ్యర్ ఎడ్యుకేషన్ విషయానికి వస్తే కాలేజీకి డబ్బు కేటాయించామని సింగరేణి కాలరీస్‌వారు 20 సంవత్సరాలనుండి అంటున్నారు కాని ఇప్పటివరకూ ఒక్కపైసా కూడా దానికి ఖర్చుపెట్టలేదు, పునాది కూడా లేవలేదు· సింగరేణి స్పోర్ట్స క్లబ్ బిల్డింగ్‌లో కాలేజీ నడుస్తోంది· కాబట్టి వెంటనే కాలేజీ బిల్డింగ్ నిర్మాణానికి కూడా మీరు సహకరించ వలసిందిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను·

*Sri Basheeruddin Babukhan:- Sir, I would like to thank all the Members who have participated this evening on a very important Demand which concerns all of us and it affects every humanbeing, whether he be, a school student or a college or a University student and then his parents. I believe even the grand parents are emotionally attached to what happens to ths students, because they are concerned that their students should go up to the ladder and rise to great heights in their schoolastic achievements. Before I reply to some of the points raised by the Hon'ble Members, I would like to place in right perspective some of the activities on what my department in higher education has done in the past

*An asterisk before the name indicated confirmation by the Member.

one year eversince I have taken over. Briefly putting it, in the current year with the existing 167 Degree Colleges, the Government has proposed to oepn two more in the Government Sector. 38 have been permitted to be opened in the private sector. Since seven years only request transfers of teachers were done and this led to a very imbalance of placement of teachers in the Degree Colleges where there was a concentration of teachers in urban centres and cities leaving the rural areas colleges without adequate subject teachers. Therefore, an exercise was done and the Chief Minister had laid down the guidelines as to how it should be done and provide an equilibrium in subject teachers in all the Government Degree Colleges as also the Junior Colleges. Therefore this exercise of transferring lecturers and Junior lecturers on administrative grounds after seven years has led to a very large movement of teachers in both the sectors. 326 lecturers were transferred and the exercise of promotion of a long standing members of 135 lecturers pending promotion as principals was carried out in this year. The U.G.C. had laid down guidelines to bifurcate composite colleges, because the U.G.C. would not consider giving Government Degree Colleges the grant that this usually comes to such colleges unless the junior colleges section was bifurcated from the degree section and this we have been able to do this year and 34 such colleges have been bifurcated. 9 of such colleges will be running in the same premises and 25 will be running in the same building in a shift system. We need to promote another 135 principals and in future all the posts of principals will be filled up as soon as the vacancies arise. So, there will be a promotion panel and a continuous filling up of the posts of principals will be done so that thre is no delay.

Coming to the Junior Colleges in the Government Sector out 1797 colleges in the State 426 are in the Government sector. This year we have added nine Junior Colleges in the Government sector and 107 in the private sector. In respect of transfer of Junior Lecturers, 504 have been transferred,

mostly on administrative grounds and we have seen that most of the colleges have almost 80 to 85% satisfaction level of subject teachers placed in them. The balance will be covered, because we have a large vacancy of about 2,000 junior lecturers posts to be filled up still. I am coming to that. Exactly

Sri Basheeruddin Babukhan:- I am coming to that. Exactly 1962 posts of Junior Lecturers are vacant. These will be filled up by direct recruitment with 580 and 1090 by promotion of senior school assistants. 597 vacancies of S.C. and S.T. backlong if there. In Junior College Sector 63 principal posts have to be filled up and this will be done very soon. The difficulty of fillingup of the posts of Junior Lecturers all these years was due to the order from the administrative tribunal when the part-time junior lecturers have gone to the Tribunal and brought certain directions to the Government stating that unless their posts are regularised no direct recruitment of promotion can take place. Therefore, all these years the whole matter was held up. Now 217 P.T.L. Lecturers are being regularised and by the end of this month, we will have these orders issued regularising the part-time junior lecturers and soon after the College Service Commission will take up the task of recruiting 580 direct recruits and promoting 1019 school assistants. This year we will be able to make a comprehensive administrative change in the Intermediate Sector. The Board of Intermediate Education and the Director, Intermediate Education have been upgraded to Special Commissioner for Intermediate Education. He is an I.A.S. Officer and it is the first time that we have an I.A.S. Officer serving in the post of Secretary of the Board and Commissioner of Intermediate Education. We propose to open 11 more R.I.Os offices (Regional Inspecting Offices), so that we will cover all the districts in the State which are still left uncovered. We will be having four more Regional Joint Directors also so that administrative, regulatory and supervisory arrangements for Degree and Junior Colleges are made on regular basis and we have enough staff to take care of them. Eversince I have taken over this assignment, I have

found that most of my time is spent in having transfers executed, either in the junior college or degree colleges and the pressure sometimes comes from the Hon'ble Members of this House and it becomes almost impossible to take care of other administrative matters that must be governed. Time must be used to see that it goes to the regulatory aspect, promotional aspect and supervisory aspect of the department. So, I would appeal to the Members to see the atleast during the middle of the academic year this is not pursued. You have every right to represent people's grievances but in this aspect I would request the Members not to press for transfers. There are other matters we have to take care of.

8.30 ో. There have been complaints on the Board of Intermediate Education. The Members concur that the girls junior colleges do not have even toilet facilities or drinking water facilities. The Board of Intermediate Education proposed to provide toilet facilities and water facilities to women. There has been a lot of mention from the Members about providing infrastructure facilities for games and sports and cultural activities. This time the Government Junior Colleges will find the Board of Intermediate Education coming to their rescue.

I would like to mention here certain new perspectives. Government will come up with a new policy on education. The Chief Minister is seized of the matter. There has been a mention about presenting a white paper, but there shall be a colourful paper telling us as to what is the new education policy and in what direction the State should take in the field of higher education. This wil be laid down in the new policy. Higher education system certainly not met the challenge and there is need for providing very sound, very modern and technologically based education. There is a genuine feeling in most of us that higher education system in the State has failed. What the Government can do and what the universities have been doing to meet certain aspirations of the people. The aspirations, the expectations have not been

fulfilled and I also agree with them. The Government on an average spends ₹.30 lakhs per college. The Government spends ₹.42 lakhs for aided colleges. This amounts to one lakh per teacher.

Sri K. Bapiraju:- We are enjoying the sweet language of the Hon'ble Minister without any stuff. There is a great saying in London. Politician is nothing but he has to rear and shout without any meaning. Sir. That is what he is trying to give his sweet language in very effective manner.

(Interruptions)

Sri P. Ashok Gajapathi Raju:- According to me, I have understood and I enjoyed his speech. The Minister should be given his time without interruption.

Sri Basheeruddin Babukhan:- I am honoured by the Congress Member.

Sri Gade Venkat Reddy:- I request through you the Hon'ble Ministr to give a broad outline, complete in a brief manner. That will be easy for us. Time is up. That is the request that I want to make to the Minister. You tell the broad policy of the Government.

Sri Basheeruddin Babukhan:- They are dictating the policy to this Government, Sir. For the information of some of the Hon'ble Members, we spend something like ₹.4,000 per student in the sector of higher education. Some of the Members have mentioned that the course of study and the regulation of private sector education is not adequate. They said that colleges are easily sanctioned and that there is no control, no supervision over them. In this respect the Government now proposed that the required course of studies would first be identified by universities in their areas. They would tell that Government as well as the Council of Higher Education as to what should be the course that the Government should approve and what courses should be approved for the private sector or even the Government sector. It is

only such courses, in future will be approved. Some of the Members said as to how long can we pursue with degree courses like B.Com, B.S.C. as they only create clerks. With that in view, infuture the universities will tell us exactly as to what kind of courses will be there and such courses will be pursued. In the universities, the greatest difficulty is with the university hostels. The students staying in hostels create tremendous pressure in the University Administration. For the sake of paultry accommodation or scholarships, some of the students continue to stay in hostels and they are the source of great difficulties for the unversity administration. The Government is examining to see as to how the hostel accomodation or scholarships, unversity education can be delinked. The Government would consider. We have asked the V.Cs to prepare an academic calendar for all the Universities. Academic calendar should be uniform.

Sri P. Ashok Gajapathi Raju:- After education, we have culture and then sports demands. Later clarifications will be there followed by voting.

8.40 Sri Basheeruddin Babu Khan:- Sir, many of the Members have moved cut-motions. I request them through you Sir, that many of their opinions and suggestions were already taken care of and I will assure them that we will do our best to accommodate them. I, therefore, request them through you to withdraw their cut-motions.

శ్రీ బి· దుర్గాప్రసాదరావు:- గౌరవసభ్యులు ఇచ్చిన అమూల్యమైన సలహాలకు మొట్టమొదటిగా వారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను· ఈనాడు విద్యాశాఖపైన ప్రత్యేకంగా ప్రాథమిక పాఠశాల విద్యారంగంపైన అత్యుత్తమమైన గౌరవం, శ్రద్ధ ఈ ప్రభుత్వానికి ఉంది· మా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారు ప్రజల వద్దకు పాలన వెళ్ళినప్పుడు కాని, శ్రమదాన కార్యక్రమంలో కానీ ఆకస్మికంగా వెళ్ళినప్పుడు పాఠశాలలు పనిచేసే తీరు ఏ విధంగా ఉంది, విద్యార్థులకు సౌకర్యాలు ఏ విధంగా ఉన్నాయి· టీచర్లు ఏ విధంగా ఉన్నారు అన్న విషయం క్షుణ్ణంగా పరిశీలించడమే దానికి

కారణం· నిదర్శనం· సుమారు నెలకు రు·100 కోట్ల చొప్పున ప్రభుత్వం ప్రాథమిక విద్యపైన ఖర్చు పెడుతోంది· అంతేకాకుండా ఆపరేషన్ బ్లాక్‌బోర్డ్ క్రింద ఓవర్సీస్ డెవలప్‌మెంట్ అడ్మినిస్ట్రేటివ్ పథకాలద్వారా కోట్లాది రూపాయలు ప్రాథమిక విద్యారంగం కోసం ఖర్చు పెడుతోంది· దానిలో భాగంగానే ఈ పాఠశాలలు నిర్మిస్తున్నాము· బోధనా సామగ్రి మెరుగుపరవడానికి అదే విధంగా పాఠ్య పుస్తకాల అంశాలపైన ఖర్చు పెడుతున్నాము· అయితే పాపం గౌరవసభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు· ఫస్ట్‌క్లాస్ బుక్స్ రాలేదు· ఏమయిపోయిందో వాళ్ల భవిష్యత్తు నాశనం అయిపోతోందని అన్నారు· సోదరుడు నాగేంద్రగారు చెప్పారు· మా పిల్లవాడు ఏడిస్తే ఏమీ చేయలేని పరిస్థితి, తెలియని పరిస్థితి ఉందన్నారు· వారి ఆవేదన అర్థం చేసుకున్నాను· ఈ అంశం 4, 5 సార్లు జీరో అవర్‌లో ఇతర సమయాలలో ప్రస్తావనకు రావడం జరిగింది· మొట్టమొదటిసారిగా ఒ·డి·ఎ· సహకారంతో బుక్స్ ప్రింట్ చేయడం జరిగింది· వారియొక్క నిధులతో మనం చేసే ప్రింటింగ్‌లో వారి టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ ఇక్కడ ఉంటారు· వారందరూ వచ్చి క్వాలిటీ ఆఫ్ పేపర్‌కు ఫస్ట్ ప్రయారిటీ ఇస్తున్నారు కాబట్టి దాని ప్రకారమే టెండర్స్ పిలిచారు· టెండర్స్ మొత్తం వచ్చినప్పుడు మోడల్ రకంగా కాకుండా నాశిరకం పేపర్ సప్లయ్ చేసినప్పుడు దానిని రిజెక్ట్ చేసిన వాటికి నెగటివ్‌గా రావడం తద్వారా వారి ఆర్డర్స్ క్యాన్సిల్ చేసి వేరేవారికి ఆర్డర్స్ ఇచ్చి ఆ కార్యక్రమం పూర్తవుతోంది· ప్రెస్‌లో కాని, హౌస్‌లో కాని గౌరవసభ్యులకు తెలియజేశాము· ఈ నెల 25వ తేదీ లోపు మాసాంతానికి ఈ 1వ తరగతి టెక్స్ట్ బుక్స్ సప్లయ్ చేయబడతాయి· ఈ సంవత్సరం ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారి చొరవవల్ల ఢిల్లీకి వెళ్లినా, ఎక్కడకు వెళ్లినా టెక్స్ట్‌బుక్స్ అందుతున్నాయా, విద్యార్థులు ఏ విధంగా ఉన్నారు అన్న పరిస్థితులు ప్రతిరోజూ గమనిస్తున్నారు· గత సంవత్సరంతో పోల్చేస్తే ఈ సారి సిలబస్ మారిన 8వ తరగతి బుక్స్ తప్ప మిగతా బుక్స్ సకాలంలో అందజేయడం జరిగింది· ఓ·బి·బి· క్రింద కొంతమంది గౌరవ శాసనసభ్యులు అడిగారు· కొన్ని స్కూల్ బిల్డింగ్స్ అపరిష్కృతంగా ఉన్నాయని నిధులు సరిపోవడం లేదని ఎం·ఎ·ఎ·కు ఇచ్చిన గ్రాంట్‌నుంచి కట్టుకోవడానికి మీరు పర్మిషన్ ఇవ్వడానికి ఆదేశాలు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా అని అడిగారు· ఆ విధంగా వారు ఆ కార్యక్రమం చేపట్టడం జరిగింది· అది కూడా ప్రాసెస్‌లో ఉంది· ఉత్తర్వులు ఇవ్వడానికే ప్రయత్నం చేస్తున్నాము·

శ్రీ వంకా సత్యనారాయణ:– ప్రయత్నం చేయడం కాదు· డైరెక్షన్ ఇచ్చారా, లేదా?

శ్రీ బి· దుర్గాప్రసాదరావు:– ప్రాసెస్ అయింది· త్వరలో డేస్ బ్యాక్ హౌస్‌లో చెప్పడం జరిగింది· వెంటనే ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని నేను మీద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను·

పాఠ్యాంశాల ప్రింటింగ్ గురించి మాట్లాడుతూ ఎవరెవరో ప్రైవేట్‌వారికి ఇస్తున్నారు· ప్రభుత్వం ఏదో చేస్తున్నది అన్న అభిప్రాయం వ్యక్తంచేశారు· దానిలో ఎంత మాత్రం వాస్తవం లేదు· మనకున్న టెక్స్ట్‌బుక్స్ ప్రెస్‌లో ప్రింటింగ్ కెపాసిటీ ప్రకారం

1.5 కోట్ల బుక్స్ మాత్రమే పర్ ఇయర్ ప్రింటింగ్ చేస్తున్నాము. మనకు దాదాపు 7 కోట్ల బుక్స్ అవసరం ఉన్న దృష్ట్యా దాదాపు ఎప్పుడో ఖరారు చేయబడిన లిస్ట్‌లో ఉన్నవారికి దాదాపు 38 మంది ప్రైవేట్ ప్రింటర్స్‌కు ఈ పుస్తకాల ప్రింటింగ్‌కు ఇస్తున్నామన్న విషయం తెలియజేస్తున్నాను. దీనిలో కొత్తగా పేర్లు ఇన్‌క్లూడ్ చేయడం కాని తీసివేయడం కాని ఏ కార్యక్రమం చేయలేదు. మనకున్న కెపాసిటీ 1.5 కోట్లు. మనం ప్రింట్ చేస్తున్నాము. దాదాపు 7 కోట్ల వరకూ అవసరం ఉంది కాబట్టి దానికి ప్రత్యామ్నాయ మార్గంగా వారికి ఇవ్వడం జరుగుతోంది.

ఇకపోతే విద్యాసాగరరావుగారు చెప్పారు. కొత్త పథకాలు ఆలోచిస్తున్నారా? ఏమి చేశారు, ఈ అంశాలపైన ప్రభుత్వం తీవ్రంగా ఆలోచన చేస్తున్నారా, లేదా అన్నారు. ప్రభుత్వం తప్పకుండా వారియొక్క కోరిక మేరకు శ్వేతపత్రం రిలీజ్ చేస్తాము. దానిలో అన్ని విషయాలు పొందుపరుస్తాము. దానికి అన్ని విషయాలలో వారి సలహాలు సంప్రదింపులు జరిపి దానిపైన ఒక నిర్దుష్టమైన నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఈ విద్యాశాఖను పటిష్టం చేయడానికి తీసుకోవడం జరుగుతుంది. పి.టి. పోస్టులు 608 ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం జరుగుతున్న రిక్రూట్‌మెంట్‌లో వీటిని కూడా ఫిలప్ చేయడం జరుగుతుంది. జీరో పర్సంటేజ్ వచ్చిన స్కూల్స్ 108. జీరో పర్సంటేజ్ రావడానికి కారణం పాఠశాల లోపలి వాతావరణమా, వెలుపలి వాతావరణమా లేక ఉపాధ్యాయుల కొరతా, విద్యార్థులు ఆ స్థాయిలో పాఠ్యాంశాలను పొందలేకపోతున్నారా అన్న విషయం క్షుణ్ణంగా పరిశీలించి దానిమీద రిజల్ట్స్ వచ్చిన వెంటనే డి.ఇ.ఓ.లతో రెవ్యూ చేశాము. తద్వారా కొంతమంది ఆఫీసర్స్ పైన రెస్పాన్సిబిలిటీ ఫిక్సప్ చేయడం జరిగింది. ఈ సారి రిజల్ట్స్ ఇంప్రూవ్ చేసే దానికి మీ అందరి సహకారంతో అధికారుల సహాయంతో కృషి చేస్తున్నామని తెలియ జేస్తున్నాము. స్కౌట్స్ గైడ్స్ గురించి ప్రస్తావించారు. దానికి కావలసిన మొత్తాన్ని విడుదల చేయడం జరిగింది. ప్రస్తుతానికి మిగిలిన డ్రాపౌట్స్ విషయంలో ఈ సంవత్సరం కూడా కొత్త ప్రయోగం చేస్తున్నాము. ఇప్పుడున్న పుస్తకాలు నాశిరకంగా ఉన్నాయి. స్నెడ్ సరిగా లేదు. ప్రింటింగ్ సరిగా కనపడడం లేదని చెబితే పలుపురు పలుసార్లు చెబితే మోడల్స్ మాపించడం జరిగింది. దానిలో భాగంగా రేపు రాబోయే సంవత్సరాంతానికి ఎ-5 నుంచి ఎ-4 స్నెడ్‌కు పుస్తకాల స్నెడ్ పెంచడం జరిగింది. క్వాలిటీ ఆఫ్ ది పేపర్. క్వాలిటీ ఆఫ్ ది ప్రింటింగ్. క్వాలిటీ ఆఫ్ కవరేజ్, క్వాలిటీ ఆఫ్ స్నెడ్ అలాగే లెటర్స్ స్నెడ్ కూడా పెంచడం జరిగింది.

శ్రీ ఎన్. ఆంజనేయులు:- పుస్తకాలు స్నెడ్ పెంచడం కాదు. మిగతా విషయాలు చెప్పండి.

శ్రీ బి. దుర్గాప్రసాదరావు:- అధ్యక్ష, గతంలో కూడా పుస్తకాలు బాగాలేవని నాశిరకంగా ఉన్నాయని అన్నారు. దానికొరకే స్నెడ్ పెంచడం అదేవిధంగా పేపర్ క్వాలిటీ, ప్రింటింగ్ క్వాలిటీ, ప్రింటింగ్ స్నెడ్ పెంచడం జరిగింది. కవర్ పేజీ కూడా అట్రాక్షన్‌గా ఉండే విధంగా విద్యార్థుల మనసును ఆకట్టుకునే విధంగా తయారు చేయడం జరిగింది. అంజనేయులుగారు బి.ఇ.పి.వారు అడిగినదానికే సమాధానం ఇస్తున్నారు మాకు ఇవ్వడం లేదన్న అభిప్రాయం ఉన్నట్లుగా ఉంది. ఆ అభిప్రాయం ఏమీ లేదు.

లిటరసీ రేటు మనప్రక్క రాష్ట్రాలతో పోల్చుకుంటే దక్షిణ భారతదేశంలో మనం 4వ స్థానంలో ఉన్నాము. 10, 12 సంవత్సరాల ముందు తమిళనాడుకు మనకు ఉన్న వనరులు, వసతులు, జనాభా కాని ఒకటే విధంగా ఉంది. అయితే ఈ 12 సంవత్సరాలలో ఒక అభివృద్ధి కార్యక్రమం తమిళనాడు కంటే ఎక్కువగా సాధించాము. కోటి జనాభా పెంచడం జరిగింది. వారు మాత్రం ఉన్నటువంటి కరెంట్ ఎంత ఉన్నదో దాని ప్రకారమే ఉన్నారు. వారికి ఉన్న వనరులు, సౌకర్యాలు వారికి ఉన్న విధానం దాదాపు సరిపోయే విధంగా ఉంది. మనకు జనాభా ఎక్కువగా పెరిగింది. తద్వారా మనం వెనుకబడిపోయాము. ఆ వెనుకబడిపోవడానికి కూడా ఇది ప్రధాన అంశం.

అక్షరాస్యత పెరుగుదల 1961లో 21.19 శాతం. 1971 సంవత్సరంలో 24.57 శాతం అంటే 3.38 శాతం పెరిగాము. అదే విధంగా 1981కి 5.37 శాతం పెరిగింది. 1991వ సంవత్సరానికి 44.9 శాతం వచ్చాము. 14 శాతం మనము అభివృద్ధి సాధించాము. ఉన్న వనరులలో, ఉన్నటువంటి కృషితోనయినేమి అధికారుల చొరవ వల్ల అన్ని రకాలుగా సెటప్ చేసినప్పటికీ ఈ 14.15 శాతానికి రాగలిగాము. అంతకుముందు ఉన్న 10 సంవత్సరాలతో పోల్చేస్తే దాదాపు 3 రెట్లు. కాబట్టి ఒక ప్రక్క జనాభా పెరుగుదల ఉండి కూడా పెరుగుదల సంతృప్తిగా కాకపోయినా మనకున్న పరిస్థితిలో పెరిగాము. చాలామంది సభ్యులు తెలియజేశారు. సిన్న అంతర్జాతీయ అక్షరాస్యతా దినం రోజు మన ముఖ్యమంత్రిగారు చెప్పారు. నేను మనవిచేస్తున్నాను. ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం. మా ముఖ్యమంత్రిగారు నారా చంద్రబాబునాయుడుగారు ఏ విధంగా వర్తిస్తున్నారో ఏ కార్యక్రమం ఏ విధంగా చేస్తున్నారో ప్రజలందరూ చూస్తున్నారు. దీనిని గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఈనాడు సమాజంలో చాలా విషయంలో వారికి తెలియదా? మనం అక్షరాస్యత అన్న విషయం మాట్లాడుకుంటున్నాము. మనం ఎం.ఎ. చదివితే చాలదు. మన గ్రామంలో చదువుకునే అవకాశం రావాలి అన్న ఆలోచన రావాలి. అక్షరాస్యతా కార్యక్రమానికి ప్రముఖులను, మేధావులను అందరినీ ఇన్వెట్ చేయడం జరిగింది. ఎవరూ కనుచూపు మేరలో ఫంక్షన్‌కి, ప్రోగ్రామ్‌కి రాలేదు. ఎవరూ కనిపించలేదు. వారు వచ్చి అమూల్యమైన సలహాలు ఇస్తే మేము తీసుకోవడానికి, స్వీకరించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని చెప్పి ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తమద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

8.50 రా. అధ్యక్షా, కేవలం ఇది ఒక్క కలెక్టర్ చేస్తేనో, మంత్రి చేస్తేనో, ముఖ్యమంత్రి చేస్తేనో ఈ కార్యక్రమం సజావుగా జరగదు. సభ్యులందరి సహకారం, ప్రజానీకం సహకారం, స్వచ్ఛందసేవా సంస్థల సహకారం, అందరి సహాయ సహకారాలు సంపూర్ణంగా మనం తీసుకుంటేనే ఈ కార్యక్రమం జయప్రదం అవుతుంది. ఫిమేల్ లిట్రసీ చాలా తక్కువ అన్న విషయం వాస్తవం. ఈనాడు ప్రారంభదశలో 1వ తరగతి నుండి 5వ తరగతి చేరేసరికి దాదాపుగా 50 శాతం డ్రాపౌట్స్ వున్నారు. అక్కడినుంచి సెకెండ్ లెవెల్ 8వ తరగతి వచ్చే సరికే 25 శాతం డ్రాపౌట్స్ వున్నది. చిట్టచివరకు పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పూర్తి అయ్యేసరికి కేవలం 8 శాతం మిగులుతున్నారు. దీనికి కారణాలు ఎన్నో సనాతన భావాల దృష్ట్యా వాళ్లకు చదువుకోడానికి వసతి, వీలు లేనందువలన గ్రాడ్యుయేషన్ పూర్తిగాకుండానే 10, 12 లేక 15 సంవత్సరాల లోపలనే ఎక్కువమంది మహిళలు వివాహం చేసుకుని సంసార

బాధ్యతలతో చిక్కుకుని పోవడంవలన ఎక్కువ డ్రాబౌట్స్ వస్తున్నాయి· కాబట్టి ఈనాడు మనం కేవలం చెప్పుకోడానికి వున్న అంశాలు డయాస్‌కే పరిమితమౌతుంది కానీ వాస్తవ పరిస్థితులలో ఇంప్లిమెంట్ చేయడానికి అందరి సహాయసహకారాలు కావాలి· అందరు ప్రోత్సహించాలి· స్త్రీలకు ప్రత్యేకమైన స్థానం ఉన్నది· 33·13 శాతం రిజర్వేషన్ పెట్టడం జరిగింది· ఉద్యోగాలలో అయితే ఏమి, చాలాచోట్ల సక్రమంగా ఖాళీలు భర్తీ కావడం లేదు· 2000 ఎ·డి·కి అందరికి చదువు అవేదానిలో ఏమి చేశారు· క్రొత్త పద్ధతులు కనిపెట్టారా, ఏదయినా చేయడానికి పరిశీలన చేస్తున్నారా, ఏమయినా కార్యక్రమాలు తీసుకున్నారా అని గౌరవసభ్యులు అడిగారు· డిస్ట్రిక్ట్ ప్రైమరీ ఎడ్యుకేషన్ ప్రోగ్రాము క్రింద కర్నూల్, నెల్లూరు, వరంగల్, కరీంగనర్, విజయనగరం, ఈ అయిదు జిల్లాలను సెలెక్ట్ చేసి మొట్టమొదటిసారి ఈ ప్రాజెక్టు పెట్టడం జరిగింది· ఈ ప్రాజెక్టు 7 సంవత్సరాలు వుంటుంది· ఒక్కొక్క జిల్లాలో దాదాపు రు·40 కోట్ల ఖర్చు పెట్టడం జరుగుతుంది· ఇంప్రూవ్‌మెంట్ ఆఫ్ ద ఎక్యూప్‌మెంట్ అదే విధంగా అడిషనల్ అకామిడేషన్, స్త్రీ అక్షరాస్యత ఎక్కడయితే తక్కువగా వున్నదో, ఆ ప్రాంతాలలో గిరిజన, హరిజనులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను ప్రామాణికంగా తీసుకుని అక్కడ నూతనంగా పాఠశాలలను ప్రారంభించి ఇద్దరు టీచర్లను ఇవ్వడం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మొత్తం చేయడం జరుగుతుంది· దీనికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అగ్రీ అయింది· ఆ కార్యక్రమాలు ఈ సంవత్సరం చేపడుతామని తెలియజేస్తున్నాను· ఇకపోతే టీచర్స్‌కు సంబంధించి బాధ్యతాయుతంగా డ్రాబౌట్స్‌ను అరికట్టడంలో ఏమి వర్య తీసుకున్నారని అడిగారు· గత నెల 7, 8 తారీఖులలో డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్‌తో, సి·ఇ·ఒ·లతో మీటింగ్ పెట్టడం జరిగింది· దానిలో డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లను సి·ఇ·ఒ·లను అందరిని ఇన్వాల్వ్ చేసి, ముఖ్యమంత్రిగారు స్వయంగా రెవ్యూ చేయడం జరిగింది· రెస్పాన్సిబిలిటీని ఫిక్స్ చేసే దానికి మంత్లీ రిపోర్ట్‌ను కాల్‌ఫార్ చేయడానికి అక్కడ అందరికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది· దానికి ప్రిస్క్రైబ్డ్ ఫార్మ్ కూడా తయారుచేసి ఇవ్వడం జరిగింది· ప్రతినెల మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌గారు సంబంధిత పాఠశాలను గురించి క్షుణ్ణంగా రిపోర్టు పంపించాలి· తద్వారా ఆ పాఠశాలల్లో అధ్యాపకుల సంఖ్య ఎంత ఉన్నది· విద్యార్థుల సంఖ్య ఎంత ఉన్నది, ఏ విధంగా కార్యక్రమాలు వున్నాయనే సమాచారం నేరుగా తెలుస్తుంది· ఇకపోతే టీచర్స్, పేరెంట్స్ రిలేషన్‌షిప్ కావాలని చాలామంది సభ్యులు చెప్పారు· అందువలన ఈ విధంగా-ఒక ప్రోగ్రెస్ రిపోర్టు తయారుచేసి విద్యార్థుల తల్లిదండ్రులకు పంపించి తద్వారా విద్యార్థులయొక్క విద్యాప్రమాణాలు ఏ విధంగా ఉన్నాయనే విషయాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయడం జరుగుతుంది· స్త్రీలకు మరుగుదొడ్లు లేవని, పాఠశాలల్లో మంచినీరు త్రాగడానికి కొళాయిలు లేవని చాలామంది సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు· ఈనాడు టెన్త్ ఫైనాన్స్ కమీషన్‌ద్వారా నాలుగు సంవత్సరాలలో రు·59 కోట్ల ఖర్చు పెట్టడానికి యాక్షన్‌ప్లాన్ ఏర్పాటుచేయడం జరిగింది· మిడ్‌డే మీల్స్‌ను గతంలో ఉన్న ముఖ్యమంత్రిగారు విస్తరించారని ప్రతాపరెడ్డిగారు చెప్పారు· కేవలం 495 బ్లాక్స్‌కే ఆనాడు మిడ్‌డే మీల్స్ ఉన్నాయి· ఈనాడు హైదరాబాద్‌కే గాకుండా అన్ని డిస్ట్రిక్ట్‌లోని కూడా ఈ మిడ్‌డే మీల్స్ పెట్టడం జరిగింది· విద్యాసంస్థలలో కనీసం అక్కడ స్కూల్ షెడ్డు పోయినా, కిటికీలు పోయినా వాటిని పట్టించుకునే వారే లేరని చాలామంది చెప్పారు·

మొట్టమొదటిసారి ముఖ్యమంత్రిగారు ప్రతి పాఠశాలను గురించి రిపోర్టు తెప్పించుకుని వెట్‌వాష్ క్రింద దాదాపు రు·2,500 లు మంజూరు చేయడం జరిగింది· ఈ విధంగా ప్రతి పాఠశాలకు రు·2,500 ఇచ్చి తద్వారా వెట్‌వాష్, మైనర్ రిపేర్స్ చేయించడానికి ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నది· అనియత విద్య గురించి అనేక అభిప్రాయాలు చెప్పారు· అందుకని అనియత విద్యకు సంబంధించి ఎన్·ఇ·పి· ప్రోగ్రామ్ క్రింద వచ్చే స్కూల్స్ అన్నీ కూడా·····

శ్రీ కె· బాపిరాజు:– అందరి అభిప్రాయాలను హృదయపూర్వకంగా స్వీకరించి జాగ్రత్తగా పరిపాలన చేయమని చెబుతున్నాము·

శ్రీ బి· దుర్గాప్రసాదరావు:– అధ్యక్షా, గౌరవసభ్యులు ఇచ్చిన ప్రతి సూచనను గౌరవించి, మనస్సులో పెట్టుకుని వారి అమూల్యమైన అభిప్రాయాలను ఎల్లవేళలా మేము తీసుకోడానికి శాయశక్తులా ప్రయత్నం చేస్తామని, కట్‌మోషన్స్ పెన కూడా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వాటిని కూడా తప్పనిసరిగా పరిశీలిస్తుంది కాబట్టి అందరు కూడా దీనిని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను·

శ్రీమతి ఇ· సీతారామమ్మ:– అధ్యక్షా, ఈ కల్చరల్ ఎఫైర్స్ డిమాండ్‌మీద చాలా తక్కువమంది మాట్లాడారు· మరి ఎందుకో నాకు తెలియడం లేదు· సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాలమీద ఎందుకు ఇంత చిన్నచూపు చూసారో, కారణం ఏమిటో తెలియడం లేదు·

(నవ్వులు)

కానీ ముగ్గురు సభ్యులు మాట్లాడారు· ఎందుకు నవ్వుతారు? నవ్వుకూడదు·

శ్రీ సిపెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఏ మంత్రిగారికి కూడా మంచి సూచనలు రాలేదు· శ్రీమతి భారతిగారు మాట్లాడుతూ మంత్రిగారు కర్రాబే నేర్పుకోవాలని, బాలికలకు కరాబే నేర్పాలని అన్నారు· మరి చాలీచాలని బడ్జెట్‌తో మంత్రిగారు అది తప్ప చేసేది ఏమీ లేదు·

(నవ్వులు)

శ్రీమతి ఇ· సీతారామమ్మ:– ఆ విధంగా చెప్పలేదు·

శ్రీ సిపెచ్· విద్యాసాగరరావు:– స్పోర్ట్స్ కాదు· వారిలో రెండు వున్నాయి· మార్షల్ ఆర్ట్స్‌కు సంబంధించిన అంశం వారికే వస్తుంది·

శ్రీమతి ఇ· సీతారామమ్మ:– అధ్యక్షా, సుబ్బరాజుగారు, బుచ్చిమహేశ్వర రావు, బుచ్చయ్యచౌదరి ముగ్గురు సభ్యులు కల్చరల్ ఎఫైర్స్‌మీద సందేశాలు ఇచ్చారు· వృద్ధ కళాకారులకు, పేద స్థితిలో వున్న పండితులకు, పెన్షన్లు సవ్వంగా ఇవ్వడం లేదని సుబ్బరాజుగారు చెప్పారు· మేము తప్పకుండా ఇస్తున్నాము· దగ్గర, దగ్గర నాన్ ప్లాన్‌లో రు·25,000 కేటాయించడం జరిగింది· దగ్గర, దగ్గర 1000 మందికి ఈ